సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 5.50
సంపుటి: 16 సంచిక: 237
శనివారం 18-11-2023
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు. పేదింట్లో పుట్టిన ప్రతి ప్రతిభావంతుడు ఉన్నత చదువులు చదవాలి.'



దారులన్నీ అహ్మదాబాద్‌వైపే..
భారత్, ఆస్ట్రేలియా వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి - 15లో



వరల్డ్‌కప్ ఫైనల్‌కు భారీ స్క్రీన్స్
అభిమానుల కోసం ఏపీలోని 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు - 5లో



ఏఐ దుర్వినియోగంతో సంక్షోభం
డీప్‌ఫేక్ వీడియోలకు కృత్రిమ మేధను వాడు కుంటున్నారని, తాను పాట పాడినట్లు ఫేక్ వీడియో సృష్టించారని ప్రధాని మోదీ చెప్పారు.
వివరాలు 6లో ▶



ఆరుగురు ముష్కరులు హతం
జమ్మూకశ్మీర్‌లో శుక్రవారం జరిగిన వేర్వేరు ఎదురుకాల్పుల ఘటనల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు.
వివరాలు 6లో ▶



అల్-షిఫాలో మృత్యుఘోష
గాజా స్ట్రిప్‌లోని అల్-షిఫా ఆస్పత్రిని ఇజ్రాయెల్ సైన్యం చుట్టుముట్టడంతో.. పెద్ద సంఖ్యలో రోగులు కన్ను మూస్తున్నారు.
వివరాలు 6లో ▶



ఫిలిప్పీన్స్‌లో తీవ్ర భూకంపం
ఫిలిప్పీన్స్ దక్షిణ ప్రాంతాన్ని భూకంపం కుదిపేసింది. దీని తీవ్రతకు షాపింగ్ మాల్స్‌లో పైకప్పులు విరిగిపడ్డాయి.
వివరాలు 6లో ▶

ఫ్యాక్ట్‌చెక్

బాబు కళ్లలో ఆనందం కోసమా 'కరువు' రాతలు?
- నిర్దేశిత ప్రమాణాలకు అను గుణంగానే కరువు గుర్తింపు
- ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అవి పాటించాల్సిందే
- సీజన్ ముగియకుండానే 103 కరువు మండలాల ప్రకటన
- కరువు సాయం కోసం కేంద్రానికి లేఖ రాసిన ప్రభుత్వం
- రైతులకు 80% సబ్సిడీపై విత్తనాలు.. టీడీపీ పాలనలో ఏటా కరువు కాటకాలే..

14లో

సంచార పశు వైద్యంపై
అసత్య రాతలా?
- వైద్య సేవలు అందుతున్నా ఈనాడులో దుష్ప్రచారం
- నియోజకవర్గానికి 2 మొబైల్ అంబులేటరీ వాహనాలు
- ఏడాదిన్నరలో 6.97 లక్షల పశువులకు వైద్యసేవలు
- 5.15 లక్షల పాడి రైతుల ముంగిట సేవలు.. వాహనాల్లో 51 రకాల వైద్య, 33 రకాల లేబొరేటరీ పరికరాలు
- ప్రతి వాహనంలో 81 రకాల మందులు

3లో

ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



34 లక్షల ఎకరాలపై పేదలకు హక్కులు

చరిత్రను తిరగరాస్తూ సామాజిక భూ హక్కులు.. నూజివీడు బహిరంగ సభలో సీఎం జగన్

- దశాబ్దాల అనుభవదారులను చట్టబద్ధంగా హక్కుదారులను చేశాం
- ఇది చరిత్రలో గొప్పగా నిలిచిపోయే రోజు.. 42,307 మందికి కొత్తగా 46,463.82 ఎకరాల డీకేటీ పట్టాల పంపిణీ
- 1,563 గ్రామాల్లో దళితుల శ్మశాన వాటికలకు 951 ఎకరాలు
- 2.6 లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితా నుంచి తొలగింపు
- వందేళ్ల తరువాత మన ప్రభుత్వ హయాంలో భూముల రీసర్వే
- ఇప్పటికే రెండు విడతల్లో నాలుగు వేల గ్రామాల్లో 42.60 లక్షల ఎకరాల సర్వే పూర్తి

2లో

"నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అనే మాటలు నా నోటి నుంచి ఎప్పుడు వచ్చినా.. పేదవాడి మీద ప్రేమను చూపించే అలాంటి పిలుపులు ఆ పెత్తందారులకు ఏమాత్రం నచ్చవని నాకు తెలుసు. నా పిలుపులో, నా మనసులో మాత్రమే కాకుండా ఈ 53 నెలల పరిపాలనను చూస్తే చేతల్లో కూడా ఆయా వర్గాల పట్ల ఎంత చిత్తశుద్ధితో వ్యవహరించామో తెలుస్తుంది. - సీఎం వైఎస్ జగన్

మీరిచ్చిందే.. మీ బిడ్డ ధైర్యం
తోడేళ్లన్నీ ఏకమైనా సింహం ఒంటరిగానే వస్తుంది: సీఎం జగన్ 2లో



కొప్పాక గ్రామానికి చెందిన సరస్వతికి భూ పట్టా అందజేస్తున్న సీఎం జగన్

న్యూస్‌రీల్

సీనియర్ రెసిడెంట్స్ నియామకానికి నోటిఫికేషన్



రాష్ట్రంలో ఈ సంవత్సరం కొత్తగా ప్రారంభించిన 5 వైద్య కళాశాలలతో పాటు వచ్చే ఏడాది ప్రారంభించనున్న మరో 5 కళాశాలల్లో 480 మంది సీనియర్ రెసిడెంట్స్ నియామకానికి డీఎంఈ నోటిఫికేషన్ జారీ చేశారు.
వివరాలు 2లో ▸


మెడ్‌టెక్ జోన్‌లో ఎల్‌సీఎన్‌జీ స్టేషన్



సౌత్ ఈస్టర్న్ రీజియన్ పైప్‌లైన్ పరిధిలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మొట్టమొదటి లిక్విఫైడ్ కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (ఎల్‌సీఎన్‌జీ) స్టేషన్‌ను విశాఖపట్నంలోని ఏపీ మెడ్‌టెక్ జోన్‌లో ఏర్పాటు చేసింది.
వివరాలు 2లో ▸



ఇదండీ సంగతి




ప్రపంచంలోనే అతి పెద్దది..
ఏపీలో ఎలక్ట్రిక్ వాహన యూనిట్

జర్మనీకి చెందిన ప్రముఖ సంస్థ పెప్పర్ మోషన్ ప్రకటన
- రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం.. పుంగనూరులో యూనిట్
- సీఎం జగన్ ప్రోత్సాహం, మౌలిక సదుపాయాలు చూసి ఏపీలో పెట్టుబడి
- రూ.4,640 కోట్ల పెట్టుబడి.. 8,080 మందికి ఉపాధి
- టెస్లా మాదిరి ఇంటిగ్రేటెడ్ వర్టికల్ ప్రొడక్షన్ ఫెసిలిటీ
- 20 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యం బ్యాటరీలు, ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కులు తయారీ
- ఈ నెలాఖరులో పనులు ప్రారంభం
- 2025కి వాణిజ్య ఉత్పత్తి మొదలు



సాక్షి, అమరావతి: జర్మనీకి చెందిన ప్రముఖ విద్యుత్ బస్సులు, ట్రక్కుల తయారీ సంస్థ పెప్పర్ మోషన్ ప్రపంచంలోనే అతిపెద్ద తయారీ యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తోంది. చైనా వెలుపల ఈ స్థాయిలో భారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదిరినట్లు పెప్పర్ మోషన్ జీఎంబీహెచ్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ భారీ పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు జిల్లా పుంగనూరులో 800 ఎకరాలు కేటాయించడంతో పాటు
మిగతా 3వ పేజీలో ▶

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులుతీరిన ప్రజలు



మధ్యప్రదేశ్‌లో 76% ఛత్తీస్‌గఢ్‌లో 70.59%

రెండు రాష్ట్రాల్లోనూ ముగిసిన పోలింగ్

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో శాసనసభ ఎన్నికలు ముగిశాయి. మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు, ఛత్తీస్‌గఢ్‌లో 70 అసెంబ్లీ స్థానాలకు శుక్రవారం పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకల్లా మధ్యప్రదేశ్‌లో 76 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 70.59 శాతం పోలింగ్ నమోదైందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ అక్కడక్కడా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు అమర్చిన బాంబు పేలి ఓ హెడ్ కానిస్టేబుల్ మరణించాడు.
- వివరాలు 12లో



బోగస్ ఇన్వాయిస్‌లతో 'స్కిల్' నిధులు స్వాహా

చంద్రబాబు సన్నిహితుడు యోగేశ్ గుప్తానే పాత్రధారి

- ఆయన చెబితేనే వాటిని ఇచ్చా..
- పూర్తి కుట్రను వెల్లడిస్తా.. అప్రూవర్‌గా అనుమతించండి
- న్యాయస్థానంలో ఏసీఐ ఎండీ చంద్రకాంత్ షా పిటిషన్
- స్కిల్ కుంభకోణం కేసులో కీలక మలుపు

16లో

ఏడాది పీజీ కోర్సులు



- యూజీసీ ప్రతిపాదన
- 3 డిజైన్లలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు
- ఏడాది పీజీ, రెండేళ్ల పీజీతో పాటు సమీకృత ఐదేళ్ల యూజీ/పీజీ
- ఇప్పుడున్న రెండేళ్ల పీజీలో ఏడాది తర్వాత విద్యార్థి వైదొలగేందుకు అవకాశం
- అలాంటి వారికి పీజీ డిప్లొమా డిగ్రీ

- వివరాలు 16లో

రూ.1,045 కోట్లతో
కొత్త రోడ్లు



- పట్టణాలతో వాటి సమీపంలోని గ్రామాలను కలుపుతూ నిర్మాణం
- 72 పెద్దస్థాయి వంతెనల పునర్నిర్మాణం కూడా
- 916.22 కి.మీ. రోడ్లు.. 6.67 కి.మీ. పొడవున వంతెనలకు కొత్తరూపు
- మొత్తం కలిపి 187 తారురోడ్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

- వివరాలు 14లో



క్లుప్తంగా...

మన ప్రభుత్వంలో రైతన్నలకు పూర్తి హక్కులు

- పేదల పట్ల చిత్తశుద్ధి, బాధ్యతతో వ్యవహరిస్తున్న ప్రభుత్వమిది: సీఎం జగన్
- ప్రతి పేదవాడిని గుండెల్లో పెట్టుకుని ముందుకు నడిపిస్తున్నాం

సాక్షి, అమరావతి: దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు అనుభవదారులుగా ఉన్న రైతన్నలకు నేడు మన ప్రభుత్వంలో పూర్తి హక్కులు కల్పించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. వేల సంఖ్యలో లబ్ధిదారులకు కొత్తగా డీకేటీ పట్టాలను కూడా అందచేశామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా మన ప్రభుత్వంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి పేదవాడిని గుండెల్లో పెట్టుకుని ముందుకు నడిపించే కార్యక్రమం ఈ 53 నెలల పాలనలో జరిగిందన్నారు. పేదవారిపై ప్రేమ చూపిస్తూ తానెప్పుడు మాట్లాడినా ఆ మాటలు పెత్తందారులకు నచ్చవన్నారు. మనందరి ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా పేదల పట్ల ఎంత చిత్తశుద్ధి, బాధ్యతతో వ్యవహరిస్తోందో చెప్పేందుకు ఈరోజు జరుగుతున్న భూముల పంపిణీ, భూములపై హక్కుల కల్పన కార్యక్రమాలే నిదర్శనమంటూ శుక్రవారం సీఎం ట్వీట్ చేశారు.

480 మంది సీనియర్ రెసిడెంట్స్ నియామకానికి నోటిఫికేషన్

23న వాక్–ఇన్ ఇంటర్వ్యూలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఈ సంవత్సరం కొత్తగా ప్రారంభించిన ఐదు వైద్య కళాశాలలతోపాటు వచ్చే ఏడాది ప్రారంభించనున్న మరో ఐదు కళాశాలల్లో 480 మంది సీనియర్ రెసిడెంట్స్(ఎస్ఆర్) నియామకానికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 23వ తేదీన విజయవాడలోని డీఎంఈ కార్యాలయంలో వాక్–ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించి ఎస్ఆర్‌లను ఎంపిక చేయనున్నారు. వైద్య విద్య పీజీలో వచ్చిన మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్(ఆర్‌వోఆర్) ఆధారంగా పోస్టింగ్స్ ఇవ్వనున్నారు. వీరికి రూ.70వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తారు. మొత్తం 21 విభాగాల్లో 480 మంది సీనియర్ రెసిడెంట్స్‌ను నియమించనుండగా, అత్యధికంగా ఎమర్జెన్సీ మెడిసిన్‌లో 75, అనాటమీలో 49, బయోకెమిస్ట్రీలో 39, జనరల్ మెడిసిన్‌లో 34 ఖాళీలు ఉన్నాయి

మెడ్‌టెక్ జోన్‌లో ఎల్‌సీఎన్‌జీ స్టేషన్



సాక్షి, విశాఖపట్నం: సౌత్ ఈస్టర్న్ రీజియన్ పైప్‌లైన్ (ఎస్ఈఆర్‌పీఎల్) పరిధిలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మొట్టమొదటి లిక్విఫైడ్ కంప్రెస్ట్ నేచురల్ గ్యాస్ (ఎల్‌సీఎన్‌జీ) స్టేషన్‌ను విశాఖపట్నంలోని ఏపీ మెడ్‌టెక్ జోన్‌లో ఏర్పాటు చేసింది. ఈ గ్యాస్ స్టేషన్‌ను ఇండియన్ ఆయిల్ సంస్థకు చెందిన సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్(సీజీడీ) బృందం శుక్రవారం ప్రారంభించింది. ఏపీ మెడ్‌టెక్ జోన్‌లోని ఎల్‌సీఎన్‌జీ హబ్ ద్వారా ఏపీ రీజియన్‌కు సంబంధించిన సీఎన్‌జీ అవసరాలను తక్షణమే తీర్చడంతోపాటు నేచురల్ గ్యాస్ లభ్యత, నిల్వ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు అవకాశం ఉంటుంది.

ఎక్కువ పెట్టుబడులను ఆకర్షిస్తాం

ఏపీ స్టాల్ సందర్శనలో పరిశ్రమల శాఖ కమిషనర్ రాజేశ్వర్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: ఏపీ పెవిలియన్ ద్వారా ఈ ఏడాది అన్ని రంగాల్లో ఎక్కువ పెట్టుబడులు సాధిస్తామని రాష్ట్ర పరిశ్రమలశాఖ కమిషనర్ రాజేశ్వర్‌రెడ్డి చెప్పారు. ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరుగుతున్న 42వ భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన (ఐఐటీఎఫ్)లోని ఏపీ పెవిలియన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. అక్కడ ఏర్పాటుచేసిన 30 స్టాళ్లను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. ఇక్కడి అనుభవంతో భవిష్యత్తులో తమ ఉత్పత్తుల అమ్మకాలు పెరిగేలా చూసుకోవాలని సూచించారు. విజువల్ అప్పీల్‌తో సందర్శకులను ఆకర్షించేందుకు కావలసిన గ్రాఫిక్ డిజైనింగ్ తదితర విషయాల్లో తన సహకారం ఉంటుందని ఆయన స్టాళ్ల నిర్వాహకులకు హామీ ఇచ్చారు. జ్యూరీ బృందం నాయకుడు బ్రిజ్‌లాల్, సభ్యులు శుభోదాస్, సౌరభ్‌శర్మ ఏపీ పెవిలియన్‌ను పరిశీలించారు. ఈ ప్రదర్శనలో ఏపీ పెవిలియన్ ఆకర్షణీయంగా ఉందని వారు ప్రశంసించారు.







1 ఏలూరు జిల్లా నూజివీడులో జరిగిన సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

2 సభా ప్రాంగణం వెలుపల మిగిలిపోయిన అశేష జనవాహినిలో ఒక భాగం

34 లక్షల ఎకరాలపై పేదలకు హక్కులు

చరిత్రను తిరగరాస్తూ సామాజిక భూ హక్కులు

నూజివీడు బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్

సాక్షి ప్రతినిధి, ఏలూరు: దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములపై పేదలకు సర్వ హక్కులు కల్పిస్తోంది మీ బిడ్డ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పేదలు, రైతుల గుండె చప్పుడు విన్నది కాబట్టే మనందరి ప్రభుత్వం దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా వారికి భూములపై పూర్తి హక్కులు కల్పిస్తూ మన స్ఫూర్తిగా మంచి చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35,44,866 ఎకరాలకు సంబంధించి 20,24,709 మంది పేదలకు హక్కులు కల్పించి ఆ భూములను మీ బిడ్డ ప్రభుత్వం వారి చేతుల్లో పెడుతోందన్నారు. మనందరి ప్రభుత్వంలో సామాజిక న్యాయమన్నది ఒక నినాదంగా కాకుండా ఒక విధానంగా అమలు చేస్తున్నామని చెప్పారు. పేద వర్గాలను అక్కున చేర్చుకుని సామాజిక, ఆర్థిక న్యాయం చేయగలిగామన్నారు. ప్రతి పేదవాడు కాలర్ ఎగరవేసి అదిగో మా అన్న ప్రభుత్వం.. మా ప్రభుత్వం.. మా కోసం ఆలోచన చేసేవాడు ఒకడు ఉన్నాడు అని చెప్పుకునే విధంగా పాలన సాగిందని చెప్పేందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46,463.82 ఎకరాల భూమిని 42,307 మందికి కొత్తగా డీకేటీ పట్టాలు పంపిణీ చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. దశాబ్దాలుగా అనుభవదారులుగా ఉన్న పేద రైతులకు అసైన్డ్ భూములపై హక్కులు కల్పించడంతోపాటు చుక్కల భూముల సమస్యకు సైతం పరిష్కారాన్ని చూపామన్నారు. దళితుల శ్మశాన వాటికల కోసం 1,563 గ్రామాల్లో 951 ఎకరాలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. 2003 నాటి అసైన్డ్ భూములపై హక్కులు, కొత్తగా డీకేటీ పట్టాలను అందిస్తూ పేదలకు వెన్నుదన్నుగా నిలుస్తుంటే పెత్తందారులకు నచ్చడం లేదని మండిపడ్డారు. పేద వర్గాల పట్ల బాధ్యతగా, చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంటే ప్రతిపక్షం కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో నిరుపేదలకు భూ పంపిణీ, అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు, లంక భూములకు పట్టాలు, చుక్కల భూములు, షరతు గల పట్టా భూములు, సర్వీస్ ఈనాం భూములు 22 (ఏ) నుంచి తొలగింపు, భూమి కొనుగోలు పథకం ద్వారా అందించిన భూములపై హక్కుల కల్పన, గిరిజనులకు ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్ మాట్లాడారు. భూములకు సంబంధించి కేవలం 53 నెలల వ్యవధిలో తీసుకున్న తొమ్మిది రకాల విప్లవాత్మక నిర్ణయాలతో పేదలు, రైతన్నలకు చేకూర్చిన మేలును వివరిస్తూ ఆయా అంశాలను సీఎం జగన్ ప్రస్తావించారు.



లబ్ధిదారురాలు అంబికాకు డీకేటీ పట్టాను అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

నిర్ణయం 1

దేశంలో వందేళ్ల తరువాత మన ప్రభుత్వ హయాంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇప్పటికే రెండు దశల్లో నాలుగు వేల గ్రామాల్లో భూముల రీ సర్వే విజయవంతంగా పూర్తి చేశాం. మొత్తంగా 42.60 లక్షల ఎకరాల్లో రీసర్వే పూర్తై యజమానులకు భూ హక్కు పత్రాలను కూడా అందజేశాం. దాదాపు 45 వేల సరిహద్దు వివాదాలను పరిష్కరించి రికార్డులను అప్‌డేట్ చేశాం. 15 వేల మంది సర్వేయర్లు రైతులకు మంచి చేసే విషయంలో నిమగ్నమయ్యారు. రీసర్వే పూర్తి అయిన చోట గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నది మీ బిడ్డ ప్రభుత్వ హయాంలోనే. మూడో విడత కూడా మొదలు పెడుతున్నాం.

నిర్ణయం 2

15.41 లక్షల మంది పేద రైతులకు మంచి అసైన్‌మెంట్ చేసి 20 ఏళ్లు గడిచిన భూములపై లబ్ధిదారులకు సర్వహక్కులు కల్పించే కార్యక్రమం మీ బిడ్డ ప్రభుత్వ హయాంలోనే జరుగుతోంది. దీనివల్ల 27.42 లక్షల ఎకరాలపై సంపూర్ణ హక్కులను కల్పించగా 15.41 లక్షల మంది పేద రైతులకు మంచి జరుగుతోంది. పేద సామాజిక వర్గాలకు మంచి జరిగే గొప్ప కార్యక్రమం ఇది. పెత్తందారీ పోకడలపై పేదల ప్రభుత్వం, మీ బిడ్డ సాధించిన గొప్ప విజయంగా ఇది చరిత్రలో ఎప్పటికీ మిగిలిపోతుంది. భూములను గుంజుకునే పరిస్థితుల నుంచి అసైన్డ్ భూములపై పూర్తి హక్కులను ఆ పేదవాడికి కల్పించే గొప్ప మార్పులకు ముందడుగు పడింది. చంద్రబాబు హయాంలో అసైన్డ్ భూములను తన అత్తగారి సొత్తు అన్నట్లుగా ఆక్రమించుకున్నారు.

నిర్ణయం 3

అప్పుడెప్పుడో బ్రిటిష్ పాలనలో రీసర్వే అండ్ సెటిల్‌మెంట్ రిజిస్ట్రార్ నమోదు చేసే సమయంలో వివరాలు అందుబాటులో లేని భూములను చుక్కల భూములుగా చూపించారని చంద్రబాబు ప్రభుత్వం 2016లో వీటిని నిషేధిత జాబితాలో 22 (ఏ)లో చేర్చడంతో రైతన్నలు అల్లాడిపోయారు. రైతులు, భూములున్నాయి కానీ హక్కు పత్రాలు మాత్రం లేవు. దీనికి కారణం చంద్రబాబు ఆ భూములను నిషేధిత భూముల్లో చేర్చడమే. దీన్ని సరిదిద్దుతూ 2.6 లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి 1.2 లక్షల మంది రైతులకు మంచి చేశాం. ఇది కూడా మీ బిడ్డ పాలనలోనే జరిగింది.

నిర్ణయం 4

పేదవాడికి భూ హక్కులు కల్పించేందుకు మీ బిడ్డ ప్రభుత్వం ఎంత గొప్పగా అడుగులు వేసిందో చెప్పేందుకు ఇదొక ఉదాహరణ. షరతులు గల పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించింది కూడా మీ బిడ్డ ప్రభుత్వమే. 1934లో రీసర్వే రిజిస్టర్ రిమార్క్స్ కాలంలో షరతులు గల పట్టాగా నమోదు చేయడంతో ఆ భూమిపై రైతులకు హక్కులు లేని పరిస్థితి నెలకొనగా ఇప్పుడు ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాం. 33,394 ఎకరాలు సాగు చేసుకుంటున్న 22,045 మంది రైతులకు మంచి చేస్తూ సర్వహక్కులు పేదవాడి చేతుల్లో పెట్టింది కూడా మీ బిడ్డ ప్రభుత్వమేనని చెప్పేందుకు గర్వపడుతున్నా.

నిర్ణయం 5

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములు రుణంలో ఉండటంతో హక్కులు కోల్పోయిన ఎస్సీ రైతుల రుణాలను మాఫీ చేస్తూ వారికి సర్వహక్కులు కల్పించింది కూడా మన అందరి ప్రభుత్వమే. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలైన 22,346 మంది దళితులకు పంపిణీ చేసిన 22,387 ఎకరాలకు సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తాకట్టు పెట్టిన ఆ భూములన్నింటినీ 21(ఏ) జాబితా నుంచి తొలగించి రుణాలు మాఫీ చేసి రైతులకు పూర్తి హక్కులు కల్పించాం.

నిర్ణయం 6

ప్రతి పేదవాడికి సాధికారత కల్పిస్తూ చెయ్యి పట్టుకుని తోడుగా నిలిచి నా గిరిజన రైతులకు మంచి జరగాలని అడుగులు వేశాం. ఈ దిశగా పట్టాల పంపిణీ మరో ప్రధానమైన నిర్ణయం. తరతరాలుగా కొండల్లో, అటవీ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న మన గిరిజన సోదరులకు, గిరిజన అక్కచెల్లెమ్మలకు మంచి జరగాలని తపిస్తూ సాగు హక్కులు కల్పించాం. 1,56,655 గిరిజన కుటుంబాలకు మంచి చేస్తూ 3,26,982 ఎకరాలను పంపిణీ చేసింది కూడా మీ బిడ్డ ప్రభుత్వమే.

నిర్ణయం 7

తరతరాలుగా లంక భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు లేకపోవడం వల్ల లోన్లు ఇచ్చే పరిస్థితి లేదు. వారంతా ఏ సహాయం అందని దుస్థితిలో ఉన్నారు. లంక భూములు సాగు చేసుకుంటున్న అలాంటి రైతన్నలను గుర్తించి వారికి డీకేటీ పట్టాలు, లీజు పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశాం. లంక భూముల్లో సాగు చేసుకుంటున్న వారిని ఎంజాయిమెంట్ సర్వే ద్వారా నిర్ధారించి ఏ, బీ కేటగిరీలకు డీకేటీ పట్టాలు, సీ కేటగిరికి చెందిన వాటికి లీజు పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. 17,768 మంది పేద రైతులకు మంచి జరిగేలా అడుగులు ముందుకు వేసే కార్యక్రమానికి ఈరోజు ఇక్కడ నుంచి శ్రీకారం చుట్టాం.

నిర్ణయం 8

గతంలో అన్ని గ్రామాల్లో సర్వీస్ ఈనాం భూములను నిషేధిత జాబితా కింద 22 (ఏ) కింద చేర్చారు. ఒక్క దేవాలయాలు, ఇతర సంస్థలకు సంబంధించిన ఈనాం భూములు మినహా మిగిలిన అన్ని సర్వీస్ ఈనామ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశాం. ఆ భూములకు సంబంధించి 1,61,584 మంది రైతులకు మరీ ముఖ్యంగా కుమ్మరి, కమ్మరి, రజకులు, నాయీ బ్రాహ్మణులు తదితర వృత్తుల వారికి మంచి జరిగేలా, వారి సమస్య పరిష్కారమయ్యేలా నిషేధిత జాబితా నుంచి తొలగించి పూర్తి హక్కులు కల్పిస్తున్నాం.

నిర్ణయం 9

రాష్ట్రవ్యాప్తంగా మరో 42,307 మంది నిరుపేదలకు 46,463 ఎకరాల భూ పంపిణీ కార్యక్రమానికి ఇక్కడే శ్రీకారం చుడుతున్నాం. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు, నా నిరుపేద వర్గాలకు మంచి జరిగేలా అడుగులు ఇక్కడ నుంచి పడుతున్నాయి. ఇవన్నీ కేవలం 53 నెలల్లోనే భూములకు సంబంధించి చేసిన మంచి పనులు. ప్రతి పేదవాడిని చెయ్యి పట్టుకుని నడిపించే కార్యక్రమం ఎలా చేశామో చెప్పడానికే ఈ తొమ్మిది అంశాలను ప్రస్తావించా.

అంతిమ సంస్కారాల్లోనూ అంటరానితనమా?

ప్రతి పేదవాడి గురించి ఆలోచన చేస్తూ ఇవాళ ఇంకో గొప్ప అడుగు పడింది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా రాష్ట్రంలో ఇప్పటికి కూడా చాలా గ్రామాలలో ఎస్సీ వర్గాల వారి అంతిమ సంస్కారాల కోసం అనువైన భూమి లేని పరిస్థితి. తరతరాలుగా అవమానాలు ఎదుర్కొన్న వీరికి చివరికి అంతిమ సంస్కారాల విషయంలోనూ అంటరానితనం పాటించే దుస్థితి ఉంటే మనుషులుగా మనం ఏం ఎదిగినట్లు? అనే ఆలోచన ప్రతి ఒక్కరి మదిలోనూ రావాలి. రాష్ట్రవ్యాప్తంగా 1,854 గ్రామ సచివాలయాల పరిధిలో శ్మశాన వాటికల కోసం 1,250 ఎకరాలు అవసరమని నివేదికలిచ్చారు. వీటిలో 1,563 సచివాలయాల పరిధిలో ఇప్పటికే 951 ఎకరాలను సేకరించి గ్రామ పంచాయతీలకు అప్పగించాం. ఇంత చిన్న విషయాన్ని కూడా నేను పరిశీలించి పర్యవేక్షిస్తున్నా.

అక్కచెల్లెమ్మలకు విలువైన స్థిరాస్తి

నా పేద అక్క చెల్లెమ్మలకు మంచి జరగాలని, వారందరికీ ఒక సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా 71,811 ఎకరాలను సేకరించాం. 17,005 లేఅవుట్లలో 30,65,315 మంది అక్క చెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసింది మీ ప్రభుత్వం, మీ అన్న, మీ తమ్ముడు, మీ బిడ్డ అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నా. కేవలం ఇంటి స్థలం విలువనే తీసుకున్నా ప్రాంతాన్ని బట్టి ఒక్కొక్క ఇంటి స్థలం మార్కెట్ విలువ రూ.2.50 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఉంటుంది. నా అక్క చెల్లెమ్మల చేతుల్లో పెట్టిన స్థలాల విలువే రూ.లక్ష కోట్లకు పైగా ఉంటుంది. వివిధ పథకాల ద్వారా నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాలకు రూ.2.40 లక్షల కోట్లు పంపించాం. నాన్ డీబీటీతో మరో రూ.1.70 లక్షల కోట్ల మేర ప్రయోజనం చేకూర్చాం. మొత్తంగా రూ.4.10 లక్షల కోట్ల మేర నా అక్క చెల్లెమ్మలకు ఇచ్చానని సంతోషంగా చెబుతున్నా. ఎక్కడా ఎవరూ లంచాలు అడగరు. వివక్ష చూపరు. అర్హత ఉంటే చాలు.. మన పార్టీ కాకపోయినా, మనకు ఓటు వేయకపోయినా ఫర్వాలేదని వారికి కూడా మంచి చేశాం. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మీ బిడ్డ ప్రభుత్వం వచ్చే వరకు రాష్ట్రంలో మొత్తం నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే మనందరి ప్రభుత్వం వచ్చాక మరో 2.07 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసింది. ఇందులో 80 శాతం ఉద్యోగాలు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ చెల్లెమ్మలు, తమ్ముళ్లకే ఇచ్చామని చెప్పేందుకు గర్విస్తున్నా

సీఎం జగన్‌కు నూజివీడు రసాలు

ఏలూరు జిల్లా పర్యటన సందర్భంగా సీఎం జగన్‌కు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నూజివీడు పెద్దరసం మామిడి కాయలను అందజేశారు. జేసీ లావణ్యవేణి, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ముఖ్యమంత్రికి వీణను బహూకరించారు.

మీరిచ్చిందే.. మీ బిడ్డ ధైర్యం

నూజివీడు సభలో ముఖ్యమంత్రి జగన్

- తోడేళ్లన్నీ ఏకమైనా సింహం ఒంటరిగానే వస్తుంది
- గజదొంగల ముఠా, దత్తపుత్రుడి అబద్ధాలను నమ్మకండి
- ఎన్నికల్లో కేజీ బంగారం, ఇంటికో బెంజ్ కారు ఇస్తామంటారు
- 2014లో వాళ్లు ఏం చెప్పారో.. తర్వాత ఏం చేశారో గుర్తు చేసుకోండి
- చంద్రబాబు ఎన్నడూ ప్రజలకు మంచి చేసి సీఎం కుర్చీలో కూర్చోలేదు
- బాబు పాలనలో ప్రాంతాలకు, సమాజంలో మనుషులకు తీవ్ర అన్యాయం
- మిగతా సామాజిక వర్గాలంటే ఆయనకు ఎంత చులకనో గుర్తు తెచ్చుకోండి
- ఏమాత్రం కమిట్‌మెంట్ లేని వ్యక్తి ఎవరికి మేలు చేయగలుగుతాడు?
- మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండి

సాక్షి ప్రతినిధి, ఏలూరు: "మీ బిడ్డ ఎవరికీ భయపడడు. ఎవరితోనూ పొత్తులు పెట్టుకోడు. మీ బిడ్డ పొత్తు ప్రజలతోనే. ఎన్నికలు సమీపిస్తుండటంతో గజదొంగల ముఠా, దత్తపుత్రుడు అంతా ఏకమై ప్రజలను మోసం చేసేందుకు అడుగులు వేస్తున్నారు" అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మాజీ సీఎం చంద్రబాబు ఏనాడూ ప్రజలకు మంచి చేసి అధికారంలోకి రాలేదని, వంచనతోనే పదవి దక్కించుకున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడులో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ చంద్రబాబు మోసాలను తీవ్రస్థాయిలో ఎండగట్టారు.

ఆ అన్యాయాలను గుర్తు తెచ్చుకోండి..

గత ముఖ్యమంత్రి (చంద్రబాబు నాయుడు) మాదిరిగా తన వర్గం, తన వాళ్లు, గజదొంగల ముఠా, దత్తపుత్రుడి కోసం ప్రజలందరి ప్రయోజనాలను తాకట్టు పెడితే సామాజిక అన్యాయం జరుగుతుంది. గజదొంగల ముఠా, జన్మభూమి కమిటీల కోసం దోచుకోవాలని భావించే వ్యక్తి సీఎం స్థానంలో కూర్చుంటే ఏం న్యాయం చేస్తాడో మనమంతా చూశాం. రైతులు, అక్క చెల్లెమ్మలు, నిరుద్యోగులకు ఎంత అన్యాయం చేశాడో చూశాం. 2014 నుంచి 2019 వరకు ఆ ఐదేళ్లలో ప్రత్యక్ష సాక్షులుగా అవన్నీ గుర్తు తెచ్చుకోవాలని కోరుతున్నా. ప్రాంతాలకు, సమాజంలో మనుషులకు అన్యాయం చేసిన ఆ పెద్ద మనిషి చంద్రబాబు గురించి మరో రెండు మాటలు కూడా చెబుతా. చంద్రబాబు ఎన్నడూ ప్రజలకు మంచి చేసి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదు. ఆయన తీసుకొచ్చిన మంచి స్కీముల వల్లనో లేక చేసిన మంచి పనుల వల్లనో ఏనాడూ సీఎం కాలేదు. ఆ పెద్ద మనిషి సీఎం ఎలా అయ్యాడో మీ అందరికీ గుర్తుండే ఉంటుంది. కూతుర్ని ఇచ్చిన మామ ఎన్టీ రామారావుకు వెన్నుపోటు పొడిచి మొట్టమొదటిసారి సీఎం అయ్యాడు. రెండోసారి కార్గిల్ యుద్ధం పుణ్యమా అని సీఎం అయ్యాడు. రైతన్నలకు రూ.87,612 కోట్లు రుణమాఫీ చేస్తానని, పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు రుణమాఫీ చేస్తానని, ఇంటికో ఉద్యోగం లేదంటే రూ.2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని, జాబు రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలని చెప్పి 2014లో మూడోసారి సీఎం అయ్యాడు. ఆ తర్వాత రైతులు, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలను కూడా వదలకుండా ఎంత మోసం చేశాడో చూసిన ప్రజలు 2019 ఎన్నికల్లో చంద్రబాబు గూబ గుయ్‌మనిపించేలా 151 స్థానాలతో మీ బిడ్డను గెలిపించారు.

అలాంటి వ్యక్తిని ఎవరైనా నమ్మగలరా?

మిగతా సామాజిక వర్గాలంటే చంద్రబాబుకు ఎంత చులకనో ఆయన పాలనను ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి నోటి నుంచి వచ్చిన మాటలను జ్ఞాపకం చేసుకోమని కోరుతున్నా. ఎస్సీ కులాల్లో పుట్టాలని ఎవరైనా అనుకుంటారా..? అని ఆయన అన్న మాటలను గుర్తు తెచ్చుకోండి. నాడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న ఆ వ్యక్తి బీసీల తోకలు కత్తిరిస్తా.. ఖబడ్దార్! అంటూ బెదిరించిన వైనాన్ని గుర్తు తెచ్చుకోండి. ఇదే పెద్దమనిషికి అక్క చెల్లెమ్మల మీద ఉన్న చులకన భావనను కూడా గుర్తు తెచ్చుకోండి. కోడలు మగపిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా..? అంటూ చులకనగా వ్యాఖ్యానించిన విషయాన్ని జ్ఞాపకం చేసుకోండి. అసలు సమాజం మీద ప్రేమ గానీ రైతుల పట్ల గౌరవం గానీ అక్కచెల్లెమ్మల సాధికారత, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలపై కమిట్‌మెంట్ గానీ లేని ఇలాంటి నాయకుడు ఎవరికి మేలు చేయగలుగుతాడు? ఎప్పుడైనా మేలు చేశాడా? ఇలాంటి వారిని అసలు నమ్మగలరా?



విజ్ఞతతో ఆలోచించండి..

రాబోయే రోజుల్లో ఆయన అబద్ధాలు, మోసాలు ఎక్కువ అవుతాయి. ఆయనకు తోడు గజదొంగల ముఠా! ఆ ముఠాకు తోడు దత్త పుత్రుడు ఏకమవుతారు. వీరందరూ కలసి ప్రజలను మోసం చేసేందుకు అడుగులు వేస్తారు. ప్రతి ఇంటికీ బంగారం, బెంజ్ కారు కూడా ఇస్తామంటారు. వాటిని విని మోసపోకండి. ఆ అబద్ధాలను నమ్మకండి. గతంలో ఇదే పెద్ద మనుషులిద్దరూ కలిసి వచ్చి 2014లో ఏం చెప్పారు? వాటిని అమలు చేశారా లేదా? అని ఆలోచించి విజ్ఞతతో అడుగులు ముందుకు వేయాలి.

నూజివీడులో పల్ప్ యూనిట్, ప్రాసెసింగ్ ప్లాంట్

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావు కోరినట్లుగా 16 వార్డు సచివాలయాల పరిధిలో పనులకు ఒక్కో సచివాలయానికి రూ.కోటి చొప్పున రూ.16 కోట్లు కేటాయిస్తున్నాం. రూ.275 కోట్లతో మ్యాంగో పల్ప్ యూనిట్, ప్రాసెసింగ్ ప్లాంట్‌కు త్వరలో పునాది రాయి వేయబోతున్నాం. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం.

తోడేళ్లంతా ఏకమైనా.. ఒంటరిగానే సింహం

వీళ్ల మాదిరిగా నాకు అబద్ధాలు చెప్పడం చేతకాదు. వాళ్ల మాదిరిగా మీ బిడ్డకు కుట్రలు, కుతంత్రాలు చేయడం తెలియదు. మీ బిడ్డ మోసం చేయడు, అబద్ధాలు ఆడడు. ఇది కచ్చితంగా గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నా. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి. తోడేళ్లన్నీ ఏకమవుతున్నాయి. మీ బిడ్డకు వారి మాదిరిగా ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5, దత్తపుత్రుడి సపోర్టు లేదు. మీ బిడ్డ వల్ల మీకు మంచి జరిగిందా లేదా అని మాత్రమే కొలమానంగా తీసుకోండి. మీ బిడ్డ వల్ల మీకు మంచి జరిగి ఉంటే మీరే సైనికులుగా నిలబడండి. మీ బిడ్డ ఎవరితోనూ పొత్తు పెట్టుకోడు.. మీ బిడ్డ పొత్తు కేవలం మీతోనే ఉంటుంది. తోడేళ్లు మొత్తం ఏకమై వచ్చినా కూడా సింహం ఒంటరిగానే నడుచుకుంటూ వస్తుంది. మీ బిడ్డకు ఈ ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసా? ఈ ధైర్యం మీ దగ్గర నుంచే వచ్చింది. నేను దేవుడిని నమ్ముతా. మీ ఆశీస్సుల మీద ఆధారపడతా. ఇవే మీ బిడ్డకు ధైర్యాన్ని ఇస్తాయి. సీఎం సభలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు, తానేటి వనిత, పినిపే విశ్వరూప్, మేరుగ నాగార్జున, ఎంపీలు మిథున్‌రెడ్డి, కోటగిరి శ్రీధర్, కృష్ణా, ఏలూరు జిల్లాల ఎమ్మెల్యేలు మేకా వెంకట ప్రతాప అప్పారావు, తలారి వెంకట్రావు, పుప్పాల వాసుబాబు, తెల్లం బాలరాజు, దూలం నాగేశ్వరరావు, పేర్ని నాని, సామినేని ఉదయభాను, జెడ్పీ చైర్‌పర్సన్లు ఘంటా పద్మశ్రీ, ఉప్పాల హారిక తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష డేటా

సురక్ష శిబిరాలు నిర్వహించిన రోజులు : 36	నిర్వహించిన శిబిరాలు : 12,390
నమోదైన ఓపీలు: 60,09,320	
నిర్వహించిన వైద్య పరీక్షలు: 6,44,82,752	
మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రులకు రెఫరల్ : 86,544	

క్లుప్తంగా...

'ఫైబర్‌నెట్' కేసు విచారణ 20కి వాయిదా

సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫైబర్‌నెట్ కుంభకోణం కేసు దర్యాప్తులో భాగంగా నిందితుల ఆస్తుల అటాచ్‌మెంట్ కేసు విచారణను విజయవాడ ఏసీబీ న్యాయస్థానం ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. చంద్రబాబు ఏ–25గా ఉన్న ఈ కేసులో ఏ–1గా వేమూరి హరికృష్ణ, ఏ–11గా టెరాసాఫ్ట్ కంపెనీ ఎండీ తుమ్మల గోపీచంద్ ఉన్నారు. వీరి ఆస్తులను అటాచ్ చేయాలని సీఐడీ నిర్ణయించింది. ఈ మేరకు టెరాసాఫ్ట్ కంపెనీ, వేమూరి హరికృష్ణ, తుమ్మల గోపీచంద్‌లకు చెందిన ఏపీ, తెలంగాణలోని ఏడు స్థిరాస్తులను అటాచ్ చేసేందుకు అనుమతించాలన్న సీఐడీ పిటిషన్‌పై న్యాయస్థానం శుక్రవారం విచారణ జరిపింది. ప్రజాధనాన్ని కొల్లగొట్టిన కేసుల్లో నిందితుల ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతిస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను సీఐడీ తరపు న్యాయవాదులు న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఈ కేసు విచారణను న్యాయస్థానం 20కి వాయిదా వేసింది.

అవకాశవాదానికి ప్రతిరూపం చంద్రబాబు

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం : ఓట్లు వేయించుకునేంత వరకు ప్రజల పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు తీరు 'ఏరుదాటే వరకు ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న' చందంగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితం ఇక ముగిసిన అధ్యాయమని, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నిరంతర అజ్ఞాని అని విమర్శించారు. ఆయన శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. కానీ పవన్ ఆ పథకాల గురించి అవగాహన లేకుండా మాట్లాడటం అతని అజ్ఞానానికి నిదర్శనమన్నారు. రంగా హత్య, ముద్రగడ కుటుంబానికి వేధింపులు, రత్నాచల్ దహనం ఘటనలో తప్పుడు కేసుల బనాయింపు ఉదంతాలను కాపు జాతి ఎన్నటికీ మరచిపోదని, చంద్రబాబును ఎన్నటికీ క్షమించదని స్పష్టం చేశారు. టిడ్కో ఇళ్ల వ్యవహారంలో పాలకొల్లులో డ్రామానాయుడు ఆడుతున్న డ్రామాలను ఎవరూ నమ్మరన్నారు. టిడ్కో ఇళ్లను త్వరలోనే లబ్ధిదారులందరికీ అప్పగిస్తామని స్పష్టం చేశారు.

భూ హక్కుల పంపిణీ చరిత్రాత్మకం

మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్



సాక్షి, అమరావతి: పేదలకు భూ పంపిణీతోపాటు వాటిపై సర్వ హక్కులు కల్పిస్తూ సీఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములపై దశాబ్దాల తరబడి ఆధారపడి జీవిస్తున్న వారికి హక్కులు దక్కడంతో గొప్ప ఆస్తి సమకూరిందని అన్నారు. సీఎం జగన్ నిర్ణయంతో దాదాపు 20 లక్షల మందికి పైగా పేదలకు లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు. దళిత శ్మశాన వాటికలకు 951 ఎకరాల భూమిని కేటాయించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబు పరువు తీస్తోంది కుటుంబ సభ్యులే

మంత్రి సీదిరి అప్పలరాజు



కాశీబుగ్గ: మాజీ సీఎం చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటూ, ఆ వివరాలు భద్రంగా ఉంచుతుందని, అయితే ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులే అనారోగ్యంపై పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ పరువు తీస్తున్నారని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాసలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి అప్పలరాజు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ స్కిల్ స్కామ్ కేసులో అరెస్టయి జైలులో ఉన్న చంద్రబాబు తాత్కాలిక బెయిల్‌పై బయటకు వచ్చి కంటికి ఆపరేషన్ చేయించుకున్న విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. మరికొన్ని ఆరోగ్య కారణాలు చూపించి తాత్కాలిక బెయిల్‌ను పొడిగించాలని కోరుతున్నారని, చంద్రబాబు న్యాయవాది ఇచ్చిన మెడికల్ రిపోర్టు చూస్తే ఒక వైద్యుడిగా తనకు ఆశ్చర్యం కలిగిందన్నారు. ఏ కారణాలు చెప్పి బెయిల్ పొందారో... ఆ విషయం మరిచి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు ఇన్ని ఇబ్బందులతో రాజకీయాలు చేయడం కంటే స్వచ్ఛందంగా విరమించుకుంటే మంచిదని ప్రజలు ఆలోచిస్తున్నారని చెప్పారు.

సంచార పశు వైద్యంపై అసత్య రాతలా?

పక్కాగా వైద్య సేవలు అందుతున్నా విషం చిమ్మిన 'ఈనాడు'

సాక్షి, అమరావతి: పాడి రైతులకు తోడుగా ప్రభుత్వం ఉంటుంటే చూడలేని రామోజీరావు తన పాడు రాతలతో ప్రభుత్వంపై బురద జల్లడానికి నిత్యం ప్రయత్నిస్తూనే ఉన్నారు. మూగజీవాలకు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్య సేవలందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవలపై కూడా ఈనాడులో విషంకక్కారు. 108 తరహాలోనే ఫోన్ చేసిన అరగంటలోపే పాడి రైతుల ఇంటి ముంగిటకు చేరుకొని వైద్య సేవలందిస్తున్న ఈ వాహన సేవలపై దుష్ప్రచారం చేశారు. 'సంచార పశు వైద్యం చాపచుట్టేశారు' అంటూ 'ఆవు కథ' మాదిరే ఈనాడులో ఓ కథనం అచ్చేశారు. ఆ కథనంలో వాస్తవాలేమిటో ఒక్కసారి పరిశీలిస్తే..



శుక్రవారం ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా ముత్తుకూరులో రైతు ఇంటి వద్దే పశువుకు చికిత్స అందిస్తున్న వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ సిబ్బంది

ఆరోపణ: మూలనపడ్డ పరికరాలు

వాస్తవం ప్రతి అంబులెన్స్‌లో పశువైద్యుడు, వెటర్నరీ డిప్లమో చేసిన సహాయకుడు, డ్రైవర్ కమ్ అటెండర్లను ఏర్పాటు చేసింది. 295 పశువైద్యులతోపాటు 337 పశువైద్య సహాయకులు సేవలందిస్తున్నారు. ప్రతి వాహనంలో 51 రకాల వైద్య పరికరాలను ఉంచారు. 20 రకాల పేడ సంబంధిత, 15 రకాల రక్త పరీక్షలు చేసేందుకు వీలుగా ప్రతి వాహనంలో మైక్రో స్కోప్‌తో సహా 33 రకాల పరికరాలతో చిన్నపాటి లేబరేటరీని ఏర్పాటు చేశారు. కనీసం వెయ్యి కిలోల బరువున్న పశువులను సమీప వైద్యశాలకు తరలించేందుకు వీలుగా హైడ్రాలిక్ లిఫ్ట్‌ను ఏర్పాటు చేశారు. హైడ్రాలిక్ లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య వస్తే వెంటనే మరమ్మతులు చేస్తున్నారు. ఒకవేళ మరమ్మతు ఆలస్యం అయితే సమీప మండల వాహనాలను వినియోగిస్తున్నారు.

ఆరోపణ: అరకొరగా వైద్య సేవలు.. జ్వరం మందులు లేవు

వాస్తవం టోల్ ఫ్రీ నంబర్‌కు ప్రతి రోజూ వెయ్యికి పైగా కాల్స్ వస్తున్నాయి. ఫోన్ చేసిన అరగంటలోపే ఆయా గ్రామాలకు చేరుకొని ఉచితంగా సేవలందిస్తున్నారు. అవసరమైన చోట సమీప పశువైద్యశాలలకు తరలించి నాణ్యమైన, మెరుగైన సేవలు అందించి పైసా ఖర్చు లేకుండా వైద్యసేవలనంతరం తిరిగి రైతు ఇంటి వద్దకే తీసుకొచ్చి పశువులను అప్పగిస్తున్నారు. ప్రతి వాహనంలో రూ. 30 వేల విలువైన 81 రకాల మందులు అందుబాటులో ఉంచారు. ఏడాదిన్నరలో 6,97,116 పశువులకు ఉచిత చికిత్స అందించారు. 5,14,740 మంది పశుపోషకులు లబ్ధి పొందారు.

ఆరోపణ: కానరాని వాహనాలు

వాస్తవం గతంలో పాడి పశువులకు చిన్న పాటి అనారోగ్యం వచ్చినా 5–20 కిలోమీటర్ల దూరంలోని పశువైద్యశాలలకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆర్బీకేల ద్వారా గ్రామ స్థాయిలో అందుబాటులోకి వచ్చిన పశు సంవర్థక సహాయకులు సకాలంలో వ్యాక్సిన్లు, ప్రాథమిక వైద్యసేవలు అందిస్తున్నారు. నాణ్యమైన పశువైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో నియోజకవర్గానికి రెండు చొప్పున రాష్ట్రంలో రూ. 278 కోట్లతో 340 మొబైల్ అంబులేటరీ క్లినిక్స్‌ను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మొబైల్ వైద్యసేవల కోసం టోల్ ఫ్రీ నం.1962తో ప్రత్యేకంగా కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసింది.

ఆరోపణ: సమ్మె బాట పట్టిన సిబ్బంది

వాస్తవం సంచార పశువైద్య సేవ వాహనాల నిర్వహణ, వీటిలో పని చేస్తున్న వైద్య సిబ్బందికి సంబంధించిన జీత భత్యాలు చెల్లింపు బాధ్యత జీవీకే సంస్థకు అప్పగించారు. ఈ వాహనాల్లోని సిబ్బందికి ఆ సంస్థ సకాలంలో జీతభత్యాలు అందిస్తోంది. ఇప్పటివరకు ఏ ఒక్కరూ తమకు జీతభత్యాలు అందడం లేదంటూ సమ్మె నోటీసు ఇవ్వలేదు. అయినా నోటీసు ఇచ్చినట్టుగా ఈనాడు తన కథనంలో తప్పుడు ఆరోపణ చేసింది. మరోవైపు ఏపీ స్ఫూర్తితో ఏపీ మోడల్‌లోనే పంజాబ్, కేరళ తదితర రాష్ట్రాల్లో మొబైల్ అంబులేటరీ వాహన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వాస్తవాలు ఇలా ఉంటే సంచార పశువైద్యం చాపచుట్టేస్తున్నారంటూ ఈనాడు విషపు రాతలు రాయడం పాడి రైతులను విస్మయానికి గురిచేస్తోంది.

సంక్షేమపాలన చూసి ఓర్వలేని చంద్రబాబు

- అందుకే పెయిడ్ ఆర్టిస్టులతో సీఎం జగన్‌పై విమర్శలు
- దొమ్మేరు ఘటనపై తక్షణమే స్పందించిన సీఎం జగన్.. బాధిత కుటుంబానికి అండ
- ఆ ఘటనను రాజకీయ లబ్ధి కోసం వాడుకునేందుకు బాబు యత్నం
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున



సాక్షి, అమరావతి: నాలుగున్నరేళ్లుగా దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు పెయిడ్ ఆర్టిస్టులతో విమర్శలు చేయిస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున మండిపడ్డారు. ఆయన శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కొవ్వూరు నియోజకవర్గం దొమ్మేరులో జరిగిన ఘటన సీఎం వైఎస్ జగన్‌కు చాలా బాధకలిగించిందన్నారు. దళిత యువకుడు ఆత్మహత్య చేసుకుని చనిపోతే సీఎం జగన్ వెంటనే స్పందించి తనను, ఎమ్మెల్యేలను ఆ కుటుంబానికి అండగా ఉండమని చెప్పి పంపారన్నారు. ఆ కుటుంబానికి అండగా కొంత సాయం చేశామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు సీఎం జగన్ చర్యలు చేపట్టారని వివరించారు. సీఎం వైఎస్ జగన్ ఉండగా దళితులకు, పేదలకు అన్యాయం జరగదని స్పష్టం చేశారు. డబ్బులకు అమ్ముడుపోయి చంద్రబాబుకు చెంచాగిరి చేస్తున్న జడా శ్రావణకుమార్ తమపై విమర్శలు చేయడమా అంటూ మంత్రి నాగార్జున విరుచుకుపడ్డారు.

ఎస్సీలపై అఘాయిత్యాలపై చర్చకు సిద్ధమా?

టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీలపై జరిగిన అఘాయిత్యాలపై చర్చకు సిద్ధమా.. అని చంద్రబాబు, టీడీపీ నేతలకు మంత్రి మేరుగు సవాల్ విసిరారు. అప్పట్లో శ్రీకాకుళంలో ఆ పార్టీ నాయకుడు ఎస్సీ అమ్మాయిపై దాడి చేసినా, మాదిగ సోదరులను చెట్టుకు కట్టేసినా నాటి సీఎం చంద్రబాబు కళ్లుండీ చూడలేదన్నారు. ప్రతి జిల్లాలో ఎస్సీలపై అఘాయిత్యాలు జరిగాయని చెప్పారు. దళితులను చంద్రబాబు వద్ద తాకట్టు పెట్టాలని పెయిడ్ ఆర్టిస్టులు చూస్తున్నారంటూ మండిపడ్డారు. దళితులంటే అంటుగా భావించే చంద్రబాబు వద్ద చప్రాసీ ఉద్యోగం ఎందుకు చేస్తారని అన్నారు. తమకు జగన్‌కు రక్త సంబంధం ఉందని చెప్పారు. అంబేడ్కర్ భావజాలాన్ని భుజానికెత్తుకుని పరిపాలిస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను విమర్శిస్తే చరిత్రహీనులుగా మారతారని హెచ్చరించారు. రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం దేశంలో అనేక ఉద్యమాలు జరిగాయని, కానీ ఎవరూ అడగకుండానే అసైన్డు భూములపై హక్కులు కల్పించి, గిరిజనులకు ఆర్వోఆర్ పట్టాలు ఇచ్చి, చుక్కల భూములను 22ఏ జాబితా నుంచి తీసివేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం వైఎస్ జగన్ లబ్ధి చేకూర్చారని చెప్పారు.

మహేంద్ర మృతిపై సీఐడీ విచారణ

- హోం మంత్రి తానేటి వనిత వెల్లడి
- నిజాలు నిగ్గు తేల్చేందుకే విచారణ
- దురుద్దేశంతోనే జనసేన నేతల అసత్య ఆరోపణలు



కొవ్వూరు: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో ఫ్లెక్సీ వివాదంలో మనస్తాపంతో బొంత మహేంద్ర ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటనపై సీఐడీ ద్వారా సమగ్ర విచారణ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత ప్రకటించారు. మహేంద్ర మృతి అనంతరం జరిగిన పరిణామాలు తనను తీవ్ర మనస్తాపానికి గురిచేశాయన్నారు. వైఎస్సార్‌సీపీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక తనపైన, ప్రభుత్వంపైన దురుద్దేశంతో బురదజల్లుతున్నారని అన్నారు. మంత్రి శుక్రవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'పెనకనమెట్టలో 13వ తేదీన గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉండగా జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి భర్త పోసిబాబు ఫోన్‌లో మాట్లాడారు. ఆయన సోదరుడి కుమారుడు మహేంద్రను పోలీసులు తీసుకెళ్లారని చెప్పారు. వెంటనే స్టేషన్‌కి ఫోన్ చేయించి మహేంద్రను ఇంటికి పంపమని సూచించాను. తర్వాత మహేంద్రను ఇంటికి పంపారు. మహేంద్ర పురుగుమందు తాగినట్లు తర్వాత రోజు తెలిసింది. మహేంద్ర చికిత్స పొందుతున్న ఆసుపత్రి వైద్యులతో నేనే మాట్లాడాను. తర్వాత విజయవాడ తీసుకెళ్లినట్లు ఎవరూ చెప్పలేదు. 15వ తేదీ ఉదయం ఏలూరు రేంజ్ డీఐజీ ఫోన్ చేసి మహేంద్ర మృతి విషయం చెప్పారు. మహేంద్ర కుటుంబం ఏమీ చెప్పకపోయినా నేనే చొరవ తీసుకుని చేయగలిగిన సాయమంతా చేశాను. మహేంద్ర మృతదేహం వచ్చే సమయానికి నాయకులతో కలిసి అక్కడికి వెళ్లడానికి సిద్ధమవుతుండగా కొందరు యువకులు మోటారు సైకిళ్లపై వచ్చి నా కాన్వాయ్‌పై రాళ్లు, సీసాలు, కర్రలతో దాడులు చేశారు' అని చెప్పారు. తానేదో పోలీసుల్ని ఆర్డర్ చేసి మహేంద్రను ఇబ్బంది పెట్టినట్లు ఆరోపణలు చేస్తున్నారని, నిజాలు తెలుసుకుని మాట్లాడాలని హోంమంత్రి చెప్పారు. మహేంద్ర మృతిలో నిజాలు నిగ్గుతేలాలంటే సీఐడీ విచారణ చేయించాలని తాను సీఎం వైఎస్ జగన్‌ను కోరానని, వెంటనే చేయిస్తానని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు.

కులగణనకు అనుకూలమా.. వ్యతిరేకమా?

- పురందేశ్వరి సమాధానం చెప్పాలి
- వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి డిమాండ్
- సీపీఎం నేత రాఘవులు వ్యాఖ్యలపై ఆగ్రహం



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం అణగారినవర్గాల అభ్యున్నతి, మరింత మెరుగైన సామాజిక న్యాయం కల్పించడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన కులగణనకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అనుకూలమా.. వ్యతిరేకమా.. అనే విషయం చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తాడేపల్లిలో ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.వేల కోట్లు దోచుకున్న చంద్రబాబు ప్రయోజనాలే ముఖ్యమని పురందేశ్వరి పని చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు పాలసీనే తన విధానం అన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గతంలో చంద్రబాబు ఎస్సీ, బీసీ కులాలను కించపరుస్తూ మాట్లాడారని పేర్కొన్నారు. ఎస్సీల్లో పుట్టాలని ఎవరు కోరుకుంటారని, బీసీలు జడ్జీలుగా పనికిరారని, వారి తోకలు కత్తిరిస్తానన్న చంద్రబాబు మాటలు రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. 'గత లోక్‌సభ ఎన్నికల్లో పురందేశ్వరి విశాఖ స్థానం నుంచి పోటీ చేసినప్పుడు 20 పోలింగ్ బూత్‌లలో ఆమెకు ఒక్క ఓటు కూడా పడలేదు. మరో 40 బూత్‌లలో పదిలోపే ఓట్లు పడ్డాయి. అయినప్పటికీ ఆమె బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలయ్యారు. అందరికీ అటువంటి అదృష్టం కలిసిరాదు..' అని ఆయన పేర్కొన్నారు. కాషాయ పార్టీకి నాయకత్వం వహిస్తూ, పచ్చ పార్టీకి కాపలా కాయడం పురందేశ్వరికి మాత్రమే చెల్లిందని దుయ్యబట్టారు. మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ ర్యాలీలో పచ్చ కండువాలు స్వైరవిహారం చేస్తున్నాయని, స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్న టీడీపీ అపవిత్ర పొత్తులకు తెగించిందని స్పష్టమవుతోందని తెలిపారు. టీడీపీ అంటే తెలుగుదేశం పార్టీ కాదని టోటల్ డ్రామాస్ పార్టీ అని ఆయన ఎద్దేవా చేశారు. టీడీపీ తోక పార్టీల్లోనూ కుల పెత్తందారీ అహంకారం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇంగ్లీష్ మీడియం వల్ల ప్రయోజనం లేదని సీపీఎం నేత రాఘవులు చేసిన వ్యాఖ్యలు చూస్తే తోక పార్టీల్లోనూ కుల, పెత్తందారీ అహంకారం ఎంతగా పెరిగిందో అర్థం చేసుకోవచ్చని విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొవ్వూరులో రోడ్డెక్కిన జనసైనికులు

- రెండు వర్గాలుగా విడిపోయిన నాయకులు
- టీడీపీతో సమన్వయ సమావేశం రసాభాస



సమావేశాన్ని బహిష్కరించి నినాదాలు చేస్తున్న ఇరుపక్షాల నేతలు

కొవ్వూరు : కొవ్వూరులో శుక్రవారం జరిగిన నియోజకవర్గ జనసేన–టీడీపీ తొలి ఆత్మీయ సమన్వయ సమావేశం రసాభాసగా మారింది. తమకు ప్రాధాన్యత లభించం లేదంటూ రెండు మండలాల జనసేన నాయకులు సమావేశాన్ని బహిష్కరించారు. ఇప్పటికే టీడీపీలో రెండు వర్గాల మధ్య విభేదాలుండగా తాజాగా జనసేనలో లుకలుకలు కూడా బహిర్గతమయ్యాయి. సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టీవీ రామారావు అనుసరించిన తీరుపై ఆ పార్టీ నాయకులు మండిపడ్డారు. తాళ్లపూడి, చాగల్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఘంటా కృష్ణ, ఉప్పులూరి చిరంజీవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీలో మొదటినుంచి ఉంటున్న నాయకులను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. చాగల్లు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఉప్పులూరి చిరంజీవి, సీనియర్ నాయకులు కొప్పాక విజయ్‌కుమార్, తొర్లపాటి షీతల్, పుప్పాల సత్యనారాయణతో పాటు తాళ్లపూడి మండలం నుంచి వచ్చిన గ్రామ అధ్యక్షుల్లో 11 మంది, చాగల్లు మండలం నుంచి వచ్చిన గ్రామ కమిటీ అధ్యక్షుల్లో ఆరుగురు సమావేశాన్ని బహిష్కరించారని కృష్ణ, చిరంజీవి చెప్పారు. కాగా, వీరు మీడియాతో మాట్లాడుతున్న సమయంలోనే రామారావు మద్దతుదారులు వచ్చి నినాదాలు చేశారు. దీంతో ఇరుపక్షాల మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

ఏపీలో ఎలక్ట్రిక్ వాహన యూనిట్

▶ మొదటి పేజీ తరువాయి

పలు రాయితీలను ఇచ్చింది. సుమారు రూ.4,640 కోట్లు (600 మిలియన్ అమెరికన్ డాలర్లు) పెట్టుబడితో ఏర్పాటు చేసే ఈ పరిశ్రమ ద్వారా 8080 మందికి ఉపాధి లభిస్తుంది. టెస్లా మాదిరి అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత ఎలక్ట్రిక్ బస్ అండ్ ట్రక్ తయారీ యూనిట్‌తో పాటు డీజిల్ బస్సులు, ట్రక్కులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే రిట్రో ఫిట్టింగ్, 20 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యం ఉండే బ్యాటరీ తయారీ యూనిట్, విడిభాగాల తయారీ యూనిట్లు కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. పరిశ్రమలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇస్తున్న ప్రోత్సాహం, ఆయన తీసుకుంటున్న ప్రగతిశీల ఆర్థిక విధానాలకు తోడు పోర్టులు, పారిశ్రామిక మౌలిక వసతులు పెద్ద ఎత్తున సమకూరుస్తుండటంతో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నట్లు పెప్పర్ మోషన్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో ఆండ్రియాస్ హేగర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. యూనిట్ ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

2025 నాటికి ఉత్పత్తి ప్రారంభం

ఈ నెలాఖరులో యూనిట్ నిర్మాణం ప్రారంభించనున్నట్లు సంస్థ తెలిపింది. 2025 ప్రారంభం నాటికి వాణిజ్యపరంగా ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. 2027 నాటికి ఏటా 50,000 కంటే ఎక్కువ బస్సులు, ట్రక్కులు తయారు చేసే సామర్థ్యానికి యూనిట్ చేరుకుంటుందని వెల్లడించింది. ఎలక్ట్రిక్ వాహనాల విడిభాగాలను కూడా ఇక్కడే ఉత్పత్తి చేసి, అంతర్జాతీయంగా సరఫరా చేయనున్నట్లు తెలిపింది. దేశంలోని పలు రాష్ట్రాల రవాణా సంస్థలు, ప్రైవేటు సంస్థలు ఎలక్ట్రిక్ వాహనాల పట్ల ఆసక్తిని వ్యక్తం చేస్తున్నాయని, ఇది తమ వ్యాపార విస్తరణకు కలిసొచ్చే అంశమని పెప్పర్ ఆ ప్రకటనలో పేర్కొంది.

నేడు విశాఖ, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాల్లో సాధికార యాత్ర



సాక్షి, అమరావతి: నాలుగున్నరేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం వైఎస్ జగన్ చేసిన మేలును వివరించడానికి వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా జనం నీరాజనాలు పలుకుతున్నారు. శనివారం సామాజిక సాధికార యాత్ర విశాఖ జిల్లాలో విశాఖపట్నం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో తణుకు, కర్నూలు జిల్లాలో పత్తికొండ నియోజకవర్గాల్లో జరగనుంది. ఈ యాత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు అగ్రవర్ణ పేదలకు చేసిన మేలును ఆ వర్గానికి చెందిన మంత్రులు, నేతలు ప్రజలకు వివరించనున్నారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబయి
ఇమెయిల్ ఐడీ: crpd@sbi.co.in

రెగ్యులర్ మరియు కాంట్రాక్చువల్ ఆధారంగా స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ నియామకం/ ఎంగేజ్మెంట్

రెగ్యులర్ మరియు కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింద స్పెషలిస్ట్ గ్రేడ్ పోస్టుల కోసం భారతీయ పౌరుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి.

క్రమ సంఖ్య	ప్రకటన నం.	పోస్ట్ పేరు	ఖాళీ	గ్రేడ్/ సమానమైన గ్రేడ్
		కాంట్రాక్చువల్ పొజిషన్		
1	CRPD/SCO/2023-24/28	సీటీఓ మరియు డిప్యూటీ చీఫ్ డిజిటల్ ఆఫీసర్ (DB&T)	1	టీఈజీఎస్-I
2	CRPD/SCO/2023-24/29	డేటా అనలిస్ట్	4	ఎంఎంజీఎస్-III
		రెగ్యులర్ పొజిషన్		
3	CRPD/SCO/2023-24/26	డిప్యూటీ మేనేజర్ (సెక్యూరిటీ)/ మేనేజర్ (సెక్యూరిటీ)	42	ఎంఎంజీఎస్-II / ఎంఎంజీఎస్-III

దరఖాస్తు చేయడానికి మరియు ఫీజు చెల్లించడానికి ముందు అర్హత మరియు ఇతర వివరాలను నిర్ధారించడానికి బ్యాంక్ కెరీర్ వెబ్‌సైట్‌లో వివరణాత్మక ప్రకటనలను చూడండి. దరఖాస్తు చేయడానికి, మా కెరీర్ పేజీ (https://bank.sbi/ careers/ current-openings) చూడండి.

- ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లింపు తేదీ:
పోస్ట్ క్రమ సంఖ్య 1: 07.11.2023 నుండి 22.11.2023 వరకు
పోస్ట్ క్రమ సంఖ్య 2 & 3 : 07.11.2023 నుండి 27.11.2023 వరకు

స్థలం: ముంబయి
తేదీ: 07.11.2023
మహానిర్వహణాధికారి (ఆర్‌పీ & పీఎం)

విశ్వ సముద్ర ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: డి.నం.54-15-18/5, RS.No.448/1, ఫైడ్ హోటల్ దగ్గర, రింగ్ రోడ్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520008, ఇండియా. CIN: U74110AP2016PTC103954

ఫారం నం.INC-26
కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్ 2014 లోని రూల్ 30కి అనుగుణంగా
కేంద్ర ప్రభుత్వం (రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్) కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ సమక్షంలో
కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 లోని రూల్ 30 లోని సబ్-రూల్ (5) లోని క్లాజ్ (a) విషయంలో
మరియు
విశ్వసముద్ర ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, నమోదిత కార్యాలయం: డి.నం.54-15-18/5, RS No.448/1, ఫ్రైడ్ హోటల్ దగ్గర, రింగ్ రోడ్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520008, ఇండియా విషయంలో
.....పిటిషనర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంకు కంపెనీ నమోదిత కార్యాలయాన్ని మార్చుకొనుటకు కంపెనీకి వీలు కల్పించడానికి 07 నవంబర్ 2023, రోజున జరిగిన విశేష సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ యొక్క మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ మార్పును ధృవీకరించాలని కోరుతూ కంపెనీల చట్టం 2013 లోని సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వం, రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేయడానికి కంపెనీ ప్రతిపాదిస్తోందని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం ప్రతిపాదిత మార్పు ద్వారా ప్రభావితమయ్యే ప్రయోజనం గల ఎవరేని వ్యక్తి MCA-21 పోర్టల్ (www.mca.gov.in) లో invester complaint ఫారాన్ని పూర్తిచేయడం ద్వారా తెలియచేయవచ్చును లేదా బట్వాడా చేయడానికి కారణం కావచ్చును లేదా అతని/ఆమె ప్రయోజన స్వభావం మరియు వ్యతిరేకతకు కారణం తెలిపే అఫిడవిట్ మద్దతుతో అతని/ఆమె అభ్యంతరాలను రీజినల్ డైరెక్టర్, సౌత్ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500068, ఇండియా వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 14 రోజులలోగా రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపవలెను. ఒక కాపీని ఈ దిగువ పేర్కొన్న చిరునామాలోని నమోదిత కార్యాలయంలోని దరఖాస్తుదారు కంపెనీకి కూడా పంపవలెను.

విశ్వసముద్ర ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్
డి.నం.54-15-18/5, RS No.448/1, ఫ్రైడ్ హోటల్ దగ్గర, రింగ్ రోడ్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520008, ఇండియా
విశ్వసముద్ర ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
సం/-
డా॥ అనిల్ కుమార్ ఎండ్లూరి
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 01656402
తేది:18-11-2023
ప్రదేశం: విజయవాడ



శోకింపతగని వాటిని గూర్చి నీవు శోకించుచున్నావు.
గతులు కల్గిన మరియు గతులు లేని వాటిని గూర్చి పండితులు బాధపడరు.
– హైందవ ధర్మం

సాక్షి
శనివారం, 18 నవంబర్ 2023

పనికొచ్చే చర్చలేనా?!

ఎటుచూసినా ఘర్షణలు, బెదిరింపులే రివాజుగా మారిన ప్రపంచంలో... ఏడాదిగా మాటా మంతీ లేని రెండు పెద్ద దేశాలు ఒకచోట కూర్చుని చర్చించుకున్నాయంటే కాస్త వింతగానే అనిపిస్తుంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల మధ్య బుధవారం కాలిఫోర్నియాలో ద్వైపాక్షిక చర్చలు జరగటం, అందులో పురోగతి సాధించామని ఇద్దరూ చెప్పటం ఉపశమనం కలిగించే పరిణామమే. ఉపశమనం మాట అటుంచి ఇద్దరూ కలవటమే ఇప్పుడు పెద్ద వార్త. అంతకు మించి ఎవరూ పెద్దగా ఆశించలేదు. ఇరు దేశాల విభేదాలతో పోలిస్తే సాధించింది అతి స్వల్పం. వర్తమాన ఉద్రిక్త పరిస్థితుల్లో ఎంతోకొంత సాధించామని చెప్పుకోవటం బైడెన్, జిన్‌పింగ్‌లిద్దరికీ అవసరం. రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య దాదాపు రెండేళ్ల నుంచి యుద్ధం సాగుతోంది. కనుచూపు మేరలో అది చల్లారేలా లేదు. ఈలోగా గత నెలలో హమాస్ సాగించిన నరమేథంతో గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఇప్పటికి దాదాపు 12,000 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఏకపక్ష దాడులకు స్వస్తి చెప్పాలన్న వినతులను ఇజ్రాయెల్ బేఖాతరు చేస్తోంది. పర్యవసానంగా పశ్చిమాసియా ఉద్రిక్తంగా మారింది. ఈ రెండుచోట్లా కీలకపాత్ర పోషిస్తున్న రష్యా, ఇరాన్‌లను ఎలా ఎదుర్కోవాలో తెలియని అయోమయంలో అమెరికా వుంది. జో బైడెన్‌కు వచ్చే ఏడాది దేశాధ్యక్ష ఎన్నికలు రాబోతున్నాయి. ఆయన మరోసారి అదృష్టం పరీక్షించుకోవాలన్న ఆరాటంలో వున్నారు. అటు జిన్‌పింగ్‌కు సమస్యలు తక్కువేం లేవు. అమెరికాతో ఉద్రిక్తతలు పెరిగాక విదేశీ పెట్టుబడులు తరిగిపోయాయి. దశాబ్దాలపాటు ఎడతెగకుండా సాగిన ఆర్థిక పురోగతి మందగించింది. మితిమీరిన రుణభారంతో, రియలెస్టేట్ కుప్పకూలడంతో, ఎగుమతులు దిగజారటంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నేలచూపులు చూస్తోంది. ఇప్పటికే అమెరికా విధించిన ఆంక్షలు మరింత పెరగకుండా చూడటం, సాంకేతికత విక్రయంపై ఆ దేశం మరిన్ని ఆంక్షలు పెట్టకుండా చూసుకోవటం చైనాకు తక్షణావసరం. వివాదాలకు ఎక్కడో ఒకచోట ముగింపు లేకపోతే చైనా మరింత గడ్డుస్థితిలో పడుతుంది. నిజానికి దాన్ని దృష్టిలో వుంచుకునే 'దుందుడుకు దౌత్యం'లో సిద్ధహస్తులైన చైనా విదేశాంగమంత్రి కిన్ గాంగ్, రక్షణమంత్రి జనరల్ లీ షాంగ్‌ఫూలను హఠాత్తుగా తప్పించింది. వారిద్దరి ఆచూకీ ఇప్పటికైతే తెలియదు.

ఆ దేశాల అంతర్గత సమస్యలు, ఆ రెండింటిమధ్యా వున్న వివాదాల మాటెలావున్నా ఇప్పుడున్న అనిశ్చితిలో అమెరికా, చైనా రెండూ ముఖాముఖి చర్చించుకోవటం ప్రపంచానికి చాలా అవసరం. ఎందుకంటే ఆ రెండింటి మధ్యా తలెత్తే యుద్ధం అన్ని దేశాలకూ పెనుముప్పుగా పరిణమిస్తుంది. ఆర్థిక వ్యవస్థలన్నీ తలకిందులవుతాయి. నాలుగు గంటలపాటు జరిగిన చర్చల అనంతరం బైడెన్, జిన్‌పింగ్‌లిద్దరూ సైనిక ఉద్రిక్తతలు తలెత్తిన పక్షంలో నేరుగా సంభాషించుకునే సదుపాయాన్ని పునరుద్ధరించుకోవటానికి అంగీకరించినట్టు ప్రకటించారు. అప్పటి ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ నిరుడు తైవాన్ పర్యటించటాన్ని ఖండిస్తూ చైనా దీనికి స్వస్తిపలికింది. ఇది చెప్పుకోదగ్గ పురోగతే. అలాగే పర్యావరణ పరిరక్షణకు కలిసి పనిచేయాలనుకోవటం, పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో సమష్టిగా కృషి చేయాలనుకోవటం కూడా మంచిదే. అమెరికా, చైనా రెండూ ప్రపంచాన్ని కాలుష్యం బారిన పడేస్తున్న దేశాల జాబితాలో ఒకటి, రెండు స్థానాల్లో వున్నాయి. కాలుష్యంలో ఇద్దరి వాటా 38 శాతంగా వుంది. పారిశ్రామికీకరణకు ముందున్న ఉష్ణోగ్రతలకన్నా 1.5 డిగ్రీల సెల్సియస్ మించకుండా చూడాలన్నది పారిస్ ఒప్పందం సారాంశం. ముప్పు ముంచుకొస్తున్నా రెండు దేశాలూ అవతలి పక్షం అమలు చేశాకే ముందుకు కదులుతామని మొండికేయటంతో ఎలాంటి పురోగతీ లేకుండా పోయింది. ఇప్పటికే ప్రపంచ ఉష్ణోగ్రతలు 1.2 డిగ్రీల సెల్సియస్ పెరిగాయి. భూగోళం నలుమూలలా కార్చిచ్చులు, కరువులు, వరదలు వంటి వైపరీత్యాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారిస్తామనటం మంచిదే. అయితే కొత్తగా థర్మల్ విద్యుత్ కేంద్రాలు స్థాపించి మరో 366 గిగావాట్ల విద్యుదుత్పాదనకు చైనా వేసుకున్న ప్రణాళికల మాటేమిటి? దాన్ని రద్దు చేయటానికి ఆ దేశం అంగీకరించిందా? ఆ ఊసే లేనప్పుడు ఇలాంటి కంటితుడుపు ప్రకటనలవల్ల ఒరిగేదేమిటి? కృత్రిమ మేధకు సంబంధించిన సాంకేతికతల విషయంలో పారదర్శకంగా వుండాలని, పరస్పరం సహకరించుకోవాలని ఇరు దేశాల అధినేతలూ నిర్ణయించారు. కృత్రిమ మేధను సైనిక ప్రయోజనాల కోసం వినియోగించటం మొదలుపెడితే దాని పర్యవసానాలు తీవ్రంగా వుంటాయి. దేశాలమధ్య తీవ్ర ఉద్రిక్తతలు ఏర్పడే ప్రమాదం వుంటుంది.

అయితే ఈ అంశాలన్నిటిపైనా ఒప్పందాలేమీ లేవు. కేవలం నోటి మాటలే. వాటికి ముమ్ముందు రెండు దేశాలూ ఏపాటి విలువిస్తాయో తెలియదు. సమావేశానంతరం విడివిడి ప్రకటనలతో సరిపెట్టుకోవటం, కొన్ని గంటలు గడిచాక జిన్‌పింగ్‌ను ఉద్దేశించి 'ఆయనొక నియంత' అంటూ బైడెన్ వ్యాఖ్యానించటం, దానికి చైనా విదేశాంగ ప్రతినిధి అభ్యంతరం తెలపటం వాస్తవస్థితికి అద్దం పడుతోంది. తైవాన్, ఫిలిప్పీన్స్‌లతో చైనా లడాయి సరేసరి. తైవాన్‌కు 10,600 కోట్ల డాలర్ల సైనిక సాయం అందించటానికి సంబంధించిన తీర్మానం అమెరికన్ కాంగ్రెస్‌లో పెండింగ్‌లో వుంది. అది సాకారమైతే చైనాతో సంబంధాలు మొదటికొస్తాయి. ఇన్ని అవాంతరాలున్నా అధినేతలిద్దరూ ముఖాముఖీ మాట్లాడుకోవటం మంచిదే. ఇది ఉద్రిక్తతల ఉపశమనానికి తోడ్పడాలని ఆశించాలి.

ప్రశ్నకు బలాన్నిచ్చే కుల గణన

విశ్లేషణ



కంచ ఐలయ్య షెపర్డ్

కులాల వారీగా జనాభా విస్తృత కూర్పును బిహార్ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ గణన మొదటిసారిగా కులాల వారీగా పేదరికాన్ని స్పష్టంగా చూపిస్తోంది. కుల గణన అఖిల భారత స్థాయిలో జరిగిన తర్వాత మొత్తం రాజకీయ నిర్మాణం సమూల మార్పునకు లోనవుతుంది. సుప్రీంకోర్టు అన్ని రిజర్వేషన్లకు 50 శాతం పరిమితిని నైతిక ప్రాతిపదికన విధించింది. ఇటువంటి ప్రామాణికమైన గణాంకాలను కోర్టు ముందు ఉంచిన తర్వాత దానిని అనుసరించి వెళ్లాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే కులాల వారీగా లెక్కల సేకరణ మొదలు పెట్టింది. ఇప్పుడు బీజేపీ కూడా కుల గణన గురించి ఒక వైఖరిని తీసుకోవలసి వస్తుంది. కుల గణన అనే ప్రశ్నను ఇప్పుడు ఏ పార్టీ కూడా తప్పించుకోలేదు.

బిహార్ ప్రభుత్వం మొదటి దశలో కులాల వారీగా ఆ రాష్ట్రంలోని జనాభా విస్తృత కూర్పును విడుదల చేసింది. రాష్ట్రంలో ఓబీసీలు 63.13 శాతం ఉండగా, ముస్లిమేతర అగ్రవర్ణాల వారు 10 శాతం మాత్రమే ఉన్నారని ఈ గణాంకాలు చెబుతున్నాయి. వెనుకబడినవారు (27.13 శాతం), అత్యంత వెనుకబడినవారు (36 శాతం) కలిసి 63.13 శాతం ఉన్నారు. బ్రాహ్మణులు, భూమిహార్లు, కాయస్థులు, రాజపుత్రులు (క్షత్రియులు) ఉన్న జనరల్ విభాగంలోని జనాభా 15.52 శాతం మాత్రమే. కులాల వారీగా చూస్తే యాదవులు 14.27 శాతంతో అతిపెద్ద జనాభాగా ఉన్నారు. ఈ ఒక్క కులం ఆ రాష్ట్రంలో జనరల్ కేటగిరీ అంత పెద్దది. ముస్లిం జనాభాను వేరుచేస్తే, హిందూ ఓబీసీలు 50 శాతం ఉన్నారు.

కుల గణన ప్రభావం ఎలా ఉంటుంది?

సుప్రీంకోర్టు స్థాయిలో న్యాయపరమైన నిర్ణయాలలో ఈ కుల గణన ఎలా ఉంటుంది? సుప్రీంకోర్టు అన్ని రిజర్వేషన్లకు 50 శాతం పరిమితిని నైతిక ప్రాతిపదికన విధించింది. ఇటువంటి ప్రామాణికమైన గణాంకాలను కోర్టు ముందు ఉంచిన తర్వాత దానిని అనుసరించి వెళ్లాల్సి ఉంటుంది. కుల గణన అఖిల భారత స్థాయిలో జరిగిన తర్వాత మొత్తం రాజకీయ నిర్మాణం సమూల మార్పునకు లోనవుతుంది. కులాల వారీగా జనాభా లెక్కల సేకరణపై అన్ని పార్టీల్లోని ద్విజ కులాల నేతలు భయపడటానికి ఇదే కారణం.

కుల సామాజిక–ఆర్థిక, విద్యాపరమైన డేటా సిద్ధమైన తర్వాత ఓబీసీ రిజర్వేషన్లను 65 శాతానికి పెంచాలని బిహార్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈడబ్ల్యూఎస్(ఆర్థికంగా వెనుకబడిన వర్గాల) రిజర్వేషన్‌తో కలిపి ఇది 75 శాతానికి చేరుకుంటుంది. నితీశ్ కుమార్, తేజస్వి యాదవ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీజేపీ భావజాలంలో సంక్షోభాన్ని సృష్టిస్తుంది. అంతేకాకుండా, కనీసం ఒక రాష్ట్రం నుండి అయినా, తాను గతంలో పేర్కొన్న 50 శాతం పరిమితి వైపు తిరిగి చూసుకునేలా భారత న్యాయవ్యవస్థను ఇది ఒత్తిడికి గురిచేస్తుంది.

పేదరికం సూచికలు

బిహార్‌లో కులాల వారీగా పేదరికం స్థాయులను చూడండి: నెలకు 6,000 రూపాయల కంటే తక్కువ ఆదాయం సంపాదించేవారు ఏ రాష్ట్రంలోనైనా పేదవారిలో అత్యంత పేదలుగా లెక్కలోకి వస్తారు. అంటే, ఈ కుటుంబాలు సంవత్సరానికి రూ.72,000ల కంటే తక్కువ సంపాదిస్తున్నాయి. 21వ శతాబ్దపు ప్రపంచీకరణ ప్రపంచంలో, ఈ ఆదాయం ఇద్దరు పిల్లలతో కూడిన దంపతులను పోషించడం కష్టం. సాధారణంగా నాటి ప్రణాళికా సంఘం ఆర్థిక సర్వేలు, నేటి నీతి ఆయోగ్ సర్వేల ద్వారా తెలిసే దారిద్ర్య రేఖ ప్రకారం, బిహార్ అత్యంత పేదరికం ఉన్న రాష్ట్రంగా అందరికీ తెలుసు. దీని తర్వాత ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వస్తాయి. వీటిని 'బీమారు' రాష్ట్రాలు అని కూడా అంటారు.



బిహార్ కుల జనాభా గణన మొదటిసారిగా కులాల వారీగా పేదరికాన్ని స్పష్టంగా చూపిస్తోంది. దీని ప్రకారం ఎస్సీలు (42.93 శాతం) సంపూర్ణ పేదరికంలో ఉన్నారు. 42.7 శాతంతో ఎస్టీలు పేదరికంలో ఎస్సీలను అనుసరిస్తున్నారు. అత్యంత వెనుకబడిన తరగతులు(ఎంబీసీ) జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్నారు. పేదరికం పరంగా వారు 33.58 శాతం మంది ఓబీసీ వర్గాలకన్నా అధ్వాన్నంగా ఉన్నారు. అత్యంత పేదరికంలో 33.16 శాతం ఓబీసీలు ఉన్నారు. ఒక కులంగా అత్యధికంగా ఉన్న యాదవుల్లో 35.87 శాతం మంది పేదరికంలో ఉన్నారు.

బిహార్‌లో బ్రాహ్మణులు (25.32 శాతం), భూమిహార్లు (27.58 శాతం), రాజపుత్రులు (24.89 శాతం) కూడా పేదరికంతో ఎలా బాధపడుతున్నారో గణాంకాలు చూపుతున్నాయి. అతి తక్కువ పేదరికం ఉన్న కులం కాయస్థ. ఇందులో 13.38 శాతం మంది పేదరికంతో ఉన్నారు. ఏమైనప్పటికీ, చారిత్రకంగా అణచివేయబడిన కులాలు విద్య, కుల మూలధనం లేకుండా బాధపడుతున్నాయని మనం అర్థం చేసుకోవాలి. కులాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని మనం పరిశీలిస్తే, బిహార్‌లోని ఎస్సీ, ఎస్టీ, ఈబీసీలకు కేవలం రిజర్వేషన్లు కాకుండా చాలా సంక్షేమ చర్యలు అవసరం అని బోధపడుతుంది.

బిహార్‌లో వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో పారిశ్రామిక రాజధాని అనేది లేదు. రాష్ట్ర రాజధాని పట్నా(ప్రాచీన పాటలీపుత్ర)తో సహా దాని పట్టణ ప్రాంతాల్లోని ఆర్థిక చైతన్యం దక్షిణ భారత దేశంలోని ఒక జిల్లా ప్రధాన కార్యాలయ స్థాయికి కూడా సమీపంలో ఉండదు. రాష్ట్ర ఉత్పాదకతను పెంపొందించకపోతే, ఇంత విస్తారమైన పేద జనాభాను దారిద్ర్య రేఖ నుంచి బయటకు తేవడం అసాధ్యం.

జాతీయ పర్యవసానాలు

అనేక రాష్ట్రాలు ఇప్పుడు కులాల వారీగా గణాంకాలను సేకరించవలసి వస్తుంది. రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇప్పటికే కులాల వారీగా లెక్కలు సేకరించడం ప్రారంభించాయి. బిహార్ కుల గణన సమాచారం విడుదలైన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సమావేశంలో, తాము అధికారంలో ఉన్న చోట కులాల వివరాలను సేకరిస్తామని నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దశాబ్దానికి ఒకసారి సాధారణ జనాభా గణనలో కుల గణనను భాగం చేస్తామని పేర్కొంది.

ఈ కొత్త పరిణామం తన మానస పుత్రిక అయిన బీజేపీ ద్వారా దేశాన్ని పాలిస్తున్న ఆర్ఎస్ఎస్‌కు షాక్ కలిగించింది. కారణం సులభం. రిజర్వేషన్ వ్యవస్థను తొలగించడం, కుల గుర్తింపు గురించి ఎటువంటి చర్చనైనా నిషేధించడం దాని లక్ష్యం. సామాజిక ఇంజనీరింగ్ గురించి వారి ఆలోచన ఏమిటంటే– ముస్లింలతో, క్రైస్తవులతో పోరాడటానికి హిందువులు ఐక్యం కావాలి. కుల గుర్తింపులను విస్తరించ కూడదనీ, ద్విజ నియంత్రణలో ఉన్న సనాతన ధర్మంలో సంక్షోభాన్ని సృష్టించకూడదనీ దళిత, శూద్ర ప్రజానీకాన్ని ఒప్పించడమే వారి విధానం.

2014 ఎన్నికలలో ఓటు ప్రయోజనాల కోసం నరేంద్ర మోదీ తన ఓబీసీ గుర్తింపును ఉపయోగించుకోవడానికి ఆర్ఎస్ఎస్ చాలా అయిష్టతతో అనుమతించింది. రాజకీయ చర్చల్లో కుల ప్రశ్నలకు తావులేకుండా, నిరంతరం ముస్లిం బుజ్జగింపులు, ముస్లిం శత్రుత్వం, పాకిస్తాన్ మొదలైనవాటిని ఉపయోగించి గుజరాత్‌ను నిర్వహించినట్లు మోదీ దేశాన్ని నిర్వహిస్తారని వారు భావించారు.

కానీ భారతదేశం గుజరాత్ కాదు. మోదీ కుల గుర్తింపు, కుల గుర్తింపులపై ఆధారపడిన ఆయన ఓట్ల సమీకరణ అనేవి... ఉత్తర భారతదేశంలో, ప్రత్యేకించి ఉత్తర ప్రదేశ్‌లో కుల గుర్తింపు సమస్యను తార్కిక ముగింపు వైపునకు నెట్టడానికి మండల్ అనుకూల వాదులకు చోదక శక్తిగా ఉంటున్నాయి.

ఇప్పుడు ఆర్ఎస్ఎస్, బీజేపీ కుల గణన గురించి ఒక వైఖరిని తీసుకోవలసి వస్తుంది. అలా తీసుకోలేదంటే, మొత్తం శూద్ర, ఓబీసీ ప్రజానీకం ఇంతకాలం తమ ఓటు శక్తిని ద్విజ శక్తిని సుస్థిరం చేయడానికి మాత్రమే వారు ఉపయోగించుకున్నారని గ్రహిస్తారు. తమ ప్రభుత్వం 27 మంది ఓబీసీలను మంత్రులుగా చేసిందని 2023 రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మోదీ పదే పదే చెబుతున్నారు. కుల గణన హిందూ సమాజాన్ని విడదీస్తుందని కూడా ఆయన చెబుతున్నారు. చారిత్రకంగా అణచివేయబడిన ఓబీసీలను క్షేత్రస్థాయిలో ఉద్ధరించకూడదని మాత్రమే ఇలాంటి వాదనలు తెలియజేస్తాయి. కుల గణన అంటే, ప్రతి సామాజిక బృందం వాస్తవ స్థితి ప్రాతిపదికన వనరుల కేటాయింపు, సంక్షేమ ప్రణాళికల ప్రశ్న. ఇప్పుడు కుల గణన అనే ప్రశ్నను ఏ పార్టీ కూడా తప్పించుకోలేదు.

వ్యాసకర్త ప్రముఖ రచయిత, సామాజిక కార్యకర్త

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

ఉపయోగం తెలియదా?



ఒక బెంగళూరు రెస్టారెంట్లో పెనం మీద చీపురు వాడారని ఒక ఉత్తరాది టీవీ గోల! అరే, అది 'కొబ్బరి చీపురు'. దాన్ని పెనం మీద వాడటానికే ఉపయోగిస్తారు. మరిదేనికీ వాడరు. దక్షిణ భారతదేశంలో అది సాధారణమే. ఇలాంటివి తెలుసుకొని ప్రచారం చేస్తే మంచిది.

– అద్వైత్, క్రానికలర్

వాస్తవం వేరే!



ఇజ్రాయెల్ అంతం కావాలని భావించే పాలస్తీనియన్లు ఉన్నారు; పాలస్తీనియన్ల నరమేధం కొనసాగాలని కోరుకునే ఇజ్రాయెలీలు ఉన్నారు. గత నెల రోజులుగా ఇలాంటి గొంతుకలు సామాజిక మాధ్యమాల్లో పదునెక్కాయి. కానీ వీళ్లు ఇరుపక్షాల జనపు కాంక్షలను కూడా ప్రతిబింబించరు. ఇలాంటి వాళ్లను నిరోధించాలి.

– ఇయాన్ బ్రెమ్మర్, పొలిటికల్ సైంటిస్ట్


గ్రేట్ రోహిత్



సంకల్పం, నిస్వార్థం అనేవి పరామితులు అయితే, ప్రపంచ కప్‌లో ఉత్తమ బ్యాటర్ రోహిత్ శర్మ. గొప్ప కెరియర్‌లో ఉండగా, ఇంత ఆలస్యంగా తమ సంకల్పాన్నీ, ఆడే తీరునూ కొద్దిమంది టాప్ క్రీడాకారులు మాత్రమే మార్చుకోగలరు. 2022 టీ–20 సెమీ ఫైనల్ తర్వాత రోహిత్ తనను మార్చుకోగలిగారు.

– జాయ్ భట్టాచార్య, క్విజ్ నిర్వాహకుడు

ప్రాణాంతక సమస్య



మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన తేవడం కోసం పంజాబ్ వ్యాప్తంగా నడవాలని నేను ఆలోచన చేస్తున్నాను. యువకులు ప్రాణాలు కోల్పోతుంటే, దీన్ని ప్రభుత్వాలకు వదిలేసి ఊరికే చూస్తూ కూర్చోలేము.

– ఖుశ్వంత్ సింగ్, రచయిత

మనం నయమే!



అన్ని అంశాలనూ పరిగణన లోకి తీసుకుంటే, మన కాలపు అత్యంత వినాశక ప్రపంచ సంక్షోభం అయిన ఉక్రెయిన్ యుద్ధంపై మిగిలిన దేశాలతో పోల్చితే ఇండియా చక్కగా వ్యవహరించింది.

– స్టాన్లీ జానీ, కాలమిస్ట్

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

మన కాలపు వజ్రాయుధుడు

సందర్భం



పెనుగొండ లక్ష్మీ నారాయణ

'జన్మనెత్తిన మానవునకు/ జీవితమే పరమ ధనం/ అయితే అది ఒక మారే అతనికొసగబడిన వరం' అన్న జీవిత సత్యం తెలిపిన భౌతికవాది ఆవంత్స సోమసుందర్. తన 92 సంవత్సరాల జీవిత కాలంలో ఏడున్నర దశాబ్దాలు జాతిహితం కోసం ఉద్యమ స్థాయిలో రచనా వ్యాసంగం కొనసాగించిన అభ్యుదయ సాహితీవేత్త.

సోమసుందర్ 1949 విరోధినామ సంవత్సర ఉగాదినాడు 'వజ్రాయుధం' ప్రతిని అందుకొని మే 8న ఆవిష్కరణ గావించారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తరపున కళాకేళి ప్రచురణగా అందించారు. 1950 ఫిబ్రవరి 26న ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం కమ్యూనిస్టు సాహిత్యం అన్న కారణంతో వజ్రా యుధాన్ని నిషేధించింది. 1956లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ నిషేధాన్ని ఎత్తివేసింది.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజాపక్షం వహించి సోమసుందర్ రాసిన వజ్రాయుధ కవిత్వం తెలుగునాట దశదిశలా మార్మోగింది. 'ఒక వీరుడు మరణిస్తే/ వేల కొలది ప్రభవింతురు/ ఒక నెత్తుటి బొట్టు తోనె/ ప్రళయాగ్నులు ప్రజ్వరిల్లు!' కవితా చరణాలు గోడమీద నినాదాలైనాయి. ప్రజల నోట ప్రతిధ్వనించాయి. పోరాట స్ఫూర్తిని రగిలించాయి. నిజాం నవాబును తీవ్రంగా హెచ్చరించిన కవితా సంపుటి వజ్రాయుధం. ఆ కాలంలో సోమసుందర్ పేరును ఎందరో వామపక్షాభిమానులు తమ బిడ్డలకు పెట్టుకున్నారు. అది ఆయన తన జీవిత కాలంలోనే అందుకున్న మహోన్నత గౌరవం.



ఆవంత్స సోమసుందర్

తన చరిత్ర తనే పఠించి ఫక్కున నవ్వింది ధరణి / తన గాథను తనే స్మరించి భోరున ఏడ్చింది ధరణి' ఇలా గతితార్కిక భౌతికవాద దృక్పథంతో వలస కాలం నుండి ప్రపంచీకరణ దాకా వచ్చిన పరిణామాలన్నింటినీ ప్రగతిశీల దృష్టితో నమోదు చేసిన రచయిత సోమసుందర్. కమ్యూనిస్టు కార్యకర్తగా జైలుశిక్షను అనుభవిస్తున్న కాలంలో క్రిస్టోఫర్ కాడ్వెల్ రచన 'ఇల్యూజన్ అండ్ రియాలిటీ'ని పదేపదే అధ్యయనం చేసి 'భ్రాంతి–వాస్తవికత' తదనంతర కాలంలో అందించారు. ప్రముఖ మార్క్సిస్ట్ విమర్శకులు జార్జి థాంప్సన్ రచనను 'మార్క్సిజం–కవిత్వం'గా అందించిన మార్క్సిస్టు విమర్శకుడు సోమసుందర్.

తన గురుదేవులు దేవులపల్లి కృష్ణశాస్త్రి కవితా దీపాల వెలుగులను లోకంలో ప్రకాశింపజేశారు. 'గురజాడ గురుత్వాకర్షణ శక్తి'ని కీర్తిస్తూ అక్షరార్చన చేశారు. సోమ దీర్ఘ కవిత 'మేఘరంజని' (1958) తెలుగులో తొలి ప్రేమకావ్యంగా పరిశోధకుల గుర్తింపు పొందింది. 'కలలు – కన్నీళ్లు' శీర్షికన తన ఆత్మకథను ఒక సాహిత్య చారిత్రక గ్రంథంగా వెలువరించారు. పీఠికాపురవాసి అయిన సోమసుందర్ ఎందరి పుస్తకాలకో విలువైన పీఠికలను సమకూర్చటం ఒక చరిత్ర.

సంగీత స్రష్టలను కళాత్మకంగా 'హంస ధ్వని' ద్వారా పరిచయం చేశారు. 'కెరటాలు–కిరణాలు' శీర్షికన దేశవిదేశాల సాహితీవేత్తలనూ మన ముందుంచారు. 'సాహిత్యంలో సంశయ కల్లోలాలు' ద్వారా యువ సాహితీ వేత్తల సంశయాలను తొలగించారు. 'చరమ దశాబ్దిలో కవితా రసాబ్ది' ద్వారా యువ సాహితీ వేత్తల భుజాలు తట్టారు. చివరి దశలో వారు పునర్ముద్రించిన 'శరచ్చంద్రిక' కాంతులు ప్రసరిస్తూనే ఉన్నాయి.

ఆచార్య రాచపాళెం అన్నట్లు సోమసుందర్ తెలుగు సాహిత్యానికి సాహిత్య రచన, సాహిత్య ప్రచురణ, సాహిత్య ప్రచారం, సాహిత్య ప్రోత్సాహం రూపంలో సేవలు అందించారు. 'కళాకేళి' పత్రిక ద్వారా ప్రజా సాహిత్యాన్ని ప్రోత్సహించారు. సోమసుందర్ తన సాహిత్య కృషికి గుర్తింపుగా తెలుగు విశ్వవిద్యాలయం నుండి డి.లిట్ అందుకున్నారు. ఎన్నో పురస్కారాలు పొందారు. తన జన్మదినం నాడు సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ పక్షాన తనకు నచ్చిన, తాను మెచ్చిన సాహితీవేత్తలకు సత్కరించారు.

అభ్యుదయ సాహిత్యోద్యోమ ప్రచారంలో తెలుగు నేలంతటా, దేశమంతటా, విదేశాలలోనూ పర్యటించిన సోమసుందర్ 'అరసం' అధ్యక్షవర్గ సభ్యునిగా, గౌరవాధ్యక్షునిగా దశాబ్దాలపాటు విలువైన సేవ లందించారు. సాహిత్యం కోసం తన సమస్తాన్నీ ధారపోసిన సోమసుందర్ నేత్రాలనూ, భౌతిక కాయాన్ని సమాజానికే సమర్పించి, మన తరానికి మార్గదర్శి అయినారు.

వ్యాసకర్త అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు

(రేపటి నుంచి పిఠాపురంలో సోమసుందర్ శతజయంతి ఉత్సవాలు ప్రారంభం)

దిగ్విజయంగా సాధికార యాత్రలు!

అభిప్రాయం



డా॥ పూనూరు గౌతమ్ రెడ్డి

సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో అందించేందుకు 'స్పందన', 'సురక్ష', 'నగదు బదిలీ', 'నవరత్నాలు' వంటి అనేక కార్యక్రమాలు, పథకాలతో జగన్ పాలన కొనసాగుతోంది. సురక్ష కార్యక్రమం పెట్టి అధికారులే ప్రజల ఇళ్లకు వెళ్లి 9 రకాల సర్టిఫికేట్లను ఉచితంగా ఇచ్చి, సంక్షేమ పథకాలను అందజేసిన బృహత్తర కార్యక్రమం ప్రజల మన్ననలు అందుకొంది. దీంతో 'ఆరోగ్య సురక్ష' కార్యక్రమం ప్రారంభించింది ప్రభుత్వం. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, ఆరోగ్య క్యాంపులు నిర్వహించడం, ఉచితంగా మందులు అందించడం ప్రజలకు మరింత మేలు చేసింది. ఈ క్రమంలోనే 'సామాజిక సాధికార యాత్ర'లు, 'వై ఏపీ నీడ్స్ జగన్?' అనే మరో రెండు కార్యక్రమాలు ప్రస్తుతం రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణంలో సాగుతున్నాయి.

అక్టోబరు 26 నుండి 'సామాజిక సాధికార యాత్ర' పేరుతో మూడు ప్రాంతాల్లోనూ బస్సు యాత్రలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మొదటి విడతగా 39 నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం పూర్తయ్యింది. రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్ చేసిన మేలును వివరించడానికే ఈ యాత్ర చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ, ఐబీ సిలబస్‌ను ప్రవేశ పెడితే పేద పిల్లలు వృద్ధిలోకి వచ్చి సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని పెత్తందార్లు గగ్గోలు పెట్టారు. చివరకు సీఆర్‌డీఏ పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాలిస్తే... అక్కడికి వారొస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని పెత్తందార్లు ఏకంగా కోర్టుల్లో వాదించారు.

జగన్ చర్యల వల్లే రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. ఆయన నాయకత్వాన్ని పటిష్ఠ పరుస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఒక్కతాటి పైకి వచ్చి పేదలకు–పెత్తందార్లకు మధ్య జరిగే యుద్ధంలో చేయి చేయి కలిపి జగనన్నకు అండగా నిలుస్తామని ప్రతిన బూనుతున్నారు. 'నిజం గెలవాల'ని యాత్ర చేపట్టిన భువనేశ్వరి నిజాలు చెప్పకుండానే మధ్యలోనే యాత్ర ఆపేసిన పరిస్థితి! 'యువ గళం' పేరుతో లోకేష్ చేస్తున్న యాత్ర ఏమైందో ఎవరికీ తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.



ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను బాబు ఓటు బ్యాంకుగానే చూశారు. రాష్ట్ర జనాభాలో సుమారు 70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలున్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల్లో వెలుగులొచ్చాయి. సంక్షేమం, అభివృద్ధి పథకాలతో వారి జీవన ప్రమాణాలు మెరుగ వుతున్నాయి. జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచినీ, సాధికార న్యాయాన్నీ తెలియజేసేలా ముందుకు సాగుతోంది యాత్ర.

'వై ఏపీ నీడ్స్ జగన్?' (ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమానికి కూడా ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. నాలుగున్నరేళ్లుగా చేసిన మంచిని వివరించడంతోపాటు గతంలో అధికారంలో ఉండగా చంద్రబాబు–పవన్ కల్యాణ్ జోడీ చేసిన మోసాలను గుర్తు చేయడం, ఇప్పుడు మళ్లీ అదే జోడీ సుపరిపాలనను అడ్డుకోవడానికి వస్తున్నారనే విషయాన్ని చెప్పడమే లక్ష్యంగా 'వై ఏపీ నీడ్స్ జగన్?' కార్యక్రమం మొదలయ్యింది. ఈ నెల 9వ తేదీ నాడు 26 జిల్లాల్లో 660 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో భారీ జనసందోహం మధ్య ఘనంగా ప్రారంభమైంది. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుల నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, గృహసారథులు ఇంటింటా ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

నాలుగున్నరేళ్లలో జగన్ సంక్షేమ పథకాల ద్వారా చేసిన మంచినీ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపడాన్నీ వివరిస్తూ 24 పేజీలతో రూపొందించిన పుస్తకాన్ని ప్రతి ఇంటికీ అందిస్తూ వస్తున్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు–పవన్‌లు ఇచ్చిన హామీలను 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ ఇచ్చిన హామీల అమలు తీరుతో పోల్చుతూ నేతలు వివరిస్తున్నప్పుడు... మోసం చేసిన చంద్రబాబు, పవన్‌ల మాటలను నమ్మం అంటూ ప్రతి ఇంటి అక్కచెల్లెమ్మలూ, అన్నదమ్ములూ, అవ్వాతాతలూ ప్రతిస్పందిస్తున్నారు. మంచి చేసిన జగన్ వెంటే నడుస్తామంటూ 'ప్రజాతీర్పు' పుస్తకంలో తమ అభిప్రాయాన్ని నమోదు చేయించి 'అపు బాబూ నాటకం.. జగనే మా నమ్మకం' అంటూ నినదిస్తున్నారు.

విప్లవాత్మక పరిపాలనను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్న దుష్ట శక్తుల ఆట కట్టిస్తామంటూ ప్రతిన బూనుతున్నారు. మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారు.

వ్యాసకర్త వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు । 98481 05455

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయణం, శరదృతువు, కార్తీక మాసం, **తిథి:** శు.పంచమి ఉ.9.47 వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** ఉత్తరాషాఢ రా.1.18 వరకు, తదుపరి శ్రవణం, **వర్జ్యం:** ఉ.10.07 నుండి 11.36 వరకు, తదుపరి తె.5.03 నుండి 6.34 వరకు (తెల్లవారితే ఆదివారం), **దుర్ముహూర్తం:** ఉ.6.11 నుండి 7.39 వరకు, **అమృతఘడియలు:** రా.7.11 నుండి 8.44 వరకు, నాగపంచమి : **రాహుకాలం:** ఉ.9.00 నుండి 10.30 వరకు, **యమగండం:** ప.1.30 నుండి 3.00 వరకు, **సూర్యోదయం:** 6.09, **సూర్యాస్తమయం:** 5.21.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం.

Ref. No.C1/164/2023. Dt.16-11-2023.

ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, తూర్పుమెట్ట గ్రామము సంబంధి ప్రజా ప్రయోజనముకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

గ్రామం: తూర్పుమెట్ట — మండలం: వేలేరుపాడు

వరుస సంఖ్య	రి.సర్వే. నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడములు	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	2-5	చిప్పడి సీతమ్మ భర్త లక్ష్మయ్య	పుంజ	కుంజ బొజ్జి	గుట్ట	చిప్పడి దుర్గయ్య	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	సీతాఫలం -2
2	గ్రామ కంఠం	---	4-69	చిప్పడి దుర్గయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	కుంజ బొజ్జి	గుట్ట	ఖాళీ స్థలం	చిప్పడి సీతమ్మ	వంట పాక	---
3	గ్రామ కంఠం	---	4-67	కుంజ గంగులు తండ్రి బొండు	పుంజ	గుట్ట	గుట్ట	కుంజ బొజ్జి	గుట్ట	తాటాకు ఇల్లు	సీతాఫలం-2, కుంకుడు -1
4	గ్రామ కంఠం	---	4-66	కుంజ బొజ్జి తండ్రి బొండు	పుంజ	కొలూరి వెంకమ్మ	చిప్పడి సీతమ్మ	దారి	కుంజ గంగులు	ఏసి షీట్ విత్ బ్యాంబో వాల్స్, పశువుల పాక, ధాన్యపు నిల్వ గది, వంట పాక	చింత -1
5	గ్రామ కంఠం	---	4-65	కొలూరి వెంకమ్మ తండ్రి కన్నయ్య	పుంజ	కొలూరి శేఖర్	కొలూరి రాజా	దారి	కొలూరి సురేష్	థార్డ్ విత్ బ్యాంబో వాల్స్	చింత -1
6		---	4-65	కొలూరి సురేష్ తండ్రి కన్నయ్య	పుంజ	గుట్ట	కుంజ బొజ్జి	కొలూరి వెంకమ్మ	కుంజ గంగులు	ఏసి షీట్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ వాల్స్	సీతాఫలం -15, వేప -1
7	గ్రామ కంఠం	---	4-70	కొలూరి రాజా తండ్రి కన్నయ్య	పుంజ	కొలూరి వెంకమ్మ	కుంజ బొజ్జి	దారి	కొలూరి సురేష్	థార్డ్ విత్ బ్యాంబో వాల్స్, సి.సి ఫ్లోర్	కుంకుడు -1
8	గ్రామ కంఠం	---	2-8	కుంజ వెంకయ్య తండ్రి బొండు	పుంజ	కొలూరి రామారావు	గుట్ట	కొలూరి తిరుపతి రావు	కుంజ వీర స్వామి	తాటాకు ఇల్లు వెదురుతో గోడలు, మేకల పాక	బాదం-1, నెమలి-1
9	గ్రామ కంఠం	---	2-8	కుంజ వీరాస్వామి తండ్రి వెంకయ్య	పుంజ	కొలూరి రామారావు	ఖాళీ స్థలం	కుంజ వెంకయ్య	కొలూరి మంగ	తాటాకు ఇల్లు సిమెంట్ గోడలతో	సీతాఫలం -1
10	గ్రామ కంఠం	---	4-72	చిప్పడి లక్ష్మణరావు తండ్రి దుర్గయ్య	పుంజ	కొలూరి వెంకటేష్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	థార్డ్ విత్ బ్యాంబో వాల్స్ మరియు మట్టిగోడలు, వంట పాక	చింత-1, మునగ-1, జామ -1
11	గ్రామ కంఠం	---	4-73	కొలూరి వెంకటేష్ తండ్రి రామయ్య	పుంజ	కొలూరి చిట్టి బాబు	కొలూరి లక్ష్మణ్ రావు	ఖాళీ స్థలం	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	--
12	గ్రామ కంఠం	---	4-73	కొలూరి చిట్టిబాబు తండ్రి వెంకటేష్	పుంజ	సరియం జన్నయ్య	కొలూరి వెంకటేష్	ఖాళీ స్థలం	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	---
13	గ్రామ కంఠం	---	4-48	కొలూరి శేఖర్ తండ్రి వెంకటేష్	పుంజ	కరటం వెంకయ్య	ఖాళీ స్థలం	దారి	గుట్ట	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	తాటి -1, బాదం -1
14	గ్రామ కంఠం	---	4-75	సరియం జన్నయ్య తండ్రి మల్లయ్య	పుంజ	సరియం మల్లేష్	కొలూరి చిట్టిబాబు	ఖాళీ స్థలం	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	నిమ్మ -1
15	గ్రామ కంఠం	---	4-76	సరియం మల్లేష్ తండ్రి జన్నయ్య	పుంజ	కొలూరి గంగులు	సరియం జన్నయ్య	ఖాళీ స్థలం	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	చింత -1
16	గ్రామ కంఠం	---	4-59	కరాటం వెంకయ్య తండ్రి గంగులు	పుంజ	కరటం సురేష్	కొలూరి శేఖర్ రావు	దారి	కొలూరి తిరుపతి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో, సి సి ఫ్లోరింగ్ సిమెంట్ గోడలు, వంట పాక, పశువుల పాక	తాటి -1
17	గ్రామ కంఠం	---	4-60	కరాటం సురేష్ తండ్రి వెంకయ్య	పుంజ	చిప్పడి సూరయ్య	కరటం వెంకయ్య	దారి	కొలూరి ముత్తమ్మ	తాటాకు ఇల్లు మట్టి గోడలతో	---
18	గ్రామ కంఠం	---	4-61	కొలూరి తిరుపతిరావు తండ్రి కన్నయ్య	పుంజ	కొలూరి ముత్తమ్మ	కరటం వెంకయ్య	కరటం వెంకయ్య	కుంజ వెంకయ్య	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	---
19	గ్రామ కంఠం	---	2-23 /1	కుంజ మల్లయ్య తండ్రి బొండు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కొలూరి రాజాష్	రోడ్డు	తాటాకు ఇల్లు, పశువుల పాక	---
20	గ్రామ కంఠం	---	2-40 /2	కొలూరి రామారావు తండ్రి కన్నయ్య	పుంజ	చిప్పడి సూర్య రావు	కుంజ వెంకయ్య	కుంజ బాబు రావు	ఖాళీ స్థలం	ఏసి షీట్, బ్యాంబో వాల్స్, సిసిఫ్లోరింగ్, ఫుడ్ స్టోరేజ్, వంట పాక, మేకల పాక, పశువుల పాక	చింత -1
21	గ్రామ కంఠం	---	4-58	కొలూరి ముత్తమ్మ తండ్రి కన్నయ్య	పుంజ	కొలూరి రామ రావు	కుస తిరుపతి	కరటం సురేష్	కుంజ వెంకయ్య	తాటాకు ఇల్లు	సీతాఫలం -1
22	గ్రామ కంఠం	---	4-79	కొలూరి గంగులు తండ్రి గరటయ్య	పుంజ	ఖాళీ స్థలం	కొలూరి ఎర్రయ్య	ఖాళీ స్థలం	కొలూరి ముత్యాలు	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో, పశువుల పాక	గానుగ -1, చింత -1
23	గ్రామ కంఠం	---	4-79	కొలూరి ముత్యాలు తండ్రి గంగులు	పుంజ	చిప్పడి బాబు రావు	కొలూరి మల్లేష్	కొలూరి గంగులు	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో, సి సి ఫ్లోరింగ్	---
24	గ్రామ కంఠం	---	4-78	చిప్పడి వెంకమ్మ భర్త జిన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	కొలూరి ముత్యాలు	చిప్పడి బాబురావు	దారి	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
25	గ్రామ కంఠం	---	4-77	చిప్పడి బాబురావు తండ్రి బ్రహ్మయ్య	పుంజ	కొలూరి శ్రీను	కొలూరి ముత్యాలు	ఖాళీ స్థలం	దారి	తాటాకు ఇల్లు	చింత -1
26	గ్రామ కంఠం	---	2-17 /1	చిప్పడి చందు తండ్రి సూర్యారావు	పుంజ	ఖాళీ స్థలం	చిప్పడి సూర్య రావు	దారి	కొలూరి రామ రావు	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	---
27	గ్రామ కంఠం	---	2-17 /1	చిప్పడి సూర్యారావు తండ్రి వీర భద్రుడు	పుంజ	ఖాళీ స్థలం	కరటం సురేష్	దారి	చిప్పడి చందు	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	తాటి -1, సీతాఫలం -1, ఆరే -1, నెమలి -1
28	గ్రామ కంఠం	---	4-55	కుంజ బాబురావు తండ్రి బొండు	పుంజ	ఖాళీ స్థలం	కొలూరి బాబు రావు	దారి	కుంజ వెంకమ్మ	తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్	చింత -1, జామ -1, బొప్పాయి
29	గ్రామ కంఠం	---	4-54	కుంజ వెంకమ్మ భర్త బొండు	పుంజ	ఖాళీ స్థలం	కొలూరి రామ రావు	కుంజ బాబు రావు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
30	గ్రామ కంఠం	---	4-44	కొలూరి హేమంత్ తండ్రి కన్నయ్య	పుంజ	కొలూరి కన్నయ్య	కొలూరి బాబు రావు	కొలూరి కృష్ణ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్	నెమలి -1, సపోట -1
31	గ్రామ కంఠం	---	4-57	కొలూరి కృష్ణ తండ్రి కన్నయ్య	పుంజ	కొలూరి శ్రీను	దారి	ఖాళీ స్థలం	దారి	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	వేప -1, సీతాఫలం -1, బాదం -1, నిమ్మ-1
32	గ్రామ కంఠం	---	2-27	కొలూరి శ్రీను తండ్రి కన్నయ్య	పుంజ	చిప్పడి నాగేశ్వర రావు	చిప్పడి బాబు రావు	ఖాళీ స్థలం	కొలూరి కృష్ణ	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక	చింత -1, సీతాఫలం -1, జామా -1, నెమలి -2, బొప్పాయి-1
33	గ్రామ కంఠం	---	4-50	కొలూరి కన్నయ్య తండ్రి బొజ్జి	పుంజ	కొలూరి నాగమణి	కొలురు కృష్ణ	చిప్పడి చిన్న వెంకయ్య	కొలూరి వెంకటేష్	తాటాకు ఇల్లు, మేకల పాక	---
34	గ్రామ కంఠం	---	4-50	కొలూరి వెంకేష్ తండ్రి కన్నయ్య	పుంజ	కొలురు నాగమణి	కొలూరి హేమంత్	కొలూరి కన్నయ్య	వాటర్ ట్యాంక్	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
35	గ్రామ కంఠం	---	4-34	కొలూరి నాగమణి భర్త రవి బాబు	పుంజ	ఖాళీ స్థలం	కొలూరి కన్నయ్య	సరియం దుర్గమ్మ	కొలూరి రామమ్మ	తాటాకు ఇల్లు, ఏసి షీట్ విత్ మడ్ వాల్స్, సిసిఫ్లోరింగ్	సీతాఫలం -1, జమా -1
36	గ్రామ కంఠం	---	4-25	సరియం సింగయ్య తండ్రి ముత్యాలు	పుంజ	దారి	దారి	చిప్పడి ప్రసాద్	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఫుడ్ స్టోరేజ్	---
37	గ్రామ కంఠం	---	4-33	సరియం దుర్గమ్మ భర్త వెంకటేష్	పుంజ	దారి	కొలూరి కన్నయ్య	చిప్పడి చిన్న వెంకయ్య	కొలూరి నాగ మణి	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	తాటి -1, జామా-1, నిమ్మ -1
38	గ్రామ కంఠం	---	4-26	చిప్పడి ప్రసాద్ తండ్రి చిన్న వెంకయ్య	పుంజ	దారి	దారి	కంగాల ముత్యాలు	సరియం సింగయ్య	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	నిమ్మ -1
39	గ్రామ కంఠం	---	4-32	చిప్పడి వెంకయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	దారి	కొలూరి శ్రీను	కంగాల శివ	సరియం దుర్గమ్మ	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకల పాక, వంటపాక	బొప్పాయి -1
40	గ్రామ కంఠం	---	4-116	కంగల శివ తండ్రి ముత్యాలు	పుంజ	దారి	కొలూరి శ్రీను	చిప్పడి నాగేశ్వర రావు	చిప్పడి వెంకయ్య	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	టేకు-1, జామా-1, సీతాఫలం-1
41	గ్రామ కంఠం	---	4-28	చిప్పడి రాజా తండ్రి చిన్నయ్య	పుంజ	దారి	దారి	ఖాళీ స్థలం	కంగాల ముత్యాలు	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, ఏసి షీట్	చింత -1, మేడి -1
42	గ్రామ కంఠం	---	4-31	చిప్పడి నాగేశ్వర రావు తండ్రి చిన్నయ్య	పుంజ	దారి	ఖాళీ స్థలం	చిప్పడి శ్రీకాంత్	కంగాల శివ	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	సీతాఫలం -1, జామా -1
43	గ్రామ కంఠం	---	4-30	చిప్పడి శ్రీకాంత్ తండ్రి నాగేశ్వర రావు	పుంజ	దారి	ఖాళీ స్థలం	చిప్పడి నాగేశ్వర రావు	కంగాల శివ	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	---
44	గ్రామ కంఠం	---	4-12	చిప్పడి నారాయణ తండ్రి లక్ష్మయ్య	పుంజ	చర్చి	దారి	ఖాళీ స్థలం	సోడే కన్నయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక	మొదిగ-1, వేప -1, చింత -1, నిమ్మ -1, జామా -1
45	గ్రామ కంఠం	---	4-13	సోడే కన్నయ్య తండ్రి బొజ్జి	పుంజ	దారి	దారి	చిప్పడి నారాయణ	కొలూరి బొజ్జి	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక	సీతాఫలం -1, తాడి -1
46	గ్రామ కంఠం	---	4-11	సోడే బొజ్జి తండ్రి కన్నయ్య	పుంజ	దారి	దారి	చర్చి	కొలూరి లక్ష్మణ్ రావు	తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, సిమెంట్ వాల్స్	సీతాఫలం -3
47	గ్రామ కంఠం	---	4-10	కుంజ నాగమ్మ భర్త వెంకయ్య	పుంజ	సోడే ముత్యాలు	దారి	ఖాళీ స్థలం	సోడే వెంకట్రావు	తాటాకు ఇల్లు, వెదురు గోడలు, సి సి ఫ్లోరింగ్, వంటపాక, మేకలపాక	---
48	గ్రామ కంఠం	---	4-2	సోడే ముత్యాలు	పుంజ	గోదావరి	దారి	ఖాళీ స్థలం	సోడే వెంకట్రావు	తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, మట్టిగోడలు, ధాన్యపు నిల్వల గిడ్డంగి, వంటపాక, మేకల పాక	వేప -1, గానుగ -1, టేకు -1
49	గ్రామ కంఠం	---	4-9	సోడే వెంకట్రావు తండ్రి కృష్ణ మూర్తి	పుంజ	సోడే ముత్యాలు	దారి	కుంజ నాగమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకలపాక, పశువుల పాక	టేకు -1, తాటి -1
50	గ్రామ కంఠం	---	4-4	చిప్పడి దేశయ్య తండ్రి వీరయ్య	పుంజ	గోదావరి	సోడే జోగారావు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	---
51	గ్రామ కంఠం	---	4-18	కొలూరి పెద బుజ్జి తండ్రి లక్ష్మయ్య	పుంజ	కొలూరి సీతా రాముడు	ఖాళీ స్థలం	కొలూరి సత్తి రాజు	కుంజ మరయ్య	ఆర్ సి సి మరియు ఏసి షీట్, సిమెంట్ వాల్స్, సిసి ఫ్లోరింగ్	కొబ్బరి -2
52	గ్రామ కంఠం	---	4-17	కొలూరి సీత రాములు తండ్రి లక్ష్మయ్య	పుంజ	కొలూరి లక్ష్మణ్ రావు	కొలూరి బొజ్జి	కొలూరి రమేష్	కుంజ మరయ్య	ఆర్ సి సి మరియు ఏసి షీట్, సి సి ఫ్లోరింగ్ సిమెంట్ వాల్స్, పశువుల పాక, బాత్ రూమ్, ఏసి షీట్	నిమ్మ -1
53	గ్రామ కంఠం	---	4-17	కొలూరి పాపారావు తండ్రి సీతారాములు	పుంజ	ఖాళీ స్థలం	కొలూరి లక్ష్మణ్ రావు	కొలూరి రమేష్	కుంజ మరయ్య	తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, మట్టి గోడలు	---
54	గ్రామ కంఠం	---	4-19	కొలూరి సత్తిరాజు తండ్రి పెద్ద బొజ్జి	పుంజ	కొలూరి రాముడు	సరియం సింగయ్య	సోడే కన్నయ్య	కొలూరి పెద్దబొజ్జి	ఐరాన్ షీట్, సి సి ఫ్లోరింగ్, మట్టి గోడలు, వంటపాక, బాత్ రూం	నేరేడు -1
55	గ్రామ కంఠం	---	4-15	కొలూరి రమేష్ తండ్రి సీతారాములు	పుంజ	సోడే వెంకట్రావు	కొలూరి సత్తి రాజు	సోడే కన్నయ్య	కొలూరి సీతా రాములు	ఏసి షీట్, సిమెంట్ వాల్స్, సి సి ఫ్లోరింగ్, వంటపాక	మామిడి -1, సీతాఫలం-1
56	గ్రామ కంఠం	---	4-14	కొలూరి లక్ష్మణ రావు తండ్రి సీతారాములు	పుంజ	ఖాళీ స్థలం	కొలూరి సీతా రాములు	సోడే బొజ్జి	కుంజ మరయ్య	తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్	వేప -1
57	గ్రామ కంఠం	---	4-8	సోడే కన్నమ్మ భర్త కృష్ణ మూర్తి	పుంజ	చిప్పడి రాజు	దారి	గుడి	చిప్పడి కన్నయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకల పాక, పశువుల పాక, ధాన్యపు నిల్వల గిడ్డంగి	సీతాఫలం -5, వేప -1
58	గ్రామ కంఠం	---	4-5	చిప్పడి రాజు తండ్రి లక్ష్మయ్య	పుంజ	గోదావరి	దారి	సోడే జోగారావు	చిప్పడి కన్నయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, వంట పాక	నిమ్మ -1, బొమ్మిడి -1, వేప-1, తాటి-2
59	గ్రామ కంఠం	---	2-38	చిప్పడి సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య	పుంజ	గోదావరి	చిప్పడి కన్నయ్య	చిప్పడి రాజు	చిప్పడి కన్నమ్మ	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	సీతాఫలం -4, మేడి -1
60	గ్రామ కంఠం	---	2-27	చిప్పడి కన్నమ్మ భర్త లక్ష్మయ్య	పుంజ	గోదావరి	చిప్పడి కన్నయ్య	చిప్పడి సత్యనారాయణ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, పశువుల పాక	ఉడిగ -2, నెమలి -1
61	గ్రామ కంఠం	---	7-89 /1	చిప్పడి జోగయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	చిప్పడి జోగయ్య	చిప్పడి వీరయ్య	చిప్పడి కృష్ణ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	---
62	గ్రామ కంఠం	---	2-38	చిప్పడి వీరయ్య తండ్రి పండయ్య	పుంజ	చిప్పడి జోగయ్య	చిప్పడి కామ రాజు	చిప్పడి కృష్ణ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	వెంగ-1, దానిమ్మ-1
63	గ్రామ కంఠం	---	2-28	చిప్పడి కన్నయ్య భార్య కన్నమ్మ	పుంజ	చిప్పడి సత్యనారాయణ	చిప్పడి కృష్ణ	సోడే కన్నయ్య	చిప్పడి జోగయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, పశువుల పాక, మేకల పాక	మామిడి -1, బాదం -1
64	గ్రామ కంఠం	---	2-28	చిప్పడి కృష్ణ తండ్రి కన్నయ్య	పుంజ	చిప్పడి కన్నమ్మ	కొలూరి సీతమ్మ	సోడే కన్నమ్మ	చిప్పడి జోగయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
65	గ్రామ కంఠం	---	4-20	కుంజ మారయ్య తండ్రి జోగయ్య	పుంజ	దారి	దారి	కొలూరి లక్ష్మణ్ రావు	దారి	తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, మేకల పాక, పశువులపాక	మామిడి -1, వేప -1
66	గ్రామ కంఠం	---	4-21	కొలూరి సీతమ్మ భర్త చిన్న బొజ్జి	పుంజ	చిప్పడి కృష్ణ	చిప్పడి సీతారాములు	దారి	చిప్పడి కామ రాజు	తాటాకు ఇల్లు, మట్టిగోడలు, పశువుల పాక	సీతాఫలం -2, జామా-1
67	గ్రామ కంఠం	---	2-35 /1	చిప్పడి కామరాజు తండ్రి వీరయ్య	పుంజ	చిప్పడి వీరయ్య	కొర్రే రాజులు	కొలూరి సీతమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక	చింత -1
68	గ్రామ కంఠం	---	2-34	కొర్రే రాజులు తండ్రి కన్నయ్య	పుంజ	చిప్పడి కామ రాజు	కొర్రే మహా లక్ష్మి	చిప్పడి సీతా రాములు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక	చింత -1, సీతాఫలం-1, మేడి -1
69	గ్రామ కంఠం	---	2-34	కొర్రే మహా లక్ష్మి భర్త కన్నయ్య	పుంజ	కొర్రే రాజులు	కొలూరి రాజులు	చిప్పడి సీతా రాములు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
70	గ్రామ కంఠం	---	4-24	చిప్పడి సీతారాములు తండ్రి వెంకయ్య	పుంజ	కొలూరి సీతమ్మ	దవ్వ సుబ్బయ్య	ఖాళీ స్థలం	కొర్రే మహా లక్ష్మి	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక, వంట పాక	నిమ్మ -1
71	గ్రామ కంఠం	---	4-35	చిప్పడి సింగారమ్మ భర్త వెంకయ్య	పుంజ	చిప్పడి సీతా రాముడు	కొలూరి రామమ్మ	ఖాళీ స్థలం	దవ్వ సుబ్బయ్య	తాటాకు ఇల్లు	---
72	గ్రామ కంఠం	---	2-31	కొలూరి రామమ్మ కూతురు బ్రహ్మయ్య	పుంజ	చిప్పడి సింగ రమ్మ	దారి	ఖాళీ స్థలం	దవ్వ ముత్తేష్	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
73	గ్రామ కంఠం	---	2-30	దవ్వ సుబ్బయ్య తండ్రి ముత్యయ్య	పుంజ	చిప్పడి సీతా రాముడు	దవ్వ ముత్తేష్	చిప్పడి సింగ రమ్మ	దవ్వ సురేంద్ర	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకల పాక, పశువుల పాక	చింత -1, సీతాఫలం -1
74	గ్రామ కంఠం	---	4-36	దవ్వ సురేంద్ర తండ్రి సుబ్బయ్య	పుంజ	చిప్పడి సీతా రాముడు	దవ్వ ముత్తేష్	దవ్వ సుబ్బయ్య	కొలూరి రాజేష్	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
75	గ్రామ కంఠం	---	4-39	కొలూరి రాజేష్ తండ్రి రామయ్య	పుంజ	కొర్రే మహా లక్ష్మి	దవ్వ సత్తి రాజు	దవ్వ సురేంద్ర	రోడ్డు	తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్, పశువుల పాక, మేకల పాక, వంట పాక	గానుగ -1, నెమలి-1, చింత -1, మేడి -1, సీతాఫలం -3, నిమ్మ -1
76	గ్రామ కంఠం	---	2-32	దవ్వ సత్తి రాజు తండ్రి సుబ్బయ్య	పుంజ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	నిమ్మ -3, సీతాఫలం - 4
77	గ్రామ కంఠం	---	4-37	దవ్వ ముత్తేష్ తండ్రి సుబ్బయ్య	పుంజ	దవ్వ సుబ్బయ్య	దారి	కొలూరి రామమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, ధాన్యపు నిల్వల గిడ్డంగి, పశువుల పాక, మేకల పాక	---
78	గ్రామ కంఠం	---	4-43	కుంజ ముత్యాలు తండ్రి వెంకయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, మేకల పాక	సీతాఫలం -2
79	గ్రామ కంఠం	---	4-3	సోడే జోగరావు తండ్రి కృష్ణ మూర్తి	పుంజ	చిప్పడి రాజు	సోడే ముత్యాలు	గోదావరి	ఖాళీ స్థలం	తాటాకుల ఇల్లు, వంటపాక, మేకల పాక	సీతాఫలం -5
80	గ్రామ కంఠం	---	4-116	కంగాల ముత్యాలు తండ్రి వెంకయ్య	పుంజ	చిప్పడి ప్రసాద్	చిప్పడి రాజు	దారి	దారి	తాటాకుల ఇల్లు, మట్టి గోడలు	---
81	గ్రామ కంఠం	---	4-81	కపులూరి ఏలేశ్వరరావు తండ్రి గంగులు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కొలూరి గంగులు	సరియం మల్లేష్	తాటాకుల ఇల్లు, మట్టి గోడలు	---
82	గ్రామ కంఠం	---	----	చర్చి	పుంజ	ఖాళీ స్థలం	సోడే కన్నయ్య	ఖాళీ స్థలం	సోడే బొజ్జి	ఏసి షెడ్	---
83	గ్రామ కంఠం	---	4-58	కొలూరి మంగ భర్త వెంకటేశ్వర్లు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కుంజా వీరా స్వామి	ఖాళీ స్థలం	ఏసి షీట్, సి సి ఫ్లోర్, సిమెంట్ గోడలు	సీతాఫలం -3

బొగ్గు గనులు, ఇసుక రాయి, వంట రాయి లేదా ఇతర ఖనిజ సంపద [illegible] భూముల్లో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే [illegible]

సం/- ఎస్.సరళ వందనం, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు




తిరుమల ఆలయం వెలుపల సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్ దంపతులు

తిరుమల: తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటరమణ, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

రసవత్తరంగా క్రికెట్ పోటీలు

భారత్ ఏ, ఇంగ్లండ్ జట్ల విజయం

ఇబ్రహీంపట్నం (మైలవరం): క్వాడ్రాంగ్యులర్ అండర్–19 అంతర్జాతీయ మెన్స్ క్రికెట్ పోటీలు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు ట్విన్స్ క్రికెట్ గ్రాండ్స్‌లో రసవత్తరంగా సాగుతున్నాయి. మూడోరోజు శుక్రవారం భారత్ ఏ, భారత్ బీ మధ్య తొలి మ్యాచ్, రెండో మ్యాచ్ ఇంగ్లండ్, బంగ్లాదేశ్ మధ్య జరిగాయి. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ బీ 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 375 పరుగులు చేసింది. బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఏ 46.3 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 378 పరుగులు చేసి 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత్ ఏ జట్టులో అరవెల్లి అవినాష్ 163 పరుగులు, మురగన్ అభిషేక్ 81 పరుగులు చేశారు. భారత్ బీ జట్టులో రుద్రమయూర్ 164 పరుగులు, సచిన్ దాస్ 135 పరుగులు చేసినప్పటికీ జట్టు ఓటమి చవిచూసింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా అరవెల్లి అవినాష్ నిలిచారు. మరో మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 322 పరుగులు చేసింది. హంజాషేక్ 126 పరుగులు సాధించగా..బంగ్లాదేశ్ బౌలర్ ఇక్బాల్ హసన్ ఇమాన్ 4 వికెట్లు పడగొట్టాడు. బంగ్లాదేశ్ 49.3 ఓవర్లలో 309 పరుగులు చేసి 13 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా హంజాషేక్ నిలిచాడు.

ఫైనల్‌కు 13 భారీ స్క్రీన్స్

- 13 జిల్లా కేంద్రాల్లో 2 లక్షల మంది చూసేలా స్క్రీన్స్ ఏర్పాటు
- అనుమతులిచ్చిన సీఎం జగన్‌కు ధన్యవాదాలు
- విశాఖలో రూ.300 కోట్లతో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం
- రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని కేటాయించేందుకు సీఎం నిర్ణయం
- 'సాక్షి'తో ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి



సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: భారత్ – ఆస్ట్రేలియా మధ్య ఆదివారం జరిగే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రజలు ఒకే చోట వీక్షించేలా రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి ఎస్.గోపీనాథ్ రెడ్డి తెలిపారు. 2 లక్షల మంది మ్యాచ్ చూసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ ప్రవేశం పూర్తిగా ఉచితమని చెప్పారు. ఇందుకయ్యే ఖర్చు మొత్తం అసోసియేషన్ భరిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఏసీఏ అనేక విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్), స్టేడియాల్లో సదుపాయాలు, క్రీడాకారులకు పౌష్టికాహారం, విశాఖలో నూతన స్టేడియం నిర్మాణం, స్కూల్ విద్యార్థులకు లీగ్ టోర్నమెంట్స్.. ఇలా ఏసీఏ ప్రణాళికలను ఆయన 'సాక్షి'తో పంచుకున్నారు.

దేశంలోనే తొలిసారిగా

దేశంలోనే తొలిసారిగా సెమీ ఫైనల్ మ్యాచ్ కోసం విశాఖ, కడప, విజయవాడలో ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్లకు మంచి స్పందన వచ్చింది. ఈ ఉత్సాహంతో ఫైనల్ మ్యాచ్ కోసం ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో భారీ స్క్రీన్లు ఏర్పాటుకు నిర్ణయించాం. ఈ నిర్ణయాన్ని సీఎం వైఎస్ జగన్ అభినందించారు. ఇందుకు ధన్యవాదాలు. ప్రతి చోటా కనీసం 10 వేల మంది కూర్చొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఆర్‌జే, డీజే, ప్రత్యేక లైటింగ్, అధునాతన సౌండ్ సిస్టమ్స్, ఫుడ్ కోర్టులూ ఏర్పాటు చేస్తున్నాం.

విశాఖలో రూ. 300 కోట్లతో కొత్త స్టేడియం

విశాఖలో బీసీసీఐతో కలిసి రూ.300 కోట్లతో నూతన స్టేడియం నిర్మాణం విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లాం. ఆయన వెంటనే స్థలాన్ని కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. తక్కువ సమయంలోనే రూ.100 కోట్లు విలువ చేసే స్థలాన్ని కేటాయిస్తున్నారు. అన్నీ అనుకూలిస్తే నెల రోజుల్లోనే స్టేడియంకు శంకుస్థాపన చేస్తాం. ఈ స్టేడియం సామర్థ్యం 50 వేల పైనే ఉంటుంది.

మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి

రాష్ట్రంలో క్రికెట్ మౌలిక సదుపాయాలు, ఆటగాళ్ల సంక్షేమం, శిక్షణపై ఏసీఏ ప్రత్యేక దృష్టి సారించింది. నెల్లూరులో, పశ్చిమ గోదావరిలో స్టేడియంల నిర్మాణం జరుగుతోంది. పులివెందుల స్టేడియం పనులు తుది దశలో ఉన్నాయి. అన్నింట్లోనూ మెషినరీ, నెట్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం. కోచ్‌లను శిక్షణ కోసం ఎన్‌సీఏకు పంపిస్తున్నాం. ఏపీఎల్‌ను విజయవంతంగా నిర్వహించడంతో ఏసీఏకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. సీఎం వైఎస్ జగన్ సహకారంతోనే రెండు సీజన్లు విశాఖలో నిర్వహించాం. పదేళ్లుగా ప్రీమియర్ లీగ్స్ నిర్వహిస్తున్న తమిళనాడు, కర్ణాటక కంటే ఆంధ్రాకే మంచి ర్యాంకింగ్ వచ్చింది.

త్వరలో స్కూల్ లీగ్స్

ఏసీఏ అధ్యక్షుడు శరత్‌చంద్రారెడ్డి నాయకత్వంలో ఆంధ్రా క్రికెట్‌లో మార్పులకు ప్రణాళికలు సిద్ధం చేశాం. వీటిలో ముఖ్యమైనది పాఠశాలల స్థాయిలో లీగ్స్. 12 నుంచి 16 ఏళ్లలోపు వారికి ప్రతి నియోజకవర్గం పరిధిలో టోర్నమెంట్స్ నిర్వహిస్తాం. వీటిలో ప్రతిభ చూపిన వారిని సబ్‌సెంటర్లకు, అక్కడి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయికి.. ఇలా ఉన్నత స్థాయికి వెళ్లేలా శిక్షణ ఇస్తాం. ఆటగాళ్ల ఫిట్‌నెస్ పెంచేందుకు జోనల్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి క్రికెటర్‌కు నెలకు రూ.3 వేలు పౌష్టికాహారం కోసం అందజేస్తున్నాం. ఇందుకు సుమారు రూ.కోటి వరకు ఖర్చవుతోంది. దేశంలో మరే అసోసియేషన్ ఇవ్వని విధంగా రిటైర్డ్ రంజీ ఆటగాళ్లకు నెలకు రూ.10 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నాం. ప్రతిభ ఉన్న ఆటగాళ్లను శిక్షణ కోసం విదేశాలకు పంపాలని ఏసీఏ నిర్ణయించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుందని ప్రకటించింది. దీనిపై ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లో శిక్షణ ఇచ్చే వారితో సంప్రదింపులు కూడా జరిగాయి. సీజన్ పూర్తయిన వెంటనే ఆటగాళ్లను పంపిస్తాం.

నేటి నుంచి పుట్టపర్తిలో సత్యసాయి జయంత్యుత్సవాలు

ప్రశాంతి నిలయం: శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో సత్యసాయి బాబా 98వ జయంత్యుత్సవాలు శనివారం ప్రారంభమై ఆరు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఇందు కోసం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం ఉదయం వేణుగోపాల స్వామి రథోత్సవంతో వేడుకలు ప్రారంభమవుతాయి. 19వ తేదీన మహిళా దినోత్సవం నిర్వహిస్తారు. 22వ తేదీన నిర్వహించే సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొని.. విద్యార్థులనుద్దేశించి ప్రసంగించనున్నారు. 23వ తేదీన సత్యసాయి జయంతిని సాయికుల్వంత్ సభా మందిరంలో ఘనంగా నిర్వహించనున్నారు.

శ్రీ భోగేశ్వర స్వామి & శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం
పామిడి (టౌన్ & మండలం), అనంతపురము జిల్లా.
e-Procurement Tender
NIT No. P1/COE/23/40/2023-29, Dt. 12-10-2023
దేవాలయ పునః నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరాలకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
సం/- కార్యనిర్వహణాధికారి

APSRTC
ఈ-వేలం
[illegible] APSRTC [illegible] https://www.mstcecommerce.com [illegible] APSRTC [illegible] apsrtc.ap.gov.in [illegible] Tenders [illegible] https://www.mstcindia.co.in(forthcoming e-auctions) [illegible]

క్లుప్తంగా...

సుప్రీంకోర్టు న్యూస్‌లెటర్ ప్రారంభం

న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం నెలవారీ న్యూస్‌లెటర్‌ను శుక్రవారం ప్రారంభించింది. సుప్రీంకోర్టు ప్రస్తుత కార్యకలాపాలు, పురోగతితోపాటు పనితీరుపై సమీక్ష ఇందులో ఉంటాయి. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ మొదటి న్యూస్‌లెటర్‌ను ప్రారంభించారు. న్యాయస్థానం చరిత్ర, కీలక తీర్పులపై సమీక్ష, గొప్ప వ్యక్తుల కృషిని తెలిపే కథనాలు ఇందులో ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సుప్రీంకోర్టులో కార్యకలాపాలు, పనితీరుపై అవగాహనకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కోర్టు తీరును మెరుగుపరచడానికి సాగుతున్న నిరంతర ప్రయత్నాలను ఇది పాఠకులకు తెలియజేయడంలో సహాయ పడుతుందని ఆయన చెప్పారు. న్యూస్‌లెటర్ ప్రచురణలో కీలక సేవలందించిన సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్లానింగ్, జడ్జిల లైబ్రరీ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థానిక కోటా చెల్లదు: హైకోర్టు

చండీగఢ్: హరియాణా ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలోని ఉద్యోగాల్లో 75 శాతం స్థానికులకే ఇవ్వాలంటూ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాన్ని శుక్రవారం పంజాబ్ చండీగఢ్ హైకోర్టు కొట్టివేసింది. 'హరియాణా స్టేట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫ్ లోక్ క్యాండిడేట్స్ యాక్ట్, 2020 రాజ్యాంగవిరుద్ధం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,19లకు వ్యతిరేకం. అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఇది చెల్లుబాటుకాదు'అని జస్టిస్ జీఎస్ సంధావలియా, జస్టిస్ హర్‌ప్రీత్ కౌర్ జీవన్‌ల ధర్మాసనం పేర్కొన్నట్లు పిటిషనర్ల తరఫు న్యాయవాది అక్షయ్ భాన్ చెప్పారు. హరియాణా ప్రభుత్వం చేసిన చట్టం 2022 జనవరి 15 నుంచి అమలవుతోంది. పది మంది లేదా అంతకంటే సిబ్బంది పనిచేసే ప్రైవేట్ సంస్థలకు ఇది వర్తిస్తుంది. నెలకు గరిష్టంగా రూ.30 వేల వేతనం పొందే ఉద్యోగాలకు దీనిని వర్తింపజేసింది. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ పలు పారిశ్రామిక సంఘాలతోపాటు ఫరీదాబాద్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ కోర్టులో పిటిషన్లు వేశాయి.

శబరిమలలో మండల పూజలు ప్రారంభం

శబరిమల: 'స్వామియే శరణం అయ్యప్ప..'అనే శరణుఘోషల నడుమ కేరళలోని ప్రఖ్యాత శబరిమల అయ్యప్పస్వామి ఆలయం తలుపు లు తెరుచుకున్నాయి. మలయాళ మాసం వృశ్చికం మొదటి రోజైన శుక్రవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో ప్రధాన ద్వారాలను వార్షిక పూజల కోసం తెరిచారు. అప్పటికే సన్నిధానం వద్ద వేలాదిగా భక్తులు క్యూల్లో ఎదురు చూస్తున్నారు. రెండు నెలలపా టు కొనసాగే మండల-మకరవిలక్కు పూజల కోసం కేరళ నుంచే కాకుండా ఇతర దక్షిణాది రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి ముడుపులు సమర్పించుకుంటారు. ఆలయ ప్రధాన పూజారి మహేశ్ మోహనారు గురువారం సాయంత్రమే గర్భగుడిలో పూజలు చేశారు.

ఫిలిప్పీన్స్‌లో తీవ్ర భూకంపం

మనీలా: ఫిలిప్పీన్స్ దక్షిణ ప్రాంతాన్ని శుక్రవారం తీవ్ర భూకంపం కుదిపేసింది. దీని తీవ్రతకు షాపింగ్ మాల్స్‌లో పైకప్పులు విరిగిపడ్డాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.7గా నమోదైంది. దేశ దక్షిణ కొననున్న బురియాస్‌కు 26 కిలోమీటర్ల దూరంలో, భూమికి 78 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. రెండు షాపింగ్ మాల్స్ పిల్లర్లు కదులుతుండటం, వాటి పైకప్పులు ఊడిపడుతుండటం, జనం కేకలు పెడుతూ పరుగులు తీస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. ఈ ఘటనల్లో ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం.

కర్ణాటక అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా అశోక

బెంగళూరు: కర్ణాటక బీజేపీ శాసనసభా పక్షం ఎమ్మెల్యేలు శుక్రవారం సమావేశమై అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఆర్.అశోక(59)ను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ గౌతమ్, రాష్ట్ర బీజేపీ చీఫ్ బీవై విజయేంద్ర, మాజీ సీఎంలు యడియూరప్ప, బసవరాజ్ బొమ్మై తదితరులు హాజరయ్యారు. ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన అశోక మంత్రిగా, డిప్యూటీ సీఎంగా కూడా చేశారు. కర్ణాటక రాజకీయాల్లో ఆధిపత్యం వహిస్తున్న వొక్కలిగ వర్గం నేతగా ఆయనకు పేరుంది. మేలో జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా 135 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ అధికారం చేపట్టగా, బీజేపీకి 66, జేడీఎస్‌కు 19 స్థానాలు దక్కిన విషయం తెలిసిందే.

విద్యుత్ చౌర్యం కేసు.. మాజీ సీఎంకు జరిమానా

బెంగళూరు: దీపావళి పండుగ సందర్భంగా బెంగళూరులోని తన నివాసానికి విద్యుత్ దీపాలంకరణ కోసం కరెంటు వాడుకున్నందుకు గాను రూ.68,526 చెల్లించినట్లు మాజీ సీఎం కుమారస్వామి చెప్పారు. ఇంతమొత్తం జరిమానా విధించడం అన్యాయమని ఆరోపించారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నందునే ఈవిధంగా వేధిస్తున్నారని చెప్పారు. ఎలాంటి తప్పూ చేయలేదని తెలిపారు.

అల్-షిఫాలో మృత్యుఘోష

బయట నుంచి ఆహారం, నీరు, ఔషధాలు, ఇంధన సరఫరా బంద్

ఆసుపత్రి ఐసీయూలో నిలిచిపోయిన చికిత్సలు



అల్ షిఫా ఆస్పత్రి ఐసీయూ వార్డు (ఫైల్ ఫొటో)

- ఒక్కరోజులో 22 మంది రోగులు బలి
- జబాలియా క్యాంపుపై ఇజ్రాయెల్ దాడిలో 18 మంది పాలస్తీనియన్లు మృతి
- మరో బందీని హత్య చేసిన హమాస్ మిలిటెంట్లు

ఖాన్ యూనిస్/టెల్ అవీవ్: గాజా స్ట్రిప్‌లో అతి పెద్దదైన అల్-షిఫా ఆసుపత్రిలో మరణ మృదంగం మోగుతోంది. పెద్ద సంఖ్యలో రోగులు కన్ను మూస్తున్నారు. రోగులు, క్షతగాత్రులతోపాటు 7,000 మందికిపైగా సామాన్య పాలస్తీనియన్లు ఆశ్రయం పొందుతున్న ఈ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ సైన్యం గురిపెట్టింది. హమాస్ కమాండ్ సెంటర్ ఇక్కడ ఉందన్న వాదనతో ఆసుపత్రిని పూర్తిగా దిగ్బంధించింది. నిత్యం తనిఖీలు చేస్తోంది. బయట నుంచి ఆహారం, నీరు, ఔషధాలు, వైద్య పరికరాలు, ఇంధనం, విద్యుత్ సరఫరా కాకుండా నిలిపివేసింది. గత ఐదారు రోజులుగా ఇక్కడ చికిత్సలు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా ఐసీయూలోని రోగుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గురువారం రాత్రి నుంచి 22 మంది మరణించారని అల్-షిఫా డైరెక్టర్ మొహమ్మద్ అబూ సాల్మియా చెప్పారు. గత మూడు రోజుల వ్యవధిలో ఇక్కడి 50 మందికిపైగా రోగులు మరణించినట్లు సమాచారం. గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ స్థావరాలనే కాదు, శరణార్థి శిబిరాలను కూడా ఇజ్రాయెల్ సైన్యం ఉపేక్షించడం లేదు. తాజాగా జబాలియా క్యాంపుపై జరిగిన వైమానిక దాడిలో ఏకంగా 18 మంది పాలస్తీనా శరణార్థులు మరణించారు. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని జెనిన్ శరణార్థి శిబిరం సమీపంలో ఓ ఆసుపత్రిపై జరిగిన దాడిలో 14 మంది గాయపడినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. గాజాలో ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు ఎంతమంది మృత్యువాత పడ్డారన్నది తెలియరావడం లేదు. గత కొన్ని రోజులుగా మృతుల, క్షతగాత్రుల గణాంకాలను గాజా ఆరోగ్య శాఖ విడుదల చేయడం లేదు. ఇజ్రాయెల్ దాడుల వల్ల ప్రభుత్వ అధికార వ్యవస్థ పూర్తిగా కుప్పకూలమే ఇందుకు కారణం.

బందీలను హత్య చేస్తున్న హమాస్!

అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై దాడి చేసిన హమాస్ మిలిటెంట్లు 240 మందిని బందీలుగా పట్టుకొని గాజాకు తరలించారు. ఇప్పటిదాకా నలుగురు బందీలను విడుదల చేశారు. గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు ఉధృతం చేయడంతో ప్రతిస్పందనగా బందీలను మిలిటెంట్లు హత్య చేస్తున్నట్లు తెలుస్తోంది. తమ వద్ద బందీగా ఉన్న 19 ఏళ్ల నోవా మర్సియానో అనే ఇజ్రాయెల్ మహిళా జవానును ఇప్పటికే హత్య చేశారు. ఆమె మృతదేహం అల్-షిఫా వద్ద లభ్యమైంది. అలాగే 65 ఏళ్ల మరో మహిళా బందీ సైతం హత్యకు గురైంది. ఆమె మృతదేహాన్ని అల్-షిఫా వద్ద గుర్తించామని ఇజ్రాయెల్ ప్రకటించింది.

ఆగని దాడులు.. అందని సాయం

గాజాపై ఇజ్రాయెల్ సేనలు భీకరస్థాయిలో విరుచుకుపడుతుండడంతో పాలస్తీనియన్లకు మానవతా సాయం అందడం లేదు. దాడులకు విరామం ఇస్తున్నట్లు ఇజ్రాయెల్ చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఆహారం, ఔషధాలు, నిత్యావసరాను గాజాకు చేరవేయలేకపోతున్నామని సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి నిస్సహాయత వ్యక్తం చేసింది. ఈ పరిస్థితి మారకపోతే త్వరలోనే ఆకలి చావులు ప్రారంభం కావడం తథ్యమని తేల్చిచెప్పింది. మరోవైపు గాజాలో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ఊహించినదాని కంటే వేగంగా వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, సాధారణ జనావాసాలతోపాటు ఆసుపత్రుల్లోనూ జనం రోగాల బారిన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. గాజాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు నిండుకున్నాయి. ఇతర దేశాల నుంచి ఇంధనం వచ్చే అవకాశం కనిపించడం లేదు. దాంతో జనరేటర్లు పనిచేయడం లేదు. విద్యుత్ లేక మొబైల్ ఫోన్ల సేవలు సైతం నిలిచిపోయాయి. గాజాలో పరిస్థితి నానాటికీ దిగజారుతోంది.

గాజాను ఆక్రమించొద్దు: బ్లింకెన్

హమాస్‌పై యుద్ధం ముగిసిన తర్వాత గాజా పరిస్థితి ఏమిటి అన్నదానిపై చర్చ ప్రారంభమైంది. గాజాను ఇజ్రాయెల్ ఆక్రమించుకొని, అక్కడ తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గాజాను మళ్లీ ఆక్రమించుకోవాలన్న ఆలోచన చేయవద్దని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మరోసారి ఇజ్రాయెల్‌కు సూచించారు.

ఆఖరి గౌరవానికీ దూరం

ఇజ్రాయెల్ సైన్యం భూతల, వైమానిక దాడులతో దద్దరిల్లుతున్న గాజాలో మెజార్టీ ప్రజలు ముస్లిం మతస్తులే. దాడుల్లో నిత్యం పదుల సంఖ్యలో జనం మరణిస్తున్నారు. భవనాలు నేలమట్టమవుతున్నాయి. కాంక్రీట్ దిబ్బలుగా మారుతున్నాయి. చాలామంది వాటికింద చిక్కుకొని తుదిశ్వాస విడుస్తున్నారు. గాజాలో చాలా ప్రాంతాలు శ్మశనాలను తలపిస్తున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలై 5 వారాలు దాటింది. గాజాలో ఇప్పటివరకు 1,500 మంది చిన్నారులు సహా 2,700 మంది కనిపించకుండాపోయారు. వారంతా శిథిలాల కింద విగతజీవులైనట్లు తెలుస్తోంది. ఇస్లాం మత సంప్రదాయం ప్రకారం.. మృతులకు సాధ్యమైనంత త్వరగా అంత్యక్రియలు పూర్తి చేయాలి. మృతదేహాలను సబ్బుతో శుభ్రం చేసి, కొత్త వస్త్రాలు చుట్టి, పన్నీరు చల్లి 24 గంటల్లోగా ఖననం చేయాల్సి ఉంటుంది. గాజాలో వేలాది మంది ఈ ఆఖరి గౌరవానికి నోచుకోవడం లేదు. బయటకు తీసేవారు లేక శిథిలాల కింద శవాలు కుళ్లిపోతున్నాయి. గుర్తుపట్టలేని విధంగా మారిపోతున్నాయి కరెంటు, డీజిల్, పెట్రోల్ లేకపోవడంతో గాజాలో సహాయక చర్యలు ఎప్పుడో నిలిచిపోయాయి. భవనాల శిథిలాలను తొలగించేవారే లేరు. కనిపించకుండాపోయిన తమ బిడ్డల కోసం, తల్లిదండ్రుల కోసం జనం గాలిస్తున్నారు. శవం కనిపించినా ఎవరిదో గుర్తుపట్టలేని పరిస్థితి ఏర్పడింది.

ఇదిగో హమాస్ సొరంగం..



అల్-షిఫా హాస్పిటల్ కింది భాగంలో సొరంగంలో హమాస్ కమాండ్ సెంటర్ ఉందన్న తన వాదనకు బలం చేకూర్చేలా వీడియోను, కొన్ని ఫొటోలను ఇజ్రాయెల్ సైన్యం శుక్రవారం విడుదల చేసింది. ఇందులో గుహ లాంటి ప్రదేశం కనిపిస్తోంది. ఇది నిజంగా హమాస్ సొరంగమేనా? అనేది నిర్ధారించాల్సి ఉంది. అల్-షిఫా హాస్పిటల్‌లో హమాస్ ఆయుధాల వీడియోను ఇజ్రాయెల్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.

ఎండ దెబ్బకు ఐదు రెట్ల మరణాలు

2050కి ఎండ తీవ్రత పెరుగుతుందన్న లాన్సెట్ నివేదిక



సాక్షి, న్యూఢిల్లీ: ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా పెరుగుతున్న ఎండల తీవ్రతతో మానవాళికి పెనుముప్పు పొంచి ఉందని లాన్సెట్ నివేదిక వెల్లడించింది. భానుడి ప్రతాపం ఇదే మాదిరి పెరుగుతూ ఉంటే వచ్చే 27 ఏళ్లలో అంటే 2050 నాటికి ఎండల తీవ్రతకు మరణించే వారి సంఖ్య ఐదు రెట్లు పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొంది. తాజాగా, లాన్సెట్ 'కౌంట్ డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ ఛేంజ్'పై 8వ వార్షిక నివేదిక విడుదల చేసింది. గాలి, నీరు పరివర్తనం వల్ల తలెత్తే ప్రమాదాలపై ప్రధానంగా ఈ నివేదిక దృష్టి సారించింది. ఆయిల్, గ్యాస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టవద్దని ప్రభుత్వాలు, కంపెనీలకు సూచించింది. 2022లో దాదాపు 86 రోజుల పాటు తీవ్రమైన వేడిమిని ఎదుర్కోవలసి వచ్చిందని పేర్కొంది. ఇందులో 60 శాతానికిపైగా ఘటనలకు మానవ కార్యకలాపాలే బాధ్యత అని తెలిపింది. జీవ ఇంధనాలపై పెట్టుబడులు పెట్టే వివిధ కంపెనీల తీరును కూడా లాన్సెట్ నివేదికలో ఎండగట్టింది. జల, వాయు సంబంధిత దుష్పరిణామాలను నిలువరించేందుకు ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలు సరిపోవని లాన్సెట్ కౌంట్ డౌన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మరీనా రొమానెలో హెచ్చరించారు. ఎండ తీవ్రత వల్ల వ్యవస్థకు కలుగుతున్న నష్టంపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణం దెబ్బతినడం వల్ల నీరు, వ్యవసాయ ఉత్పత్తులపై కూడా ప్రతికూల ప్రభావం పడి, ప్రపంచ వ్యాప్తంగా పోషకాహార లోపం సమస్య తలెత్తే ప్రమాదం ఉందని అంచనా వేశారు. కేవలం ఎండ తీవ్రత కారణంగా 2041-60మధ్య కాలంలో 52.49కోట్ల మంది ఆహార భద్రత ముప్పు ఎదుర్కోవలసి వస్తుందని పేర్కొన్నారు. 2050 వరకు ప్రాణాంతక వ్యాధుల సంఖ్య పెరగొచ్చని కూడా లాన్సెట్ ఆందోళన వ్యక్తం చేశారు.



రాజస్తాన్‌లో సగ్వారాలోని గాయత్రీ పీఠంలో పూజలు చేస్తున్న ప్రియాంక

బీజేపీకి సీఎం అభ్యర్థే లేరు

కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా ఎద్దేవా

జైపూర్: రాజస్తాన్‌లో బీజేపీ చెల్లాచెదురయిందని, అందుకే ఆ పార్టీకి సీఎం అభ్యర్థే లేకుండాపోయారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా ఎద్దేవా చేశారు. దుంగార్‌పూర్ జిల్లా సగ్వారాలో శుక్రవారం ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడారు. బీజేపీకి సీఎం అభ్యర్థి దొరక్క ప్రధాని మోదీ చేసేది లేక తన పేరుతోనే ఓట్లభ్యర్థిస్తున్నారన్నారు. మతం, మనోభావాలను వాడుకుంటూ ఓట్లడిగే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బీజేపీ పాలనలో ద్రవ్యోల్బణం కారణంగా రైతులతోపాటు ప్రజలు అవస్థలు పడుతున్నారని విమర్శించారు. 'దేశంలో రైతుల సరాసరి ఆదాయం రోజుకు కేవలం రూ.27 మాత్రమే కాగా, ప్రధాని మోదీ ప్రత్యేక మిత్రుడు అదానీ మాత్రం రోజుకు రూ.16 వేల కోట్లు సంపాదిస్తున్నారు. ఆయన రుణాలను మాఫీ చేసిన ప్రభుత్వం వద్ద రైతు రుణాలు రద్దు చేసేందుకు మాత్రం డబ్బుల్లేవు'అని ధ్వజమెత్తారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఈ ప్రభుత్వం వెన్నుచూపుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల కోసం ద్రవ్యోల్బణ సహాయక శిబిరాలను నిర్వహిస్తుందని ప్రకటించారు. బీజేపీ అధికారంలోకొస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ కార్యక్రమాలన్నిటినీ నిలిపివేస్తుందని ప్రియాంకా గాంధీ ప్రజలను హెచ్చరించారు.

'బ్లడ్ మనీ' వినతిని పరిశీలించండి

యెమెన్‌లో మరణ శిక్ష పడిన నర్సు తల్లి పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ: యెమన్‌లో మరణ శిక్షనెదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిషా ప్రియ కేసులో 'బ్లడ్ మనీ' చెల్లింపు వినతిని పరిశీలించాలని ఢిల్లీ హైకోర్టు గురువారం కేంద్రానికి సూచించింది. యెమన్ చట్టాల ప్రకారం బాధితుల కుటుంబానికి పరిహారంగా దోషులు చెల్లించే మొత్తమే బ్లడ్ మనీ. యజమాని నుంచి ఉన్న పాస్‌పోర్టు చేజిక్కించుకునేందుకు నిమిషా అతడికి మత్తు ఇంజెక్షన్ ఇచ్చింది. డోసెక్కువై అతడు చనిపోవడంతో కోర్టు ఆమెకు మరణశిక్ష విధించింది. బ్లడ్‌మనీ చెల్లించి నిమిషను రక్షించే విషయంలో వారంలోగా నిర్ణయం తెలపాలని కేంద్రాన్ని హైకోర్టు ఆదేశించింది. యెమెన్‌కు భారతీయుల ప్రయాణాలపై నిషేధం అమల్లో ఉన్నందున నిమిష తల్లి అక్కడికి వెళ్లలేకపోయినట్లు ఆమె లాయర్ తెలిపారు.

కృత్రిమ మేధ దుర్వినియోగంతో

పెను సంక్షోభం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన



శుక్రవారం ఢిల్లీ బీజేపీ కార్యాలయంలో దివాళీ మిలన్‌లో మాట్లాడుతున్న మోదీ

- నేను పాట పాడినట్లు ఫేక్ వీడియో సృష్టించారు
- డీప్‌ఫేక్‌లు పెద్ద ప్రమాదానికి కారణమవుతాయి
- బీజేపీ ప్రధాన కార్యాలయంలో దివాళీ మిలన్

న్యూఢిల్లీ: కృత్రిమ మేధ(ఏఐ) దుర్వినియోగం అవుతుండడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలు సృష్టించడానికి కృత్రిమ మేధను వాడుకుంటున్నారని, ఇదొక పెను సంక్షోభానికి దారి తీస్తోందని హెచ్చరించారు. ఏఐ దుర్వినియోగం, దాని ప్రభావంపై ప్రజల్లో చైతన్యం పెంచాలని చేయాలని ప్రసార మాధ్యమాలకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం 'దివాళీ మిలన్' సందర్భంగా ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. గార్బా వేడుకలో తాను పాట పాడుతున్నట్లు ఇటీవల ఓ ఫేక్ వీడియోను గుర్తు తెలియని వ్యక్తులు సృష్టించారని, ఓ అభిమాని తనకు ఆ వీడియోను పంపించాడని తెలిపారు. నిజానికి పాఠశాల రోజుల నుంచి తాను ఏనాడూ పాట పాడలేదని నవ్వుతూ చెప్పారు. వైవిధ్యంతో కూడిన మన సమాజంలో డీప్‌ఫేక్‌లు పెద్ద ప్రమాదానికి కారణమవుతాయని అన్నారు. ఏఐ పరిజ్ఞానంతో డీప్‌ఫేక్‌ల సృష్టి వల్ల కొత్త సంక్షోభం తెరపైకి వస్తోందని వెల్లడించారు. సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతున్న వీడియోలు నిజమో కాదో తేల్చుకునే వ్యవస్థ ప్రజలందరికీ అందుబాటులో లేదని పేర్కొన్నారు.

'వోకల్ ఫర్ లోకల్'కు ప్రజల మద్దతు

వివాదాస్పద దృశ్యాలు, సంభాషణలు ఉన్న చలనచిత్రాలు గతంలో వస్తే కొద్దిరోజుల్లోనే ఆ రగడ చల్లారేదని గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం అలాంటి చిత్రాలను సమాజంలోని కొన్ని వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, పెద్ద వివాదంగా మారుస్తున్నాయని, భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఆ చిత్రాలు పరాజయం పాలవుతున్నాయని చెప్పారు. సిగరెట్ పెట్టెలపై ఆరోగ్యపరమైన హెచ్చరికలు ఉన్నట్లుగానే డీప్‌ఫేక్ వీడియోలపైనా అలాంటి హెచ్చరికలు ఉంటే బాగుంటుందని మోదీ అభిప్రాయపడ్డారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఇది కేవలం నోటిమాట కాదని, క్షేత్రస్థాయిలో జరగబోయే వాస్తవమని స్పష్టం చేశారు. 'వోకల్ ఫర్ లోకల్' ప్రచారానికి జనం సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని వ్యక్తం చేశారు. దీపావళి పండుగ సమయంలో దేశంలో రూ.4.5 లక్షల కోట్ల విలువైన వ్యాపారం జరిగిందని తెలిపారు. కోవిడ్-19 ముప్పు తొలగిపోవడంతో ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకున్నారని చెప్పారు.

సాధారణ ప్రజల మరణాలను ఖండిస్తున్నాం

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై మోదీ

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సాధారణ ప్రజలు మరణించడాన్ని భారత్ తీవ్రంగా ఖండిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ప్రపంచానికి కొత్త సవాళ్లను విసురుతున్నాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో ప్రపంచ మానవాళి క్షేమం కోసం గ్లోబల్ సౌత్ దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం కేంద్రం వర్చువల్‌గా నిర్వహించిన 'వాయిస్ ఆఫ్ ద గ్లోబల్ సౌత్' రెండో ఎడిషన్ శిఖరాగ్ర సదస్సులో మోదీ మాట్లాడారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంలో సాధారణ ప్రజలు చనిపోతుండడం బాధాకరమని చెప్పారు. చర్చలు, దౌత్య మార్గాల్లో వివాదాలను పరిష్కరించుకోవాలన్నారు. 21వ శతాబ్దంలో మార్పులకు లోనవుతున్న ప్రపంచాన్ని 'వాయిస్ ఆఫ్ ద గ్లోబల్' వేదిక ప్రతిబింబిస్తోందన్నారు. ఐదు 'సీ'లు.. కన్సల్టేషన్, కమ్యూనికేషన్, కో-ఆపరేషన్, క్రియేటివిటీ, కెపాసిటీ బిల్డింగ్ అనే ఫ్రేమ్‌వర్క్ కింద గ్లోబల్ సౌత్ దేశాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఆప్‌ను మీ జన్మలో ఓడించలేరు

మోదీకి కేజ్రీవాల్ సవాలు ● తనను అరెస్టు చేసినా ఆప్‌దే గెలుపని ధీమా



న్యూఢిల్లీ: ''మోదీ జీ! ఢిల్లీలో ఆప్‌ను మీ జన్మలో ఓడించలేరు! అందుకు మరో జన్మ ఎత్తాల్సిందే'' అంటూ ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సవాలు చేశారు. ''నన్ను అరెస్టు చేసినా సరే, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలో గెలుపు ఆప్‌దే. ఇక్కడ బీజేపీకి ఒక్క సీటు కూడా రాదు'' అని జోస్యం చెప్పారు. శుక్రవారం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ''ప్రాంతీయ పార్టీల నేతలను ఎలాగైనా అరెస్టు చేసి ఆప్ వాటి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి అడ్డంకులు సృష్టించాలని నరేంద్ర మోదీ సర్కారు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. అదే క్రమంలో తన అరెస్టుకు ప్రయత్నిస్తోందన్నారు. కనుక ఒకవేళ అరెస్టయి జైలుకు వెళ్లినా తానే సీఎంగా కొనసాగాలా అని ఇంటింటికీ వెళ్లి ప్రజలను అడగాల్సిందిగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ కుట్రలను వారికి తెలియజెప్పాలన్నారు. ''సీఎంగిరీ మీద నాకేమీ అపేక్ష లేదు. సీఎం అయిన 49 రోజులకే ఎవరూ అడగకపోయినా రాజీనామా చేసింది ప్రపంచంలో బహుశా నేనొక్కడినే. కానీ అరెస్టయినా నేనే సీఎంగా కొనసాగాలని పార్టీ ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు ముక్త కంఠంతో కోరుతున్నారు'' అని కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో పాత్రపై విచారణకు రావాలంటూ కొద్ది రోజుల క్రితం ఈడీ సమన్లివ్వగా ఆయన గైర్హాజరవడం తెలిసిందే.

కశ్మీర్‌లో రెండు ఎన్‌కౌంటర్లు..

ఆరుగురు ముష్కరులు హతం

శ్రీనగర్/జమ్మూ: జమ్మూకశ్మీర్‌లో శుక్రవారం జరిగిన వేర్వేరు ఎదురుకాల్పుల ఘటనల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. కుల్గాం జిల్లాలో రాత్రంతా భద్రతా బలగాలతో కొనసాగిన ఎన్‌కౌంటర్‌లో అయిదుగురు ముష్కరులు హతం కాగా, రాజౌరీ జిల్లాలో మరొకరు మృతి చెందారు. కుల్గాం జిల్లా నెహమా ప్రాంతంలోని సమ్నో గ్రామంలో అనుమానాస్పద కదలికలపై అందిన సమాచారం మేరకు గురువారం బలగాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి సోదాలు చేపట్టాయి. బలగాలపైకి ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో ఎదురుకాల్పులు మొదలయ్యాయి. బలగాల దిగ్బంధనంలో చిక్కుకున్న ఉగ్రమూకలు రాత్రంతా కాల్పులు కొనసాగించాయి. ఉదయం కూడా కొనసాగిన కాల్పులతో ఉగ్రవాదులు దాక్కున్న ఇంటికి నిప్పంటుకుంది. దీంతో, బయటకు వచ్చిన అయిదుగురూ బలగాల చేతుల్లో హతమయ్యారని కశ్మీర్ ఐజీపీ వీకే బిర్ది చెప్పారు. మొత్తం 18 గంటలపాటు ఎన్‌కౌంటర్ కొనసాగిందన్నారు. మృతులను లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉన్న పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్(పీఏఎఫ్ఎఫ్), ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)లకు చెందిన వారిగా గుర్తించినట్లు చెప్పారు. వీరందరికీ వివిధ హింసాత్మక ఘటనలతో సంబంధముందని తెలిపారు. వీరి నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నాలుగు ఏకే రైఫిళ్లు, రెండు పిస్టళ్లు, నాలుగు గ్రెనేడ్లు స్వాధీనం చేసుకున్నారు. మరో ఘటన.. రాజౌరీ జిల్లా బుధాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెహ్రోటే ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన బలగాలపైకి ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పుల్లో గుర్తు తెలియని ఒక ముష్కరుడు హతమయ్యాడు. సంఘటనా ప్రాంతంలో ఏకే-47 రైఫిల్, మూడు గ్రెనేడ్లు లభించాయి. ఘటన అనంతరం ఆ ప్రాంతంలో సోదాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు తక్షణమే సాయం

నూజివీడు పర్యటనలో మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


సీఎం జగన్‌కు తన పాప పరిస్థితిని వివరిస్తున్న సాదం గోపీనాథ్


జేసీ బి.లావణ్యవేణి నుంచి చెక్కును అందుకుంటున్న సాదం గోపీనాథ్


సీఎంకు తన అనారోగ్యాన్ని వివరిస్తున్న మండపాటి రమేష్


మండపాటి రమేష్‌కు చెక్కును అందజేస్తున్న జేసీ


సీఎంకు తన కుమారుడి అనారోగ్యాన్ని వివరిస్తున్న నాగమురళీకృష్ణ


నాగమురళీకృష్ణకు చెక్కును ఇస్తున్న సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్


రంగారావుకు చెక్కును అందజేస్తున్న జేసీ లావణ్యవేణి


మండా హేమకు చెక్కు ఇస్తున్న జాయింట్ కలెక్టర్

నూజివీడు: అనారోగ్య బాధితులకు అండగా నిలిచి వారికి తక్షణ సాయం అందేలా చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. ఏలూరు జిల్లా నూజివీడులో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం తిరిగి హెలీప్యాడ్‌కు వెళుతుండగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పలువురు సీఎంను కలిసి తమ దీన పరిస్థితిని తెలియజేసి, ఆదుకోవాలని కోరారు. వారి అనారోగ్య పరిస్థితులపై అప్పటికప్పుడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శర్మిష్ట నుంచి పూర్తి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. రోగుల దీన పరిస్థితిని చూసి చలించిన సీఎం వారికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వెంటనే వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో బాధితుల వైద్య అవసరాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి ఆపన్నులకు ఆర్థిక సహాయాన్ని అందించింది. తొమ్మిది మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేసింది. ముఖ్యమంత్రి పర్యటనను ముగించుకుని, తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయానికి చేరుకునే సమయంలోనే చెక్కులను జిల్లా యంత్రాంగం బాధితులకు అందించడం విశేషం. ఈ ఆర్థిక సహాయం చెక్కులను జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శర్మిష్ట, తహసీల్దార్ యల్లారావు తదితరులు పాల్గొన్నారు. బాధితులు.. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం బోగోలుకు చెందిన తాడేపల్లి అనితాపాల్, నూజివీడుకు చెందిన శీలం నాగమురళీకృష్ణ, పెదవేగి మండలం రాయన్నపాలెంకు చెందిన పల్లగాని శ్రీనివాసరావు, పెదవేగి మండలం లక్ష్మీపురానికి చెందిన గుడ్ల రంగారావు, ఆగిరిపల్లికి చెందిన సాదం గోపీనాథ్, తూర్పు గోదావరి జిల్లా సమనస గ్రామానికి చెందిన మండా హేమ, నూజివీడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన మండపాటి రమేష్, పశ్చిమ గోదావరి జిల్లా కొప్పర్రుకు చెందిన బద్ద రత్నకుమారి, కృష్ణాజిల్లా మర్లపాలెం గ్రామానికి చెందిన పెదగమల్ల కృపారాణి.

మాచర్లలో మరో తొమ్మిది మందికి అందిన సీఎం సహాయం




కలెక్టర్ శివశంకర్ నుంచి సీఎం సహాయం చెక్కులు అందుకుంటున్న కోటమ్మ, వై.శ్రీను, ఐ.పద్మాకుమారి

సాక్షి, నరసరావుపేట: సీఎం జగన్ పల్నాడు జిల్లా మాచర్ల పర్యటనలో భాగంగా వివిధ రకాల బాధితుల సమస్యలు విని, వారికి అండగా నిలిచి, తక్షణ సహాయం అందేలా చూశారు. వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనుల ప్రారంభ శంకుస్థాపనకు బుధవారం మాచర్లకు వచ్చిన సీఎం స్వయంగా బాధితుల గోడు విన్నారు. వారిని ఆదుకోవాలని కలెక్టర్ శివశంకర్‌ను ఆదేశించారు. అందులో 20 మంది బాధితులకు కలెక్టర్ గురువారం సహాయం చెక్కులు అందజేశారు. వీరు కాక మరో తొమ్మిది మందికి రూ.లక్ష వంతున గురువారం అర్ధరాత్రి మరో విడతలో ఆర్థిక సహాయం అందజేశారు. తమ బాధలను ఆలకించి వెంటనే స్పందించి కష్టాలను తీర్చిన జగనన్నను జీవితాంతం మరచిపోబోమని బాధితులు చెప్పారు. సహాయం పొందిన వారు.. రాయపూడి కోటమ్మ, యలమంద, నరస రావుపేట., జి.ధర్మారావు, గోల్లాపల్లి, నకరికల్లు మండలం., ఐ.పద్మాకుమారి, నరసరావుపేట., ఇస్మాయిల్, ఊటుకూరు, క్రోసూరు మండలం., మాత్య నాయక్, పల్లకూరుతండా, బొల్లాపల్లి మండలం., వై.శ్రీను, రయ్య వరం, మార్కాపురం మండలం., డి.కిరణ్, శ్రీనగర్, దాచేపల్లి మండలం., వి.సూరమ్మ, మదనపురం, విజయ నగరం., చందక తేజ, ఆనందపురం, విశాఖపట్నం.

తీరం దాటిన మిథిలి

రాష్ట్రంలో తేలికపాటి వర్షాలకు ఆస్కారం



దొండపర్తి (విశాఖ దక్షిణ): బంగాళాఖాతంలో కొనసాగుతున్న మిథిలి తుపాను బంగ్లాదేశ్‌లోని ఖేపూపరా వద్ద శుక్రవారం సాయంత్రం తీరం దాటింది. అనంతరం ఉత్తర ఈశాన్య దిశగా పయనిస్తోంది. తుపాను తీరం దాటిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పోర్టుల్లో ఎగురవేసిన హెచ్చరికలను ఉపసంహరించారు. కాగా, రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది.

రుషికొండ తీరంలో సముద్రపు కప్ప



విశాఖపట్నం జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన రుషికొండ సముద్ర తీరానికి శుక్రవారం సముద్రపు కప్ప కొట్టుకొచ్చింది. ఇది డాల్ఫిన్ వలే ఉండటంతో పర్యాటకులు ఆసక్తిగా గమనించారు.

– కొమ్మాది (భీమిలి)

పెద్దశేష వాహనంపై మలయప్ప

తిరుమల: నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలలో శుక్రవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి పెద్దశేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి ఏడుగంటల నుంచి స్వామి, అమ్మవార్లు తిరుమాడ వీధుల్లో దర్శనమివ్వగా పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్యపూజలందుకుంటున్నాడు. రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించిన ఆదిశేషువు శ్రీవైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఈఈ జగన్మోహన్‌రెడ్డి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, పేష్కార్ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


పెద్ద శేష వాహనంపై ఊరేగుతున్న శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. C1/163/2023, Dt : 17-11-2023

ఫారం నెం.VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరిచిన ఏలూరు జిల్లా, వేలేరుపాడు మండలం, యడవల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కంటూరు + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇళ్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున–2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017 -18నకు సమకూర్చినారు. ఈ క్రింద్ రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించిన ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలా ఇళ్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం : యడవల్లి — మండలం : వేలేరుపాడు

క్ర. సం.	రి.సర్వే. నెం.	విస్తీర్ణం (చ.అ. లలో)	డోర్ నం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి వర్గము	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడములు	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	3-6	కొవ్వాసి సోమమ్మ భర్త సంకురు	పుంజ	కొవ్వాసి బుచ్చి రాజు	కొవ్వాసి వరసయ్య	పొలం	సి.సి రోడ్డు	తాటాకు ఇల్లు	---
2	గ్రామ కంఠం	---	4-78	పోడియం పెరమయ్య తండ్రి ముత్యాలు	పుంజ	కొవ్వాసి వరసయ్య	కుంజ అర్జున్	ఖాళీ స్థలం	సి.సి రోడ్డు	ఏ.సి షీట్ షెడ్, మరుగుదొడ్డి	---
3	గ్రామ కంఠం	---	4-80	కుంజ అర్జున్ తండ్రి వీరయ్య	పుంజ	పోడియం వీరయ్య	కొవ్వాసి ఎర్రయ్య	కుంజ బుల్లెమ్మ	సి.సి రోడ్డు	ఏ.సి షీట్‌షెడ్ పశువులపాక వంటషెడ్, ఐరన్ షీట్, మరుగుదొడ్డి	---
4	గ్రామ కంఠం	---	4-79	కుంజ బుల్లెమ్మ భర్త వీరయ్య (లేట్)	పుంజ	ఖాళీ స్థలం	కొవ్వాసి రాహుల్	పొలం	కుంజ అర్జున్	తాటాకు ఇల్లు, పశు వుల పాక	నిమ్మ -1, సీతా ఫలం-1
5	గ్రామ కంఠం	---	4-79	కుంజ లక్ష్మమ్మ తండ్రి సింగయ్య	పుంజ	కుంజ సింగయ్య	కొవ్వాసి ముత్యాలు	నీ. రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	కొబ్బరి -1, వేప-1
6	గ్రామ కంఠం	---	2-15	కొవ్వాసి ఎర్రయ్య తండ్రి సంకురు	పుంజ	కుంజ అర్జున్	గడుపుల మంగమ్మ	పొలం	సి.సి రోడ్డు	ఏ.సి షీట్‌షెడ్ మరుగుదొడ్డి పశువులపాక	మామిడి-1, జామ-1
7	గ్రామ కంఠం	---	4-82	గడుపుల మంగమ్మ భ. ముత్యాలు	పుంజ	కొవ్వాసి ఎర్రయ్య	కొవ్వాసి గంగ రాజు	పొలం	సి.సి రోడ్డు	పెంకుటిల్లు, సిమెంట్ గోడలు,సి.సి ఫ్లోరింగ్	చింత-1, మామిడి -1, కుంకుడు-5
8	గ్రామ కంఠం	---	4-83	కొవ్వాసి గంగరాజు తండ్రి సంకురు	పుంజ	గడుపుల మంగమ్మ	కొవ్వాసి వెంకయ్య	పొలం	సి.సి రోడ్డు	తాటాకుఇల్లు మరుగుదొడ్డి	జామ-1, నిమ్మ-1
9	గ్రామ కంఠం	---	4-84	కొవ్వాసి రమేష్ తండ్రి వెంకయ్య	పుంజ	కొవ్వాసి గంగ రాజు	బంధం రాజమ్మ	కొవ్వాసి వెంకమ్మ	సి.సి రోడ్డు	తాటాకు ఇల్లు, సి.సి ఫ్లోరింగ్	---
10	గ్రామ కంఠం	---	4-85	కొవ్వాసి వెంకయ్య తండ్రి ముత్యాలు	పుంజ	ఖాళీ స్థలం	కుంజ కన్నయ్య	పొలం	కొవ్వాసి రమేష్ రెడ్డి	తాటాకుఇల్లు మరుగు సీతాఫలం-2	వేప-1, బొప్పాయి-1
11	గ్రామ కంఠం	---	4-86	బంధం రాజమ్మ భర్త ముత్యాలు	పుంజ	కొవ్వాసి రమేష్	గుండి దుర్గ రావు	కుంజ కన్నయ్య	సి.సి రోడ్డు	తాటాకు ఇల్లు	---
12	గ్రామ కంఠం	---	4-87	కుంజ కన్నయ్య తండ్రి కొత్త	పుంజ	కొవ్వాసి వెంకయ్య	గుండి దుర్గ రావు	పొలం	బంధం రాజమ్మ	తాటాకుఇల్లు మరుగుదొడ్డి	జామ-2, మామిడి-1
13	గ్రామ కంఠం	---	4-89	కొక్కెర రాములమ్మ భర్త రాజులు	పుంజ	గుండి దుర్గ రావు	కొవ్వాసి ముత్తమ్మ	పొలం	సి.సి రోడ్డు	తాటాకుఇల్లు మరుగుదొడ్డి	చింత-1
14	గ్రామ కంఠం	---	4-88	గుండి దుర్గారావు తండ్రి లక్ష్మమ్మ	పుంజ	బంధం రాజమ్మ	కొక్కెర రాములమ్మ	పొలం	సి.సి రోడ్డు	తాటాకు ఇల్లు	---
15	గ్రామ కంఠం	---	4-90	కొవ్వాసి ముత్తయ్య తండ్రి పుల్లయ్య	పుంజ	కొక్కెర రాములమ్మ	గడుపుల లక్ష్మయ్య	పొలం	సి.సి రోడ్డు	తాటాకు ఇల్లు	సీతా ఫలం-4
16	గ్రామ కంఠం	---	4-91	గడుపుల లక్ష్మయ్య తండ్రి మల్లప్ప	పుంజ	కొవ్వాసి ముత్తయ్య	కుంజ పెంటమ్మ	గడుపుల రాములమ్మ	సి.సి రోడ్డు	పెంకుటిల్లు, మరుగుదొడ్డి సిమెంట్‌గోడలు	సీతాఫలం-5 జామ-2, కుంకుడు-1
17	గ్రామ కంఠం	---	5-1	కొవ్వాసి ఎర్రయ్య తండ్రి పెద్ద ముత్యాలు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పెంకుటిల్లు, మరుగుదొడ్డి మామిడి-1	చింత-2, జామ-1, వేప-1,
18	గ్రామ కంఠం	---	4-125	సోడెం పుల్లమ్మ తండ్రి ముత్యాలు	పుంజ	కొవ్వాసి మంగయ్య	దారి	కొవ్వాసి జయ	కొవ్వాసి వెంకటేష్	ఏ.సి షీట్ షెడ్	మామిడి-3, చింత-1
19	గ్రామ కంఠం	---	4-126	కొవ్వాసి వెంకటేష్ తండ్రి మల్లయ్య	పుంజ	ఖాళీ స్థలం	దారి	కొవ్వాసి మల్లయ్య	ఖాళీ స్థలం	ఏ.సి షీట్‌షెడ్, మరుగు దొడ్డి	అరటి-4, జామ-1
20	గ్రామ కంఠం	---	4-124	కొవ్వాసి జయమ్మ భర్త వెంకటేష్	పుంజ	కొవ్వాసి మంగయ్య	దారి	నీ. రోడ్డు	కొవ్వాసి మల్లయ్య	తాటాకుఇల్లు మరుగు దొడ్డి	బొప్పాయి-4 సీతాఫలం-1 జామ-1
21	గ్రామ కంఠం	---	2-39	కొవ్వాసి మంగయ్య తండ్రి ముత్యాలు	పుంజ	కుంజ నాగేశ్వరరావు	కొవ్వాసి జయ	నీ. రోడ్డు	ఖాళీ స్థలం	పెంకుటిల్లు, మరుగుదొడ్డి	వేప-4, సీతా ఫలం-1
22	గ్రామ కంఠం	---	2-38	కుంజ నాగేశ్వర రావు తండ్రి ఎర్రయ్య	పుంజ	కొవ్వాసి రామ కృష్ణ	కొవ్వాసి మంగయ్య	నీ. రోడ్డు	ఖాళీ స్థలం	పెంకుటిల్లు, మరుగుదొడ్డి సిమెంట్ గోడలు	సపోటా-1, జామ-1, అరటి-20, [illegible]-1
23	గ్రామ కంఠం	---	4-129	కొవ్వాసి పుల్లయ్య తండ్రి జోగయ్య	పుంజ	ఉకే సింగయ్య	కొవ్వాసి రామ కృష్ణ	నీ. రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకుఇల్లు మరియు ఎదురు మట్టిగోడలు మరుగుదొడ్డి పశువులపాక	సపోటా-1, సీతాఫలం-3 నిమ్మ-1
24	గ్రామ కంఠం	---	4-130	కొవ్వాసి రామకృష్ణ తండ్రి పుల్లయ్య	పుంజ	కొవ్వాసి పుల్లయ్య	కుంజ నాగేశ్వర రావు	నీ. రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు మరియు ఎదురు మట్టి గోడలు	---
25	గ్రామ కంఠం	---	2-29	ఉకే గంగమ్మ భర్త మల్లయ్య	పుంజ	వల్లభనేని రావు	ఉకే సింగయ్య	నీ. రోడ్డు	కొవ్వాసి చంద్రమ్మ	తాటాకుఇల్లు మరియు ఎదురు మట్టిగోడలు మరుగుదొడ్డి	---
26	గ్రామ కంఠం	---	2/29	ఉకే సింగయ్య తండ్రి మల్లయ్య	పుంజ	ఉకే గంగమ్మ	కొవ్వాసి పుల్లమ్మ	నీ. రోడ్డు	కొవ్వాసి చంద్రమ్మ	తాటాకుఇల్లు మరియు ఎదురు మట్టిగోడలు	---
27	గ్రామ కంఠం	---	2-30	కొవ్వాసి చంద్రమ్మ భర్త మల్లయ్య	పుంజ	కొవ్వాసి శ్రీరాములు	కొవ్వాసి పుల్లమ్మ	ఉకే గంగమ్మ	కొవ్వాసి వెంకటేష్	పెంకుటిల్లు మరియు మట్టిగోడలు	కుంకుడు-1 సీతా ఫలం-3
28	గ్రామ కంఠం	---	4-163	కొవ్వాసి శ్రీరాములు తండ్రి ముత్యాలు	పుంజ	కుంజ బోజ్జి	కొవ్వాసి చంద్రమ్మ	వల్లభనేని రావు	ఖాళీ స్థలం	తాటాకుఇల్లు మరుగుదొడ్డి పశువులపాక	సీతా ఫలం-12
29	గ్రామ కంఠం	---	4-165	కొవ్వాసి లక్ష్మయ్య తండ్రి పెద్ద రామయ్య	పుంజ	కొవ్వాసి వీరయ్య	ఖాళీ స్థలం	కొవ్వాసి రాజులు	కొవ్వాసి కన్నమ్మ	ఏ.సి షీట్ షెడ్	నిమ్మ-1, సీతా ఫలం-1
30	గ్రామ కంఠం	---	4-132	వల్లి అనంత్ రావు తండ్రి రాజు	పుంజ	కొవ్వాసి చిన్న ఎర్రయ్య	ఉకే గంగమ్మ	నీ. రోడ్డు	కొవ్వాసి శ్రీరాములు	ఏ.సి షీట్ షెడ్ విత్ సిమెంట్ గోడలు,సి.సి ఫ్లోరింగ్, ఏ.సి షీట్‌షెడ్ వంట శాల, తాటాకు ఇల్లు, సి.సి ఫ్లోరింగ్, మరుగుదొడ్డి	---
31	గ్రామ కంఠం	---	2-22	కొవ్వాసి ఎర్రయ్య తండ్రి రాజులు	పుంజ	కొవ్వాసి రాజులు	వల్లి అనంత్ రావు	నీ. రోడ్డు	కుంజ ముత్యాల రావు	తాటాకు ఇల్లు మరియు ఎదురు మట్టిగోడలు	మామిడి -1, జామ-1
32	గ్రామ కంఠం	---	4-160	కుంజ ముత్యాలరావు తండ్రి బోజ్జి	పుంజ	కుంజ లక్ష్మయ్య	కొవ్వాసి శ్రీరాములు	కొవ్వాసి చిన్న ఎర్రయ్య	కుంజ బోజ్జి	తాటాకు ఇల్లు మరియు ఎదురు మట్టిగోడలు, మరుగు దొడ్డి	---
33	గ్రామ కంఠం	---	4-161	కుంజ జోగమ్మ భర్త బోజ్జి (లేట్)	పుంజ	కొవ్వాసి కన్నమ్మ	కొవ్వాసి శ్రీరాములు	కుంజ ముత్యాల రావు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు మరియు ఎదురు మట్టిగోడలు	సీతా ఫలం -10
34	గ్రామ కంఠం	---	2-21	కొవ్వాసి కన్నమ్మ భర్త పెద్ద రాముడు	పుంజ	కొవ్వాసి రామయ్య	కుంజ బోజ్జి	కొవ్వాసి లక్ష్మయ్య	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు మరియు ఎదురు మట్టిగోడలు మరుగుదొడ్డి	-
35	గ్రామ కంఠం	---	4-134	కొవ్వాసి బుచ్చి రాజు తండ్రి ఎర్రయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పొలం	సి.సి రోడ్డు	ఏ.సి షీట్ మరుగుదొడ్డి	చింత-1, అరటి-1, మామిడి-1
36	గ్రామ కంఠం	---	4-185	కొవ్వాసి రాజులు తండ్రి ఎర్రయ్య	పుంజ	తెల్లం వెంకమ్మ	కొవ్వాసి చిన్న ఎర్రయ్య	సి.సి రోడ్డు	కొవ్వాసి లక్ష్మయ్య	పెంకుటిల్లు	---
37	గ్రామ కంఠం	---	2-15	తెల్లం వెంకమ్మ భర్త లక్ష్మయ్య	పుంజ	దారి	కొవ్వాసి రాజులు	సి.సి రోడ్డు	కొవ్వాసి వీరయ్య	తాటాకు ఇల్లు మరియు ఎదురు గోడలు	---
38	గ్రామ కంఠం	---	4-147	కొవ్వాసి సీతమ్మ భర్త వెంకటేష్	పుంజ	దారి	కొవ్వాసి లక్ష్మయ్య	తెల్లం వెంకమ్మ	కొవ్వాసి చంద్రమ్మ	ఏ.సి షీట్ షెడ్	---
39	గ్రామ కంఠం	---	4-146	కొవ్వాసి తుంబమ్మ భర్త లక్ష్మయ్య	పుంజ	మడకం సరోజిని	కొవ్వాసి చన్నమ్మ	కొవ్వాసి వీరయ్య	ఖాళీ స్థలం	ఏ.సి షీట్ షెడ్	మామిడి-1, సీతాఫలం-1, తాడి -2
40	గ్రామ కంఠం	---	4-145	మడకం సరోజినీ భర్త సీతా రామయ్య	పుంజ	కుంజ ఉంగయ్య	దారి	తెల్లం రాజులు	దారి	తాటాకుఇల్లు, మరియు ఎదురు మట్టిగోడలు మరుగుదొడ్డి	రాగి-1, చింత-1, నిమ్మ-1, సీతా ఫలం-1
41	గ్రామ కంఠం	---	2-15	తెల్లం రాజులు తండ్రి లక్ష్మయ్య	పుంజ	దారి	దారి	సి.సి రోడ్డు	మడకం సరోజిని	ఏ.సి షీట్ షెడ్, ఎదురుగోడలు మరుగుదొడ్డి, పశువుల పాక	జామ-1, నిమ్మ-1
42	గ్రామ కంఠం	---	4-138	కొవ్వాసి దేవమ్మ భర్త కొవ్వాసి సీతయ్య (లేట్)	పుంజ	కొవ్వాసి ముత్యాలు	దారి	సి.సి రోడ్డు	కొవ్వాసి బుచ్చి రాజు	ఏ.సి షీట్ షెడ్ మరుగుదొడ్డి	జామ-1, గంగ రేగి -1
43	గ్రామ కంఠం	---	4-144	కొవ్వాసి అశోక్ తండ్రి బుచ్చి రాజు	పుంజ	కొవ్వాసి సీతయ్య	దారి	సి.సి రోడ్డు	కొవ్వాసి బుచ్చి రాజు	ఏ.సి షీట్ షెడ్	---
44	గ్రామ కంఠం	---	2-8	కొవ్వాసి ముత్యాలు తండ్రి ముత్యాలు	పుంజ	కుంజ లక్ష్మయ్య	కొవ్వాసి సీతయ్య	సి.సి రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు మరియు ఎదురు గోడలు, మరుగుదొడ్డి	మునగ-1, వేప-1, సీతా ఫలం-1, జామ-1
45	గ్రామ కంఠం	---	2-8	కుంజ సింగమ్మ తండ్రి ఉంగయ్య	పుంజ	కొవ్వాసి నరసయ్య	కుంజ లక్ష్మయ్య	సి.సి రోడ్డు	ఖాళీ స్థలం	ఏ.సి షీట్ షెడ్	---
46	గ్రామ కంఠం	---	2-2	కొవ్వాసి నరసయ్య తండ్రి ముత్యాలు	పుంజ	మెయిన్ రోడ్డు	కుంజ సింగమ్మ	సి.సి రోడ్డు	గుడి	ఏ.సి షీట్‌షెడ్ ఎదురు గోడలు, ఏ.సి షీట్ పై కప్పు పశువుల పాక	టేకు చింత-1, చింత-1, టేకు-1, వేప-1
47	గ్రామ కంఠం	---	4-92	గడుపుల రమణయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	కొవ్వాసి ముత్యాలు	ఖాళీ స్థలం	పొలం	గడుపుల లక్ష్మయ్య	తాటాకు ఇల్లు	తాడి -1, సీతా ఫలం-4
48	గ్రామ కంఠం	---	2-63	కుంజ సీతమ్మ భర్త ఉంగయ్య (లేట్)	పుంజ	గుడి (ముత్యాల-పోతరాజు)	ఖాళీ స్థలం	కొవ్వాసి నరసయ్య	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	చింత-4
49	గ్రామ కంఠం	---	4/153	కొవ్వాసి బుచ్చి రాజు తండ్రి సీతయ్య	పుంజ	కొవ్వాసి ముత్యాలు	దారి	కొవ్వాసి సీతయ్య	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	-----
50	గ్రామ కంఠం	---	4-77	పోడియం నరసయ్య తండ్రి కన్నయ్య	పుంజ	సి.సి రోడ్డు	పోడియం సంకురు	అర్జున్	బుల్లెమ్మ	తాటాకు ఇల్లు	----
51	గ్రామ కంఠం	---	---	సమ్మక్క సారక్క గుడి	పుంజ	మెయిన్ రోడ్డు	ఖాళీ స్థలం	కొవ్వాసి నరసయ్య	ఖాళీ స్థలం	ఏ.సి షీట్ షెడ్	----
52	గ్రామ కంఠం	---	---	స్కూల్	పుంజ	దారి	ఎర్రమిల్లి గ్రామం	కొవ్వాసి ఎర్రయ్య పాప	ఖాళీ స్థలం	ఆర్.సి.సి	----

బొగ్గు గనులు , ఇనుప రాయి , పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూమిలో గాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళ వందనం,

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) , పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థ)
చీఫ్ ఇంజినీర్-II కార్యాలయం, APIIC బిల్డింగ్, 9వ అంతస్తు, APIIC టవర్-I, IT పార్క్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. వెబ్: www.apiic.in, ఇ-మెయిల్ ఐడీలు chiefengineer2-ap@apiic.in; gm-electrical@apiic.in

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

టెండర్ నోటీస్ నం.21,22,23/CE(S)/APIIC/2023-24, తేది: 16-11-2023

T.N.No.21: పాలి (గ్రా.), ఏర్పేడు (మం.), తిరుపతి వద్ద ఇండస్ట్రియల్ పార్క్, పాలి ఫేజ్-II వద్ద CD పనులు మరియు వరద నీటి డ్రైనేజ్ నిర్మాణంతో పాటు ఇంటర్నల్ రోడ్ల వేయుట, ECV: రూ.5,11,20,033.00.

T.N.No.22: MSECDP స్కీమ్ క్రింద IP వరదలాడ్, దర్శి (మం.), ప్రకాశం జిల్లా వద్ద CD పనులు మరియు వరద నీటి డ్రైనేజ్ నిర్మాణంతో పాటు BTతో ఇంటర్నల్ రోడ్ల వేయుట, ECV: రూ.5,91,53,298.00.

T.N.No.23: IP 5-వెంకటాపురం (గ్రా.), చిత్తూరు (మం.), చిత్తూరు జిల్లా వద్ద BT నిర్మాణ మరియు వేయు పనులు, కల్వర్ట్‌లు & వరద నీటి డ్రైనేజ్ నిర్మాణం (MSE-CDP క్రింద), ECV: రూ.6,36,38,873.00.

ప్రచురణ తేది: 17-11-2023న ఉ.10.00 గం.లు, బిడ్ల దాఖలుకు ఆఖరి తేది: 04-12-2023న ఉ.10.30 గం.లు.

సం/- చీఫ్ ఇంజనీర్(S)

టెండరు ప్రకటన వివరాలు మరియు బిడ్ డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్ : www.apeprocurement.gov.in (లేదా) https://tender.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

DIPR RO No.2485PP/CL/Advt/1/1/2021-22, Dt:17.11.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రూరల్ వాటర్ సప్లై అండ్ సానిటేషన్ డిపార్ట్‌మెంట్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

నెం.416 టు 459/TO/JJM/2023-24 తేది:15-11-2023

ఏలూరు పరిధిలో JJM నిధులు నుండి మంజూరు కాబడిన 44 పనులకు అంచనా విలువ: రూ.2778.99 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల స్వీకరణ తేది: 17-11-2023 నుండి 24-11-2023 మ.3.00 గం. వరకు. తదుపరి వివరాలు: www.tender.apeprocurement.gov.in. ఫోన్:8019962389.

సం/- పర్యవేక్షక ఇంజినీర్, రూరల్ వాటర్ సప్లై & సానిటేషన్ సర్కిల్, ఏలూరు

DIPR RO No.11672/CL/Advt/1/1/2021-22, Dt:17.11.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ

నెం.797-829/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు తేది:14-11-2023

కార్యనిర్వాహక ఇంజినీర్, గ్రా.నీ.స & పా. విభాగము, నెల్లూరు పరిధిలో 33 పనులకు అంచనా విలువ: రూ.621.50 లక్షలకు JJM నిధుల క్రింద టెండరు కోరడమైనది. టెండర్లు తేది: 21-11-2023 నుండి 28-11-2023 సా.4.00 గం. వరకు http://tender.apeprocurement.gov.in నందు అప్‌లోడ్ చేయడము జరుగుతుంది.

సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, గ్రా.నీ.స & పారిశుద్ధ్య విభాగము, నెల్లూరు

DIPR RO No.11677/CL/Advt/1/1/2021-22, Dt:17.11.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పశు సంవర్ధక శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

No.AHF02.TP0MSUP/31/2022 H.TP.DAH తేది:17-11-2023

పశు సంవర్ధక శాఖకు వెటర్నరీ డిజిటల్ X రే మెషిన్స్ సరఫరా కోసం ఏజెన్సీల ఎంపిక కోసం ఇ-టెండర్లు కోరబడుచున్నవి. RFP జారీ / ప్రారంభ తేది: 20-11-2023. బిడ్ దాఖలు ముగింపు తేది: 11-12-2023న 13.00 గం. తదుపరి వివరాలకు దర్శించండి: https://tender.apeprocurement.gov.in. మొత్తం అంచనా టెండర్ విలువ: రూ.4 కోట్లు. ఫోన్:8008200419.

సం/- డైరెక్టర్

DIPR RO No.11682/CL/Advt/1/1/2021-22, Dt:17.11.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజారోగ్యం మరియు మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

No.22/Sullurupet/ Amrut-2.0/DB/TO/2023, తేది: 15.11.2023

AMRUT 2.0 క్రింద సూళ్ళూరుపేట మున్సిపాలిటీలో వీకర్ సెక్షన్ ఏరియాలకు త్రాగునీటి సరఫరా సదుపాయాలు ఏర్పాటు చేయుట (Tranche-II). అంచనా విలువ: రూ.130.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 05-12-2023 సా.4.00 గం. వరకు. తదుపరి వివరాలకు దర్శించండి: https://tender.apeprocurement.gov.in. ఫోన్ నం.2328649

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ప్రజారోగ్యం, నెల్లూరు సర్కిల్

DIPR RO No.11681/CL/Advt/1/1/2021-22, Dt: 17.11.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పశుసంవర్ధక శాఖ

నోటిఫికేషన్ సంఖ్య 01/2023, తేది: 20.11.2023

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి జిల్లాలలో ఈ క్రింది పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుండి ది.20.11.2023 నుండి 11.12.2023 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడును.

క్ర.సంఖ్య	పోస్ట్ పేరు	ఖాళీల సంఖ్య
1.	పశు సంవర్ధక సహాయకులు	1896

దరఖాస్తు ఫారములు, అర్హత షరతులు, ఎంపిక విధానం,చెల్లింపు విధానం, పరీక్ష సిలబస్ మొదలైన వాటితో కూడిన నోటిఫికేషన్‌తో పాటు వివరణాత్మక సమాచారం ఈ క్రింది వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడును.

ahd.aptonline.in or https://apaha-recruitment.aptonline.in

తేది: 17.11.2023 సం/- సంచాలకులు

DIPR RO No.11684/CL/Advt/1/1/2021-22, Dt: 17.11.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టర్ (భూ సేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref No. C1/199/2023 Dt : 17-11-2023

ఫారమ్ నెం.VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, బొల్లపల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనముకొరకు అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగమునసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములు పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇల్లు తదితరములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగమునసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరపు 30వ చట్టంలోని 19(1) విభాగమునసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజాప్రయోజనముకొరకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కొరకు అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

మండలం: వేలేరుపాడు గ్రామం: బొల్లపల్లి

వరుస సంఖ్య	రి.సర్వే నెం.	విస్తీర్ణం ఎ/సెం	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడములు	అందుగుల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	3/46	పొడియం బాబు తండ్రి ముత్యాలు	పుంజ	బస్ స్టాండ్	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	తాటాకుఇల్లు వెదురు గోడలు తాటాకుమునుపాక మరుగు దొడ్డి, పశువులపాక	నిమ్మ-3, మామిడి-1, టేకు-2
2	గ్రామ కంఠం	---	---	బస్ స్టాండ్	పుంజ	షేక్ పెంటమ్మ	పొడియం బాబు రావు	ఖాళీ స్థలం	షేక్ పెంటమ్మ	ఆర్‌సిసి బిల్డింగ్, గోడలు	------
3	గ్రామ కంఠం	---	---	గుడి	పుంజ	మెయిన్ రోడ్డు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	తాటాకు ఇల్లు	------
4	గ్రామ కంఠం	---	1/19	షేక్ పెంటమ్మ భర్త గణేష్	పుంజ	మెయిన్ రోడ్డు	బస్ స్టాండ్	ఖాళీ స్థలం	దారి	ఏసిషీట్ షెడ్, సిమెంట్‌గోడలు, సిసి ఫ్లోరింగ్, ఏసి షీట్ వంట షెడ్, మరుగుదొడ్డి సిమెంట్ కొటాలు షెడ్, ఏసి షీట్ ప్రొవిజన్ షాప్	------
5	గ్రామ కంఠం	---	---	అంగన్‌వాడీ కేంద్రం	పుంజ	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	దారి	ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్, గోడలు	------
6	గ్రామ కంఠం	---	3/47	ముచ్చిక చిన్నమల్లయ్య తండ్రి ముత్యాలు	పుంజ	ముచ్చిక మల్లయ్య	దారి	ముచ్చిక నాగేశ్వరరావు	దారి	తాటాకు ఇల్లు వెదురు గోడలు	మామిడి -1
7	గ్రామ కంఠం	---	3/49	ముచ్చిక మల్లయ్య తండ్రి భీముడు	పుంజ	దారి	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లయ్య	దారి	తాటాకు ఇల్లు మట్టిగోడలు, పశువులపాక	-----
8	గ్రామ కంఠం	---	3/50	ముచ్చిక రామారావు తండ్రి సీతయ్య	పుంజ	ముచ్చిక నాగేశ్వరరావు	దారి	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లయ్య	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	చింత -1 కుంకుడు -1
9	గ్రామ కంఠం	---	3/50	ముచ్చిక నాగేశ్వరరావు తండ్రి సీతయ్య	పుంజ	ఖాళీ స్థలం	ముచ్చిక సీతయ్య	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లయ్య	తాటాకు ఇల్లు, వెదురు గోడలు, పశువులపాక	----
10	గ్రామ కంఠం	---	3/58	ముచ్చిక బుల్లెమ్మ తండ్రి గంగరాజు	పుంజ	ముచ్చిక దుర్గమ్మ	ముచ్చిక గంగరాజు	ఖాళీ స్థలం	గొర్రె చిన్నయ్య	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు సిసి ఫ్లోరింగ్,వంట పాక, మరుగుదొడ్డి పశువుల పాక	కొబ్బరి -1 వేప -1
11	గ్రామ కంఠం	---	1/18	ముచ్చిక గంగరాజు తండ్రి మల్లయ్య	పుంజ	గ్రావెల్ రోడ్డు	గొర్రె చిన్నయ్య	ముచ్చిక దుర్గయ్య	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	వేప -1, టేకు-2, నిమ్మ-1
12	గ్రామ కంఠం	---	3/59	పొడియం రమేష్ తండ్రి మల్లయ్య	పుంజ	గ్రావెల్ రోడ్డు	పొడియం చిన్నబాబు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు, సిసి ఫ్లోరింగ్,వంట గది, పశువుల పాక	టేకు -2, చింత-2, కొబ్బరి -1
13	గ్రామ కంఠం	---	3/60	పొడియం చిన్నబాబు తండ్రి ముత్యాలు	పుంజ	దారి	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	దారి	తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు మట్టిగోడలు, మరుగుదొడ్డి	టేకు -1, అరటి -6
14	గ్రామ కంఠం	---	1/1	పొడియం రాముడు తండ్రి ముత్యాలు	పుంజ	కొవ్వాసి మంగరాజు	ముచ్చిక కిరణ్	దారి	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు, మరుగుదొడ్డి, పశువులపాక	జామ -1, జమ్మి -1
15	గ్రామ కంఠం	---	3/92	కొవ్వాసి మంగరాజు తండ్రి కన్నయ్య	పుంజ	దారి	పొడియం రాముడు	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు, మేకలపాక	----
16	గ్రామ కంఠం	---	3/57	పెట్టె మారమ్మ భర్త మల్లయ్య	పుంజ	గొర్రె పెంటలక్ష్మి	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు	----
17	గ్రామ కంఠం	---	3/56	గొర్రె పాపారావు తండ్రి ముత్యాలు	పుంజ	దారి	పెట్టె మారమ్మ	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	పెంకుటిల్లు వెదురు మట్టిగోడలు, పశువులపాక,మరుగుదొడ్డి	జామ-1, అరటి-6, టేకు-1, సీతాఫలం-1
18	గ్రామ కంఠం	---	3/55	గొర్రె చిన్నయ్య తండ్రి జగ్గయ్య	పుంజ	ముచ్చిక దుర్గమ్మ	దారి	ముచ్చిక బుల్లెమ్మ	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు, పశువులపాక	మామిడి -1,
19	గ్రామ కంఠం	---	---	ఎం.పి.యు.పి స్కూల్	పుంజ	మెయిన్ రోడ్డు	దారి	గ్రావెల్ రోడ్డు	దారి	ఆర్‌సిసి స్లాబ్ హౌస్, సిమెంట్ గోడలు	---
20	గ్రామ కంఠం	---	3/106	కొలూరి ముత్యాలు తండ్రి కన్నయ్య	పుంజ	దారి	కొలూరి కన్నమ్మ కొలూరి వీరయ్య	ఖాళీ స్థలం	దారి	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు మట్టిగోడలు, పశువుల పాక, మరుగుదొడ్డి	టేకు-3, కుంకుడు-1, జామ-1, జీలుగా-1
21	గ్రామ కంఠం	---	3/104	కొలూరి వీరయ్య తండ్రి కన్నయ్య	పుంజ	కొలూరి ముత్యాలు	కుంజ వెంకటేష్	కొలూరి కన్నమ్మ	దారి	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు మట్టిగోడలు, పశువుల పాక, మరుగుదొడ్డి	మామిడి-1, జామ-1.
22	గ్రామ కంఠం	---	3/104	కొలూరి కన్నమ్మ భర్త కన్నయ్య	పుంజ	కొలూరి ముత్యాలు	కుంజ వెంకటేష్	కుంజ చిన్న వెంకటేష్	కొలూరి వీరయ్య	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు గోడలు,	---
23	గ్రామ కంఠం	---	3/103	కుంజ చిన్న వెంకటేష్ తండ్రి రాజులు	పుంజ	ఖాళీ స్థలం	మాడివి ముత్తమ్మ	గ్రావెల్ రోడ్డు	కొలూరి కన్నమ్మ	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు మట్టిగోడలు, సిసి ఫ్లోరింగ్,వంటపాక కోళ్ళపాక	జామ-1, మామిడి-1, టేకు-1, అరటి -3
24	గ్రామ కంఠం	---	3/101	కుంజ వెంకటేష్ తండ్రి మరయ్య	పుంజ	మాడివి వెంకటేష్	ముచ్చిక చిన్నమ్మ	గ్రావెల్ రోడ్డు	కొలూరి మల్లయ్య	తాటాకు ఇల్లు, [illegible]	---
25	గ్రామ కంఠం	---	3/88	మాడివి సీతయ్య తండ్రి ముత్యాలు	పుంజ	గ్రావెల్ రోడ్డు	మాడివి తిరుపతయ్య	గ్రావెల్ రోడ్డు	కొలూరి తరుణ్	ఏసిషీట్ ఇల్లు, [illegible] మరుగుదొడ్డి	మామిడి-3, జామ-2
26	గ్రామ కంఠం	---	3/87	మాడివి తిరుపతయ్య తండ్రి గురవయ్య	పుంజ	మాడివి సీతయ్య	మాడివి రాముడు	గ్రావెల్ రోడ్డు	కొలూరి మంగమ్మ	ఏసిషీట్ ఇల్లు, పశువులపాక,మరుగుదొడ్డి	మామిడి-3, కొబ్బరి-1,జామ-1
27	గ్రామ కంఠం	---	3/85	మాడివి ముత్తమ్మ తండ్రి రాముడు	పుంజ	మాడివి తిరుపతయ్య	గ్రావెల్ రోడ్డు	---	కొలూరి నాగమ్మ	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు మట్టిగోడలు, పశువులపాక,మరుగుదొడ్డి	మామిడి-4, జామ-2,టేకు-1, చింత-1, కొబ్బరి-1
28	గ్రామ కంఠం	---	3/86	మడకం రాముడు తండ్రి పెంటయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు వెదురు మట్టిగోడలు,	---
29	గ్రామ కంఠం	---	3/87	మాడివి వెంకటేష్ తండ్రి లక్ష్మడు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కుంజ దుర్గమ్మ	గ్రావెల్ రోడ్డు	కొలూరి కాంత	పెంకుటిల్లు	---
30	గ్రామ కంఠం	---	3/75	కొలూరి మల్లమ్మ భర్త రాముడు	పుంజ	కొలూరి కాంత	కొలూరి మల్లమ్మ	కుంజ దుర్గమ్మ	దారి	ఆర్‌సిసి స్లాబ్ హౌస్, సిమెంట్ గోడలు, పశువులపాక,మరుగుదొడ్డి	అరటి-3,జామ-3, కొబ్బరి-1 మామిడి-2 టేకు-1, సీతాఫలం-1 [illegible]
31	గ్రామ కంఠం	---	3/78	కొలూరి కాంత భర్త రాముడు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కొలూరి మల్లమ్మ	మాడివి వెంకటేశ్వర్లు	కొలూరి మల్లమ్మ	పెంకుటిల్లు, సిమెంట్ గోడలు	---.
32	గ్రామ కంఠం	---	3/3	ముచ్చిక చిన్నమ్మ భర్త మల్లయ్య	పుంజ	కుంజ మల్లయ్య	దారి	గ్రావెల్ రోడ్డు	కొలూరి కృష్ణారావు	తాటాకు పైకప్పుఇల్లు వెదురుమట్టి గోడలు మరుగుదొడ్డి	టేకు-2, మామిడి-1
33	గ్రామ కంఠం	---	3/73	కొలూరి పెంటయ్య తండ్రి బజారు	పుంజ	కొలూరి మల్లయ్య	దారి	కొలూరి కృష్ణారావు	దారి	పెంకుటిల్లు వెదురుమట్టి గోడలు పశువులపాక,మరుగుదొడ్డి	గానుగ-1, సీతాఫలం-1
34	గ్రామ కంఠం	---	3/74	కొలూరి బజారు తండ్రి పెంటయ్య	పుంజ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	తాటాకు పైకప్పుఇల్లు వెదురుమట్టి గోడలు	అరటి-1
35	గ్రామ కంఠం	---	1/42	సోడే మరయ్య తండ్రి రాజులు	పుంజ	దారి	ఖాళీ స్థలం	దారి	కుంజ మల్లయ్య	తాటాకు ఇల్లు, ఫ్లోరింగ్ [illegible], పశువులపాక,మరుగుదొడ్డి	టేకు-1,వేప-2, కొబ్బరి-1,తుమ్మ-1
36	గ్రామ కంఠం	---	3/66	సోడెం రాజులు తండ్రి [illegible]	పుంజ	కుంజ మల్లయ్య	ఖాళీ స్థలం	సోడెం మరయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, పశువులపాక	నేరేడు-1, కాకి-1
37	గ్రామ కంఠం	---	3/65	కుంజ మల్లయ్య తండ్రి సీతయ్య	పుంజ	దారి	సోడెం రాజులు	సోడెం మరయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, మరుగుదొడ్డి	మామిడి-1
38	గ్రామ కంఠం	---	3/70	సోడే దుర్గారావు తండ్రి పుల్లయ్య	పుంజ	సోడే పుల్లయ్య	దారి	దారి	కుంజ రాముడు	పెంకుటిల్లు ఫ్లోరింగ్ [illegible], పశువులపాక	చింత-1
39	గ్రామ కంఠం	---	3/70	సోడే పుల్లయ్య తండ్రి పండు	పుంజ	కొల్లూరి ముత్యాలు	సోడే దుర్గారావు	దారి	కుంజ రాజు	తాటాకు ఇల్లు	జామ-1, టేకు-1
40	గ్రామ కంఠం	---	3/67	కుంజ రాముడు తండ్రి సీతయ్య	పుంజ	కుంజ వందయ్య	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	పెంకుటిల్లు,వంటపాక మరుగుదొడ్డి, పశువులపాక, ఫ్లోరింగ్ [illegible]	చింత-1, మామిడి-2 వేప-1, నిమ్మ-1, జామ-1, సీతాఫలం-1, కాకి-5
41	గ్రామ కంఠం	---	3/67	కుంజ బంగారయ్య తండ్రి రాముడు	పుంజ	పొడియం గంగరాజు	[illegible]	కొలూరి నాగరాజు	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు	నేరేడు-1, జామ-1,మామిడి-1
42	గ్రామ కంఠం	---	1/49	కుంజ మహేష్ తండ్రి ముత్యాలు	పుంజ	కుంజ ముత్యాలు	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వంటపాక, ఫ్లోరింగ్ [illegible], పశువులపాక	వేప-1, జామ-1
43	గ్రామ కంఠం	---	1/49	కుంజ రాజు తండ్రి లక్ష్మయ్య	పుంజ	కుంజ స్వామి	కుంజ రామయ్య	సోడే పుల్లయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, ఫ్లోరింగ్ [illegible], పశువులపాక ఏసిషీట్ షెడ్	టేకు-1, సీతాఫలం-1 అరటి-4
44	గ్రామ కంఠం	---	3/80	కొలూరి ముత్యాలు తండ్రి లక్ష్మయ్య	పుంజ	రోడ్డు	సోడే పుల్లయ్య	దారి	కుంజ స్వామి	తాటాకు ఇల్లు, వంటపాక మేకలపాక మరుగుదొడ్డి	---
45	గ్రామ కంఠం	---	1/15/1	కొలూరి మంగయ్య తండ్రి లక్ష్మణుడు	పుంజ	కొలూరి తరుణ్	కొలూరి లక్ష్మణుడు	మాడివి తిరుపతయ్య	దారి	తాటాకు [illegible], వెదురుమట్టిగోడలు, మరుగుదొడ్డి	---
46	గ్రామ కంఠం	---	1/15/2	కొలూరి వెంకయ్య తండ్రి వెంకయ్య	పుంజ	స్కూల్	కుంజ చిన్న వెంకటేష్	రోడ్డు	కొలూరి ముత్యాలు	తాటాకు ఇల్లు,	---
47	గ్రామ కంఠం	---	1/67	కొలూరి ముత్తమ్మ భర్త రాజులు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కొలూరి మంగమ్మ	మాడివి సీతయ్య	కొలూరి తరుణ్	తాటాకు ఇల్లు, వెదురుగోడలు	---
48	గ్రామ కంఠం	---	5/61	కొలూరి తరుణ్ తండ్రి రాజులు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కొలూరి మంగమ్మ	కొలూరి ముత్తమ్మ	దారి	తాటాకు పైకప్పు ఇల్లు, వెదురుమట్టిగోడలు పశువులపాక, మరుగుదొడ్డి	కొబ్బరి-1, వేప-1
49	గ్రామ కంఠం	---	3/95	కంగాల మరయ్య తండ్రి వెంకయ్య	పుంజ	రోడ్డు	సోడెం బజారమ్మ	కంగాల బుచ్చెమ్మ	కుంజ లక్ష్మమ్మ	పెంకుటిల్లు, మరుగుదొడ్డి, పశువులపాక	చింత-1, మామిడి-1
50	గ్రామ కంఠం	---	3/94	సోడెం బజారమ్మ భర్త జోగయ్య	పుంజ	కంగాల మరయ్య	కంగాల సీతారమ్మ	దారి	కుంజ గంగమ్మ	పెంకుటిల్లు, మరుగుదొడ్డి, పశువులపాక, ఫ్లోరింగ్ [illegible]	జామ-3, మామిడి-2
51	గ్రామ కంఠం	---	3/79	ఇంగ వెంకట సీతా సీతారామారావు తండ్రి నాగేశ్వరరావు	పుంజ	సోడెం బజారమ్మ	రోడ్డు	దారి	కుంజ వెంకయ్య	పెంకుటిల్లు వంటపాక	తాటి-3,వేప-2,టేకు-1 పారిజాతం-1, సీతాఫలం-4,జామ-2 నిమ్మ-1, అరటి-1
52	గ్రామ కంఠం	---	3/96	కంగాల బుచ్చెమ్మ తండ్రి వెంకయ్య	పుంజ	రోడ్డు	దారి	సోడెం బజారమ్మ	కంగాల మరయ్య	తాటాకు ఇల్లు	---
53	గ్రామ కంఠం	---	5/47	కుంజ రాజులు తండ్రి ముత్యాలు	పుంజ	కుంజ దుర్గమ్మ	రోడ్డు	దారి	కుంజ నాగేశ్వరరావు	ఏసి షీట్ హౌస్	---
54	గ్రామ కంఠం	---	1/38	కుంజ దుర్గమ్మ భర్త [illegible]	పుంజ	కొలూరి జోగారావు	కుంజ రాజులు	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వంటపాక, ఫ్లోరింగ్ [illegible], మేకలపాక	కాకి-4 సీతాఫలం-3, జామ-1, నిమ్మ-1, నారింజ-1
55	గ్రామ కంఠం	---	3/108	కొలూరి జోగారావు తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	కుంజ దుర్గమ్మ	దారి	సుందిపాక వెంకాయమ్మ	ఆర్‌సిసి బిల్డింగ్, వంటపాక, ఫ్లోరింగ్ [illegible], మరుగుదొడ్డి, పశువులపాక	జామ-2, నిమ్మ-1, జీలుగా-1
56	గ్రామ కంఠం	---	3/109	పొడియం గంగరాజు తండ్రి మల్లయ్య	పుంజ	కొలూరి జోగారావు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	సిసిరోడ్డు	తాటాకు ఇల్లు, పశువులపాక	మామిడి-4, గంధం-1, నిమ్మ-1, కొబ్బరి-1
57	గ్రామ కంఠం	---	3/110	కొవ్వాసి కన్నమ్మ భర్త రామారావు	పుంజ	తెల్లం రాంబాబు	పొడియం గంగరాజు	స్కూల్	ఖాళీ స్థలం	ఏసి షీట్ హౌస్, పశువులపాక	కాకి-4
58	గ్రామ కంఠం	---	3/110	పెట్టె ముత్యాలు తండ్రి రాముడు	పుంజ	ముచ్చిక చిన్నమ్మ	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు.	చింత-1
59	గ్రామ కంఠం	---	1/23/1	తెల్లం రాంబాబు తండ్రి పుల్లయ్య	పుంజ	ఆర్అండ్‌బి రోడ్డు	కొవ్వాసి కన్నమ్మ	తెల్లం గంగరాజు	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు.	అరటి-1
60	గ్రామ కంఠం	---	3/112	తెల్లం గంగరాజు తండ్రి పుల్లయ్య	పుంజ	ఆర్అండ్‌బి రోడ్డు	ఖాళీ స్థలం	స్కూల్	తెల్లం రాంబాబు	తాటాకు ఇల్లు.	---
61	గ్రామ కంఠం	---	3/134	సుందిపాక ఏడుకొండలు తండ్రి లక్ష్మయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కొలూరి జోగారావు	సిసిరోడ్డు	ఏసిషీట్ హౌస్	కాకి-1
62	గ్రామ కంఠం	---	3/134	చర్చి (సుందిపాక విజయ భర్త ఏడుకొండలు)	పుంజ	పొలం	ఆర్అండ్‌బి రోడ్డు	పొలం	పొలం	ఏసిషీట్ హౌస్	---
63	గ్రామ కంఠం	---	1/36	మిరియాల కన్నమ్మ భర్త ముత్యాలు	పుంజ	ఆర్‌సిసి రోడ్డు	ఖాళీ స్థలం	సిసిరోడ్డు	పొలం	తాటాకు ఇల్లు, పాక	నేరేడు -1, మామిడి-1, జామ-2, మునగ-1
64	గ్రామ కంఠం	---	3/114	సున్నం ముత్యాలు తండ్రి లక్ష్మణుడు	పుంజ	సున్నం లక్ష్మీకాంత	దారి	సున్నం బేబీ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మరుగుదొడ్డి, పశువులపాక	కాకి -6, మామిడి-1.
65	గ్రామ కంఠం	---	3/115	తెల్లం ముత్తమ్మ భర్త పుల్లయ్య	పుంజ	ఖాళీ స్థలం	సున్నం కృష్ణ	సిసిరోడ్డు	దారి	తాటాకు ఇల్లు.	మామిడి -2, కాకి-3, నేరేడు-1, జామ -1, తాటి-1
66	గ్రామ కంఠం	---	1/41	కుంజ నాగేశ్వరరావు తండ్రి సాంబయ్య	పుంజ	ఖాళీ స్థలం	రోడ్డు	కుంజ రాజులు	సిసిరోడ్డు	పెంకుటిల్లు మరుగుదొడ్డి, పశువులపాక	చింత -1,మామిడి-1, కాకి-2, జామ -1, కొబ్బరి-1, సీతాఫలం-1
67	గ్రామ కంఠం	---	3/97	కుంజ రాజమ్మ భర్త మల్లయ్య	పుంజ	రోడ్డు	కుంజ గంగమ్మ	కంగాల మరయ్య	రోడ్డు	పెంకుటిల్లు, ఫ్లోరింగ్ [illegible]	మామిడి-2, సీతాఫలం-2
68	గ్రామ కంఠం	---	1/86	సున్నం కృష్ణ తండ్రి లక్ష్మణుడు	పుంజ	తెల్లం ముత్తమ్మ	దారి	సిసిరోడ్డు	సున్నం రాముడు	పెంకుటిల్లు, పశువులపాక, మరుగుదొడ్డి, ఫ్లోరింగ్ [illegible]	సీతాఫలం-4, వేప-1, కాకి-2
69	గ్రామ కంఠం	---	1/31	సున్నం రాముడు తండ్రి ముత్యాలు	పుంజ	దారి	సున్నం కన్నయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు.	మామిడి -1, కాకి-13
70	గ్రామ కంఠం	---	1/54	సున్నం కన్నయ్య తండ్రి గంగరాజు	పుంజ	సున్నం రాముడు	ఖాళీ స్థలం	సున్నం రాముడు	ఖాళీ స్థలం	పెంకుటి ఇల్లు వంటపాక, మరుగుదొడ్డి	మామిడి-3
71	గ్రామ కంఠం	---	1/54	సున్నం రాముడు తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	దారి	సున్నం కృష్ణ	సున్నం కన్నయ్య	తాటాకు ఇల్లు.	---
72	గ్రామ కంఠం	---	3/127	సున్నం సింగయ్య తండ్రి గంగరాజు	పుంజ	సున్నం లక్ష్మయ్య	సున్నం లక్ష్మీకాంత	ముచ్చిక రాజులు	చెరువు	తాటాకు ఇల్లు.	---
73	గ్రామ కంఠం	---	3/127	సున్నం లక్ష్మీకాంత తండ్రి సింగయ్య	పుంజ	సున్నం సింగయ్య	సున్నం ముత్యాలు	ముచ్చిక రాజులు	చెరువు	తాటాకు ఇల్లు.	జామ-1, మామిడి-1, సీతాఫలం-1
74	గ్రామ కంఠం	---	3/117	సున్నం బేబీ తండ్రి లక్ష్మయ్య	పుంజ	దారి	ముచ్చిక రాజులు	సిసిరోడ్డు	సున్నం లక్ష్మణుడు	తాటాకు ఇల్లు, వంటపాక, మరుగుదొడ్డి, ఫ్లోరింగ్ [illegible]	---
75	గ్రామ కంఠం	---	3/64	కుంజ భీముడు తండ్రి మల్లయ్య	పుంజ	కుంజ రాజమ్మ	కుంజ గంగమ్మ	సోడెం బజారమ్మ	రోడ్డు	పెంకుటి ఇల్లు.	మామిడి-1, జామ -1,నిమ్మ-1, టేకు-1
76	గ్రామ కంఠం	---	3/98	కుంజ గంగమ్మ భర్త భీముడు	పుంజ	కుంజ భీముడు	కుంజ వెంకయ్య	సోడెం బజారమ్మ	రోడ్డు	పెంకుటి ఇల్లు, మరుగుదొడ్డి, ఫ్లోరింగ్ [illegible]	---
77	గ్రామ కంఠం	---	3/82	కుంజ వెంకయ్య తండ్రి భీముడు	పుంజ	కుంజ గంగరాజు	రోడ్డు	వెంకటేశ్వరరావు	రోడ్డు	తాటాకు ఇల్లు వంటపాక, మరుగుదొడ్డి, మేకలపాక, పశువులపాక	సీతాఫలం-4
78	గ్రామ కంఠం	---	3/118	ముచ్చిక రాజులు తండ్రి కృష్ణ	పుంజ	సున్నం బేబీ	సున్నం బేబీ	సిసిరోడ్డు	సున్నం లక్ష్మీకాంత	పెంకుటిల్లు, మరుగుదొడ్డి,	వేప-1, సీతాఫలం-1
79	గ్రామ కంఠం	---	3/120	సున్నం బేబీ తండ్రి ముత్యాలు	పుంజ	ముచ్చిక రాజులు	దారి	సిసిరోడ్డు	సున్నం ముత్యాలు	ఏసిషీట్ హౌస్, మరుగుదొడ్డి.	మామిడి-1, గానుగ-1, సీతాఫలం-4 అరటి-3
80	గ్రామ కంఠం	---	1/51	కుంజ స్వామి తండ్రి కన్నయ్య	పుంజ	రోడ్డు	కుంజ రాజు	కొలూరి ముత్యాలు	రోడ్డు	ఆర్‌సిసి బిల్డింగ్, వంటపాక, మరుగుదొడ్డి, పశువులపాక	టేకు-2
81	గ్రామ కంఠం	---	1/35	కుంజ సంకయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	దారి	కుంజ చిన్న రాముడు	దారి	ఖాళీ స్థలం	పెంకుటిల్లు వంటపాక, పశువుల పాక, కోళ్ళపాక	చింత-2, టేకు-1, జామ-1
82	గ్రామ కంఠం	---	3/122	కుంజ ముత్యాలు తండ్రి వీరయ్య	పుంజ	పూసెం కన్నారావు	కుంజ మహేష్	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	మామిడి-1, జీలుగా-1
83	గ్రామ కంఠం	---	3/119	సోడెం విజయ్ తండ్రి మరయ్య	పుంజ	దారి	[illegible]	సిసిరోడ్డు	[illegible]	తాటాకు ఇల్లు, పశువులపాక	---
84	గ్రామ కంఠం	---	3/38	కొలూరి నాగమ్మ భర్త రాజులు	పుంజ	కొలూరి నాగమ్మ	గ్రావెల్ రోడ్డు	మాడివి రాముడు	దారి	తాటాకు ఇల్లు.	---
85	గ్రామ కంఠం	---	3/72	కొలూరి కృష్ణారావు తండ్రి పండయ్య	పుంజ	కొలూరి మల్లమ్మ	దారి	ముచ్చిక చిన్నమ్మ	కొలూరి పండయ్య	తాటాకు పైకప్పుఇల్లు వెదురుమట్టిగోడలు	సీతాఫలం-1

మిగతాది 12వ పేజీలో

కాల్ చేసిన 8 నిమిషాల్లోనే దిశ రక్షణ

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు



బాధితురాలి ఫిర్యాదు నమోదు చేస్తున్న పోలీసులు

ఒంగోలు టౌన్: పొలంలో కూలి పనులకు వచ్చిన వ్యక్తి ఏకంగా యజమానిపై కన్నేశాడు. కామంతో కళ్లు మూసుకుపోయి అసభ్యంగా ప్రవర్తించాడు. కామాంధుడి నుంచి తప్పించుకున్న బాధిత మహిళ దిశ యాప్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేసింది. కాల్ అందుకున్న ఎనిమిది నిమిషాల్లోనే అక్కడికి చేరుకున్న పోలీసులు అతడి చేతికి సంకెళ్లు వేశారు. బాధిత మహిళ, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా గిద్దలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అంకాలమ్మపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ తమ పొలంలో పురుగుమందు కొట్టేందుకు అదే గ్రామానికి చెందిన భాస్కర్‌ను కూలికి పిలిచింది. పురుగుమందు ఇచ్చేందుకు పొలం వచ్చిన ఆమె పట్ల అతడు అసభ్యంగా ప్రవర్తించాడు. చాకచక్యంగా అతడి నుంచి తప్పించుకుని ఇంటికి చేరుకున్న ఆమె వెంటనే దిశ యాప్‌కు ఫోన్‌చేసి జరిగిన విషయం తెలిపింది. కాల్ అందుకున్న వెంటనే స్పందించిన గిద్దలూరు పోలీసులు నిమిషాల వ్యవధిలోనే అంకాలమ్మపల్లికి చేరుకున్నారు. బాధిత మహిళ ఇంటికెళ్లి ఫిర్యాదును నమోదు చేసుకున్నారు. అక్కడ నుంచి భాస్కర్ ఇంటికెళ్లి విచారించారు. భాస్కర్ నేరం చేసినట్లు నిర్ధారించిన పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన పోలీసులకు బాధిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు. నిమిషాల్లోనే స్పందించిన పోలీసుల్ని గ్రామస్తులు అభినందించారు.

నేడు విజయవాడలో వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం ర్యాలీ

సాక్షి, అమరావతి: ఈ నెల 18న వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో 'జగనన్న ప్రగతి పథం' పేరుతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నుంచి మధ్యాహ్నం 3.15 గంటలకు ర్యాలీ మొదలై వైఎస్సార్ పార్క్ వరకు సాగనుంది. అనంతరం వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన రాష్ట్ర అభివృద్ధిపై ఐటీ ప్రొఫెషనల్స్ డిజిటల్ బోర్డ్స్ ద్వారా ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఎమ్మెల్యేలు, పార్టీ కీలక నేతలు పాల్గొంటారు.

'జగన్మోహనం అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్' పుస్తకావిష్కరణ



పుస్తక ఆవిష్కరణలో ధర్మాన ప్రసాదరావు

సాక్షి, అమరావతి: సీఎం వైఎస్ జగన్ ప్రజారంజక పాలన, ఆలోచనా ధోరణిని క్షుణ్ణంగా అధ్యయనం చేయడమే కాకుండా వాటిని గ్రంథస్తం చేయడం అభినందనీయమని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శుక్రవారం సచివాలయంలో 'జగన్మోహనం అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్ర్య పరిపాలనలో కొత్త ఒరవడులను, విధానాలను రాజ్యాంగ బద్ధంగా అమలు చేస్తోన్న ఏకైన ప్రజా నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. పుస్తక రచయిత, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత తాటికొండ వేణుగోపాల్ రెడ్డి, జర్నలిస్ట్ విజయ్‌ను సత్కరించారు.

బాబు బయట ఉంటే.. బహుజనులకు ముప్పే..

1,146వ రోజు రిలే దీక్షలో బహుజన నేతలు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నాయకులు

తాడికొండ: అవినీతి కేసుల్లో జైలు ఊచలు లెక్కపెడుతూ.. తాత్కాలిక బెయిల్‌పై బయట తిరుగుతున్న చంద్రబాబు కుట్రలతో బహుజనులకు ముప్పు తప్పదని బహుజన పరిరక్షణ సమితి నాయకులు భయాందోళన వ్యక్తం చేశారు. బాబును వెంటనే మళ్లీ జైలుకు పంపి తమను కాపాడాలని న్యాయస్థానాలకు విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,146వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శుక్రవారం పలువురు మాట్లాడారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్ల ప్రజాధనం దిగమింగిన బాబు అనారోగ్యం పేరుతో బెయిల్‌పై వచ్చి కోర్టులను తప్పుదారి పట్టించాడన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను తప్పుదారి పట్టిస్తున్న బాబుకో న్యాయం బహుజనులకో న్యాయం ఉండకూడదని, తప్పు చేసిన బాబును జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం చేస్తున్న తమకు న్యాయస్థానాలు న్యాయం చేస్తాయనే నమ్మకం ఉందన్నారు.

యండమూరికి 'లోక్‌నాయక్' పురస్కారం




మాట్లాడుతున్న యార్లగడ్డ తదితరులు

ఎంవీపీకాలనీ (విశాఖ తూర్పు): ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు లోక్‌నాయక్ ఫౌండేషన్ ఉత్తమ సాఫల్య పురస్కారాన్ని అందజేయనున్నట్టు ఫౌండేషన్ అధ్యక్షుడు, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. పురస్కార వివరాలను శుక్రవారం ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో వెల్లడించారు. జీవిత సాఫల్య పురస్కారాలను రచయిత, మానసిక వైద్య నిపుణుడు ఇండ్ల రామసుబ్బారెడ్డితో పాటు బెంగళూరు తెలుగు సమితి అధ్యక్షుడు రాధాకృష్ణరాజు, తుల్లిమిల్లి విల్సన్ సుధాకర్‌లకు అందజేయనున్నట్లు చెప్పారు.

కరువు మండలాలపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది

- రామోజీ బుద్ధిలేని రాతలు రాస్తున్నారు
- జిల్లాలో సాగు నీటి కాలువలెన్నో పురందేశ్వరికి తెలియదు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: కరువు మండలాలపై ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. విపత్తుల నిర్వహణ శాఖ విధివిధానాల ఆధారంగా పంట పరిస్థితి, తక్కువ వర్షపాతం, వృక్ష సంపద నష్ట శాతం, తక్కువ తేమ శాతం, భూగర్భ జలాల ఆధారంగా కరువు మండలాలను ప్రకటిస్తారని తెలిపారు. దీనిపై వివరాలు కావాలంటే రామోజీకి పంపుతామని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి కళ్ళల్లో ఆనందం కోసం కరువు మండలాలు ప్రకటించలేదని రామోజీ బుద్ధిలేని రాతలు రాస్తున్నారన్నారు. సోమిరెడ్డి లాంటి వ్యక్తికి సమాధానం చెప్పాల్సిన పని లేదన్నారు. పురందేశ్వరికి జిల్లాలో ఎన్ని సాగునీటి కాలువలు ఉన్నాయో తెలియదని, కనీస అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదని అన్నారు. వ్యవసాయం గురించి తెలియని లోకేశ్ కరువుపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. వెయ్యి మంది సోమిరెడ్డిలు, లక్ష మంది రామోజీలు సర్వేపల్లికి వచ్చినా తనను ఏమీ చేయలేరన్నారు. సైదాపురంలో క్వార్ట్జ్‌పై రభస చేసిన సోమిరెడ్డి, పైసలు నొక్కి తర్వాత నోరు మెదపలేదన్నారు. థర్మల్ విద్యుత్‌పై ధర్నా చేస్తానని జెండాలను ఓ హోటల్‌లో కుదవపెట్టాడన్నారు. జిల్లాలో 38 వేల ఎకరాల్లో పేద రైతులకు సీఎం వైఎస్ జగన్ భూ పంపిణీ చేస్తున్నారన్నారు. దీనిపైనా టీడీపీ, కొన్ని పత్రికలు విషం కక్కడం శోచనీయమని చెప్పారు.

రేపు తిరుమలలో పుష్పయాగం

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 19న పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. శనివారం సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండో అర్చన, రెండో గంట, నైవేద్యం అనంతరం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవమూర్తులను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఐదు గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు.



కార్తికేయుని సేవలో..

మోపిదేవి: వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏకే అశ్వనీ కుమార్ ఫరీదా కుటుంబం, అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ సతీసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు.



శారద పీఠాధిపతితో ఈవో

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విశాఖ శారద పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామిజీని శుక్రవారం వైజాగ్‌లో దుర్గ గుడి ఈవో కేఎస్ రామారావు కలిశారు.



రాహుల్‌గాంధీకి స్వాగతం

గన్నవరం: తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మణుగూరు వెళ్తున్న ఏఐసీసీ మాజీ చైర్మన్ రాహుల్ గాంధీకి గన్నవరం విమానాశ్రయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానం పలికారు.

న్యూస్‌రీల్

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు ప్రారంభం



ఉయ్యూరు: కృష్ణా విశ్వవిద్యాలయ బాలికల అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఏజీఅండ్ ఎస్‌జీ సిద్ధార్థ కళాశాల క్రీడా మైదానంలో ఈ పోటీలను కళాశాల కన్వీనర్ తాతినేని శ్రీహరి రావు, ప్రముఖ వ్యాపార వేత్త నూకల వెంకట సాంబశివరావు శుక్రవారం ప్రారంభించారు. యూనివర్సిటీ పరిధిలో రెండు రోజులు పాటు జరిగే ఈ పోటీలకు ఏడు జట్లు హాజరై నువ్వా నేనా అన్నట్లు తలపడ్డాయి. పోటీలను డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శ్రీరామ్, జూనియర్ కళాశాల డైరెక్టర్ జీజేపీ వినయ్‌కుమార్, వ్యాయామ అధ్యాపకుడు చంద్రబాబు పర్యవేక్షించారు.

నేడు, రేపు వన్యప్రాణి చిత్రోత్సవం

లబ్బీపేట(విజయవాడతూర్పు): వన్యప్రాణి సంరక్షణ, వైవిధ్య పరిరక్షణపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు వన్యప్రాణి చిత్రోత్సవం నిర్వహించనున్నట్లు ఆ సొసైటీ సహ వ్యవస్థాపకులు ఇమ్రాన్ ఓ ప్రకటనలో తెలిపారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో శని, ఆదివారాల్లో ఈ చిత్రోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 18న సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకూ, 19న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఈ చిత్రోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న వైల్డ్ ఫిలిం ఫెస్టివల్‌ను ఎవరైనా తిలకించవచ్చని, రిజిస్ట్రేషన్ కోసం www.hydwild.orgలో కానీ, 123456789 నంబర్‌కు వాట్సాప్ చేయవచ్చని సూచించారు.

పీహెచ్‌సీ పరిశీలన



రెడ్డిగూడెం(మైలవరం): మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర లెప్రసీ జాయింట్ డైరెక్టర్ దీవసాగర్, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ నియంత్రణ అధికారి ఉషారాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2027 నాటికి కుష్ఠు వ్యాధి కేసులు లేకుండా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. అన్ని స్కూల్స్‌లోను, పంచాయతీలలోను, గ్రామాలలో సర్పంచులు, రాజకీయ నాయకులతో కలసి హెల్త్ సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఆశ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి స్పర్శలేని మచ్చలున్న వారిని గుర్తించి వ్యాధి తొలి దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం నుంచి కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సందేశ్, డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ప్రతాప్, నాగలక్ష్మి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



జగ్గయ్యపేట అర్బన్: విద్యార్థులు గ్రంథాలయాలకు అనుసంధామైతే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ అన్నారు. శుక్రవారం పట్టణానికి విచ్చేసిన ఆమె పట్టణంలోని జిల్లా గ్రేడ్–1 శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను ఉపయోగించుకొని మంచి విజ్ఞానవంతులుగా తయారవ్వాలని తెలిపారు. సంస్థ జిల్లా కార్యదర్శి ఎంవీడీటీ నరేష్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ఎస్ దీక్షితులు, గ్రంథాలయాధికారి ఎ.ప్రభ, కవి, ఉపాధ్యాయుడు దోసపాటి నాగేశ్వరరావు, సిబ్బంది సత్యావతి, నాగమల్లిక, రమేష్, రాము పాల్గొన్నారు.

నాగరాజాయ నమః



చోడవరంలో పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

పెనమలూరు: చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ సహిత నాగేంద్రస్వామివారి దేవస్థానంలో శుక్రవారం నాగుల చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు పోటెత్తారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున చోడవరంలో ఉన్న నాగేంద్రస్వామివారి ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు వేదాంతం తిరునగరి వీరరాఘవకృష్ణశర్మ, శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో ఉన్న పుట్టలో ఆవుపాలు, చలివిడి, కోడిగుడ్లు, వడపప్పు వేసి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఉచిత అన్నసమారాధన నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు చేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. యనమలకుదురులోని శ్రీరామలింగేశ్వరస్వామివారి దేవస్థాన ప్రాంగణంలోని శ్రీనాగేంద్రస్వామివారి ఆలయంలో కూడా నాగులచవితిని ఘనంగా చేశారు.



మోహినీపురంలోని నాగపుట్టలో పాలుపోస్తున్న భక్తులు

మోపిదేవి(అవనిగడ్డ): వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయం భక్తజనంతో కోలాహలంగా మారింది. నాగుల చవితి పర్వదినం కావడంతో ఉభయ రాష్ట్రాలతో పాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. ఎటు చూసినా భక్తజనంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ప్రాంగణంలోనే షామియానా వేయించి అక్కడే క్యూలైన్లు పెంచడం వల్ల ఎండ తాకిడి లేకుండా చేశారు. క్యూలైన్‌లో మజ్జిగ, మంచినీళ్లు, పిల్లలకు పాలు నిరంతరం అందిస్తూనే ఉన్నారు. అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ ప్రత్యేక చొరవతో ఆర్టీసీ బస్సులు గుడి ఎదుట ఆపకుండా నేరుగా బస్టాండ్‌లోనే నిలిపేలా చేయడం వల్ల ట్రాఫిక్ చాలా వరకు తగ్గింది. చల్లపల్లి సీఐ నాగప్రసాద్ ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. సుమారు 70 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ ఏసీ చక్రధరరావు చెప్పారు.

గడువులోగా 'ప్రాధాన్య' భవన నిర్మాణాలు పూర్తి

అధికారులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రభుత్వ ప్రాధాన్య భవన నిర్మాణాలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. నిర్మాణాల ప్రగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్య భవనాల నిర్మాణాల ప్రగతిపై శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ప్రాధాన్య భవనాల్లో 233 గ్రామ సచివాలయాల్లో 138 పూర్తయ్యాయన్నారు. 141 రైతు భరోసా కేంద్రాలలో 76 కేంద్రాలు, 114 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు గాను 55 భవనాలు పూర్తి చేసి సంబంధిత అధికారులకు అప్పగించారన్నారు. మిగిలిన భవనాలు వివిధ దశలలో ఉన్నాయన్నారు. వారం వారం లక్ష్యాలు నిర్దేశించుకుని నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఏవైనా సమస్యలు ఎదురైతే స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ ఎస్ఈ ఏ. వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బృహత్తర అభివృద్ధి



శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి సత్యనారాయణ, కలెక్టర్ ఢిల్లీరావు, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్, దుర్గగుడి ఈవో రామారావు తదితరులు

మాస్టర్ ప్లాన్ వివరాలు..

పని పేరు	అంచనా విలువ (రూ. కోట్లల్లో)
రాజగోపురం వద్ద నూతన అన్నదాన భవనం	30
మహామండపం దక్షిణ భాగంలో నూతన క్యూ కాంప్లెక్స్	23.50
అర్జున వీధి అభివృద్ధి, గ్రీనరీ పనులు	7.50
కనకదుర్గనడర్ నుంచి మహా మండపం వరకు ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్	13.00
కనకదుర్గానగర్‌లో గాలిగోపురం నిర్మాణం	7.75
నూతన పూజా మండపం భవనం	7.00
కనకదుర్గా నగర్‌లో ఆటోమేటెడ్ టవర్ పార్కింగ్	33.00
రాజగోపురం ఎదురుగా మెట్ల నిర్మాణం	4.00
ప్రస్తుతం మల్లికార్జున మహా మండపం నుంచి క్యూ కాంప్లెక్స్‌ల నిర్మాణం	18.30

దుర్గగుడి మాస్టర్ ప్లాన్‌పై ముందడుగు

- దాదాపు రూ.200 కోట్లతో మాస్టర్ ప్లాన్
- ఇప్పటికే రూ.70 కోట్లతో పనులు
- మూడు చోట్ల కొత్త ప్రాజెక్టుల భూమి పూజకు ఏర్పాట్లు
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి సత్యనారాయణ, కలెక్టర్ ఢిల్లీరావు



దుర్గగుడి మాస్టర్ ప్లాన్ నమూనా

సాక్షి ప్రతినిధి, విజయవాడ: కనకదుర్గ గుడి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోంది. భక్తుల సౌకర్యాలకు పెద్ద పీట వేస్తూ సకల వసతులతో తీర్చిదిద్దుతోంది. ఇప్పటికే పలు అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 70 కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారు. ఈ నిధుల నుంచి కొండ రాళ్లు జారి పడకుండా రూ. 4.25 కోట్లతో చేపట్టిన మెస్ పనులు పూర్తయ్యాయి. రూ.5.60కోట్లతో చేపట్టిన శివాలయం, మండపం పనులు రూ. 2.05 కోట్లతో చేపట్టిన మండపం పనులు తుది దశకు చేరాయి. ఇక మాస్టర్ ప్లాన్‌లో భాగంగా రూపొందించిన విధంగా పనుల నిర్వహణకు మరో కీలక అడుగు పడుతోంది. మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన మూడు కీలక పనులను ప్రారంభించేందుకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. మహామండపం వద్ద రూ. 27 కోట్లతో లడ్డూ ప్రసాదం పోటు నిర్మాణ, రూ. 30 కోట్ల వ్యయంతో అన్నదాన భవనం నిర్మాణానికి పనులకు భూమి పూజ, కనకదుర్గనగర్ నుంచి మహా మండపానికి క్యూలైన్‌ను అనుసంధానం చేస్తూ రూ. 13 కోట్లతో నిర్మిస్తున్న ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ పనులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో శంకుస్థాపన చేయించేందుకు కసరత్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను కనకదుర్గనగర్, మహా మండపం, గోశాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఈవో కేఎస్ రామారావు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ క్షేత్ర స్థాయిలో శుక్రవారం రాత్రి పరిశీలన చేశారు. పనుల వివరాలను దుర్గగుడి ఈఈలు కోటేశ్వరరావు, ఎల్. రమాదేవి వివరించారు.

పెరిగిన భక్తుల సంఖ్య..

దుర్గగుడికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో సగటున రోజుకు 10వేల మంది భక్తులు వస్తే ఆ సంఖ్య ఇప్పుడు రెట్టింపయ్యింది. దీనికి మెరుగైన సౌకర్యాల కల్పనపై దేవదాయ శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా వాస్తుకు అనుగుణంగా.. దాదాపు ప్రభుత్వం రూ.200 కోట్లలో దుర్గగుడి అభివృద్ధి చేస్తోంది. భక్తులు ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారిని దర్శించుకొనేలా చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఇప్పటికే కలెక్టర్ ఢిల్లీరావు సమీక్షించారు. ఇటీవల మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి దేవదాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించి, అభివృద్ధి పనులపై సమీక్షించారు. శుక్ర, శని, ఆదివారాల్లో భక్తుల రద్దీతో పాటు దసరా మహోత్సవాలు, భవానీ దీక్షల విరమణ రోజుల్లో అమ్మవారి దర్శనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధునాతన సౌకర్యా లు కల్పించేలా తుది ప్రణాళికను రూపొందిస్తున్నారు.

గుడి నిర్మాణానికి అనుమతి తప్పనిసరి

పెదపారుపూడిలో అధికారుల పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

చిలకలపూడి(మచిలీపట్నం): పెదపారుపూడిలో మంచినీటి చెరువును ఆక్రమించి గుడి నిర్మాణం చేపట్టాలనే ప్రయత్నాలకు బ్రేకులు పడ్డాయి. గ్రామానికి ఉపయోగపడే తాగునీటి చెరువులో నిర్మాణం చేపట్టబోతున్నారంటూ ఈ నెల 14వ తేదీన 'సాక్షి'లో 'తీరుమారని టీడీపీ' శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. దీనిపై సీరియస్ అయిన కృష్ణా కలెక్టర్ పి.రాజాబాబు తక్షణం పరిశీలించి, నివేదిక అందజేయాలని డీపీఓ నాగేశ్వరనాయక్‌ను ఆదేశించారు. డీపీఓ సూచనల మేరకు గుడివాడ డీఎల్‌పీఓ జి.సంపతికుమారి, పెదపారుపూడి ఈఓపీఆర్డీ శుక్రవారం పరిశీలన నిమిత్తం గ్రామానికి వెళ్లారు. చెరువును ఆక్రమించటం, గుడి నిర్మాణం చేపట్టడమనే రెండు అంశాలపై స్థానికంగా విచారించారు. నీటి వనరులను ఆక్రమించటం వాటి భౌతిక పరిస్థితిని మార్చటం చేయకూడదనే స్పష్టమైన మార్గదర్శకాలు సుప్రీంకోర్టు నుంచి ఉండటంతో.. ఈ విషయాలను పంచాయతీ అధికారులు ఆలయ నిర్మాణానికి సిద్ధపడిన టీడీపీ నాయకులకు వివరించారు. పెదపారుపూడి చెరువులో గుడి నిర్మాణ అంశంపై అధికారులు అందజేసే నివేదికను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు చేపడతామని డీపీవో నాగేశ్వరనాయక్ 'సాక్షి'కి తెలిపారు. కలెక్టర్ నుంచి ముందస్తు అనుమతులు లేకుండా మంచినీటి చెరువులో ఏ పనులు చేపట్టినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇదే అంశంపై పెదపారుపూడి సర్పంచ్‌కు నోటీసులు కూడా జారీచేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు డీపీవో వివరించారు.

రైస్ గ్రెయిన్ టెక్ ఎక్స్‌పో ప్రారంభం



యంత్రాలను పరిశీలిస్తున్న మంత్రి కారుమూరి

లబ్బీపేట(విజయవాడతూర్పు): రైస్ ప్రాసెసింగ్ సొల్యూషన్ ప్రక్రియలో వ్యర్థాలు, మానవశక్తి తగ్గించడం, ప్రాసెసింగ్‌లో పరిశుభ్రమైన ప్రమాణాలు పెంచే ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడం అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బృందావనకాలనీ వజ్రగ్రౌండ్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న రైస్ గ్రెయిన్ టెక్ ఎక్స్‌పోను శుక్రవారం మంత్రి కారుమూరి నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలోని స్టాల్స్‌ను సందర్శించి, మిషనరీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన టెక్నాలజీతో ఆహార ధాన్యాల ప్రాసెసింగ్ ఏ విధంగా చేయాలో నిర్వాహకులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు, మిల్లర్లకు ఉపయోగపడే మిషన్‌లు, రైస్ గ్రెయిన్ టెక్ ఎక్స్ పో ప్రదర్శనలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రైతులకు, మిల్లర్లకు ఉపయోగపడే మిషన్లు ఈ ప్రదర్శనలో ఉన్నాయని, రాబోయే రోజుల్లో వీటిని రైతులకు అందించేలా కృషి చేస్తానని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్, నిర్వాహకులు వీరభద్రరావు, షైనీ ట్రినీ ఎగ్జిబిషన్స్ ఆర్గనైజర్ ఎస్కే బాజీ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్



రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): డివిజన్ వ్యాప్తంగా అగ్నిప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు విజయవాడ రైల్వే డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ తెలిపారు. శుక్రవారం డీఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అగ్నిప్రమాదాల నివారణపై డీఆర్ఎం ప్రజలకు అవగాహన కల్పించారు. దీపావళి సందర్భంగా డివిజన్‌లో చేపట్టిన ప్రత్యేక సేఫ్టీ డ్రైవ్‌లపై సమీక్షించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణ కోసం ప్రయాణికులు చేపట్టాల్సిన నిబంధనలను వివరించారు. రైళ్లలో మండే స్వభావం ఉన్న వస్తువులు, బాణసంచా రవాణాను అరికట్టేందుకు టికెట్ చెకింగ్ సిబ్బంది, ఆర్‌పీఎఫ్ అధికారులు, డాగ్ స్క్వాడ్‌లతో ప్రధాన స్టేషన్‌లతో పాటు రైళ్లలో పర్యవేక్షిస్తున్నామన్నారు. అదే విధంగా పార్శిల్ కార్యాలయంలోని పార్శిల్, లగేజీలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. భద్రత దృష్ట్యా రైళ్లలోని ప్యాంట్రీ కార్‌లు, ఎస్ఎల్ఆర్ కోచ్‌లను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టామన్నారు. గ్యాస్ సిలెండర్లు, పెట్రోలు, డీజిల్, కిరోసిన్, స్టవ్‌లు, అగ్గిపెట్టెలు, సిగరెట్ లైటర్లు, బాణసంచాతో సహా మండే స్వభావం ఉన్న వస్తువులను ప్రయాణికులు తమతో పాటు తీసుకువెళ్లడం నేరమన్నారు. అందుకు పాల్పడిన వారిపై రైల్వే చట్టం 1989 సెక్షన్ 67, 164, 165 ప్రకారం రూ. 1,000 జరిమాన, లేదా మూడేళ్లు జైలు శిక్ష విధిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం ఎం.శ్రీకాంత్, సీనియర్ డీసీఎం వావిలపల్లి రాంబాబు, సీనియర్ డీఎస్‌సీ వల్లేశ్వర బీటీ సీనియర్ డీఈఈ టి.సురేష్, పీఆర్ఓ నుస్రత్ మండ్రూప్కర్ తదితరులు పాల్గొన్నారు.

చకచకా పోర్టు నిర్మాణం

- ఇప్పటికే సౌత్ బ్రేక్ వాటర్ 1100 మీటర్ల మేర గోడ నిర్మాణం పూర్తి
- 60 ఎకరాల్లో పూర్తయిన గ్రౌండ్ ఇంప్రూమెంట్ ఫైలింగ్ పనులు
- కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు చిత్రంలో ఎమ్మెల్యే పేర్ని నాని

చిలకలపూడి(మచిలీపట్నం): బందరు పోర్టు నిర్మాణ పనుల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని)తో కలిసి పోర్టు, రైట్స్, మెగా ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ పోర్టు పనులు నిర్విరామంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సముద్ర కెరటాలను అడ్డుకోవడానికి 2,075 మీటర్ల దక్షిణ బ్రేక్ వాటర్ గోడ నిర్మాణం ఇప్పటి వరకు 1,100 మీటర్ల మేర పూర్తయిందన్నారు. మరోవైపు కస్టమ్స్, సెక్యూరిటీ, ఫైర్ స్టేషన్, వేర్ హౌసింగ్ తదితర భవనాలకు పునాదిలో ఫైలింగ్ దశ పూర్తయిందని పేర్కొన్నారు. 60 ఎకరాల్లో గ్రౌండ్ ఇంప్రూమెంట్ రిలేటెడ్ ఫైలింగ్ పనులు పూర్తయ్యాయని వివరించారు. ఐదు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణంలో ఒక కిలోమీటర్ మార్గాన్ని పటిష్టంగా చదును చేసే ప్రక్రియ మొదలైందని తెలిపారు.


ముందుగానే పూర్తి..

ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) మాట్లాడుతూ పోర్టు నిర్మాణ పనులను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించిన నాటి నుంచి 30 నెలల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను చూస్తుంటే నిర్దేశించిన లక్ష్యం కంటే ముందుగానే 20 నెలల్లో మొదటి దశ పూర్తవుతుందని తెలిపారు. 250 మంది టెక్నికల్ ఇంజినీర్లు, తదితర సాంకేతిక సిబ్బంది, సుమారు 700 మంది కార్మికులు పోర్టు నిర్మాణంలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు. మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.దయాసాగర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విద్యాశంకర్, చీఫ్ ఇంజినీర్ రాఘవరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేవీకే పల్లారావు, కృష్ణా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ జ్ఞానమణి, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, ఆర్డీఓ ఎం.వాణి, మెగా ఇంజినీరింగ్ సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాఘవేంద్రరావు, రైట్స్ సంస్థ మేనేజర్ ఎంవీపీ రవికుమార్, అసిస్టెంట్ మేనేజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

'పీఎం విశ్వకర్మ యోజన'కు దరఖాస్తుల ఆహ్వానం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనలో రుణాల కోసం అర్హులైన సంప్రదాయ చేతివృత్తిదారుల, హస్తకళల నిపుణులు, కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. వడ్రంగి, బంగారం పని చేసేవారు, వివిధ రకాల చేతి వృత్తులపై ఆధారపడి జీవించే వారికి ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కింద 5 శాతంతో రూ. 3లక్షల వరకు రుణ సహాయం అందించనున్నట్లు తెలిపారు. విశ్వకర్మ యోజన కింద ఆర్థిక సహాయం పొందేందుకు కనీసం 18 ఏళ్లు నిండి ఉండాలన్నారు. ఇప్పటికే పీఎంఈజీపీ, పీఎం స్వనిధి, ముద్ర వంటి రుణాలు పొందిన వారికి ఈ పథకం వర్తించదన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, చిరునామా ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డుతో పాటు ఇతర ప్రభుత్వం ఆమోదం పొందిన డాక్యుమెంట్లు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ ఫోన్ నంబర్ జత చేసి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ కార్యాలయంలోని కామన్ సర్వీస్ సెంటర్స్, pmviswakarma.gov.in వెబ్‌సైట్ నందు సంప్రదించాలని తెలిపారు.

ఒక్కో నియోజకవర్గానికి రూ. 3కోట్లు



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు చిత్రంలో ఎమ్మెల్యేలు పేర్ని నాని, సింహాద్రి, పార్థసారథి

చిలకలపూడి(మచిలీపట్నం): డిస్ట్రిక్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధుల నుంచి జిల్లాలో ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.3 కోట్లు చొప్పున కేటాయించేందుకు గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదించినట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో డిస్ట్రిక్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ మినరల్ ఫౌండేషన్ నిధులు ప్రస్తుతం రూ. 32.45 కోట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ నిధుల నుంచి కృష్ణాజిల్లా ప్రతి నియోజకవర్గానికి రూ. 3 కోట్లు చొప్పున కేటాయించేందుకు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ట్రస్ట్ నిబంధనలకు లోబడి అత్యవసర ప్రాధాన్యత గల అభివృద్ధి పనులు చేపట్టేందుకు శాసనసభ్యుల ఆమోదం పొంది వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఆయా ఇంజినీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గతంలో ఈ ట్రస్ట్ నుంచి కేటాయించిన రూ. 19 కోట్ల పనులు నిర్దేశించిన సమయంలో చేపట్టనందున ఆ పనులను రద్దు చేసేందుకు ఈ సమావేశంలో నిర్ణయించినట్లు చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అపరాజితాసింగ్, ఎమ్మెల్యేలు పేర్ని వెంకట్రామయ్య(నాని), కొలుసు పార్థసారథి, సింహాద్రి రమేష్ బాబు, మైనింగ్‌శాఖ అధికారి టి. కొండారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఏటీఎంల వద్ద బురిడీ కొట్టించే నిందితుల అరెస్ట్

పటమట(విజయవాడతూర్పు): ఏటీఎం సెంటర్ల వద్ద అమాయక ప్రజలను బురిడీ కొట్టించి నగదు కాజేసే ముఠాను పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. నగరంలోని వివిధ ఏటీఎం కేంద్రాల వద్ద అమాయకులని టార్గెట్ చేసి, వారిని దృష్టిని మళ్లించి, నగదు కాజేస్తున్న తెలంగాణ రాష్ట్రం జగిత్యాలకు చెందిన దేవనపల్లి సాయి కళ్యాణ్, నందిగామకు చెందిన షేక్ చాంద్ పాషా, అబ్దుల్ ఖయ్యూమ్ ఏటీఎంల వద్ద సీడీఎం(క్యాష్ డిపాజిట్ మిషన్)లలో నగదు లావాదేవీలు చేయటానికి వచ్చేవారికి సూఫ్ పేటీఎం అనే ఆండ్రాయిడ్ యాప్ ద్వారా తప్పుడు లావాదేవీలు సృష్టించి అది చూపించి, వినియోగదారుల వద్ద డబ్బు తీసుకుని ఉడాయించటం పరిపాటిగా మారింది. ఈ మేరకు పటమట పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు రామవరప్పాడురింగ్ ఓ బ్యాంక్ ఏటీఎం వద్ద ఇదే పద్ధతిని కొనసాగించటంతో అక్కడ నిఘా వేసిన పటమట పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.20,000 నగదు, రెండు స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై పలు ప్రాంతాల్లో 6 చోరీ కేసులు ఉన్నాయని, ఇప్పటి వరకు వీరిద్దరూ 40 ఏటీఎం సెంటర్ల వద్ద సుమారుగా రూ.5 లక్షలు వరకు సొమ్ము కాజేశారని తెలిపారు. నిందితులను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

గన్నవరం: మండలంలోని ముస్తాబాద శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల సమాచారం ప్రకారం...ముస్తాబాదకు చెందిన పోలుకొండ శివమ్మ (65), ఆమె మనవడు ఆవుటపల్లి సాయిరామ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై విజయవాడ వెళ్లి తిరుగు బయలుదేరారు. రామవరప్పాడు నుంచి ముస్తాబాద వెళ్లే రోడ్డులోకి రాగానే విజయవాడ వైపు వెళ్తున్న వ్యాన్ ఎదురు వెళ్తున్న మరో లారీని ఓవర్‌టేక్ చేసే సమయంలో వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. సాయిరామ్‌కు కాలు, చేతులకు బలమైన గాయలు కావడంతో విజయవాడలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్‌ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



అవినీతికి కేరాఫ్ అడ్రస్ టీడీపీ

- టీడీపీ నాయకుల చేతిలో మోసపోయిన పేదలకు అండగా ఉంటాం
- ఏపీఐడీసీ చైర్ పర్సన్ బండి పుణ్యశీల



సమావేశంలో మాట్లాడుతున్న బండి పుణ్యశీల

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): టీడీపీ స్కాంలు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఏపీఐడీసీ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల విమర్శించారు. విజయవాడ నగరంలో పేదలకు ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి టీడీపీ నాయకులు ఘరానా మోసానికి పాల్పడ్డారని చెప్పారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోసానికి పాల్పడిన కొట్టేటి హనుమంతరావును పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. ఈ కేసులో చట్టం ఎంతో ఉన్నతంగా పనిచేసి, బాధితులకు అండగా నిలిచిందన్నారు. భవానీపురంలోని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విజయవాడ మునిసిపాలిటీ పరిధిలో 2016 నుంచి 2019 వరకు జరిగిన కుంభకోణాల్లో ఆధారాలతో సేకరించి ఏ1 ముద్దాయి టీడీపీ మాజీ కార్పొరేటర్ కొట్టేటి హనుమంతరావును అరెస్ట్ చేశారన్నారు. హనుమంతరావు వెనుక ఉన్న వారిని కూడా రాబోయే రోజుల్లో పోలీసులు అరెస్ట్ చేస్తారన్నారు. టీడీపీ నాయకుల మోసానికి బలైన బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. దళిత నాయకులు దాసి జయప్రకాష్ కెనడీ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదల సొమ్మును జలగల్లా పీల్చారని ధ్వజమెత్తారు. టిడ్కో ఇళ్లు ఇప్పిస్తామని పేదల నుంచి రూ. 4 కోట్లు వసూలు చేశారన్నారు. హనుమంతరావు చేసిన అవినీతిలో పెద్దలకు కూడా వాటా ఉందన్నారు. టీడీపీలోని బడా నాయకుల అండతోనే హనుమంతరావు ఇంత పెద్ద అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సొమ్ము దోచేయడంలో టీడీపీకి ఉన్న శ్రద్ధ హనుమంతరావును చూస్తే తెలుస్తుందన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు గుడివాడ నరేంద్ర రాఘవ, కార్పొరేటర్లు అత్తలూరి ఆదిలక్ష్మి, మైలవరపు రత్నకుమారి, ఎండీ ఇర్ఫాన్, సీనియర్ నాయకుడు పోతిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగినపూడి బీచ్‌లో పకడ్బందీ ఏర్పాట్లు

కార్తిక పౌర్ణమి పుణ్యస్నానాలపై అధికారులతో కలెక్టర్, ఎమ్మెల్యే పేర్ని నాని సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు చిత్రంలో ఎమ్మెల్యే పేర్ని నాని

చిలకలపూడి(మచిలీపట్నం): ఈ నెల 27వ తేదీ కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని మంగినపూడి బీచ్‌లో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కార్తిక పౌర్ణమికి లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భద్రతలో ఎటువంటి లోపాలు ఉండకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, రాకపోకలకు ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఉండాలని తెలిపారు. బీచ్‌లో భక్తులు లోపలకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఎటువంటి ప్రమాదం జరిగినా వెంటనే స్పందించేందుకు గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లను, అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యం కోసం బీచ్ వద్దకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు కేటాయించిన పనులను పరిశీలించేందుకు శనివారం ట్రెల్ రన్ నిర్వహించాలని వెల్లడించారు. ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ భక్తులు ఎంత మంది వచ్చినా వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్న దీమా కలిగించాలన్నారు. అధికారులందరూ కలిసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు పాలు అందించేందుకు స్త్రీ, శిశు సంక్షేమశాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని అందుకు అయ్యే ఖర్చు తాను స్వయంగా భరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పెద్ది రోజా, ఆర్డీవో ఎం.వాణి, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, ఏపీసీపీడీసీఎల్ ఈఈ భాస్కరరావు, డీఎంహెచ్‌వో జి.గీతాబాయి, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీనివాసరావు, డీఎస్పీ మాధవరెడ్డి, తహసీల్దార్ శ్రీవిద్య పాల్గొన్నారు.

టీటీడీసీలో అఖిల భారత సహకార వారోత్సవాలు



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని టీటీడీసీ కార్యాలయంలో శుక్రవారం అఖిల భారత సహకార వారోత్సవాలు జరిగాయి. జిల్లా స్త్రీ నిధి మేనేజింగ్ డైరెక్టర్ నాంచారయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డిజిటల్ సాంకేతిక మెరుగు పరచడంలో సహకార సంఘాల పాత్ర, స్త్రీ నిధి లావాదేవీలు నిర్వహించే విధానం, బయోమెట్రిక్, మొబైల్ యాప్ విధానంలో రుణాల మంజూరు, పేటీఎమ్ ద్వారా రుణాల రికవరీ అనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రుణ విధానం, పేటీఎమ్ ద్వారా రుణాల రీపేమెంట్‌పై బ్రోచర్‌ను ఆవిష్కరించారు. జిల్లా సహకార అధికారి శైలజ సహకార జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో సహకార అధికారి కిరణ్‌కుమార్, కేశవ కుమారి, పేటీఎమ్ ప్రతినిధి సత్యనారాయణ, డీజీఎం సిద్ధి శ్రీనివాస్, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నుంచి గ్రామ సంఘాల సహాయకులు, ప్రాజెక్ట్, స్త్రీ నిధి సిబ్బంది పాల్గొన్నారు.

బహుముఖ ప్రతిభాశాలి శ్రీరమణ



వ్యాస సంపుటి ఆవిష్కరణ సభలో రాంబాబు, జీవీ పూర్ణచందు, నీలం దుర్గారావు తదితరులు

విజయవాడ కల్చరల్: బహుముఖ ప్రతిభాశాలి కథా, నవలా రచయిత శ్రీరమణ అని సాహితీవేత్త కొప్పర్తి రాంబాబు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో శుక్రవారం శ్రీరమణ సాహిత్య జీవితం అంశంగా ప్రసంగం, సాహితీమిత్రులు ప్రచురించిన శ్రీరమణ వ్యాస సంపుటి పరిచయం, ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కొప్పర్తి మాట్లాడుతూ సున్నితమైన హాస్యానికి చిరునామా శ్రీరమణ అని అభివర్ణించారు. భాష, హాస్యం, కథనంలో స్పష్టత శ్రీరమణ సొంతమన్నారు. డాక్టర్ సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ బాపు రమణలకు వారసునిగా హాస్యాన్ని పండించినట్లు తెలిపారు. కాలమిస్ట్‌గా వివిధ పత్రికల్లో సమాజంలో జరిగే ఘటనలపై వ్యంగాస్త్రాల ద్వారా వెలికి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. అతిథులు వ్యాస సంపుటిని ఆవిష్కరించారు. గ్రంథాలయ నిర్వాహకులు బి.కృష్ణప్రియ, ఎం.అరుణ, గ్రంథాలయం అధ్యక్షుడు డోగిపర్తి శంకరరావు, విద్యావేత్త బండ్ల మాధవరావు, డాక్టర్ జీవీ పూర్ణచందు, గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి నీలం దుర్గారావు, బెల్లపు బాబ్జీ మాట్లాడారు.

జంట హత్యల కేసులో నిందితుడికి జీవిత ఖైదు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): జంట హత్యల కేసులో నిందితునికి జీవిత ఖైదు విధిస్తూ 7వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎస్.నాగేశ్వరరావు శుక్రవారం తీర్పు వెల్లడించారు. నగరంలోని విద్యాధరపురం, సీతారాసెంటర్‌కు చెందిన బోయా రవి చెడు వ్యసనాలకు అలవాటు పడి, సమీపంలోని బార్ల వద్ద తిరుగుతూ తెలిసిన వారు, తెలియని వారిని మద్యానికి డబ్బులు ఇవ్వాలని దౌర్జన్యంగా వసూలుచేసేవాడు. ఈ క్రమంలో 2022 ఫిబ్రవరి 4వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో సీతారాసెంటర్‌లోని ఒక బార్ వద్ద ఇద్దరు వ్యక్తులు నిలబడి ఉండగా వారి వద్దకు వెళ్లి మద్యానికి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో వారు బోయా రవిని ఎందుకు ఇవ్వాలంటు తిరగబడి తోసి వేశారు. దీంతో వారి మీద కోపం పెంచుకున్న నిందితుడు రాత్రి 11.30 గంటల సమయంలో వారిని అనుసరించి వెళ్లాడు. వారు ఒక దుకాణం ఎదుట నిద్రపోవడం గమనించి చంపాలనే ఉద్దేశంతో పక్కనే ఉన్న సిమెంటు రాయితో ఇద్దరు తలలపై బలంగా కొట్టాడు. దీంతో వారు గట్టిగా అరవటంతో అక్కడ నుంచి పారిపోయాడు. తిరిగి చనిపోయారో లేదో చుడటానికి మళ్లీ రాగా అందులో ఒక వ్యక్తి కదులుతుండటంతో పక్కనే ఉన్న రాయితో అతని తలపై కొట్టి పరారయ్యాడు. ఉదయం దుకాణ యజమాని తన షాపు ముందు రక్తపు మడుగులో పడిఉన్న వారిని చూసి భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరిలో ఒక వ్యక్తి చనిపోగా మరో వ్యక్తి కొన ఊపిరితో ఉండగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచగా అక్కడ చికిత్స పొందుతు మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో ఇద్దరు వ్యక్తులను హత్యచేసింది బోయా రవిగా నిర్ధారించుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడిని 2022 ఫిబ్రవరి 8న అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో 11 మంది సాక్షులను విచారించగా నిందితునిపై నేరం రుజువు కావటంతో జీవిత ఖైదు, రూ. 1000 జరిమాన విధిస్తు న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

గిరిజనుల జీవితం వైవిద్యభరితం

గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీనివాసన్



జాతీయ సదస్సు అధ్యయన పత్రాల సంచికను ఆవిష్కరిస్తున్న ఆచార్య టి.విజయప్రకాష్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): దేశంలో గిరిజనుల జీవనం వైవిద్య భరితమని ఏపీ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీనివాసన్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎకనామిక్స్, కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగాల ఆధ్వర్యంలో 'భారతదేశంలో గిరిజనుల జీవితం అభివృద్ధి విస్తృతి' అంశంపై రెండు రోజులపాటు జరిగే జాతీయ సదస్సు శుక్రవారం ఆ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభకు ఆచార్య టి.శ్రీనివాసన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం, సదుపాయాలు లేకున్నా గిరిజనుల జీవితం అత్యంత ఆరోగ్యకరంగా, సంప్రదాయ బద్ధంగా ఇప్పటికీ కొనసాగుతుందని చెప్పారు. గిరిజనులు వారి సంప్రదాయాలు, జీవన విధానాలను వదిలి బయటకు వచ్చే క్రమంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి తదితర అంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యవక్తగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు ఆచార్య పి.వి జయప్రకాష్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యధికంగా గిరిజనులు తూర్పు తీరాన్ని ఆనుకొని ఉన్న మహానది నుంచి నీలగిరి ప్రాంతం వరకు వ్యాపించి ఉన్నారన్నారు. వారి ఆహారం, వృత్తులు, సాంప్రదాయాలు అన్ని వైవిధ్యంతోను, వారసత్వంతోను కూడుకున్నవన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ గిరిజనుల శాతం తక్కువగా ఉన్నప్పటికీ ఎంతో వైవిద్య భరితమైన జీవన విధానం వారి సొంతమన్నారు. ఈ సందర్భంగా సదస్సు పరిశోధన పత్రాల సంచికను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తమిళనాడు అన్నామలై విశ్వవిద్యాలయం కామర్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ ఆర్.రామచంద్రన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, కన్వీనర్ డాక్టర్ సీహెచ్ వేణుబాబు, కామర్స్ విభాగాధిపతి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, వంతెనల నిర్మాణాలకు రూ. 87 కోట్లు

వివరాలు వెల్లడించిన బందరు ఎంపీ బాలశౌరి



ఎంపీ బాలశౌరి

చిలకలపూడి(మచిలీపట్నం): మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా ఎనిమిది రహదారులు, ఆరు వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధిశాఖ, రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఈ నిధులు విడుదలకు పరిపాలనా ఉత్తర్వులు మంజూరు చేసినట్లు బాలశౌరి తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

రహదారులు ఇవే..

పార్లమెంట్ పరిధిలో అవనిగడ్డ నియోజకవర్గంలోని అవనిగడ్డ మండలం మోదుమూడి నుంచి లింగారెడ్డిపాలెం వరకు 5.2 కిలోమీటర్ల రహదారికి రూ. 5.13కోట్లు, కోడూరు మండలంలోని మందపాకల నుంచి ఇరాలీ వరకు రోడ్డుకు రూ. 4.14 కోట్లు, నాగాయలంక మండలంలోని గణపేశ్వరం నుంచి పెదపాలెం వరకు రూ. 3.30 కోట్లు, గన్నవరం నియోజకవర్గం బాపులపాడులో ఎంఎన్‌కే నుంచి రామన్నగూడెం వరకు రూ. 5.77 కోట్లు, వీరులపాడు మండలం జుజ్జూరు నుంచి వెల్లంకి రూ. 1.83 కోట్లు, పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం బీఎల్ రోడ్డు నుంచి గరిశపూడి వరకు రూ.4.25 కోట్లు, పామర్రు నియోజకవర్గంలోని ఎంవీ రోడ్డు నుంచి సత్యనారాయణపురం వరకు రూ. 4.97 కోట్లు, పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు ఎంవీ రోడ్డు నుంచి నాగన్నగూడెం వరకు రూ. 5.20 కోట్లు మంజూరయ్యాయన్నారు.

ఆరు బ్రిడ్జిలు ఇవే..

పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆరు లాంగ్ స్పాన్ బ్రిడ్జిలు మంజూరైనట్లు తెలిపారు. వీటికి రూ. 42.64 కోట్లు మంజూరయ్యాయని ఎంపీ చెప్పారు. పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి నుంచి సాతులూరు రోడ్డుపై రూ. 3.87 కోట్లతో వంతెన నిర్మాణం, గూడూరు మండలం పెడన నుంచి పర్ణశాల వెళ్లే రోడ్డులో లజ్జబండ డ్రెయిన్‌పై వంతెన నిర్మాణానికి రూ. 3.48 కోట్లు కేటాయించారన్నారు. బందరు మండలం పోతిరెడ్డిపాలెం నుంచి వాడరేవుపాలెం రోడ్డులో లజ్జబండ డ్రెయిన్‌పై రూ. 21.16 కోట్లతో వంతెన, బందరు పోర్టు నుంచి పల్లెతుమ్మలపాలెం వెళ్లే రోడ్డులో గుండేరు డ్రెయిన్‌పై రూ. 2.78 కోట్లు, పోర్టు నుంచి పోలాటితిప్ప రోడ్డులో మెడిమేరు డ్రెయిన్ వద్ద రూ. 2.37 కోట్లతో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎంపీ బాలశౌరి తెలిపారు.

యువతి మృతికి కారణమైన వ్యక్తికి ఐదేళ్ల జైలు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): ప్రేమించిన యువతిని వేధింపులకు గురిచేసి ఆమె మృతికి కారణమైన యువకుడికి ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష, రూ. 3 వేలు జరిమానా విధిస్తూ ఐదవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఐ.శైలజాదేవి శుక్రవారం తీర్పు వెల్లడించారు. విజయవాడ రామలింగేశ్వరనగర్‌కు చెందిన గాయత్రి, కొత్తపేటకు చెందిన చేబ్రోలు వంశీ ఆనంద్ ప్రేమించుకున్నారు. ఇరు కుటుంబాల పెద్దలతో వారి పెళ్లి విషయం మాట్లాడగా వంశీ అనంద్ అన్నయ్యకు పెళ్లి అయిన తరువాత పెళ్లి చేస్తామని కుటుంబ పెద్దలు చెప్పారు. ఈ క్రమంలో గాయత్రి నగరంలోని ఒక షాపులో పని చేస్తుండగా వంశీ ఆనంద్ ఆమెపై అనుమానం పెంచుకుని వేధింపులకు పాల్పడుతుండేవాడు. ఈ క్రమంలో 2017 ఆగస్టు 4వ తేదీ గాయత్రి డ్యూటీ ముగించుకుని వస్తున్న సమయంలో వంశీ ఆమెను అడ్డగించి నువ్వు వేరే వాడితో తిరుగుతున్నావు అని, నిన్ను పెళ్లిచేసుకోనని ఆమెను కొట్టి, సెల్‌ఫోన్ లాక్కొని వెళ్లిపోయాడు. ఈ ఘటనతో గాయత్రి తీవ్ర మనస్థాపానికి గురయ్యి జరిగిన విషయం ఆ రోజు రాత్రి ఆమె తల్లికి, సోదరికి చెప్పింది. ఈ విషయంపై వంశీతో మాట్లాడతామని సర్దిచెప్పి పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం 11.30 గంటల సమయంలో ఇంట్లో వారు బయటకు వెళ్లిన సమయంలో గాయత్రి ఫ్యాన్‌కు చున్నితో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తన కుమార్తెను వంశీ అనుమానంతో వేధింపులకు పాల్పడటంతో తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. 2017 సెప్టెంబర్ 7వ తేదీన పరారీలో ఉన్న వంశీని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో 14 మంది సాక్షులను విచారించగా నిందితుడిపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.

సినీ ఫక్కీలో నగదు దోపిడీ

వెంబడించి నిందితుడిని పట్టుకున్న బాధితుడు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బ్యాంకు నుంచి నగదు విత్‌డ్రా చేసుకుని బైక్‌పై వెళుతున్న వ్యక్తి నుంచి సినీ ఫక్కీలో దుండగులు నగదు దోపిడీ చేసిన ఘటన హనుమాన్‌జంక్షన్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. విజయవాడరోడ్డులోని పుట్టగుంట పున్నమ్మ కాంప్లెక్స్‌లో ఉన్న యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌లో లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారి గిరి రూ. 2 లక్షల నగదు విత్‌డ్రా చేసుకున్నాడు. ఈ నగదును తన ద్విచక్రవాహనానికి ఉన్న సైడ్ బాక్స్‌లో భద్రపర్చాడు. ఈ మొత్తం వ్యవహారాన్ని గమనించిన దుండగుడు గిరి బైక్‌పై వెళుతుండగానే అదును చూసుకుని సైడ్ బాక్స్‌లో నుంచి నగదు అపహరించాడు. దీన్ని గుర్తించిన గిరి కేకలు వేస్తూ బైక్ ఆపి దుండగుడిని వెంబడించాడు. ఇంతలో ఆ కూడలిలో ఉన్న స్థానికులు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి దుండగుడి వెంటపడ్డారు. ఎట్టకేలకు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఎస్‌ఐ ఏడీఎల్ జనార్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇంద్రకీలాద్రిపై నాగేంద్రస్వామికి ప్రత్యేక పూజలు



నాగేంద్ర స్వామికి పాలు, పండ్లు సమర్పిస్తున్న భక్తులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): నాగుల చవితిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రాంగణంలోని పుట్టలో పాలు పోసేందుకు భక్తులు బారులు తీరారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే స్వామి వారి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని పుట్టతో పాటు జంట నాగులకు భక్తులు పాలు, పండ్లు సమర్పించారు. ఉదయం స్వామి వారికి ఆలయ వైదిక కమిటీ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చన నిర్వహించారు. శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని నాగేంద్ర స్వామి వారికి పాలు, పండ్లు సమర్పించి పూజలు నిర్వహించిన వారి కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకమని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. ఉదయం ప్రారంభమైన భక్తుల రద్దీ మధ్యాహ్నం వరకు కొనసాగింది. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలిరావడంతో దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

ట్రాక్టరు ఢీకొని యువకుడి మృతి



జి.కొండూరు: ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కోడూరు శివారు గ్రామం కండ్రిక వద్ద చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నారదాసు రవీంద్రబాబు (25) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. మైలవరంలో పని చేసి గురువారం రాత్రి 11 గంటల సమయంలో తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. అదే సమయంలో చిన్న నందిగామ గ్రామానికి చెందిన ట్రాక్టరు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రవీంద్రబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి తమ్ముడు దుర్గారావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

AUTO MOBILE
■ మీ పెట్రోలు /డీజిల్ కారు మైలేజ్ తగ్గిందా? డీ – కార్బన్ సర్వీస్ చేసుకోండి. కారు మైలేజ్ పెంచుకోండి. వివరాలకు సంప్రదించండి ✆ 79931 68859

EDUCATION
■ శ్రీనివాస ట్యుటోరియల్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940


SERVICES
GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. సంప్రదించండి ✆ 96590 57777
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

WANTED
■ సెయింట్ థామస్ EM హైస్కూల్, బీటీనగర్, SBI ప్రక్కన, వన్‌టౌన్, విజయవాడ. LKG to 10th వరకు అన్ని సబ్జెక్టులు బోధించుటకు స్థానిక టీచర్లు కావలెను. ✆ 98853 77263.
■ వశిష్ట అసోసియేట్ నందు 10th to Inter అభ్యర్థులు ఫ్రీ/పు అర్జంటుగా కావలెను. జీతం: 18K + Online are Available. Contact ✆ 87901 39024.
■ Wanted 6th to 10th Hindi Teacher, Primary Class Teachers, Male & Female P.E.T Experienced Teachers With Good English Communication. Gayatri Vidyalayam High School, Payakapuram, Vijayawada -15. ✆ 83091 22705, 91009 10026

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు లేడీ టెలి కాలర్స్ కావలెను. అర్హత :ఇంటర్ & above Age: 27 సం.లోపు, జీ:10వేలు ఫిక్స్‌డ్ శాలరీ + ఇన్సెంటివ్స్, నో టార్గెట్. ✆ 8712806673
■ ప్రముఖ సంస్థలో పని చేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను 8Hrs 10,000 ఆటోనగర్ గేట్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, విజయవాడ ✆ 98481 32160,62812 00849
■ గుడివాడ పరిసర ప్రాంతంలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను రూమ్ సదుపాయం కలదు . Q:10th, 8 హవర్స్ డ్యూటీ, వెంటనే సంప్రదించండి ✆ 99485 50868
■ ప్రముఖ గైనిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు ANM, GNM, B.Sc నర్సింగ్ చదివి లేబర్ రూమ్‌లో పనిచేయుటకు లేడీ మరియు O.T అసిస్టెంట్స్ మగవారు కావలెను. సంప్రదించండి ✆ 93973 41745
■ వర్క్ ఫ్రం హోమ్ డిటిటల్ వర్క్ వయస్సు: 18 to 55. QUL: 10th /ఇంటర్ /డిగ్రీ ఆపైన. Part/Full అవకాశం Muntaj ✆ 89855 46389
■ అనుభవంగల క్వాలిఫైడ్ నర్సులు-2 & ఆయాలు-3 కావలెను. పున్నమ్మ ఫిజియోథెరపీ హాస్పిటల్, # 29-26-44, జగదం వారి వీధి, సూర్యా రావుపేట, VJA-2. ✆ 98852 22525
■ 10 AM టూ 2 PM చేయుటకు అనుభవం ఉన్న టెలీకాలర్స్ M/F 2 రోజులు ఫీల్డ్ వర్క్ జీతం 10,000 డోర్ టూ డోర్ బిజినెస్ కార్డ్స్ పంచుటకు రోజుకి 500 ✆ 99666 34511
■ టీమ్ లీడర్స్ కావలెను. సొంత గ్రామం, మండలాల్లో ఫోన్, ఇంటర్నెట్ ద్వారా మంచి ఆదాయం. ఇన్సెంటివ్స్ + బోనస్. వ॥ 20. టీం వర్క్, కంపెనీ డెవలప్‌మెంట్కై ✆ 83418 68943
■ సెక్యూరిటీ అనుభవం గల Field officers, సెక్యూరిటీ గార్డ్స్, ఆయాలు pickers విజయవాడ సిటీ మరియు తాడిగడపలో అర్జెంటుగా కావలెను సంప్ర॥ ✆ 94903 80213,94902 48039
■ రామకృష్ణ గ్రూప్, (AP No.1) శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53500, 82475 00792

■ భవానీపురం, స్వాతి థియేటర్ ప్రక్కన అన్ని కంపెనీల హోంఅప్లియన్సెస్ షోరూంలో అనుభవం గల వారు సేల్స్ కొరకు లేడీస్, మార్కెటింగ్‌కు జెంట్స్ కావలెను. ✆ 98497 93469, 8179665659
■ మా వి.ఐ. కంపెనీలో P/F టైం వర్క్ చేయుటకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఎం.బి.ఏ అభ్యర్థులు 50 మంది కావలెను. గృహిణులు అర్హులే. P/T 12K, F/T 25K ఆదాయం. వర్క్ ఫ్రం హోం కలదు. ✆ 83413 26701
■ మా సంస్థ నందు P/F టైం వర్క్ చేయుటకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఎం.బి.ఏ అభ్యర్థులు 60 మంది కావలెను. గృహిణులు అర్హులే. P/T 13K, F/T 26K ఆదాయం. వర్క్ ఫ్రం హోం కలదు. ✆ 90598 06892
■ Marketing Executive Needed to Work as a Full time Employee. Prefered Experience in CEMENT Sales Salary : 12-18k + TA. Cont: Call: 7330717123, 9121702992
■ విజయవాడలో సెక్యూరిటీ గార్డ్స్ (మగ) డ్యూటీ, 8 గం. జీ: 10,000/- 12 గం. 15,000/- & సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 12 గం.లు డ్యూటీ, 20,000/- ✆ 86393 88373
■ విజయవాడలో ఇంటి దగ్గరే ఉండి పేషెంట్లను చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న M/F కేర్‌టేకర్ / నర్సులు కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 78158 35561
■ మ్యారేజ్ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల F ఇన్‌ఛార్జ్ కావలెను. జీ: 20,000/-, F రిసెప్షనిస్ట్, జీ: 15,000/- కావలెను. Q: డిగ్రీ, అశోక్‌నగర్, VJA-7 ✆ 8790 599 799
■ క్రాంతిరోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పని చేయుటకు 10th ఆపై చదివిన వారు 30 సం॥లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు సంప్ర బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు ✆ 888 632 4444
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926
■ Wanted Pastors/ Evangelists to work in a Christian organization Salary 25000/-. ✆ 8618178750 / 8639212257

■ REQUIRED CIVIL CONTRACTORS IRP Infra Tech Pvt Ltd, a leading telecom infrastructure company, is looking for CIVIL CONTRACTORS to execute Civil Foundation works for Telecom Towers and Solar Structures in various parts of Andhra Pradesh. Interested contractors can apply by E-mail to: civilirp23@gmail.com or contact us at: 79812 72969 91604 42234
■ కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట మండలంలో ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో మా సంస్థ అయిన సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, గుంటూరు తరుపున పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సంబంధిత ఫీల్డ్ వర్క్‌లో మంచి అనుభవం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్ వెంటనే కావలెను. సెక్యూరిటీ గార్డ్ అర్హతలు: వయస్సు 23-45 సం॥లు, అర్హత: 10వ తరగతి, ఎత్తు 05'-06" ఆపైన, రిటైర్డ్ ఆర్మీ, పారా మిలటరీ వారికి ప్రాధాన్యత. సంప్ర ✆ 8466996958, 7095125556, 0863-2951838
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను ఫ్రీవసతి+భోజనం జీ. 18K. Ph: 9640468899 / 9640258899
■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ:15000-40000/- ఫ్రీ రూమ్ + భోజనం.Hyd. Ph: 7995365999
■ VJWలో ఆఫీస్ కొరకు ఖాళీ స్థలం/సైటు, రెంట్/లీజుకి కావలెను. ఫోన్: 9885955558



గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని విశ్లేషించి పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాం. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
సాక్షి క్లాసిఫైడ్స్
విజయవాడ వెస్ట్: భవానీపురం, విజయవాడ టౌన్ 7995092112
విజయవాడ సెంట్రల్: గాంధీనగర్, ఎస్.ఎన్. పురం, అజిత్‌సింగ్‌నగర్, సూర్యారావుపేట 9010131135
విజయవాడ ఈస్ట్: 9505507329
ఉయ్యూరు, కంకిపాడు 9010577706
గన్నవరం 9010210382
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా: రూ. 600/-, రూ. 150/- + 5% GST

క్లుప్తంగా

కాకాని విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన



లబ్బీపేట(విజయవాడతూర్పు): స్వాతంత్య్ర సమరయోధుడు, జై ఆంధ్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని బెంజిసర్కిల్ వద్ద ఏర్పాటు చేసేందుకు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఇటీవల వీఎంసీ కౌన్సిల్‌లో విగ్రహ ఏర్పాటుకు ఆమోదం పొందగా, ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ పరిశీలించారు. వీలైనంత త్వరగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అవినాష్ అధికారులను కోరారు.

కవిత్వం జనరంజకం కావాలి



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కవిత్వం జనరంజకమైతేనే సమాజాన్ని మరింత ప్రభావితం చేయగలదని సాహితీవేత్త డాక్టర్ రావి రంగారావు అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జనరంజక కవిత్వం అంశంపై సదస్సును సొసైటీ లైబ్రరీ హాల్లో నిర్వహించారు. రంగారావు మాట్లాడుతూ కవిత్వం ఆలోచింపజేసేదిగా, ప్రజలను చైతన్యవంతం చేసేదిగా ఉండాలన్నారు. కవి చలపాక ప్రకాష్ మాట్లాడుతూ సాహిత్యానికి పాఠకుల సంఖ్యను పెంచడానికి రచయితలు కృషి చేయాలన్నారు. నిస్సారమైన సాహిత్యంతో ప్రజలు దూరమవుతున్నారని వివరించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు వెన్న వల్లభరావు, గుమ్మా సాంబశివరావు, సంస్థ గౌరవాధ్యక్షుడు బెల్లపు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

భగవాన్ సత్యసాయి సర్కిల్‌గా సీతారామపురం జంక్షన్

వీఎంసీ గెజిట్

పటమట(విజయవాడతూర్పు): నగరపాలక సంస్థ పరిధిలో సెంట్రల్ నియోజకవర్గంలోని సీతారాంపురం జంక్షన్‌ను భగవాన్ శ్రీ సత్యసాయి జంక్షన్‌గా నామకరణం చేస్తూ వీఎంసీ శుక్రవారం గెజిట్ విడుదల చేసింది. గత నెల 31వ తేదీన జరిగిన వీఎంసీ కౌన్సిల్లో సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు.. అజెండాలో ప్రతిపాదన చేయగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలపగా శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పటమట(విజయవాడతూర్పు): గుట్టు చప్పుడు కాకుండా అపార్టుమెంట్‌లో పేకాడుతున్న బృందాన్ని శుక్రవారం పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కరెన్సీనగర్‌లోని ఓ అపార్టుమెంట్‌లో ఏడుగురు సభ్యుల బృందం పేకాడుతోంది. పోలీసులు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకుని రూ. 1.29లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

ఉద్యోగ నియామకాలకు దరఖాస్తులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): వైద్య విద్య శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి) ప్రభుత్వ దంత వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగ నియామకాలు జరపనున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు www.smcvja.in వెబ్ సైట్‌లో తెలుసుకోవచ్చునని ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు.

బీసీలపై మాట్లాడే అర్హత టీడీపీకి లేదు

ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మారేష్

పటమట(విజయవాడతూర్పు): బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత టీడీపీకి లేదని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మారేష్ అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలో బీసీల మీద దాడులు పెరిగాయని టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. విజయవాడలోని ఆర్టీసీ కాలనీలోని సంఘం కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బీసీలకు వెన్నుదన్నుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిలిచిందన్నారు. రాజకీయ ఉనికి కోల్పోతున్న ప్రతిపక్షాలు.. బీసీలను వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నుంచి దూరం చేయాలనే దురాశతో మాట్లాడుతున్నాయని దుయ్యబట్టారు. రాజ్యసభ సీట్లను రూ.వందల కోట్లకు అమ్ముకున్న చరిత్ర చంద్రబాబునాయుడుదని గుర్తు చేశారు. అదే రాజ్యసభ సీట్లను బీసీలకు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌దని వివరించారు. 92 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో బీసీ కులగణనకు అంకురార్పణ చేసిన వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు

వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్



జగనన్న ఆరోగ్య సురక్షలో రోగులకు సురక్ష కిట్‌లను అందిస్తున్న దేవినేని అవినాష్, డాక్టర్ జి.సమరం

పటమట(విజయవాడతూర్పు): వైద్య రంగంలో సమూల మార్పులు తెచ్చి పేదలకు అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ 'తూర్పు' ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. 14వ డివిజన్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ 95 సచివాలయాల పరిధిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేశామన్నారు. ఇప్పటి వరకు తూర్పు నియోజకవర్గంలో 80 వేల మంది పైగా ప్రజలు ఆరోగ్య సురక్ష ద్వారా లబ్ధి పొందారన్నారు. ఆపరేషన్ అవసరమైన రోగులకు నెట్‌వర్క్ హాస్పిటల్ ద్వారా ఉచితంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయం రావడంతో పగటి వేషగాళ్ల మాదిరి ప్రతిపక్ష నేతలు ప్రచారం చేస్తున్నారని ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యుడు, వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ గ్రహీత సమరం మాట్లాడుతూ ఆయుష ఆరోగ్యం ఐశ్వర్యం ఆరోగ్య సురక్షతో సాఫల్యమవుతున్నాయన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించలేదని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం హర్షణీయమని పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ వైద్యులు చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు పని చేస్తున్నాయని చెప్పారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఏఎన్ఎం ఆశా వర్కర్లు వెన్నెముకలాంటివారని, విద్యా వైద్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సంస్కరణలు దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. లక్షలు ఖర్చు అయ్యే వైద్యాన్ని ఉచితం చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం ఆపరేషన్ అవసరమైన రోగులను ఆటోల్లో పంపించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్ చింతల సాంబశివరావు, డివిజన్ అధ్యక్షుడు శెటికం దుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ డాక్టర్ సెల్ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు మెహబూబ్, మండల అధ్యక్షులు ఎండీ రిజ్వాన్, జోనల్ కమిషనర్ కృష్ణ, 13వ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ రామాయణపు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నడకుదిటి సుబ్బరాజు, ఊకోటి రమేష్, మరీదు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మూడో డివిజన్‌లో..

గుణదల (విజయవాడ తూర్పు): పేదలకు ఆరోగ్య భరోసా కల్పించడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక అన్నారు. డివిజన్ పరిధిలోని 9వ సచివాలయం అర్బన్ హెల్త్ కేర్ సెంటర్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. అర్హులకు కార్పొరేట్ తరహా వైద్య సదుపాయం కల్పించడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నారని వివరించారు. వైద్యులు ఇంటింటికీ తిరిగి హెల్త్ సర్వే చేసి మెడికల్ క్యాంప్ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. హెల్త్ ఆఫీసర్ కార్తీక్, నేతలు మునునూరి సుబ్బారావు, భీమిశెట్టి నాని, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పింక్ టాయిలెట్ ప్రారంభం

పటమట(విజయవాడతూర్పు): మహిళల కోసం, మహిళతో నిర్వహించేదే ఈ పింక్ టాయిలెట్ అని చాలా మంది మహిళలు, మహిళా ఉద్యోగస్తులు, ప్రయాణికులు, విద్యార్థినిలకు సౌకర్యవంతంగా ఉంటుందని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్‌పుండ్కర్ తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద నిర్మించిన పింక్ టాయిలెట్‌ను వీఎంసీ ఆధ్వర్యంలో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, సబ్ కలెక్టర్ అదితిసింగ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనసాంద్రత అధికంగా ఉండే బెంజిసర్కిల్ వద్ద ఇది ఏర్పాటుచేయడంతో చాలా మంది మహిళలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

చాలా మంది మహిళలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఇందులో మరుగుదొడ్లు, చేంజింగ్ రూమ్, పాలిచ్చే తల్లులకు ఫీడింగ్ రూమ్, శానిటరీ వెండింగ్ మెషిన్‌లో కేవలం ఐదు రూపాయలు పెడితే మూడు శానిటరీ నాప్కిన్స్ వచ్చే సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. నవంబర్ 19 ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ఈ మూడు రోజులు మరుగుదొడ్లకు వాటి వాడకంపై ప్రజలందరికీ తెలియజెప్పాలని ఉద్దేశంతో శుక్రవారం ఉదయం పింక్ టాయిలెట్‌ను ప్రారంభించామన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకించి ఒక టాయిలెట్స్‌ని రూ.20 లక్షలతో నిర్మించడం, వాళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకించి రూములు గదులను కేటాయించారన్నారు. దేవినేని అవినాష్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకించి ఒక టాయిలెట్ కల్పించడం అనేది ఒక మంచి ఆలోచనని, మహిళలు అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు షహీన బేగం, ప్రవల్లిక, నిర్మల కుమారి, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, డెప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ సైరస్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఏఎస్ఎన్ ప్రసాద్, చంద్రశేఖర్, మారిస్ స్టెల్లా కాలేజీ ఉపాధ్యాయురాలు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



బెంజిసర్కిల్ వద్ద పింక్ టాయిలెట్‌ను ప్రారంభిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్, దేవినేని అవినాష్

మహిళాభ్యుదయంతో దేశ ప్రగతి



మాట్లాడుతున్న జమల పూర్ణమ్మ, ఆంజనేయరాజు, రామలింగరాజు, లక్ష్మీకుమారి తదితరులు

విజయవాడ కల్చరల్: మహిళాభ్యుదయంతోనే దేశ ప్రగతి సాధ్యమని ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ అన్నారు. ఎక్స్‌రే సాహిత్య సేవాసంస్థ, డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సొసైటీ సర్వీస్ ఆధ్వర్యంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎంజీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో శుక్రవారం 'నా విజయంలో జీవిత భాగస్వామి' ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జమల పూర్ణమ్మ మాట్లాడుతూ మహిళా ప్రగతిని స్వాగతించాలని సూచించారు. సభాధ్యక్షుడు బోడి ఆంజనేయరాజు మాట్లాడుతూ దేశ ప్రగతిలో మహిళల పాత్ర విస్మరించలేనదని ప్రతి మగవాడి జీవితంలో మహిళల పాత్ర ఉంటుందన్నారు. ఠాగూర్ గ్రంథాలయ అధికారి రమాదేవి, లయన్స్ క్లబ్ దుర్గాతేజ అధ్యక్షురాలు దుంపల లక్ష్మీకుమారి జ్యోతిని వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. వాకర్స్ జిల్లా గవర్నర్ డీవీఎస్ రామలింగరాజు, డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలోఅభిప్రాయాలను తెలియజేసిన 25 మంది దంపతులను నిర్వాహకులు సత్కరించారు.

పుస్తక పఠనం చేస్తే ఆలోచన శక్తి పెంపు



విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న వాడ్రేవు వీరలక్ష్మీదేవి

పటమట(విజయవాడతూర్పు): పుస్తక పఠనం చేస్తే ఆలోచన శక్తి పెరుగుతుందని రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మీదేవి అన్నారు. స్టెల్లా కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పోస్టర్ మేకింగ్ పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతుల ప్రదానం జరిగింది. ఆమె మాట్లాడుతూ జీవన సరళిని మార్చగలిగేది రచనలు, కవితలేనని, విద్యార్థులు నిరంతర పుస్తకపఠనం చేయాలని అన్నారు. కళాశాల సీనియర్ ఫ్యాకల్టీ విశాలాక్షి మాట్లాడుతూ తమ కళాశాల్లో లక్షకుపైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ ఉషా కుమారి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామృష్ణ, లైబ్రేరియన్ హేమలత, లిడియా పాల్గొన్నారు.

వ్యాధుల పేరుతో బెయిల్ పొడిగింపునకు కుట్ర

వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం ఉపాధ్యక్షుడు డాక్టర్ మెహబూబ్ షేక్



లబ్బీపేట(విజయవాడతూర్పు): స్కిల్ స్కామ్‌లో జైలులో ఉన్న చంద్రబాబు కంటి ఆపరేషన్ అంటూ నాలుగు వారాలు మధ్యంతర బెయిల్‌పై వచ్చి, ఇప్పుడు దానిని పొడిగించుకునేందుకు గుండె జబ్బులు, చర్మ వ్యాధులు అంటూ కుట్రకు పాల్పడుతున్నాడని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మెహబూబ్ షేక్ ఆరోపించారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ ఏఐజీ ఇచ్చిన వైద్యుల రిపోర్టు ప్రకారం గుండె కాల్షియం స్కోర్ 900 నుంచి 1600కి చేరిందని, గుండె పెరిగిందని, స్కిన్ ప్రాబ్లమ్‌కు పరీక్షకోసం పంపించామని, క్యాన్సర్ కాదా తేలాల్సి ఉందని పేర్కొనడంపై అనుమానాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నిన్న, మొన్నటి వరకు 70 ఏళ్ల వయసులో కూడా యువకుడిలా కొండలు ఎక్కగలను, గుట్టలు ఎక్కగలను అని ప్రగల్భాలు పలికారని ఎద్దేవా చేశారు.

బాలలపై సామాజిక మాధ్యమాల ప్రభావం



కృష్ణలంక(విజయవాడతూర్పు): సామాజిక మాధ్యమాల ద్వారా మంచి కంటే చెడు ప్రభావం ఎక్కువగా ఉందని నవజీవన్ బాలభవన్ జోనల్ కో ఆర్డినేటర్ ఎస్‌కే నజ్మా అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యాన శుక్రవారం కృష్ణలంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, సామాజిక మాధ్యమాలు–యువతపై ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులను అభినందించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం నజ్మా మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావం బాలలపై ఎక్కువగా చూపుతుందన్నారు. మాదక ద్రవ్యాలు సేవిస్తే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావచ్చన్నారు. బాలలకు సామాజిక మాధ్యమాలపై అవగాహన పెంపొందించడానికి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రూపాకుమారి, ఉపాధ్యాయులు సి.రాణి, కళాశాల సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

ఆదాయ లక్ష్యాలను అధిగమించాలి

జేటీసీ శివరామ ప్రసాద్



మాట్లాడుతున్న జేటీసీ శివరామప్రసాద్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రవాణా శాఖపరంగా నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను అధిగమించాలని జేటీసీ ఎన్. శివరామప్రసాద్ సిబ్బందికి సూచించారు. త్రైమాసిక పన్నుల బకాయిలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. శుక్రవారం ఎంజీరోడ్డులోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జేటీసీ శివరామ ప్రసాద్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వాహనాల త్రైమాసిక పన్నుల ఎగవేతదారులపై ఆరా తీశారు. పన్నులు చెల్లించని వాహనాల జాబితాల ప్రకారం తనిఖీలు చేపట్టాలని, అటువంటి వాహనాలను సీజ్ చేయాలని ఆయన ఆదేశించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వాహనాలపై నమోదు చేసిన కేసుల నుంచి జరిమానాలు, త్రైమాసిక పన్నులు, పెనాల్టీలు రూ.47 కోట్లు వసూలు చేయాల్సి ఉందన్నారు. వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాహనాల తనిఖీ సమయంలో అధికారులపై దుర్భాషలాడటం, దురుసుగా ప్రవర్తించడమనేది నేరమని, తనిఖీ అధికారులతో ఏదైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలని వాహనదారులకు సూచించారు. సమావేశంలో డీటీసీ ఎం. పురేంద్ర, ఇన్‌చార్జ్ ఆర్టీఓ ఆర్. ప్రవీణ్, మోటార్ వాహన తనిఖీ అధికారులు రాంబాబు, రమణ, జీవీఎస్ఎన్ మూర్తి, వెంకటేశ్వర రావు, ఎంవీఎస్ రాజు, కార్యాలయ ఏవో అబ్దుల్ సత్తార్, చంద్రకళ, ఎం. రాజుబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



రోడ్డు ప్రమాద చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) సూచనలకు అనుగుణంగా రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, నేషనల్ హైవే, ఆర్అండ్‌బీ అధికారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల వద్ద సైన్ బోర్డ్స్ ఏర్పాటుచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో రోడ్ల వెంట అక్రమ ఆక్రమణలు తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో ఉన్న అన్ని బస్సు షెల్టర్లను మున్సిపల్. ఏపీఎస్ఆర్టీసీ, పోలీస్ శాఖల సమన్వయంతో తనిఖీ చేయాలని చెప్పారు. అవసరమైతే కొత్త షెల్టర్లు ఏర్పాటు చేయాలని, బస్ స్టాప్ ల వద్ద ఆక్రమణలు తొలగించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలకు దారి తీసే హోర్డింగ్‌లను గుర్తించి వాటిని తీసేయాలని తెలిపారు. సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ యం. వై. దానం, ఆర్అండ్‌బీ డీఈ డి.యస్.యస్.ప్రసాద్, నేషనల్ హైవే ఇంజినీర్ యం.వి. నాగేశ్వరావు, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ డి.ప్రసాద్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్–చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, చీఫ్ సిటీ ప్లానర్ జీ.వి.జీ.ఎస్.వి ప్రసాద్, డీసీపీ జుబిన్ సైరస్ రాయ్, డీసీపీ–1 భాస్కర్ బాబు, ఏసీపీ పి.మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆది దంపతుల సేవలో మంత్రి సత్యనారాయణ



దీపార్చన సేవలో మంత్రి కొట్టు సత్యనారాయణ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన మంత్రిని ఆలయ ఈవో కేఎస్ రామారావు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు నిర్వహించిన ఊంజల్ సేవ, సహస్ర దీపార్చన సేవలో పాల్గొన్నారు.

కేజీబీవీల ఆకస్మిక తనిఖీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్):మన బడి నాడు–నేడు పథకంలో మంజూరైన అదనపు తరగతి గదులను డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కేజీబీవీ కార్యదర్శి డి మధుసూదనరావు అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏ. కొండూరు, రెడ్డిగూడెం కేజీబీవీలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత ఏ. కొండూరు కేజీబీవీని సందర్శించి విద్యార్థుల నోటు పుస్తకాలను, వర్క్ బుక్స్ పరిశీలించారు. సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. అనంతరం రెడ్డిగూడెం కేజీబీవీ సందర్శించి ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలను, టీచింగ్ డైరీలను పరిశీలించారు. 17మంది విద్యార్థుల గైర్హాజరుకు కారణాలు ఆరా తీసి ప్రిన్సిపల్‌ను మందలించారు. ఈ తనిఖీల్లో ఏడీ జి.నాంచారయ్య పాల్గొన్నారు.

ఘనంగా నాగులచవితి



కంట్రోల్‌రూం వద్ద పుట్టలో పాలు పోస్తున్న భక్తజనం

నాగులచవితి వేడుకలను శుక్రవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే భక్తులు నాగేంద్ర స్వామి పుట్టలో పాలు పోశారు. 15వ డివిజన్ పుట్టరోడ్డు శ్రీ బాలనాగేంద్రస్వామి దేవస్థానంలో నాగేంద్రస్వామి పుట్ట వద్ద భక్తులు బారులుతీరారు. 16వ డివిజన్ హరిహర గో సంరక్షణ కేంద్రంలోని నాగేంద్రస్వామి ప్రతిమ వద్ద అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఇక్కడ నాగేంద్రస్వామి వెండి విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

–ఆటోనగర్(విజయవాడతూర్పు)



15వ డివిజన్ పుట్టరోడ్డులో బారులు తీరిన భక్తులు



కృష్ణలంకలో పుట్ట వద్ద..



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

మధ్యప్రదేశ్‌లో 76%
ఛత్తీస్‌గఢ్‌లో 70.59 %

- రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్
- పోలింగ్ శాతం పెరిగే అవకాశం
- పలుచోట్ల చెదురుమదురు సంఘటనలు, ఘర్షణలు
- ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ బాంబు పేలి ఐటీబీపీ జవాను మృతి

పంచతంత్రం


ఓటేశాక సెల్ఫీ పాయింట్ వద్ద దిగ్విజయ్‌సింగ్ దంపతులు


పోలింగ్ కేంద్రం వద్ద మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ దంపతులు


మధ్యప్రదేశ్ పీసీసీ చీఫ్ కమల్‌నాథ్


ఓటేసిన అనంతరం జ్యోతిరాదిత్య సింధియా

న్యూఢిల్లీ/భోపాల్/ రాయ్‌పూర్: మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో శాసనసభ ఎన్నికలు ముగిశాయి. మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 అసెంబ్లీ స్థానాలుండగా ఒకే దశలో, ఛత్తీస్‌గఢ్‌లో చివరి దశలో భాగంగా 70 అసెంబ్లీ స్థానాల్లో శుక్రవారం పోలింగ్ నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లో అక్కడక్కడా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అమర్చిన బాంబు పేలి ఐటీబీపీ హెడ్ కానిస్టేబుల్ మరణించాడు. సాయంత్రం 5 గంటలకల్లా మధ్యప్రదేశ్‌లో 76 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 70.59 శాతం పోలింగ్ నమోదైందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మారుమూల ప్రాంతాల నుంచి సమాచారం ఇంకా అందలేదని, పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉందని తెలియజేసింది. శనివారం పూర్తి గణాంకాలు వెల్లడవుతాయని పేర్కొంది.

మధ్యప్రదేశ్‌లో హింసాకాండ

మధ్యప్రదేశ్‌లో 230 స్థానాల్లో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసింది. సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, మాజీ సీఎం కమల్‌నాథ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు సహా సహా 2,533 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో హింసాకాండ చోటుచేసుకుంది. మేగావ్ నియోజకవర్గం పరిధిలోని మనహాడ్ గ్రామంలో పోలింగ్ కేంద్రం బయట కొందరు పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. దిమానీ స్థానంలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య జరిగిన జరిగిన గొడవల్లో ఇద్దరు గాయపడ్డారు. ఇండోర్‌లోనూ ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరుపార్టీల కార్యకర్తలు ఘర్షణకు దిగడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. రాజ్‌నగర్‌లో బీజేపీ నేతల వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. జబల్పూర్‌లో ఘర్షణలు జరిగాయి.

ఏనుగు దాడిలో ఓటరు మృతి

ఛత్తీస్‌గఢ్‌లో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. నక్సల్స్ ప్రభావిత గరియాబంద్ జిల్లాలోని 9 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు పోలింగ్ జరిగింది. రాష్ట్రంలో చివరి దశ ఎన్నికల్లో ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్, ఉప ముఖ్యమంత్రి టీఎస్ సింగ్‌దేవ్, 8 మంది మంత్రులు, నలుగురు ఎంపీలు పోటీ పడ్డారు. వివిధ పోలింగ్ కేంద్రాల్లో వారు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పటాన్‌దుర్గ్ జిల్లాలోని కురుద్ది గ్రామంలో కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ ఓటు వేశారు. ఈ ఎన్నికల్లో 75కుపైగా స్థానాలు గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బలోడాబజార్–భాతపారా జిల్లాలోని కాస్‌డోల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద వరుసలో నిల్చున్న సహోదరబాయి నిషాద్(58) అనే మహిళ అకస్మాత్తుగా మృతి చెందింది. కొరియా జిల్లాలోని మాంగోరా గ్రామంలో ఉమేంద్ర సింగ్(25) అనే యువకుడు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వస్తుండగా, ఏనుగు దాడి చేసింది. దాంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. చివరి దశ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో పలుచోట్ల కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణలు జరిగాయి.

నక్సల్స్ బాంబు పేలుడులో ఐటీబీపీ జవాన్ మృతి

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో పోలీసు బలగాలు పోలింగ్ సామగ్రితో తిరిగి వెళ్తున్న క్రమంలో ప్రెజర్ బాంబు పేలి ఒక జవాన్ మృతి చెందగా, మరో జవాన్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. గరియాబంద్ జిల్లాలోని బింద్రనావగఢ్ అసెంబ్లీ నియోజకవర్గం గోబ్రాలో పోలింగ్ ముగిశాక శుక్రవారం సాయంత్రం ఈవీఎంలు సహా ఇతర సామగ్రితో ఉద్యోగులు, జవాన్లు తిరుగు ప్రయాణమయ్యారు. అటవీ మార్గం ద్వారా జిల్లా కేంద్రానికి కాలినడకన వస్తుండగా, పోలీసు బలగాలను లక్ష్యంగా చేసుకుని నక్సలైట్లు ఏర్పాటు చేసిన ప్రెజర్‌బాంబును ఐటీబీటీ విభాగానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ జోగిందర్ సింగ్ పొరపాటున తొక్కడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే ఘటనలో ఆయన వెనక ఉన్న మరో జవాన్‌కు గాయాలయ్యాయి.

తెలంగాణ

కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్ని వర్గాలను ఆకట్టుకునేలా కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. సుపరిపాలన అందిస్తామంటూ ప్రారంభమైన ఈ 42 పేజీల మేనిఫెస్టోలో మొత్తం 37 విభాగాల్లో పెద్ద ఎత్తున హామీలను గుప్పించింది. తమకు అధికారమిస్తే ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తిస్థాయి ప్రజాస్వామిక పాలన తెస్తామని పేర్కొంది. శుక్రవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను టీపీసీసీ నేతలతో కలసి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు.

గ్రామ వలంటీర్ల వ్యవస్థ తెస్తాం..

ప్రభుత్వ పథకాల అమలు కోసం గ్రామీణ వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపింది. కొత్త జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

- రైతులకు రూ.2 లక్షల పంటరుణాల మాఫీ.. రూ.3లక్షల వరకు వడ్డీలేని పంట రుణాలు
- వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. అన్ని ప్రధాన పంటలకు సమగ్ర బీమా
- ధరణి స్థానంలో భూమాత పోర్టల్.. ల్యాండ్ కమిషన్ ఏర్పాటు
- 200 యూనిట్లలోపు వాడే వినియోగదారులందరికీ ఉచిత కరెంటు
- తెలంగాణ ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత. 250 గజాల ఇళ్ల స్థలాల పంపిణీ
- యువత–నిరుద్యోగులకు.. వార్షిక జాబ్ కేలండర్.. నిర్ణీత కాలంలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- ఆరోగ్యశ్రీ పథకం పరిమితి రూ.10 లక్షలకు పెంపు..
- హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం.. మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు రూ.5లక్షల నగదు

నేడు బీజేపీ మేనిఫెస్టో విడుదల

సాక్షి, హైదరాబాద్: బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను శనివారం సాయంత్ర బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేయనున్నారు. శుక్రవారంరాత్రికే ఆయన నగరానికి చేరుకోవాల్సి ఉండగా మారిన షెడ్యూల్ ప్రకారం శనివారం మధ్యాహ్నం రానున్నారు. మధ్యాహ్నం 12.50 గంటలకు గద్వాల చేరుకుని అక్కడ బీజేపీ ఎన్నికల బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 6.10 గంటలకు హోటల్ కత్రియలో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను అమిత్ షా విడుదల చేస్తారు.

తెలంగాణలో దూసుకెళ్తున్నాం: ప్రధాని మోదీ

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ దూసుకెళ్తోందని, బీజేపీ సర్కారు ఏర్పాటు దిశగా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం బీజేపీ జాతీయ కార్యాలయంలో జరిగిన దివాళీ మిలాన్ కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. తెలంగాణ ఎన్నికలపై స్పందిస్తూ అక్కడ తమకు అనువైన వాతారణం ఉందని అన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), డీప్ ఫేక్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలని జర్నలిస్టులను మోదీ కోరారు. వికసిత్ భారత్(అభివృద్ధి చెందిన భారతదేశం)గా మార్చాలనే తన సంకల్పాన్ని ప్రస్తావిస్తూ ఇవి కేవలం మాటలే కావని, వాస్తవికత అని చెప్పారు. ఇదే కార్యక్రమానికి హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీకి అనుకూల వాతావరణం కనిపిస్తోందని అన్నారు. గతంలో దూకుడు మీదున్న పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను తప్పించాక బ్రేక్‌లు పడ్డ మాట వాస్తవమేనని కేంద్ర క్రీడా, సమాచార శాఖల మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. కొన్ని నిర్ణయాలను పార్టీకే వదిలేయాలని అధ్యక్ష పదవి మార్పును ఉద్దేశించి అన్నారు.

సీఎం కేసీఆర్‌పై దాఖలైన పిటిషన్ కొట్టివేత

సాక్షి, హైదరాబాద్: బాన్సువాడ ప్రజాఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్ ఇతర పార్టీలను అవమానించేవిధంగా వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకునేలా ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు జారీచేయాలని కాంగ్రెస్ అనుబంధ ఎన్ఎస్‌యూఐ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. 'ఈ చేతకాని దద్దమ్మలు, వెదవలు పనిచేసే చేతగాక, ఎన్నికలు ఫేస్ చేసే దమ్ములేక... దీనికి తెలంగాణ సమాజమే బుద్ధిచెప్పాలని కోరుతున్నా' అంటూ కేసీఆర్ గత నెల 30న బాన్సువాడ సభలో మాట్లాడారని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 3న తాము రాతపూర్వక వినతిపత్రం సమర్పించినా ఈసీ స్పందించలేదని తెలిపారు. ఈసీ విడుదల చేసిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు, ఇతర సూచనలకు కేసీఆర్ వ్యాఖ్యలు విరుద్ధంగా ఉన్నాయని, ప్రజాప్రతినిధ్య చట్టం–1951ను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల తర్వాత కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు ఎక్కువయ్యాయని, చట్టప్రకారం కేసీఆర్‌పై చర్యలు తీసుకునేలా ఈసీకి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం ఈ నెల 3న ఈసీకి ఫిర్యాదు చేసిన పిటిషనర్ నిర్ణయం తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా కోర్టును ఆశ్రయించడం సరికాదంది. పిటిషన్‌ను కొట్టివేసింది.

ఇక్కడ పోలింగ్ భారమంతా మహిళలదే

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ లో రెండో విడత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్ రికార్డు నెలకొల్పింది. శుక్ర వారం రాయ్‌పూర్ (నార్త్)లో పోలింగ్ ప్రక్రియ ఆసాంతం మహిళా అధికారులు, సిబ్బంది చేతులమీదుగానే నడిచింది. ప్రిసైడింగ్ అధికారి మొదలుకొని పోలింగ్ అధికారి వరకు మొత్తం 201 పోలింగ్ బూత్‌ల్లో మహిళలకు మాత్రమే బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా యంత్రాంగం ఒక ప్రకటనలో తెలిపింది. 'సంగ్వారీ (ఉమెన్ ఫ్రెండ్లీ) బూత్‌లకు పూర్తిగా మహిళా అధికారులను నియమించాం. 804 మంది మహిళలకు ప్రత్యక్ష బాధ్యతలు అప్పగించాం. మరో 200 మందిని రిజర్వులో ఉంచాం. ఇక్కడ ఐఏఎస్ అధికారి ఆర్.విమలను పరిశీలకురాలిగా నియమించాం. లయిజనింగ్ అధికారి కూడా మహిళే. చాలావరకు బూత్‌ల వద్ద భద్రతకు మహిళా సిబ్బందినే నియమించాం' అని వివరించింది. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి మహిళా ఐఏఎస్ రీనా బాబా సాహెబ్ కంగాలె కావడం విశేషమని ఆ ప్రకటనలో వివరించింది. మహిళా అధికారులే పోలింగ్ నిర్వహించిన రాయ్‌పూర్(నార్త్)నియోజకవర్గంలో స్త్రీ, పురుష నిష్పత్తి కూడా 1010:1000గా ఉండటం మరో విశేషమని పేర్కొంది. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాతే ఒక నియోజకవర్గంలో పోలింగ్ బాధ్యతలను కేవలం మహిళలకే అప్పగించాలన్న ఆలోచన రూపుదిద్దుకుందని రాయ్‌పూర్ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సర్వేశ్వర్ నరేంద్ర భూరె తెలిపారు. ఈ మేరకు చేపట్టిన చర్యలు విజయవంతం కావడంతో ఇప్పుడు అందరూ తమను ప్రశంసిస్తున్నారని చెప్పారు. రాయ్‌పూర్ సిటీ(సౌత్) నియోజకవర్గంలోని సగం వరకు బూత్‌ల్లోనూ మహిళా అధికారులనే నియమించినట్లు ఆయన వెల్లడించారు.



'స్మార్ట్' పోలింగ్ స్టేషన్ ప్రత్యేకతలేమిటంటే?

ఇండోర్: ఓటర్లు క్యూలో నిలబడే అవసరం లేకుండానే ఓటేయొచ్చు..., అక్కడే సిరా గుర్తున్న వేలు చూపుతూ కృత్రిమ మేధ(ఏఐ)తో పనిచేసే కెమెరా ద్వారా సెల్ఫీ తీసుకోవచ్చు..! మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ పోలింగ్ బూత్ ప్రత్యేకతలివీ. నంద నగర్ నియోజకవర్గంలోని 'మా కనకేశ్వరి దేవి'గవర్నమెంట్ కాలేజీ బూత్‌లో ఈ ఏర్పాటును అందుబాటులోకి తెచ్చారు. 'ఓటర్ల క్యూ పెద్దగా అవసరం లేకుండా చేసేందుకు ఆన్‌లైన్ టోకెన్ విధానాన్ని తీసుకొచ్చాం. పోలింగ్ బూత్‌కు వచ్చిన వెంటనే ఓటర్లకు టోకెన్లు అందజేశాం. దీంతో, తమ వంతు వచ్చే వరకు వారు పోలింగ్ బూత్ వద్దే కూర్చోవచ్చు'అని రాష్ట్ర ప్రభుత్వ ఇండోర్ స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ లిమిటెడ్‌కు చెందిన అసిస్టెంట్ ప్లానర్ రుపాల్ చోప్రా పీటీఐకి చెప్పారు. 'పోలింగ్ స్టేషన్ ఆవరణలోనే ఏఐ ఆధారిత కెమెరాను ఏర్పాటు చేశాం. ఓటేసిన వారు ఆ పాయింట్ వద్ద నిలబడి ఇంక్ గుర్తున్న వేలిని చూపితే చాలు వెంటనే కెమెరా క్లిక్‌మనిపిస్తుంది'అని ఆమె వివరించారు. 'అక్కడే ఉన్న స్క్రీన్‌పై బార్ కోడ్ ప్రత్యక్షమవుతుంది. ఓటర్ తన ఫోన్‌తో స్కాన్ చేస్తే ఫొటో వెంటనే మొబైల్‌లోకి వచ్చేస్తుంది. సోషల్ మీడియాలోకి సైతం షేర్ అవుతుంది'అని రుపాలి పేర్కొన్నారు.

గొర్రెల కాపరిపై చింతమనేని దాడి


చింతమనేనిని నిలదీస్తున్న మట్టా శంకర్‌గౌడ్

పెదవేగి: దౌర్జన్యం.. దాడులను టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కొనసాగిస్తున్నారు. గతంలో ఎమ్మార్వో వనజాక్షిపై దాడి చేసి వార్తల్లో నిలిచిన ఆయన.. ఇప్పుడు ఓ గొర్రెల కాపరిపై దాడి చేసి ఓ గొర్రెను ఎత్తుకుపోయారు. ఈ ఘటన ఏలూరు జిల్లా పెదవేగి మండలం రామచంద్రాపురంలో శుక్రవారం జరిగింది. తన జీడి మొక్కల వద్దకు వీరంకి లక్ష్మీనారాయణ గౌడ్‌కు చెందిన గొర్రెలు వెళ్లాయంటూ బూతులతో రెచ్చిపోయిన చింతమనేని, ఆ గొర్రెల కాపరిని కిందపడేసి గుండెలపై తన్నారు. లక్ష్మీనారాయణకు చెందిన ఓ గొర్రెను తన కారులో వేసుకుని వెళ్లిపోయారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే దెందులూరు నియోజకవర్గం గౌడ సంఘం ప్రెసిడెంట్ మట్టా శంకర్ ఆధ్వర్యంలో పలువురు ఘటనా స్థలానికి చేరుకుని చింతమనేని కారును అడ్డుకుని, బాధితుడికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ గందరగోళంలో మాజీ ఎమ్మెల్యే అక్కడి నుంచి జారుకున్నారు.

'ఈనాడు'ది ఉత్త 'కథే'

- విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఓట్ల మాయ అంటూ తప్పుడు కథనం
- మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆరోపణలకు వంతపాట
- ఒకే డోర్ నంబర్‌పై 67 ఓట్లున్నట్లు అబద్ధపు ఆరోపణలు
- అవి తప్పని నిరూపించిన నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు
- ఆ డోర్ నంబర్‌పై ఒక్క ఓటే ఉన్నట్లు నిరూపణ
- మరో అపార్ట్‌మెంట్ కథా ఇటువంటిదే


వివరాలు వెల్లడిస్తున్న కేకే రాజు

సీతమ్మధార (విశాఖ ఉత్తర): అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్లుంది విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలపై ఈనాడు రాసిన 'కథ'. టీడీపీ నేతగా వ్యవహరిస్తున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు ఓటర్ల జాబితాపై అడ్డగోలు ఆరోపణలు చేయగా.. వాటి ఆధారంగా ఒకే చిరునామాలో పదుల సంఖ్యలో ఓట్లున్నాయంటూ 'విశాఖ ఉత్తరంలో ఓట్ల మాయ' పేరుతో ఈనాడులో శుక్రవారం కథనం అచ్చేసింది. ఈ ఆరోపణలు అవాస్తవాలని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు క్షేత్రస్థాయిలో నిరూపించారు. కేకే రాజు ఓటర్ల జాబితా పట్టుకొని ఈనాడులో రాసిన బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని 49–54–8 నంబర్ ఇంటికి వెళ్లారు. అక్కడ యజమానితో మాట్లాడగా 2 ఓట్లు మాత్రమే ఉన్నట్లు తేలింది. గతంలో ఈ ఇంట్లో రెండు ఓట్లు ఉండగా, జాబితాలో ఒకే ఓటు ఉందని, మరో ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు రాజు చెప్పారు. అదేవిధంగా 49–54–8/1 ఒక అపార్ట్‌మెంట్, 8/2లో మరో అపార్ట్‌మెంట్ ఉన్నాయన్నారు. వాటిలో ఒకటి శిథిలమైపోవడంతో కూలగొట్టి మళ్లీ కడుతున్నారని, ఈ అపార్ట్‌మెంట్స్‌లో మొత్తం 27 ఓట్లే ఉన్నాయని తెలిపారు. ఇక్కడ లేని వారు చిరునామా మార్చుకోవాలని బీఎల్‌వోలు ఇప్పటికే నోటీసులిచ్చినట్లు చెప్పారు. వాస్తవాలిలా ఉంటే.. టీడీపీ, బీజేపీ నేతలు, విష పత్రిక ఈనాడు నిరాధార కథనాలు రాయడం సిగ్గు చేటని కేకే రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.2019 ఎన్నికల్లో టీడీపీ నేతలే ఇష్టం వచ్చినట్లుగా ఓట్లని చేర్పించేశారన్నారు. 2019లో ఉత్తర నియోజకవర్గంలో దాదాపు 2.80 లక్షల ఓట్లు ఉన్నాయని తెలిపారు. కొత్తగా 60 వేల ఓట్లు చేర్పించామంటూ విష్ణుకుమార్ రాజు, గంటా ఆరోపిస్తున్నారని, ఇన్ని చేర్పిస్తే 3 లక్షల పైచిలుకు ఓట్లు ఉంటాయన్నారు. కానీ.. ప్రస్తుత ముసాయిదాలో 2.70 లక్షల ఓట్లే ఉన్నాయని చెప్పారు. 2019లో 72 రోజుల్లోనే టీడీపీ ఇక్కడ వేల సంఖ్యలో దొంగ ఓట్లు చేర్పించిందని తెలిపారు. ఇప్పుడు వాటన్నింటినీ తొలగిస్తుంటే ఓడిపోతారన్న భయంతో అడ్డగోలు ఫిర్యాదులు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో దొంగ ఓట్లకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాయని తెలిపారు.

రాష్ట్రంలో 25 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు

బిడ్లు ఆహ్వానించిన రవాణా శాఖ

సాక్షి, అమరావతి : రాష్ట్రంలోని 25 జిల్లాల్లో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటు కోసం రవాణా శాఖ టెండర్లు పిలిచింది. విశాఖపట్నం మినహా మిగిలిన 25 జిల్లా కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. అందుకోసం అర్హులైన బిడ్డర్లు ప్రీ క్వాలిఫికేషన్, టెక్నికల్, ఫైనాన్సియల్ బిడ్లు దాఖలు చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరింది. పూర్తి వివరాల కోసం రవాణా శాఖ, ఇ ప్రొక్యూర్‌మెంట్ వెబ్ సైట్లను (http://wwwaptransport.org, http://www.apeprocurement.gov.in) సందర్శించాలని సూచించింది.

ఇద పేజీ తరువాయి

86	గ్రామ కంఠం	---	1/15	కొలూరి లక్ష్మణుడు తండ్రి వెంకయ్య	పుంజ	కొలూరి మంగయ్య	కొలూరి నాగమ్మ	మాడివి ముత్తమ్మ మాడివి రాముడు	దారి	రాజాకు హైపప్పు ఇల్లు, వెదురుమట్టిగోడలు, సిసిఫ్లోరింగ్, పశువులపాక	మామిడి–1 సీతాఫలం–1
87	గ్రామ కంఠం	---	3/124	కుంజ రత్నకుమారి తండ్రి రత్తయ్య	పుంజ	సోయం ఉదయ్	పున్నెం కన్నారావు	సిసిరోడ్డు	దారి	ఏసి షీట్ హౌస్,	---
88	గ్రామ కంఠం	---	1/53	పున్నెం కన్నారావు తండ్రి చంద్రయ్య	పుంజ	కుంజ రత్నకుమారి	కుంజ రాజు	సిసిరోడ్డు	దారి	రాజాకు ఇల్లు	బత్తాయి, చింత–1 మామిడి–3,నేరేడు–1
89	గ్రామ కంఠం	---	1/24	ముచ్చిక దుర్గారావు తండ్రి సీతయ్య	పుంజ	గ్రావెల్ రోడ్డు	ముచ్చిక బుల్లెమ్మ	దారి (ఖాళీస్థలం)	ముచ్చిక దుర్గమ్మ	రాజాకు ఇల్లు మట్టిగోడలు, నీత్ వెదురు మెట్ గోడలు, మరుగుదొడ్డి పశువులపాక వంటపాక	జామ–1, నిమ్మ–1
90	గ్రామ కంఠం	---	3/101	కుంజ ధులమ్మ భర్త మరయ్య	పుంజ	మాడివి వెంకటేష్	ముచ్చిక చిన్నమ్మ	గ్రావెల్‌రోడ్డు	కొలూరి మల్లమ్మ	రాజాకు ఇల్లు బాత్‌రూమ్	జామ–1,ఖర్జూరం–1 నిమ్మ–2
91	గ్రామ కంఠం	---	3/48	ముచ్చిక పుల్లమ్మ భర్త భీముడు	పుంజ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లమ్మ	రాజాకు ఇల్లు బాత్‌రూమ్	---
92	గ్రామ కంఠం	---	3/67	కుంజ రామయ్య తండ్రి కన్నయ్య	పుంజ	కుంజ రాజు	దారి	సోడే దుర్గారావు	రోడ్డు	పెంకుటిల్లు ఇటుకల గోడలు, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్, బాత్‌రూమ్	కొబ్బరి–1
93	గ్రామ కంఠం	---	--	జి.సి.సి.గోడౌన్	పుంజ	పొలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	చెరువు	---	---
94	గ్రామ కంఠం	---	---	బిఎస్ఎన్ఎల్ టవర్	పుంజ	మెయిన్ రోడ్డు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	---	---
95	గ్రామ కంఠం	---	3/128	మన్నం లక్ష్మయ్య తండ్రి గంగరాజు	పుంజ	దారి	మన్నం లక్ష్మణరావు	మన్నం బొజ్జి	చెరువు	రాజాకుఇల్లు	సీతాఫలం–1, తాడి–2, మునగ–1
96	గ్రామ కంఠం	---	3–89	మాడివి ముత్తమ్మ భర్త ముత్యాలు	పుంజ	కుంజ వెంకటేష్	గ్రావెల్ రోడ్డు	గ్రావెల్ రోడ్డు	దారి	రాజాకుఇల్లు, వెదురుమెట్ట వాల్స్ పశువులపాక	వేప–1, మామిడి–2

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని వుంటే ఆటువంటి భూములలో ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/– ఎస్.సరళ వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఎస్ఐ రాత పరీక్ష ఫలితాల వెల్లడిపై స్టే

- తదుపరి విచారణ ఈ నెల 23కి వాయిదా

సాక్షి, అమరావతి: ఎస్ఐ నియామకాల కోసం గత నెలలో నిర్వహించిన రాత పరీక్షకు సంబంధించిన ఫలితాలను.. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు వెల్లడించవద్దని హైకోర్టు శుక్రవారం రాష్ట్రస్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించారు. ఈ వ్యాజ్యాన్ని కూడా ఇప్పటికే ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌తో జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు. తదుపరి విచారణను ఈ నెల 23కి వాయిదా వేశారు. ఎస్ఐ నియామక ప్రక్రియలోని దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించి ఎత్తు, ఛాతి చుట్టుకొలతలను హైకోర్టు ఆదేశాల మేరకు మాన్యువల్‌గా కొలిచిన అధికారులు తమను అనర్హులుగా ప్రకటించారని, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆరుగొళ్ల దుర్గాప్రసాద్‌తో పాటు మరో 23 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి అక్టోబర్ 20న జారీ చేసిన నోటిఫికేషన్ విషయంలో తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని ఓ అనుబంధ పిటిషన్ కూడా వేశారు. ఈ అనుబంధ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణప్రసాద్ శుక్రవారం విచారణ జరిపారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది ఆర్.వెంకటేశ్ వాదనలు వినిపిస్తూ.. ఎత్తు, ఛాతి చుట్టుకొలతను కొలిచేందుకు అధికారులు డిజిటల్ విధానాన్ని అవలంభించడంతో కొందరు అభ్యర్థులు గతంలో హైకోర్టును ఆశ్రయించారని చెప్పారు. విచారణ జరిపిన హైకోర్టు మాన్యువల్ విధానంలో అభ్యర్థుల ఎత్తు, ఛాతి చుట్టుకొలత కొలవాలని రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించిందని పేర్కొన్నారు. ఈ ఆదేశాల మేరకు అధికారులు మాన్యువల్‌గా ఎత్తు, ఛాతి చుట్టుకొలత కొలిచారని చెప్పారు. కానీ, గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎత్తు పరీక్షలో అర్హత సాధించిన పలువురు అభ్యర్థులను ఈసారి అనర్హులుగా ప్రకటించారని తెలిపారు. 2018లో కొలిచిన వివరాలను, తాజాగా కొలిచిన వివరాలను ఆయన కోర్టు ముందుంచారు. న్యాయమూర్తి స్పందిస్తూ.. 2018లో 169.1 సెంటీమీటర్లు ఉన్న ఎత్తు, ఇప్పుడు 167.6 సెంటీమీటర్లకు ఎలా తగ్గిందని రిక్రూట్‌మెంట్ బోర్డును ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో పిటిషనర్లు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌ను విచారణకు అనుమతిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు ఎస్ఐ రాత పరీక్ష ఫలితాలను వెల్లడించవద్దని రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రిఫ్ నెం.సి1/166/2023 | **ఫారమ్ నెం.VII** | తేది: 16-11-2023

(2013వ, సంవత్సరము 30వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, చింతలపాడు గ్రామము సంబంధి ప్రజా ప్రయోజనముపై [illegible] + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇళ్లు మరియు చెట్లు, కట్టడములు, [illegible] స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము [illegible] 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ [illegible] స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు [illegible] ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ [illegible] నిర్ణయించినారు. మరియు [illegible] 2017–18 [illegible]. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు [illegible] ఇళ్లు మరియు కట్టడములు, చెట్లు [illegible] ప్రజా ప్రయోజనముపై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని [illegible] ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం : చింతలపాడు | మండలం : వేలేరుపాడు

వరుస సంఖ్య	ఓ.సర్వే నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	--	9–61	సోడే వెంకయ్య తండ్రి [illegible]	పుంజ	ఖాళీ స్థలం	సోడే బుల్లెమ్మ	దారి	ఖాళీ స్థలం	[illegible]	[illegible]
2	గ్రామ కంఠం	--	9–63	సోడే బుల్లెమ్మ భర్త జోగయ్య	పుంజ	సోడే వెంకయ్య	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	[illegible]	[illegible]
3	గ్రామ కంఠం	--	[illegible]	[illegible]	పుంజ	[illegible]	ఖాళీ స్థలం	దారి	[illegible]	[illegible]	మామిడి–2
4	గ్రామ కంఠం	--	9–55	సోడే [illegible]	పుంజ	సోడే బుల్లెమ్మ	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	[illegible]	మామిడి–2, నిమ్మ–1 జామ–1
5	గ్రామ కంఠం	--	[illegible]	[illegible]	పుంజ	సోడే [illegible]	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	[illegible]	[illegible]
6	గ్రామ కంఠం	--	[illegible]	[illegible]	పుంజ	ఖాళీ స్థలం	[illegible]	దారి	ఖాళీ స్థలం	[illegible]	--
7	గ్రామ కంఠం	--	[illegible]	[illegible]	పుంజ	[illegible]	ఖాళీ స్థలం	[illegible]	ఖాళీ స్థలం	[illegible]	--

బొగ్గు గనులు , ఇనుప రాయి , పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళ వందనం,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

క్రికెట్ జ్వరం





లక్కీ పోజులు సరదా సెంటిమెంట్లు

అమితాబ్ ఇరకాటంలో పడ్డారు. 'నేను చూడకపోతే ఇండియా గెలుస్తుంది' అని ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు ఆయనను మొహమాట పెడుతోంది. 'ఆస్ట్రేలియాతో ఇండియా ఫైనల్స్ చూడకండి సార్' అని అందరూ ఆయనతో మొరపెట్టుకుంటున్నారు. న్యూజీలాండ్‌తో జరిగిన సెమీఫైనల్స్‌లో మనం గెలవాలని ఒక అభిమాని 240 అగరుబత్తులు వెలిగించాడు. క్రికెట్ అంటే ఒక పిచ్చి. వెర్రి. అభిమానులకే కాదు ఆటగాళ్లకు బోలెడన్ని సెంటిమెంట్లు. రేపు ఫైనల్స్. ప్రతి ఫ్యామిలీ ఇందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా దశాబ్దాలుగా ఉన్న సెంటిమెంట్లు, సరదా విశ్వాసాల స్పెల్ చూద్దామా

'జులాయి' సినిమాలో ఒక సీన్ ఉంటుంది. క్రికెట్ బెట్టింగ్ కోసం పబ్‌కు వెళ్లిన అల్లు అర్జున్‌కు అక్కడ ఒంగి నీలుక్కుపోయి నిలబడి ఉన్న సప్తగిరి కనపడతాడు. 'వీడేంటి ఇలా?' అని అడుగుతాడు అల్లు అర్జున్ తన ఫ్రెండ్ యాంకర్ ప్రదీప్‌ని. 'వీడా... ఇందాక వీడు ఇలా నిలుచున్నప్పుడు ధోని ఫోర్ కొట్టాడు. సెంటిమెంట్‌గా బాగుంటుందని అలా ఉంచేశాం' అంటాడు ప్రదీప్.


మనవాళ్ల సెంటిమెంట్స్ ఇలా ఉంటాయి.

•••

1970ల నుంచి క్రికెట్‌ను విపరీతంగా ఫాలో అవుతూ స్టేడియంలకు వెళ్లి మరీ మ్యాచ్‌లు చూసిన ఒక తెలుగు అభిమాని తన సెంటిమెంట్లు ఇలా చెప్పుకొచ్చారు– 'మా నాన్న క్రికెట్ చూసేటప్పుడు మా అమ్మను పక్కన కూచోబెట్టుకొని ఇవాళ నీకు వంట లేదు అనేవారు. ఆయనకు అదొక సెంటిమెంట్ అమ్మ పక్కనుంటే గెలుస్తుందని. నేను ఆ తర్వాత మ్యాచ్‌లు చూస్తున్నప్పుడు మధ్యలో మా అమ్మ వచ్చి పలకరిస్తే మనం ఓడిపోతామని సెంటిమెంట్ పడింది. అందుకని మ్యాచ్ ఉన్న రోజు మా అమ్మకు ఉదయాన్నే చెప్పేసేవాణ్ణి ఇవాళ పలకరించవద్దని. పెద్దవాళ్లు కదా. ఊరికే ఉండరు. ఒక్కోసారి మర్చిపోయి వచ్చి పలకరిస్తుంది. ఇంకేముంది... మ్యాచ్ హరీ'...

•••

ఎనభైల్లో ఊరూ వాడా క్రికెట్ ఫీవర్ మొదలయ్యింది. హైస్కూళ్లకు వ్యాపించింది. 1990లు దాటాక బ్లాక్ అండ్ వైట్ టీవీలు ఇళ్ల కప్పుల మీదకు యాంటెన్నాలు లైవ్ టెలికాస్ట్‌లు మొదలయ్యాయి. ఒక నెల్లూరు వాసి ఇలా చెప్పాడు– 'మా ఫ్రెండ్స్‌లో నలుగురైదుగురి ఇళ్లల్లో టీవీలు ఉన్నాయి. కాని ఎందుకనో విజయ్‌గారి ఇంట్లో చూస్తేనే ఇండియా గెలుస్తుందనే నమ్మకం ఏర్పడింది. దాంతో ఇండియా మేచ్ ఉన్న ప్రతిసారీ వాడింట్లో చేరి కిష్కిందకాండ చేసేవాళ్లం. ఇదేం గోలరా... ఇంకెక్కడా టీవీలు లేవా అని వాళ్లమ్మ మొత్తుకునేది. అదో సరదా'...



• ఫైనల్స్ చూడాలా.. వద్దా?

•••

అయితే ప్రతి గ్రూప్‌లో మచ్చనాలుకోడు ఒకడు ఉంటాడు. వాడు 'ఫలానా వాళ్లు పోతారు' అంటే గ్యారంటీగా పోతారు. వాడు తక్కిన రోజుల్లో ఎంత ప్రేమాస్పదమైన ఫ్రెండ్ అయినా క్రికెట్ వచ్చే రోజుల్లో అందరికీ కంటగింపు అవుతాడు. 'మా ఫ్రెండ్ శేషుగాడు ఇలాగే ఉండేవాడు. మేమందరం ఉదయాన్నే లైవ్ చూడ్డానికి ఎగ్జయిట్ అవుతుంటే ఇండియా ఢమాల్ అనేవాడు. ఇండియా అలాగే పోయేది. అందుకని మ్యాచ్‌లు జరిగే కాలంలో వాడు కనిపిస్తే రాళ్లెత్తి కొట్టి మరీ తరిమేసేవాళ్లం' అంటాడొక అభిమాని నవ్వుతూ.

•••

అభిమానులు మందుబాబులైతే వాళ్ల సెంటిమెంట్లకు కూడా లెక్కే లేదు. 'మనకు అలవాటైన బార్‌లో మిగిలిన రోజుల్లో ఎక్కడైనా సరే కూచుంటాం. కాని ఇండియా మ్యాచ్ ఉన్న రోజు మాత్రం నాకొక పర్టిక్యులర్ సీట్‌లో కూచుని చూస్తే గెలుస్తామని సెంటిమెంట్. అక్కడే కూచునేవాణ్ణి. బార్‌వాళ్లు కూడా నా సీట్ నాకే అట్టి పెట్టేవాళ్లు. అంతేనా? గ్లాస్‌లో మందైపోతే వికెట్ పడిపోతుందని ఒక సెంటిమెంట్. అందుకే మందైపోయేలోపు ఒక పెగ్ రెడీగా పెట్టుకునేవాణ్ణి' అని తెలియచేశాడు ఆ క్రికెట్ నిషా అభిమాని.

•••

అదేముంది... ఆటగాళ్లకు కూడా సెంటిమెంట్స్ ఉంటాయి. టెస్ట్ మేచ్‌ల రోజుల్లో బాగా బౌలింగ్ చేసినా, బ్యాటింగ్ చేసినా ఆ ప్లేయర్లు ఆ డ్రస్సుల్ని వాష్ చేయకుండా మేచ్ అయ్యేంత వరకూ అవే డ్రస్సుల్ని వేసుకునేవారు. 'నిన్న రాత్రి ఫలానా సినిమా చూసి నిద్రపోయి ఉదయం బ్రహ్మాండంగా ఆడాను. అందుకే మళ్లీ అదే సినిమా చూసి ఆడతాను అనుకునే వరకు క్రికెటర్ల సెంటిమెంట్లు ఉంటాయి' అని ఒక క్రికెటర్ తెలిపాడు. 'పూజ చేసి సాంబ్రాణి కడ్డీలు గుచ్చి రెండు రోజులుగా ఉంచిన అరటి పండును బౌలర్ శ్రీశాంత్ వికెట్లు పడతాయన్న నమ్మకంతో తినడం చూశానని' ఆ క్రికెటర్ చెప్పాడు. సునీల్ గవాస్కర్‌కు గురువారం గండం ఉండేది. 1980లో రెండు వరస గురువారాల్లో ఇద్దరు అనామక బౌలర్లకు వికెట్స్ ఇచ్చి సున్నాకు ఔట్ అయ్యాడతడు. క్రిష్ణమాచారి శ్రీకాంత్‌కు చేతిలో ఉన్న బ్యాట్‌ను గిర్రున తిప్పితే బాగా కొడతాననే నమ్మకం ఉండేది. అతని మ్యాచులు చూస్తే బ్యాట్ హ్యాండిల్‌ని తిప్పడం కనిపిస్తుంది. మొహిందర్ అమర్‌నాథ్ ఎర్ర కర్చీఫ్‌ను జేబులో పెట్టుకుని ఉండేవాడు. సచిన్‌కు ముందు ఎడమ కాలు ప్యాడ్ కట్టుకుంటే కలిసొస్తుందని నమ్మకం. జహీర్ ఖాన్ పసుపు రంగు చేతిగుడ్డను జేబులో పెట్టుకునేవాడు. బౌలర్ అశ్విన్ అయితే ఒకే బ్యాగ్‌ను అన్ని మ్యాచ్‌లకు తెచ్చేవాడు. అది అతని లక్కీ బ్యాగ్. ఇక అజారుద్దీన్ తావీజ్ లేకుండా మ్యాచ్ ఆడడు. 1987 వరల్డ్ కప్‌లో జింబాబ్వే మీద కపిల్ దేవ్ బ్యాటింగ్‌కు దిగే సమయానికి ఇండియన్ ఆటగాళ్ల ఆశలు వదలుకుని డ్రస్సింగ్ రూమ్ బయటకు వచ్చి నిలబడ్డారు. కపిల్ దేవ్ బాదడం మొదలు పెట్టాడు. అంతే టీమ్ మేనేజర్ మాన్ సింగ్ ఎక్కడి వాళ్లను అక్కడే నిలబడమన్నాడు. క్రిష్ణమాచారి శ్రీకాంత్‌ను పాస్‌కు వెళ్లడానికి కూడా ఒప్పుకోలేదు.



• అగరబత్తుల సెంటిమెంట్

•••

ఇప్పుడు కూడా చాలా సెంటిమెంట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అమితాబ్‌కు తాను మేచ్ చూడకపోతే ఇండియా గెలుస్తుంది అనే సెంటిమెంట్ ఉంది. మరోవైపు ఫైనల్స్‌కు ఆహ్వానం ఉంది. వెళ్లాలా వద్దా అని ఊగిసలాడుతున్నాడు. మరోవైపు అభిమానులు కూడా రకరకాల సెంటిమెంట్లు చెప్పుకుంటున్నారు. 2011 నుంచి వరల్డ్ కప్ పోటీల్లో హోస్ట్ కంట్రీలే గెలిచాయి కాబట్టి ఈసారి హోస్ట్ కంట్రీ ఇండియా గెలుస్తుందని ఒక సెంటిమెంట్. మరోవైపు 2019 వరల్డ్ కప్ సమయంలో చంద్రయాన్–2 ఫెయిల్ అయ్యింది. ఇండియా కప్ కోల్పోయింది. 2023లో చంద్రయాన్ –3 సక్సెస్ అయ్యింది. అంటే మనం వరల్డ్ కప్ గెలుస్తామని ఒక సెంటిమెంట్.

కాని ఆట ఎప్పుడూ టీమ్ సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది... సెంటిమెంట్స్ మీద కాదు. కాకుంటే కొంచెం అదృష్టం కలిసి రావాలంతే. ఆ అదృష్టం కోసం అభిమానుల ఆకాంక్షే సెంటిమెంట్ల రూపంలో బయటకు వస్తుంది.

ఈసారి భారత్ గెలవాలని... అందుకు అందరి సెంటిమెంట్లు పని చేయాలని కోరుకుందాం.

గార్డెన్ టిప్స్



మొక్కల్లో పారబోస్తే సరి!

అన్నం, కూరలు మిగిలిపోతే పడేస్తుంటారు. అయితే ఆ పడేసేదేదో మొక్కల దగ్గర పడేస్తే వాటికి కావాల్సిన పోషకాలు అంది, అవి ఏపుగా పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

- మిగిలిపోయిన పప్పులో నీళ్లు కలిపి పలుచగా చేయాలి. ఈ పప్పు నీళ్లను మొక్కలకు పోయాలి.
- మజ్జిగ మరీ పుల్లగా అయితే తాగలేము. ఈ పుల్లటి మజ్జిగను బకెట్ నీళ్లల్లో పోసి కలపాలి. ఈ నీటిని మొక్కలకు పోయాలి.
- మిగిలిపోయిన అన్నాన్ని మెత్తగా గ్రైండ్ చేసి నీటిలో కలపాలి. ఈ నీటిని మొక్కలకు పోయాలి.
- బియ్యం, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు కడిగిన నీటిని సింక్‌లో పోయకుండా మొక్కలకు పోస్తే మంచిది.
- ఉల్లిపాయ తొక్కలు, అరటి తొక్కలను పడేయకుండా నీటిలో నానబెట్టాలి. పదిగంటల తరువాత ఈ నీటిని మొక్కలకు పోయాలి. ఈ నీటి నుంచి నైట్రోజన్, పొటాషియం, ఫాస్పరస్‌లు మొక్కలకు పుష్కలంగా అందుతాయి.

చూశారుగా... మిగిలిపోయినవి మొక్కలకు ఎంత మేలు చేస్తున్నాయో. ఇంకెందుకు ఆలస్యం మీ గార్డెన్ మరింత పచ్చగా కళకళలాడించేందుకు ప్రయత్నించండి.

స్టార్ అభిమాని

వహ్వా వాజ్మా!

వినూత్నంగా ఆలోచించేవారు నలుగురిలో ఉన్నా ప్రత్యేకంగా కనిపిస్తారు. సందర్భం ఏదైనా తమదైన శైలితో కోట్లమందిలోనూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటారు. ప్రస్తుతం వాజ్మా అయూబీ కూడా ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకుని స్టార్ అభిమానిగా ట్రెండ్ అవుతోంది.

రేపటి ఫైనల్ మ్యాచ్‌తో ముగియనున్న వరల్డ్ కప్‌లో ఇండియా టీమ్ ఆడిన ప్రతి మ్యాచ్‌లో విజయకేతనం ఎగరవేసి, దాదాపు కప్పు ఇండియాదే అని చెప్పకనే చెబుతూ.. ప్రపంచ క్రికెట్ అభిమానుల్ని తనవైపు తిప్పుకుంది. ఇండియా టీమ్‌కు మద్దతు తెలుపుతూ అభిమానుల చూపులు తనపై నిలుపుకుని సోషల్ మీడియా స్టార్‌గా మారింది వాజ్మా అయూబీ.

అఫ్గానిస్తాన్‌కు చెందిన 28 ఏళ్ల వాజ్మా అయూబీకి రేపు జరగబోయే ఫైనల్ మ్యాచ్‌పైనే అందరి కంటే ఇంకాస్త ఎక్కువ ఆసక్తి. ప్రత్యర్థి టీమ్ అయిన భారత్ జట్టు గెలుపును ఆకాంక్షిస్తూ పోస్టులు పెట్టడం ద్వారా మన వాళ్లందరి అభిమానాన్నీ చూరగొంది ఈ సుందరి.

ఉత్తర ఆఫ్గన్ ప్రావిన్స్‌లోని కుందుజ్‌లో పుట్టింది వాజ్మా. చిన్నతనంలో కుటుంబం అమెరికా వెళ్లడంతో కొలరాడోలోనే పెరిగింది. స్కూలు విద్యాభ్యాసం అయిన తరువాత గ్లోబల్ మేనేజ్‌మెంట్ అండ్ లీడర్ షిప్‌లో మాస్టర్స్ చేసింది. ప్రస్తుతం దుబాయ్‌లో వ్యాపారవేత్తగా రాణిస్తోంది. ఫ్యాషన్ మీద ఆసక్తితో 'లామన్' పేరుతో క్లాత్ బ్రాండ్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. రియల్ ఎస్టేట్ ఇన్వెస్టర్‌గా కూడా రాణిస్తోంది.





ఒక పక్క తన వ్యాపారంతోపాటు ఒక్కగానొక్క కొడుకుని చూసుకుంటూనే చైల్డ్‌ఫండ్ ప్రచారకర్తగా, సామాజిక కార్యకర్తగా పనిచేస్తోంది.

మిస్టరీ గర్ల్... క్రికెట్‌ను ఆరాధించే వాజ్మా గతేడాది జరిగిన టీ20 ఆసియా కప్‌లో తొలిసారి మెరిసింది. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌కు హాజరై స్టేడియంలో అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. ఈ మ్యాచ్‌ను టీవీల్లో చూసినవారు కూడా ఎవరీ ఈ అందాల రాశి అంటూ ఆసక్తిగా చూశారు. ఆ తరువాత ఈ మ్యాచ్‌లో గెలిచిన అఫ్గానిస్థాన్‌కు ''కంగ్రాట్స్ బ్లూ టైగర్స్'' అని అప్పట్లో ట్విటర్‌లో పోస్టుపెట్టింది. ఆ పోస్టు క్షణాల్లో వైరల్‌గా మారింది. అప్పటిదాకా మిస్టరీ గర్ల్‌గా ఉన్న వాజ్మా అందమైన క్రికెట్ అభిమానిగా క్రికెట్ ప్రపంచానికి పరిచయం అయింది.

ఈ ఏడాది సెప్టెంబర్‌లో విరాట్ కోహ్లీ సంతకం చేసిన జెర్సీ వేసుకుని స్టేడియంలో కనిపించింది. ఆ రోజు జరిగిన మ్యాచ్‌లో అఫ్గాన్ టీమ్‌పై విరాట్ కోహ్లీ సెంచరీ కొట్టాడు. సొంత టీమ్ కాకుండా ప్రత్యర్థి టీమ్‌కు మద్దతు తెలపడం చిత్రంగా అనిపించింది. అప్పటి నుంచి ఇండియా టీమ్ అభిమానిగా సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేస్తోంది వాజ్మా. ప్రస్తుతం వరల్డ్‌కప్ చూసేందుకు ఇండియా వచ్చిన వాజ్మా సొంత టీమ్ కాకుండా ఇండియా టీమ్‌కే సపోర్ట్‌గా నిలుస్తూ సోషల్ మీడియా స్టార్ అభిమానిగా మారింది. విరాట్ కోహ్లీ, మొహమ్మద్ షమీకి వీరాభిమాని అయిన వాజ్మా ఇటీవల మ్యాచ్‌లో మొహమ్మద్ షమీ తీసిన ఏడు వికెట్లకు తెగ సంబరపడి పోయి షమీని అభినందనలతో ముంచెత్తింది. ఒక ఆఫ్ఘనీ అమ్మాయి అయ్యుండి ఇండియా టీమ్‌ను ఫేవరెట్‌గా భావిస్తూ స్టార్ అభిమానిగా పాపులర్ అయ్యింది.

వెబ్ సమ్మిట్



కలలను వదులుకోవద్దు...

ప్రపంచంలోనే అతిపెద్దదైన టెక్ కాన్ఫరెన్స్ వెబ్ సమ్మిట్ ఇటీవల పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో జరిగింది. ఈ వెబ్ సమ్మిట్‌కు 153 దేశాల నుండి 70 వేల మందికి పైగా సభ్యులు హాజరయ్యారు. వారిలో 43 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇప్పటి వరకు రికార్డ్ స్థాయిలో మహిళలు పాల్గొన్న ఈవెంట్‌గా ఈ సదస్సు వార్తల్లో నిలిచింది.

గ్లోబల్ టెక్ ఇండస్ట్రీని రీ డిజైన్ చేయడానికి ఒక ఈవెంట్‌గా వెబ్ సమ్మిట్‌ను పేర్కొంటారు. ఇందులో 2,608 స్టార్టప్‌లు పాల్గొన్నాయి. వ్యాపార అవకాశాలను అన్వేషించడానికి, వ్యాపారాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి కొత్త టెక్నాలజీని అందుకోవడానికి, స్టార్టప్‌లను ప్రదర్శించడానికి ఈ సమ్మిట్ వేదికగా నిలిచింది. ఇందులో స్టార్టప్ కంపెనీల సీఈఓలు, ఫౌండర్లు, క్రియేటివ్ బృందాలు, ఇన్వెస్టర్లు.. పాల్గొన్నారు. ఇందులో విశేషం ఏమంటే ప్రతి మూడవ స్టార్టప్... మహిళ సృష్టించినదే అయి ఉండటం. వెబ్‌సమ్మిట్ సీఈవో కేథరీన్ మహర్ ఈవెంట్ ప్రారంభంలో 'స్టార్టప్స్‌ని మరింత శక్తిమంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అత్యంత ముఖ్యమైన ప్రదేశం'గా పేర్కొన్నారు.

స్టార్టప్స్.. నైపుణ్యాలు

ప్రపంచవ్యాప్తంగా వేలాదిమంది తమ స్టార్టప్‌ల ద్వారా వెబ్ సమ్మిట్‌కు అప్లై చేసుకున్నారు. వాటిలో ఎంపిక చేసిన స్టార్టప్‌లను సమ్మిట్ ఆహ్వానించింది. కమ్యూనిటీ, పరిశ్రమలు, పర్యావరణ వ్యవస్థలపై సానుకూల ప్రభావం చూపే విధంగా పనిచేసే స్టార్టప్‌ల విభాగంలో 250 కంటే ఎక్కువ ఉన్నాయి. వంద మెంటార్ అవర్స్ సెషన్స్ ద్వారా 800 కంటే ఎక్కువ స్టార్టప్‌లు ఎక్స్‌పర్ట్స్ నుండి నైపుణ్యాలను నేర్చుకుంటారు. స్టార్టప్‌లలో ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తున్న పరిశ్రమలలో ఏఐ, మెషిన్ లెర్నింగ్, హెల్త్‌టెక్, వెల్‌నెస్, ఫిన్‌టెక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, సస్టైనబిలిటీ, క్లీన్‌టెక్ .. వంటివి ఉన్నాయి.

కార్యాలయాలలో వేధింపులు

ఈవెంట్‌కు హాజరైన వారిలో మొత్తం 43 శాతం మంది మహిళలు ఉంటే, అత్యధికంగా 38 శాతం కంటే ఎక్కువ మంది మహిళా స్పీకర్లు ఉండటం విశేషం. అన్ని ఎగ్జిబిట్ స్టార్టప్ ఫౌండర్లలో దాదాపు మూడింట ఒక వంతు మహిళలే ఉన్నారు. ఈ సందర్భంగా వెబ్ సమ్మిట్ తన వార్షిక స్టేట్ ఆఫ్ జెండర్ ఈక్విటీ ఇన్ టెక్ నివేదికనూ విడుదల చేసింది. దాదాపు సగం మంది మహిళలు కార్యాలయంలో జెండర్ వివక్షను ఎదుర్కోవడంలో తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. 53.6 శాతం మంది గడిచిన ఏడాదిలో తమ తమ ఆఫీసులలో లైంగిక వేధింపులను ఎదుర్కొన్నట్టు తెలిపారు. 63.1 శాతం మంది పెట్టుబడిదారులు కృత్రిమ మేధస్సు, యంత్రాలని నమ్మి తమ స్టార్టప్‌లలో వృద్ధిని సాధించినట్టు తెలియజేస్తే 43.2 శాతం మంది మాత్రం తమ కంపెనీలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచినట్టు పేర్కొన్నారు. అయినా, సీనియర్ మేనేజ్‌మెంట్ స్థానాల్లో మహిళల సంఖ్య గత ఏడాది కంటే 75 శాతం నుంచి 66.7 శాతానికి తగ్గినట్టు గుర్తించారు. ఈ సమ్మిట్... ప్రపంచంలో మహిళ స్థానం ఎలా ఉందో మరోసారి తెలియజేసింది.

ప్రపంచానికి మహిళ

పోర్చుగీస్ ఆర్థికమంత్రి ఆంటోనియా కోస్టా ఇ సిల్వా మాట్లాడుతూ 'టెక్ ప్రపంచంలో ఎక్కువమంది మహిళలు అగ్రస్థానంలో ఉండాలి. వారి అవసరం ఈ ప్రపంచానికి ఎంతో ఉంది. మీ కలలను వదులుకోవద్దు. మహిళలకు అసాధారణమైన సామర్థ్యం ఉంది. సంక్లిష్టంగా ఉన్న ఈ ప్రపంచంలో మహిళల మల్టీ టాస్కింగ్ మైండ్ చాలా అవసరం' అని పేర్కొన్నారు. ఆశలకు, స్నేహానికి, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేయడానికి, మన కాలపు సమస్యలను సవాల్ చేయడానికి ప్రపంచం నలుమూలల నుంచి ప్రజలను ఒక చోట చేర్చడానికి వెబ్ సమ్మిట్ గొప్ప వేదిక' అన్నారు.

ఇలాంటి అత్యున్నత వేదికలు ప్రపంచ మహిళ స్థానాన్ని, నైపుణ్యాలను, ఇబ్బందులను అందరి ముందుకు తీసుకువస్తూనే ఉంటాయి. మహిళలు తమ ఉన్నతి కోసం అన్నింటా పోరాటం చేయక తప్పదనే విషయాన్ని స్పష్టం చేస్తూనే ఉంటాయి.

వేదిక



• మొబైల్ బస్‌స్టాప్ ఇన్‌స్టాలేషన్

ట్రావెలింగ్ బస్‌స్టాప్

• ఓట్ ఫర్ ఏ బస్‌స్టాప్

బెంగళూరులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... అనేది ఒక కోణం.

మరో కోణం ఇది...

'నేను ఒక ప్రైవేట్ కంపెనీలో కొంతకాలం పాటు పనిచేశాను. బస్‌స్టాప్ చేరడానికి కనీసం రెండు కిలోమీటర్ల దూరం నడవాలి. దీంతో ఉద్యోగం మానేయాల్సి వచ్చింది' అంటుంది రజిని.

'ఒకరోజు ఏదో ఫంక్షనుకు వెళ్తుంటే చాలా ఆలస్యం అయింది. ఆ రాత్రి సమయంలో బస్‌స్టాప్ నుంచి నేను ఉండే చోటికి వెళ్లడానికి రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వచ్చింది. ఎంత భయమేసిందో చెప్పలేను' అంటుంది శ్రీకళ.

'నేను ఇండ్లలో పనిచేస్తుంటాను. నేను ఉన్న చోట నుంచి బస్‌స్టాప్‌కు రావడానికి అయిదు కిలోమీటర్ల దూరం నడవాలి' అంటుంది రుక్మిణి.

రుక్మిణి, శ్రీకళ, రజని... లాంటి ఎంతో మంది మహిళలు బస్సు ప్రయాణానికి సంబంధించి తాము ఎదుర్కొంటున్న సమస్యను ఎవరితోనూ చెప్పుకోలేదు. ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియదు. ఇలాంటి మహిళల విన్నపాన్ని అధికారుల దృష్టికి తీసుకురావడానికి సృజనాత్మక విధానంలో ఏర్పాటయింది ఈ ట్రావెలింగ్ బస్‌స్టాప్...

మరిన్ని సిటీ బస్‌స్టాప్‌లను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో బెంగళూరులోని వివిధ సంఘాలు, కళాకారులు 'అల్లి సెరోనా' పేరుతో ఒక వేదికగా ఏర్పడి 'మొబైల్ బస్‌స్టాప్ ఇన్‌స్టాలేషన్' టూర్‌ను ఏర్పాటు చేశారు. ఈ మొబైల్ బస్‌స్టాప్ బస్సు ఎప్పుడూ వెళ్లని ప్రాంతాలకు వెళుతుంది. ఒక ప్రాంతంలో మూడు రోజుల పాటు ఏర్పాటు చేస్తారు. సాధారణ బస్‌స్టాప్ కంటే సృజనాత్మకంగా ఈ హైపర్–క్రియేటివ్ మొబైల్ బస్‌స్టాప్‌ను రూపొందించారు. దీనిలో టికెట్ కౌంటర్, సిట్టింగ్ ఏర్పాట్లు, న్యూస్‌పేపర్ స్టాండ్, వెయిటింగ్ స్పేస్... మొదలైనవి ఉంటాయి.

'చాలామంది మహిళలు బస్‌స్టాప్‌ల కోసం కిలోమీటర్‌ల దూరం నడవాల్సి వస్తోంది. ఈ సమస్య గురించి మొబైల్ బస్‌స్టాప్ ఇన్‌స్టాలేషన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం' అంటుంది అల్లి సెరోనా క్రియేటివ్ స్ట్రాటజిస్ట్ తనిషా.

'అసంఘటిత రంగంలో పనిచేసే మహిళల కోసం ఒక ఉమ్మడి వేదికను ఏర్పాటు చేశాం' అంటున్నారు కమ్యూనిటీ కో–ఆర్డినేటర్ సురేష్ కాంత.

తాము ఉండే ప్రాంతానికి చాలాదూరంగా బస్‌స్టాప్‌లు ఉండడంతో ఎక్కువమంది మహిళలు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోలేకపోతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని బస్సు రాని ప్రాంతాలలో వచ్చేలా 'అల్లి సెరోనా'తో కలిసి పని చేస్తోంది మల్లిక.

ఇప్పుడు ఉన్న బస్‌స్టాప్‌లు అరకొర సౌకర్యాలతో ఉన్నాయి, కొన్ని నామమాత్రంగా మాత్రమే ఉన్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'ట్రావెల్‌లింక్ బస్‌స్టాప్ ఇన్‌స్టాలేషన్' రూపంలో డ్రీమ్ బస్‌స్టాప్‌కు రూపకల్పన చేసింది అల్లి సెరోనా.

'ఈ మొబైల్ బస్‌స్టాప్‌లో ఉన్నట్లే అన్ని బస్‌స్టాప్‌లలో బాగా వెలుతురు ఉన్న లైట్లు, సీసీ కెమెరాలు ఉండాలి. రాత్రివేళల్లో బస్సు కోసం ఎదురు చూస్తున్న మహిళలకు ఇది ఎంతో ఉపయోగం' అంటుంది రుక్మిణి.



• అల్లి సెరోనా నిర్వహించిన వర్క్‌షాప్‌లో...

ఈ మొబైల్ బస్‌స్టాప్ ఇన్‌స్టాలేషన్ పుణ్యమా అని మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో కదలిక మొదలైంది. చిన్న రూట్స్‌లో కూడా బస్సులు అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రయత్నాలు మొదలయ్యాయి.

బాబు కళ్లలో ఆనందం కోసమా 'కరువు' రాతలు?

- నిర్ధేశిత ప్రమాణాలకనుగుణంగానే కరువు గుర్తింపు
- ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న అవి పాటించాల్సిందే
- సీజన్ ముగియకుండానే 103 కరువు మండలాల ప్రకటన
- కరువు సాయం కోసం కేంద్రానికి లేఖ రాసిన ప్రభుత్వం
- శాస్త్రవేత్తల సూచనలతో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక
- దానికి అనుగుణంగానే రైతులకు 80 శాతం సబ్సిడీపై విత్తనాలు
- టీడీపీ ఐదేళ్ల పాలనలో ఏటా కరువు కాటకాలే..
- అప్పట్లో సీజన్ ముగిసిన తర్వాత ఎప్పడో కరువు మండలాల ప్రకటన
- అయినా ఏనాడు సకాలంలో సాయం అందించిన దాఖలాల్లేవు
- కానీ, ఏనాడు చంద్రబాబును ప్రశ్నించని ఈనాడు

సాక్షి, అమరావతి: తన ఆత్మబంధువు చంద్రబాబుకు అధికారం కరువవడంతో రామోజీరావు పిచ్చి రోజురోజుకీ పీక్స్‌కు చేరుకుంటోంది. తన విష పుత్రికలో ఆయన ఏం రాస్తున్నారో కూడా ఆయనకు తెలీనంతగా పిచ్చి ముదురుతోంది. ఎందుకంటే.. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై ఆయన ఏడుపు చూస్తుంటే ఎవరికైనా ఇదే అనిపిస్తుంది. రాష్ట్రంలో నెలకొన్న కరువును ఈ ప్రభుత్వం ఏదో దాచేస్తున్నట్లుగా గగ్గోలు పెడుతూ రోత రాతలు రాస్తూ పైశాచికానందం పొందుతున్నారు. 'జగన్ కళ్లలో ఆనందంకోసం జనం బతుకుతో ఆటలా?' అంటూ శుక్రవారం ఈనాడు కక్కిన విషం రామోజీ మానసిక దౌర్బల్యానికి అద్దంపడుతోంది. నిజానికి.. కరువును ఎలా అంచనా వేస్తారు. ఏ ప్రమాణాల ఆధారంగా కరువు మండలాలను ప్రకటిస్తారు అన్నది ఈనాడు రామోజీకి తెలియంది కాదు. కానీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను ఎలాగైనా దెబ్బతీస్తూ రోజూ ప్రభుత్వ వ్యతిరేక రాతలతోనైనా చంద్రబాబు కళ్లలో ఆనందం చూడాలన్నది ఆయన ఉద్దేశ్యం. అసత్యాలతో కూడిన ఈనాడు తాజా కథనంపై ఈరోజు 'ఫ్యాక్ట్‌చెక్' వివరాలివీ..

ఈనాడు ఆరోపణ : కరువును దాచేస్తున్నారు..

వాస్తవం: ఒక ప్రాంతంలో కరువు ఉందా? లేదా? అని నిర్ధారించడానికి అనుసరించే ప్రమాణాలు ఏ ప్రభుత్వానికైనా ఒకేలా ఉంటాయి. వాతావరణ శాఖ విడుదల చేసే వర్షపాతం, పంటల విస్తీర్ణం, భూమిలో తేమశాతం, నీటివనరులు, వృక్ష జాతుల పరిస్థితులను పరిగణలోకి తీసుకుని కరువు మండలాలను నిర్ధారిస్తారు. ఇందులో దాపరికం ఏమీ ఉండదు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా 80 మండలాల్లో తీవ్ర కరువు, 23 మండలాల్లో మోస్తరు కరువు ఉన్నట్లుగా ప్రభుత్వం సీజన్ ముగియకుండానే నిర్ధారించింది.

ఈనాడు ఆరోపణ : కేంద్రానికి కరువు నివేదిక సమర్పించలేదు..

వాస్తవం: కరువు సాయం కోసం పూర్తి వివరాలతో కూడిన నివేదికను నవంబరు 14నే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించింది. కరువు బాధిత ప్రాంతాల్లో సత్వరమే తీసుకోవాల్సిన చర్యల కోసం రూ.688 కోట్ల సహాయం చేయాలని అర్థించింది. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పశుగ్రాసం, తాగునీరు అందించడానికి సహాయం చేయాలని కోరింది.

ఈనాడు ఆరోపణ : సీఎం పట్టించుకున్న దాఖలాలేవి?..

వాస్తవం: ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబరు వరకు ప్రతీనెలా సీఎం జగన్ అధికారులతో సమీక్షిస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, సాగునీటి అంశాలపైనా వాకబు చేస్తూనే అందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీచేస్తూనే ఉన్నారు.

ఈనాడు ఆరోపణ : కరువు రైతులకు భరోసా ఏది?

వాస్తవం: వర్షాభావ పరిస్థితులను ముందుగానే గుర్తించిన ప్రభుత్వం శాస్త్రవేత్తల సూచనలతో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అనుగుణంగా ఉలవలు, అలసంద, మినుము, పెసర, కంది, రాగి, కొర్ర, జొన్న, మొక్కజొన్న, ప్రొద్దు తిరుగుడుతో పాటు తక్కువ పంటకాల వరి రకాలను 80 శాతం సబ్సిడీతో (రూ.25.66 కోట్ల విలువ గల) 29 వేల క్వింటాళ్ల విత్తనాలను 1.13 లక్షల మంది రైతులకు అందజేసింది. అలాగే, ముందస్తు రబీలో శనగ పంటను వేయగలిగిన ప్రాంతాలలో 89 వేల మంది రైతులకు రూ.40.45 కోట్ల విలువైన 1.23 లక్షల క్వింటాళ్ల శనగ విత్తనాలను 40 శాతం సబ్సిడీపై ఆర్బీకేల ద్వారా సరఫరా చేసింది. కరువు మండలాల్లో 75 శాతం సబ్సిడీపై ఇప్పటికే 23,652 క్వింటాళ్ల పశుగ్రాసం విత్తనాలు, 13,442 మెట్రిక్ టన్నుల దాణాను పంపిణీ చేసింది. 40 శాతం సబ్సిడీపై కత్తిరించే యంత్రాలిచ్చారు.

నేడు సీజన్ ముగియకుండానే పరిహారం..

కానీ, సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం మాత్రం ఎప్పుడూ లేని విధంగా ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ అందించే విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మరుసటి సీజన్ లోగా పంట నష్ట పరిహారాన్ని అందిస్తోంది. ఇలా ఈ నాలుగున్నరేళ్లలో గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలతో సహా మొత్తం రూ.1,977 కోట్ల పంట నష్టపరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) అందించింది. అంతేకాదు.. కరువు ప్రాంతాల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పలు చర్యలూ చేపట్టింది. పంటకోత ప్రయోగాలు పారదర్శకంగా చేయాలని, నష్టపోయిన ప్రాంతాల్లో రైతుల్ని ఆదుకునేలా ఉండాలని ఇప్పటికే సీఎం ఆదేశాలు జారీచేశారు. నివేదికలు రాగానే బెట్ట పరిస్థితులతో దిగుబడి నష్టం జరిగిన నోటిఫైడ్ పంటలకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం, దెబ్బతిన్న పంటలకు పెట్టుబడి రాయితీ ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు. కానీ, ఈనాడుకు మాత్రం ఇవేమీ కన్పించవు. వ్యవసాయం దండగన్న చంద్రబాబు రైతులకు ఎంత నష్టం చేసినా ఏ రోజు ప్రశ్నించని రామోజీ ఇవాళ కరువును దాచేస్తున్నారంటూ ప్రభుత్వంపై బురద జల్లడం విస్మయానికి గురిచేస్తోంది.

ఏనాడైనా బాబు ఆదుకున్నారా?

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏటా కరువు కాటకాలే. కానీ, సకాలంలో కరువు మండలాలను ప్రకటించకపోయినా, కరువు పరిహారం ఇవ్వకపోయినా, ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టినా ఏ ఒక్కరోజైనా రైతుల తరఫున అప్పట్లో ప్రశ్నించారా? అలాగే..

- 2014 ఖరీఫ్‌లో కరువు వస్తే 2015 మార్చి 10 వరకూ మూడు దఫాల్లో కరువు మండలాలను ప్రకటించారు.
- 2015లో కరువు వస్తే నవంబరు నెలాఖరు వరకూ ప్రకటించనే లేదు.
- 2016 ఖరీఫ్‌లో కరువు వస్తే 2017 ఫిబ్రవరి వరకూ ప్రకటిస్తూనే ఉన్నారు.
- ఇక 2017 రబీలో కరువు వస్తే 2018 మార్చి నెలాఖరు వరకూ కరువు మండల ప్రకటన చేయలేదు.
- 2018 ఖరీఫ్‌లోనూ కరువు వస్తే విడతల వారీగా ప్రకటన చేస్తూనే ఉన్నారు.
- ఆ తర్వాత ఎన్నికలకు ముందు మాత్రమే 2018 రబీ నాటి కరువుకు సంబంధించి ఒకే దఫాలో ఫిబ్రవరి 2019లో కరువు మండలాలను ప్రకటించారు.

అప్పట్లో ఏనాడైనా సకాలంలో సాయం చేశారా?

రైతులకు అందించాల్సిన సహాయం చూస్తే.. గత ప్రభుత్వంలో ఇచ్చింది అరకొరే అయినా ఏనాడు అది సకాలంలో అందించలేదు. ఉదా..

- 2014లో ఖరీఫ్ కరువు సాయం 2015 నవంబరు వరకు చేయలేదు.
- 2015 కరువు సాయం 2016 నవంబరులో ఇచ్చారు.
- 2016లో కూడా కరువు వస్తే 2017 జూన్ లో, 2017లో కరువు వస్తే 2018 ఆగస్టులో అందించారు.
- ఇక 2018లో కరువువల్ల ఖరీఫ్‌లో రూ.1,832.28 కోట్లు, రబీలో రూ.356.45 కోట్ల పంట నష్ట జరిగితే బాబు ప్రభుత్వం అందించిన సహాయం సున్నా.

రూ.1,045 కోట్లతో కొత్త రోడ్లు

పట్టణాలతో వాటి సమీపంలోని గ్రామాలను కలుపుతూ నిర్మాణం



సాక్షి, అమరావతి/దేవరాపల్లి (అనకాపల్లి జిల్లా): గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా పెద్దఎత్తున కొత్త రోడ్ల నిర్మాణాన్ని చేపట్టబోతోంది. ప్రధానంగా పట్టణాలతో వాటి సమీపంలోని గ్రామాలను కలిపే ప్రక్రియకు శ్రీకారం చుడుతోంది. 20 రోజుల క్రితమే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రద్దీ ఎక్కువగా ఉండే 202 రోడ్లను రూ.784.22 కోట్లతో పూర్తిస్థాయిలో మరమ్మతులతో పాటు పునర్నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి అదనంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 916.22 కిలోమీటర్ల పొడవున మరో 115 తారు రోడ్లను కొత్తగా నిర్మించనుంది. వీటికితోడు.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రోడ్ల మార్గమధ్యంలో ఉండే 72 పెద్దస్థాయి వంతెనలను కూడా పునర్నిర్మించనుంది. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రెండ్రోజుల క్రితం ఆదేశాలు జారీచేశారు. ఈ 72 వంతెనల పొడవే 6.670 కిలోమీటర్లు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఇక కొత్తగా నిర్మించ తలపెట్టిన 916.22 కి.మీ. రోడ్ల నిర్మాణానికి రూ.576.15 కోట్లు.. 72 వంతెనల నిర్మాణానికి ఇంకో రూ.469.29 కోట్లు కలిపి ఈ విడతలో మొత్తం రూ.1,045.44 కోట్లు ఖర్చుకానుంది.

త్వరలోనే టెండర్ల ప్రక్రియ: డిప్యూటీ సీఎం

ఇక కొత్తగా 115 తారురోడ్ల నిర్మాణంతో పాటు 72 పెద్దస్థాయి వంతెనల పునర్నిర్మాణానికి సంబంధించి మొత్తం 187 అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు ప్రక్రియను చేపట్టనున్నట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తారువలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ పనులకు సంబంధించి ఆర్థిక శాఖ నుంచి పరిపాలన ఆమోదం లభించిన అనంతరమే ఉత్తర్వులు వెలువడ్డాయని, టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేసి వీలైనంత త్వరగా పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రోడ్ల అభివృద్ధికి ఒకేసారి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. రోడ్ల అభివృద్ధి పనులతోపాటు వంతెనల నిర్మాణం పూర్తయితే రాష్ట్ర ప్రజలకు రహదారి కష్టాలు తీరుతాయన్నారు.

రవాణా అధికారి అక్రమాస్తులు రూ. 4.05 కోట్లు

- అక్రమార్జన అధికారులపై ఏసీబీ పంజా
- రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల సోదాలు
- గనులశాఖ ఏజీ ఇంట్లో రూ.2 కోట్లు..
- రవాణా శాఖ ఏవో వద్ద రూ.1.55 కోట్లు గుర్తింపు



భూగర్భ గనుల శాఖ ఏజీ వెంకటేశ్వర్లు నివాసంలో ఏసీబీ అధికారుల తనిఖీలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం)/తొండంగి/కంకిపాడు(పెనమలూరు)/కర్నూలు/పెదకాకాని/భవానీపురం(విజయవాడ పశ్చిమ): అక్రమార్జనకు పాల్పడ్డ అధికారులపై రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) పంజా విసిరింది. పలుచోట్ల ఏసీబీ నిర్వహించిన సోదాల్లో ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన పలువురు అధికారులు చిక్కారు. ఏసీబీ అధికారులు బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేశారు. 14400 టోల్‌ఫ్రీ నంబర్‌కు ప్రజల నుంచి ఫిర్యాదులు, ఏసీబీ సేకరించిన సమాచారం ఆధారంగా ఈ దాడులు నిర్వహించారు. అక్రమార్జన నిర్ధారణ అయిన అధికారులపై కేసులు నమోదు చేశారు. కొన్ని చోట్ల రెండో రోజు శనివారం కూడా సోదాలు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తుల లెక్క తేల్చనున్నారు. ఏసీబీ దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి.

తవ్వేకొద్దీ అక్రమాస్తులు..

కాకినాడ జిల్లా బెండపూడిలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పీసరమిల్లి రమేశ్‌బాబు ఏసీబీకి చిక్కారు. ఆయన అక్రమాస్తులు తవ్వే కొద్దీ బయటపడుతున్నాయి. ఏలూరు ఏసీబీ అధికారులకు శుక్రవారం ఉదయం నుంచి నిర్వహించిన సోదాల్లో ఆదాయానికి మించిన ఆస్తులు సుమారు రూ. 4.05 కోట్లు బయటపడ్డాయి. రమేష్‌బాబుకు చెందిన రాజమహేంద్రవరం, బెండపూడి నివాసాల్లో, కార్యాలయం, కృష్ణా జిల్లా కంకిపాడులో సోదరుడి నివాసంలో ఏసీబీ డీఎస్పీ శరత్‌బాబు, సీఐ భాస్కరరావుతో పాటు విశాఖకు చెందిన బృందం సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో హైదరాబాద్, మెదక్, కంచికచర్ల, విజయవాడ, గుడివాడ, కానుమోలు ప్రాంతాల్లో వ్యవసాయ భూమి, ప్లాట్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు గుర్తించారు. అలాగే కార్లు, బంగారం, వెండి, బ్యాంక్ బ్యాలెన్స్ మొత్తం కలిపి రూ. 4,05,32,376 విలువైన అక్రమార్జనను ఏసీబీ అధికారులు కనుగొన్నారు. ఈ సోదాలు శనివారం కూడా కొనసాగనున్నాయి.

రిమాండ్‌కు రవాణా శాఖ ఏవో..

రవాణా శాఖ నంద్యాల కార్యాలయ పరిపాలన అధికారి (ఏవో) సువర్ణ కుమారి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి నేతృత్వంలో అధికారులు ఆరు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో గుర్తించిన స్థిర, చరాస్తుల విలువ సుమారు రూ. 1.55 కోట్లు ఉంటుందని, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం రూ. 4 కోట్లు ఉంటుందని అధికారులు చెప్పారు. సువర్ణ కుమారిని శుక్రవారం అరెస్టు చేసి కర్నూలులోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.

ఏసీబీకి చిక్కిన ఏజీ

భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ గండికోట వెంకటేశ్వర్లు ఏసీబీకి చిక్కారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులోని రెయిన్ ట్రీ పార్కులో ఉన్న ఆయన ఫ్లాట్‌లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు. కాగా, వెంకటేశ్వర్లు వద్ద రూ. 3 కోట్ల విలువైన ఆస్తులు ఉండగా.. దానిలో రూ. 2 కోట్ల మేర అక్రమ ఆస్తులుగా గుర్తించారు. కాగా, ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ బాలాజీ సింగ్ నివాసంలో ఏసీబీ సోదాలు చేసింది. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని సింగ్ ఇంటితో పాటు ఆయన స్వస్థలం బాపట్ల జిల్లా కొల్లూరులోని నివాసం, రిజిస్ట్రార్ కార్యాలయంలో గుమస్తాగా పని చేస్తూ ఇబ్రహీంపట్నం మండలం ఫెర్రిలో నివసిస్తున్న షేక్ మస్తాన్ నివాసంలో ఏకకాలంలో దాడులు చేశాయి.

సినిమా

వారాహి ఆలయం నేపథ్యంలో..



● సుమంత్

సుమంత్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రానికి 'మహేంద్రగిరి వారాహి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. జాగర్లపూడి సంతోష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మీనాక్షీ గోసామి హీరోయిన్. కాలిపు మధు, ఎం. సుబ్బారెడ్డి నిర్మిస్తున్న 'మహేంద్రగిరి వారాహి' టైటిల్ లోగోను సుమంత్ రిలీజ్ చేశారు. ''మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథతో ఈ సినిమాను రూపొందిస్తున్నాం'' అని యూనిట్ పేర్కొంది. 'వెన్నెల' కిశోర్, 'శుభలేఖ' సుధాకర్, రాజీవ్ కనకాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనూప్ రూబెన్స్.

తొలిసారి అలాంటి సీన్ చేశా! - వరలక్ష్మీ శరత్‌కుమార్

"నేనిప్పటివరకూ ఏ సినిమాలోనూ సిగరెట్ తాగే సన్నివేశంలో నటించలేదు. 'కోట బొమ్మాళి పీఎస్' సినిమా కథకు అవసరం కావడంతో తొలిసారి స్మోకింగ్ సన్నివేశం చేశాను. అందుకే ఈ చిత్రం నాకు సవాల్‌గా అనిపించింది" అని నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ అన్నారు. రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ జంటగా శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్ కుమార్ కీలక పాత్రలు పోషించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. తేజా మార్ని దర్శకత్వంలో 'బన్నీ' వాసు, విద్యా కొప్పినీడి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 24న విడుదలవుతోంది. ఈ సందర్భంగా వరలక్ష్మీ శరత్ కుమార్ చెప్పిన విశేషాలు.



- నేను కథే హీరోగా భావిస్తాను. నా కెరీర్‌లో తమిళంలో ఎక్కువగా పోలీస్ పాత్రలు చేశాను. కానీ తెలుగులో మాత్రం 'కోట బొమ్మాళి పీఎస్' నా తొలి మూవీ. ప్రస్తుతం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ ట్రెండ్ నడుస్తోంది కాబట్టి పోలీస్ ఆఫీసర్ పాత్రలకు క్రేజ్ ఉంటోంది.
- 'కోట బొమ్మాళి పీఎస్'లో శ్రీకాంత్‌గారు, నేను పోలీస్ ఆఫీసర్స్. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది? పోలీసులపై రాజకీయ నాయకుల ఒత్తిడి ఏ విధంగా ఉంటుంది? అన్నది ఈ చిత్రకథ. పిల్లి మరియు ఎలుక ఆటలా థ్రిల్ చేసేలా ఉంటుంది. ఓటు గురించి అవగాహన కల్పించే లైన్ కూడా ఉంటుంది. ఎన్నికల టైమ్‌లో వస్తున్న మా సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది.
- 'వరలక్ష్మి చాలా వైవిధ్యంగా చేసింది' అని ప్రేక్షకులు అనుకునేలా మంచి పాత్రలు చేయడమే నా లక్ష్యం. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు పాత్ర నచ్చితే ఎలాంటి మూవీలోనైనా నటించడానికి రెడీ. తెలుగులో నేను నటించిన 'హనుమాన్' సినిమా సంక్రాంతికి విడుదలవుతోంది. కన్నడలో సుదీప్‌తో 'మ్యాక్స్' చిత్రంలో నటిస్తున్నాను.

కవిత్వం చెప్పగలడు

మూల విరాట్, పద్మ, రాజ్‌కుమార్, స్వప్న ముఖ్య తారలుగా ప్రభాకర్ జైనీ దర్శకత్వం వహించిన చిత్రం 'ప్రజాకవి కాళోజీ'. ప్రముఖ కవి కాళోజీ నారాయణ బయోపిక్‌గా విజయలక్ష్మీ జైనీ నిర్మించారు. ఈ చిత్రం టీజర్, ట్రైలర్ విడుదల వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నటుడు, దర్శక-నిర్మాత ఆర్. నారాయణ మూర్తి, తెలంగాణ సాంస్కృతిక సంచాలకుడు మామిడి హరికృష్ణ, నిర్మాత రామసత్య నారాయణ, దర్శకులు వీయన్ ఆదిత్య, వేణు ఊడుగుల సినిమా హిట్టవ్వాలన్నారు. ప్రభాకర్ జైనీ మాట్లాడుతూ– ''ఒక రిక్షావాడు కూడా కవిత్వం చెప్పగలడని ఈ సినిమాలో చూపించాం'' అన్నారు. ''కాళోజీగారి ఆత్మ నా ద్వారా ప్రేక్షకులకు పరిచయమవుతున్నందుకు హ్యాపీగా ఉంది'' అన్నారు కాళోజీ పాత్రధారి మూల విరాట్.

● మూల విరాట్



అందుకే భావోద్వేగానికి లోనయ్యాను - చంద్రబోస్



● చేనాగ్, సుచిత్రా చంద్రబోస్, చంద్రబోస్, జేడీ స్వామి, ప్రాచీ

''నేనిప్పటివరకు 3700 పాటలు రాశాను. ఈ రోజు నా మీద పాట రాసి, పాడారు. ఆ పాటను నాకు బహుమతిగా ఇచ్చిన 'పర్‌ఫ్యూమ్' టీమ్‌కి కృతజ్ఞతలు. నేను ఆస్కార్ అందుకున్న వీడియోను మళ్లీ ఇక్కడ చూడటంతో భావోద్వేగానికి లోనయ్యాను. 'పర్‌ఫ్యూమ్' పెద్ద విజయం సాధించాలి. నా భార్య సుచిత్ర ఈ చిత్రంలో ఒక పాటకు డ్యాన్స్ కంపోజ్ చేశారు'' అని రచయిత చంద్రబోస్ అన్నారు. చేనాగ్, ప్రాచీ థాకర్ జంటగా జేడీ స్వామి దర్శకత్వం వహించిన చిత్రం 'పర్‌ఫ్యూమ్'. శ్రీమాన్ మూవీస్ సమర్పణలో జె. సుధాకర్, శివ .బి, రాజీవ్ కుమార్ .బి, లావురి శ్రీనివాస్, రాజేంద్ర కనుకుంట్ల, శ్రీధర్ అక్కినేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న విడుదలవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో ఆస్కార్ అవార్డుగ్రహీత చంద్రబోస్‌ను యూనిట్ సత్కరించింది. ఈ వేడుకకి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎస్. విష్ణుమూర్తి, ఐఆర్ఎస్ అధికారి మురళీమోహన్, గ్రీన్ హార్స్ కంపెనీ అధినేత ప్రవీణ్ రెడ్డి, ఆచార్య భట్టు రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ''కొత్త పాయింట్‌తో రూపొందిన చిత్రమిది'' అన్నారు జేడీ స్వామి, చేనాగ్.

రెండు పాత్రల కథ

జయం రవి, కీర్తి సురేష్ నటించిన చిత్రం 'సైరన్'. ఆంటోని భాగ్యరాజ్ దర్శకత్వంలో సుజాత విజయ్ కుమార్ నిర్మించిన ఈ సినిమా టీజర్‌ను నిర్మాత 'దిల్' రాజు విడుదల చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ''ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో రూపొందిన చిత్రం 'సైరన్'. రెండు పాత్రల మధ్య నడిచే కథ ఇది. ఖైదీ పాత్రలో 'జయం' రవి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాత్రలో కీర్తి సురేష్ నటించారు. ఈ మూవీలో తొలిసారి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో కొత్తగా కనిపిస్తారు రవి. త్వరలో సినిమా విడుదల తేదీ ప్రకటిస్తాం'' అన్నారు మేకర్స్.



● జయం రవి

అడవి బాట... బాక్సాఫీస్ వేట

బాక్సాఫీస్ వసూళ్ల వేట కోసం తెలుగు హీరోలు కొందరు అడవి బాట పట్టారు. అడవి నేపథ్యంతో కూడిన కథలతో ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధం అవుతున్నారు. ఆ అడవి కథలపై కథనం.



● మహేశ్‌బాబు



● రవితేజ



● ఎన్టీఆర్

అడవిలో ఈగల్

'ఎక్కడుంటాడు? అని రవితేజను ఉద్దేశిస్తూ అవసరాల శ్రీనివాస్‌ను అనుపమా పరమేశ్వరన్ అడగ్గానే అడవిలో ఉంటాడు అని సమాధానం చెబుతారు. ఈ సంభాషణ ఇటీవల విడుదలైన 'ఈగల్' సినిమా టీజర్‌లోనిది. రవితేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కథ రీత్యా ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు అడవి నేపథ్యంలో ఉంటాయని టీజర్ స్పష్టం చేస్తోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా జనవరి 13న విడుదల కానుంది.



● అల్లు అర్జున్

ఆఫ్రికన్ అడ్వెంచర్

ఆఫ్రికన్ అడవుల్లో వేటకు సిద్ధమౌతున్నారు మహేశ్‌బాబు. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. రచయిత–దర్శకుడు కె. విజయేంద్రప్రసాద్ ఈ చిత్రానికి కథ అందిస్తున్నారు. ఈ చిత్రంలోని ప్రధాన కథాంశం ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగుతుందని, సహజమైన లొకేషన్స్‌లోనే చిత్రీకరించేలా రాజమౌళి అండ్ టీమ్ ప్లాన్ చేస్తున్నారనే టాక్ ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమాకు స్క్రిప్ట్‌కు మరింత పదును పెడుతున్నారని తెలిసింది. వచ్చే ఏడాది వేసవి తర్వాత ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఆరంభించడానికి ప్లాన్ చేస్తున్నారట. కేఎల్ నారాయణ ఈ సినిమాను నిర్మించనున్నారు.

అడవుల్లో దేవర

'జనతా గ్యారేజ్' చిత్రం తర్వాత హీరో ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న తాజా చిత్రం 'దేవర'. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. దేశంలో విస్మరణకు గురైన తీర ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా ప్రధాన కథనం సాగుతుంది. అయితే కథ రీత్యా 'దేవర'లో ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ సీన్స్ ఉన్నాయని, ఈ సన్నివేశాల చిత్రీకరణ అడవుల్లో జరుగుతుందని, ఇవి 'దేవర పార్ట్ 2'లో ఉంటాయనే టాక్ వినిపిస్తోంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో హిందీ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. కల్యాణ్ రామ్, కె. హరికృష్ణ, మిక్కిలినేని సుధాకర్ నిర్మిస్తున్న 'దేవర' సినిమా తొలి భాగం వచ్చే ఏడాది ఏప్రిల్ 5న విడుదల కానుంది.

పుష్పరాజ్ రూల్

ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో దర్శకుడు సుకుమార్ అల్లుకున్న ఊహాత్మక కథ 'పుష్ప'. ఇందులో పుష్పరాజ్‌గా అల్లు అర్జున్ టైటిల్ రోల్ చేస్తున్నారు. 'పుష్ప' సినిమాలోని తొలి భాగం 'పుష్ప: ది రైజ్' ఇప్పటికే విడుదలై, సూపర్‌హిట్‌గా నిలిచింది. దీంతో మలి భాగం 'పుష్ప: ది రూల్' కోసం ప్రస్తుతం వర్క్ చేస్తున్నారు హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. కాగా 'పుష్ప: ది రైజ్' సినిమాలోని కీలక సన్నివేశాలు, కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ల మాదిరిగానే 'పుష్ప: ది రూల్'లోనూ ప్రధాన సన్నివేశాలు అడవుల నేపథ్యంలోనే సాగుతాయని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఆగస్టు 15న రిలీజ్ కానుంది.

న్యూజిల్యాండ్‌లో కన్నప్ప

శివ భక్తుడు కన్నప్ప జీవితం ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప'. మంచు విష్ణు టైటిల్ రోల్ చేస్తుండగా మోహన్‌బాబు, ప్రభాస్, మోహన్ లాల్, శివరాజ్‌కుమార్, శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా మేజర్ షూటింగ్ న్యూజిల్యాండ్‌లో జరుగుతుంది. ప్రస్తుతం అక్కడి లొకేషన్స్‌లోనే ఈ సినిమా చిత్రీకరణ సాగుతోంది. కథ రీత్యా 'కన్నప్ప' సినిమాలోని చాలా సన్నివేశాలు అడవి నేపథ్యంలోనే ఉంటాయి. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



● మంచు విష్ణు

ఇలా అడవి నేపథ్యంలో సాగే చిత్రాలు మరికొన్ని ఉన్నాయి.

సాక్షి **బిజినెస్**
శనివారం
18-11-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	188	65,795
నిఫ్టీ ▽	33	19,732

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (శుక్రవారం రాత్రి 11.30 గంటలకు)		
నాస్‌డాక్	14,102	▽ 11
డోజోన్స్	34,936	△ 10
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,504	△ 93
డాక్స్	15,919	△ 133
షాంఘై	3,054	△ 4
నికాయ్	33,585	△ 161

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారట్)	61,170	△ 665
బంగారం (22 క్యారట్)	60,925	△ 662
వెండి (కిలో)	73,747	△ 892

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	82.47	84.14
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	101.67	105.12
€	యూరో	ఒకటి	88.89	91.99
¥	జపాన్ ఎన్ (100)	ఒకటి	54.49	56.18
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	52.77	55.12
S$	సింగపూర్ డాలర్	ఒకటి	60.83	62.81
SAR	సౌదీ రియాల్	ఇరవై	21.22	22.75
UAE D	యూఏఈ దిర్హామ్	ఇరవై	21.59	23.42
¥	చైనా యువాన్	ఇరవై	10.31	12.39

200 బిలియన్ డాలర్లకు ఫార్మా రంగం

- 2030 నాటికి ఎదిగే అవకాశం
- కేంద్ర ఫార్మా కార్యదర్శి చావ్లా అంచనా

న్యూఢిల్లీ: ప్రస్తుతం దాదాపు 50 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీ ఫార్మా పరిశ్రమ 2030 నాటికి విలువపరంగా 4–5 రెట్లు వృద్ధి చెందనుంది. తయారీని, ఎగుమతులను పెంచుకోవడం ద్వారా 200 బిలియన్ డాలర్ల స్థాయికి చేరే అవకాశం ఉందన్న అంచనాలు నెలకొన్నాయి. పరిశ్రమల సమాఖ్య సీఐఐ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కేంద్ర ఫార్మాస్యూటికల్స్ విభాగం కార్యదర్శి అరుణీష్ చావ్లా ఈ విషయాలు తెలిపారు. 2030 నాటికి 200 బిలియన్ డాలర్ల స్థాయికి చేరాలంటే ఫార్మా పరిశ్రమ ఏటా రెండంకెల స్థాయిలో వృద్ధి చెందాలని, దిగుమతులను తగ్గించుకుని.. ఎగుమతులపై మరింతగా దృష్టి పెట్టాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. 'ఇందుకోసం మనం దిగుమతులపై ఆధారపడుతున్న నిర్దిష్ట రంగాలను ఎంపిక చేసుకోవాలి. వచ్చే పదేళ్లలో ఆయా విభాగాలన్నింటిలోనూ మనం ఎగుమతిదార్లుగా ఎదిగేలా విధానాలను రూపొందించుకోవాలి' అని చావ్లా పేర్కొన్నారు. 'కొత్తగా స్మార్ట్ ఔషధాల తరం వస్తోంది. వచ్చే 20–30 ఏళ్లలో ఎంతో సంక్లిష్టమైన అనారోగ్యాలకు కూడా స్మార్ట్‌గా చికిత్సను అందించగలిగే కొత్త థెరపీలు రాబోతున్నాయి. దాని కోసం మనం అంతా సంసిద్ధంగా ఉండాలి' అని ఆయన చెప్పారు. ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహకాలతో పాటు పరిశ్రమకు ప్రభుత్వం విధానపరంగా అన్ని రకాల తోడ్పాటు అందిస్తోందని చావ్లా వివరించారు. భారత్ ఇప్పటికే చాలా విభాగాల్లో ఉత్పత్తులను ఎగుమతి చేస్తోందని తెలిపారు. కొత్త టెక్నాలజీలు వస్తుండటంతో పాటు పరిశోధనలకు సంబంధించి విద్యా సంస్థలు, ప్రయోగశాలలు, పరిశ్రమ కలిసి పని చేస్తున్న నేపథ్యంలో కీలకమైన దాదాపు అన్ని మెడికల్ టెక్నాలజీ ఉత్పత్తులను ఎగుమతి చేయగలిగే స్థాయికి ఎదగగలమని చావ్లా ధీమా వ్యక్తం చేశారు. ఫార్మా రంగంలో ప్రపంచ దిగ్గజంగా ఎదిగేందుకు సాంకేతిక వనరులు, నిపుణులు, పురోగామి ప్రభుత్వ విధానాలు మొదలైన వాటన్నింటినీ సమర్ధవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.



మారుత్ డ్రోన్స్ నుంచి సీడ్‌కాప్టర్ 2.0



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మారుత్ డ్రోన్స్ సంస్థ దేశీయంగా తొలి రీఫారెస్టేషన్ డ్రోన్ సీడ్‌కాప్టర్ 2.0ని ఆవిష్కరించింది. సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్లు చేపట్టే కార్యక్రమాలు, రీఫారెస్టేషన్‌కి ఇది తోడ్పడగలదని సంస్థ సీఈవో ప్రేమ్ కుమార్ విస్లావత్ తెలిపారు. అడవుల నరికివేత అంతర్జాతీయంగా ఆందోళనకర స్థాయిలో పెరిగిందని, 1990–2016 మధ్య కాలంలో దాదాపు 13 లక్షల చ.కి.మీ. మేర అడవుల విస్తీర్ణం తగ్గిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఏటా 1,500 కోట్ల చెట్లు మాయమైపోతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ వ్యయాలతో అడవులను తిరిగి పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకునే దిశగా తమ సీడ్ కాప్టర్ 2.0 డ్రోన్లు ఉపయోగపడతాయని విస్లావత్ వివరించారు. మొక్కల పెంపకానికి తాము చేపట్టిన హరా భరా క్యాంపెయిన్‌కి జాదవ్ పేయెంగ్, దరిపల్లి రామయ్య, రాణా దగ్గుబాటి వంటి ప్రముఖ పర్యావరణవేత్తలు ప్రచారకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

18-11-2023	
విశాఖ	525–00
చిత్తూరు	603–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	525–00
విజయవాడ	525–00
17-11-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	525–00
వరంగల్	527–00

కార్వీ మాజీ అధికారుల బ్యాంకు ఖాతాల అటాచ్‌మెంట్

సెబీ ఆదేశాలు

న్యూఢిల్లీ: కార్వీ స్టాక్ బ్రోకింగ్ (కేఎస్‌బీఎల్) క్లయింట్ల నిధుల దుర్వినియోగం కేసుకు సంబంధించి రూ. 1.80 కోట్లు రాబట్టేందుకు కార్వీ గ్రూప్ మాజీ అధికారులైన ముగ్గురి బ్యాంక్, డీమ్యాట్ ఖాతాలు, లాకర్లను అటాచ్ చేయాల్సిందిగా మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఆదేశించింది. వీరిలో మాజీ వీపీ (ఫైనాన్స్, అకౌంట్స్) కృష్ణ హరి జి., మాజీ కాంప్లయెన్స్ ఆఫీసర్ శ్రీకృష్ణ గురజాడ, బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్స్ జీఎం శ్రీనివాస రాజు ఉన్నారు. వీరి ఖాతాల నుంచి డెబిట్ లావాదేవీలను అనుమతించరాదంటూ బ్యాంకులు, డిపాజిటరీలు, మ్యూచువల్ ఫండ్స్ సంస్థలకు సెబీ సూచించింది. అయితే, క్రెడిట్ లావాదేవీలకు అనుమతి ఉంటుంది. క్లయింట్ల సెక్యూరిటీలను వారికి తెలియకుండా తనఖా పెట్టి కేఎస్‌బీఎల్ దాదాపు రూ. 2,033 కోట్ల మేర నిధులు సమీకరించిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఈ ఏడాది మే నెలలో సెబీ కృష్ణ హరికి రూ. 1 కోటి, రాజుకి రూ. 40 లక్షలు, శ్రీకృష్ణకు రూ. 30 లక్షల జరిమానా విధించింది. వడ్డీలు, ఇతర వ్యయాలతో సహా మొత్తం సుమారు రూ. 1.8 కోట్లు కట్టాలంటూ గత నెల డిమాండ్ నోటీసులు జారీ చేసింది.

భారత్‌పై ఇన్నోవా సొల్యూషన్స్ ఫోకస్..

- 2024లో కార్యకలాపాలు మరింతగా విస్తరణ


ప్రదీప్ యడ్లపాటి

న్యూఢిల్లీ: అంతర్జాతీయ ఐటీ సంస్థ ఇన్నోవా సొల్యూషన్స్ భారత మార్కెట్‌పై మరింతగా దృష్టి పెడుతోంది. వచ్చే ఏడాది (2024) ఇక్కడ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు పెద్ద ఎత్తున నియామకాలను కూడా చేపట్టనుంది. సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, భారత విభాగం హెడ్ ప్రదీప్ యడ్లపాటి ఈ విషయాలు తెలిపారు. అమెరికాలోని జార్జియా కేంద్రంగా పనిచేస్తున్న ఇన్నోవా సొల్యూషన్స్ 1998లో ప్రారంభమైంది. 2010లో పేరోల్ సిస్టమ్స్, 2016లో టెక్నాలజీ సొల్యూషన్స్ విభాగంలోకి కంపెనీ ప్రవేశించింది. బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, బీమా), కమ్యూనికేషన్స్, మీడియా తదితర రంగాల్లో వెయ్యికి పైగా క్లయింట్లకు సేవలు అందిస్తోంది. ప్రస్తుతం అమెరికా, భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, సింగపూర్ తదితర దేశాల్లో 100 పైచిలుకు కార్యాలయాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా 55,000 మంది పైచిలుకు ఉద్యోగులు ఉండగా.. భారత్‌లో 10,000 మంది సిబ్బంది ఉన్నారు. భారత్, ఆసియా–పసిఫిక్‌లోని తమ కార్యకలాపాల పర్యవేక్షణ కోసం ఈ ఏడాది తొలినాళ్లలో ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో కీలక హోదాలో ఉన్న యడ్లపాటిని నియమించుకుంది.

బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్లు డీలా

ఆర్‌బీఐ వ్యక్తిగత రుణ నిబంధనలు కఠినతరం ప్రభావం

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) వ్యక్తిగత రుణాలపై నిబంధనలు కఠినతరం చేయడంతో బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఫలితంగా స్టాక్ సూచీల రెండు రోజుల ర్యాలీకి శుక్రవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ 188 పాయింట్లు నష్టపోయి 65,795 వద్ద ముగిసింది. నిఫ్టీ 33 పాయింట్లు పతనమైన 19,732 వద్ద నిలిచింది. ఉదయం నష్టాలతో మొదలైన సూచీలు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతూ లాభ, నష్టాల మధ్య ట్రేడయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 343 పాయింట్లు క్షీణించి 65,640 వద్ద, నిఫ్టీ 98 పాయింట్లు పతనమై 19,667 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. అయితే క్రూడాయిల్ ధరలు తగ్గుదల, ఎఫ్ఐఐల తాజా కొనుగోళ్లు సూచీల నష్టాలను పరిమితం చేశాయి. నష్టాల మార్కెట్లోనూ వినిమయ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా, పారిశ్రామిక, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ షేర్లు రాణించాయి.

- ఎస్‌బీఐ 4%, యాక్సిస్ బ్యాంక్ 3%, కెనరా బ్యాంక్ 2%, ఐసీఐసీఐ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్‌లు 1.50%, బ్యాంక్ ఆఫ్ బరోడా 1%, కోటక్ బ్యాంక్ అరశాతం, హెచ్‌డీఎఫ్‌సీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లు 0.15% చొప్పున నష్టపోయాయి.
- బ్యాంకింగేతర కంపెనీలైన ఎస్‌బీఐ కార్డ్స్, ఉజ్జీవన్ ఫైనాన్స్ షేర్లు 5%, అర్మన్ ఫైనాన్స్ సర్వీసెస్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ షేర్లు 3%, బజాజ్ ఫైనాన్స్ షేరు 2% నష్టపోయాయి.

ఫ్లెయిర్ రైటింగ్ @ రూ. 288–304

ఈ నెల 22-24 మధ్య ఐపీవో



ఫ్లెయిర్ బ్రాండ్ పెన్నుల తయారీ కంపెనీ ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. షేరుకి రూ. 288–304 చొప్పున ఇందుకు ధరల శ్రేణిని ప్రకటించింది. ఇష్యూ ఈ నెల 22న ప్రారంభమై 24న ముగియనుంది. ఐపీవో ద్వారా కంపెనీ రూ. 593 కోట్లు సమీకరించే యోచనలో ఉంది. ప్రస్తుతం కంపెనీలో ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలు 100 శాతం వాటాను కలిగి ఉన్నాయి. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 49 షేర్లకు(ఒక లాట్) దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది.

గాంధార్ ఆయిల్ ఐపీవో 22న



ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీ గాంధార్ ఆయిల్ రిఫైనరీ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఇందుకు షేరుకి రూ. 160–169 చొప్పున ధరల శ్రేణిని ప్రకటించింది. ఇష్యూ ఈ నెల 22న ప్రారంభమై 24న ముగియనుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 88 షేర్లకు(ఒక లాట్) దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది.

పబ్లిక్ ఇష్యూకి ఫెడ్‌ఫినా

ప్రైవేట్ రంగ ఫెడరల్ బ్యాంక్‌లో భాగమైన ఆర్థిక సేవల సంస్థ ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఫెడ్‌ఫినా) తాజాగా ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా రూ. 1,092 కోట్లు సమీకరించనుంది. నవంబర్ 22న ప్రారంభమయ్యే ఐపీవో మూడు రోజుల పాటు ఉంటుంది. షేరు ధర శ్రేణిని రూ. 133–140గా నిర్ణయించినట్లు సంస్థ సీఈవో అనిల్ కొత్తూరి తెలిపారు. ఐపీవోలో భాగంగా కొత్తగా రూ. 600 కోట్ల విలువ చేసే షేర్లు జారీ అవుతున్నాయి.

సాక్షి స్పోర్ట్స్



నైశిక్ రెడ్డికి డబుల్స్ టైటిల్

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య జూనియర్ సర్క్యూట్‌లో భాగంగా జరిగిన రాజ్‌షాహి అండర్-18 చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన గనగామ నైశిక్ రెడ్డి డబుల్స్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఢాకాలో జరిగిన ఈ టోర్నీలో నైశిక్ రెడ్డి (భారత్)-పవోర్న్‌ప్రుచ్ నగన్‌బున్‌శ్రీ (థాయ్‌లాండ్) జోడీ ఫైనల్లో 1-6, 7-5, 10-7తో జున్ హైయోక్ హాన్-జిసుంగ్ లీ (దక్షిణ కొరియా) జంటను ఓడించి టైటిల్‌ను దక్కించుకుంది.

పాక్ చీఫ్ సెలెక్టర్‌గా వహాబ్ రియాజ్



పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీఫ్ సెలక్టర్‌గా మాజీ పేస్ బౌలర్ వహాబ్ రియాజ్‌ను నియమించారు. త్వరలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించే పాకిస్తాన్ టెస్టు, టి20 జట్లను ఎంపిక చేయడమే వహాబ్ తొలి సెలక్షన్ ప్రక్రియ కానుంది. మూడు వన్డే వరల్డ్‌కప్‌లు ఆడిన 38 ఏళ్ల వహాబ్ అంతర్జాతీయ క్రికెట్‌లో 27 టెస్టులు, 91 వన్డేలు, 36 టి20లు ఆడి మొత్తం 237 వికెట్లు తీశాడు.

అటెన్షన్ ప్లీజ్! అహ్మదాబాద్ వెళ్లవలసిన!

భారత్, ఆస్ట్రేలియా ఫైనల్‌పై సర్వత్రా ఆసక్తి
దారులన్నీ అహ్మదాబాద్ వైపే
క్రికెట్ క్రేజ్‌లో భారత అభిమానులు
నింగినంటే రేట్లతో వ్యాపార వర్గాలు



విన్యాసాలకు రిహార్సల్స్
భారత వైమానిక దళానికి చెందిన సూర్యకిరణ్ ఏరోబాటిక్ టీమ్ ఫైనల్‌కు ముందు పది నిమిషాల పాటు ఎయిర్ షోతో కనువిందు చేయనుంది. ఇందు కోసం శుక్రవారం ఈ టీమ్ స్టేడియంపై వైమానిక విన్యాసాలను రిహార్సల్స్ చేసింది.

యువర్ అటెన్షన్ ప్లీజ్! అహ్మదాబాద్ వెళ్లవలసిన రోడ్డు, రైలు, ఆకాశ మార్గాలన్నీ కిక్కిరిసి ఉన్నాయి. ఇందులో ఏది ఎక్కినా చుక్కలు చూడటం ఖాయం. తినాలనుకుంటే రేట్లు చూసిన వెంటనే కడుపు నిండిపోయే 'మెనూ'లున్నాయి. బస చేయాలంటే సాధారణ హోటళ్లలోనే వేల రూపాయలు, స్టార్ హోటళ్లలో రూ. లక్షలు... ఫైనల్ ఆట కంటే ముందే 'హాట్ హాట్' టాపిక్‌లయ్యాయి.

అహ్మదాబాద్: తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. కానీ యావత్ దేశం మాత్రం భారత క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్ టైటిల్ పోరాటాన్ని చూసేందుకు ఇప్పటి నుంచే సిద్ధమైపోతోంది. ప్రయాణ టికెట్లు వేలకు వేలైనా... తినుబండారాలు ఖరీదైనా... హోటల్ గదులు ఎన్ని వేల రూపాయలైనా సరే భారత అభిమానులు మాత్రం 'తగ్గేదేలే' అంటున్నారు. లక్ష పైచిలుకు మంది ప్రత్యక్షంగా చూసే నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం జరిగే ఫైనల్ కోసం ఖర్చులు బారెడైనా... కళ్లు కాయలు కట్టుకొని మరీ చూసేందుకు ఎదురు చూస్తున్నారు. ఆస్ట్రేలియా రూపంలో గట్టి ప్రత్యర్థి ఎదురైనా... 2003 ఫైనల్ బూచీ వెంబడిస్తున్నా... టీమిండియా అజేయ జైత్రయాత్రపైనే అభిమానులు గంపెడాశలు పెట్టుకున్నారు. మూడు రోజుల క్రితం న్యూజిలాండ్ జట్టుపై గత ప్రపంచకప్ సెమీఫైనల్ ప్రతీకారాన్ని తీర్చుకున్న భారత్... 20 ఏళ్ల క్రితం ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఫైనల్ ఓటమి ప్రతీకారాన్ని కూడా తీర్చుకుంటుందని సగటు అభిమానులంతా ఆశిస్తున్నారు.

రేట్లు ఎన్నో రెట్లు...

అహ్మదాబాద్‌లో సాదాసీదా డార్మెటరీ, మోస్తరు గదులున్న హోటళ్లలో కేవలం రూ.1000, మహా అయితే రూ. 3000 ఉండే గదుల రేట్లు అమాంతం రూ. 20 వేలు, నుంచి 50 వేలకు పెరిగిపోయాయి. ఏసీ, లగ్జరీ సదుపాయాలంటే ఆ రేటు ఇక చెప్పాల్సిన పనేలేదు. లక్షకు అటు ఇటుగానే ఉండనుంది. అలాగే అత్యంత పరిమితంగా 5000 అటు ఇటుగా ఉన్న త్రీస్టార్, ఫైవ్‌స్టార్ హోటళ్లలో బస చేయాలంటే రూ. 2 లక్షలదాకా వెచ్చించాల్సిందే. నిజం చెప్పాలంటే ఫైనల్ జరుగుతుంది ముంబైలో కాదు... అహ్మదాబాద్‌లో కాబట్టి చిన్నా, చితక హోటళ్లు, డార్మెటరీ బెడ్లు అన్నీ కలుపుకున్నా 10 వేలకు మించవు. కాబట్టే రేట్లు రాకెట్లలా దూసుకెళ్తున్నాయి.


పిచ్‌ను పరిశీలిస్తున్న రోహిత్

విమానం ఎక్కితే...

అహ్మదాబాద్ వెళ్లే విమానం ఎక్కితే దేశంలో ఎక్కడి నుంచైనా దాదాపు రూ. 5 వేల నుంచి 9 వేల లోపే ఉంటుంది. నెలముందు బుక్ చేసుకుంటే సగం రూ. 3 వేల లోపే అందుబాటులో ఉంటాయి. కొన్ని సంస్థ ప్రామో కోడ్‌లతో 500 వందలైనా తగ్గేవి. కానీ అలా చూసుకుంటే రూ. 2500 టిక్కెట్ ధర ఇప్పుడు ఏకంగా రూ. 25 నుంచి 35 వేల మధ్యకు పెరిగింది. ఇది నిన్నటి (శుక్రవారం) ధరలు. శనివారం బుక్ చేసుకుంటే మాత్రం అర లక్షయినా ఆశ్చర్యం కలుగక మానదు. పలు విమానయాన సంస్థలు ఆ రూట్లో ప్రత్యేకంగా ఫ్లైట్లు అందుబాటులో పెడుతున్నా అవేవీ ప్రయాణికుల రద్దీని తట్టుకోలేకపోతున్నాయని టికెట్ ఏజెంట్స్ చెబుతున్నారు.

రోహిత్ క్యాచింగ్ ప్రాక్టీస్

శుక్రవారం భారత జట్టుకు ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్ జరిగింది. కెప్టెన్ రోహిత్ శర్మ, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, ఇషాన్ కిషన్, ప్రసిధ్ కృష్ణ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, బౌలింగ్ కోచ్ పారస్ మాంబ్రే మైదానానికి వచ్చారు. ద్రవిడ్‌తో కలిసి రోహిత్ పిచ్‌ను పరిశీలించాడు. ఆ తర్వాత కొంతసేపు క్యాచింగ్ ప్రాక్టీస్ చేశాడు. జడేజా, ఇషాన్ నెట్స్‌లో బ్యాటింగ్ చేశారు.



జడేజా

విజేత జట్ల కెప్టెన్లకు ఆహ్వానం

ఇప్పటి వరకు జరిగిన 12 వన్డే ప్రపంచకప్ టోర్నీలలో విజేత జట్లకు కెప్టెన్‌లకు వ్యవహరించిన వారికి ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆహ్వానించనుంది. క్లయివ్ లాయిడ్ (వెస్టిండీస్; 1975, 1979), కపిల్ దేవ్ (భారత్; 1983), అలెన్ బోర్డర్ (ఆస్ట్రేలియా; 1987), ఇమ్రాన్ ఖాన్ (పాకిస్తాన్; 1992), అర్జున రణతుంగ (శ్రీలంక; 1996), స్టీవ్ వా (ఆస్ట్రేలియా; 1999), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా; 2003, 2007), ధోని (భారత్; 2011), మైకేల్ క్లార్క్ (ఆస్ట్రేలియా; 2015), ఇయాన్ మోర్గాన్ (ఇంగ్లండ్; 2019) ఈ జాబితాలో ఉన్నారు. జైలులో ఉన్న పాక్ మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ హాజరయ్యే అవకాశమే లేదు. తెర వెనుక నుంచి శ్రీలంక క్రికెట్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని బీసీసీఐ కార్యదర్శి జై షాపై విమర్శలు గుప్పించిన శ్రీలంక మాజీ సారథి అర్జున రణతుంగ కూడా ఫైనల్‌కు రావడం అనుమానమే.

మ్యాచ్‌కు భారత ప్రధాని, ఆసీస్ ఉప ప్రధాని


ఫైనల్‌ను చూసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ విచ్చేయనున్నారు. వీరితో పాటు బడా పారిశ్రామిక దిగ్గజాలు, పలు రంగాలకు చెందిన దిగ్గజాలు, భారతీయ సినీ రంగ ప్రముఖులంతా హాజరు కానున్న నేపథ్యంలో గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ శుక్రవారం గాంధీనగర్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. అతిరథ మహారథులతో పాటు సాధారణ ప్రేక్షకులకు అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు. విశ్వవిజేతగా నిలిచే జట్టుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ట్రోఫీని అందజేసే అవకాశముంది.

సెమీస్‌లో బోపన్న జోడీ



టురిన్ (ఇటలీ): ఈ ఏడాది తమ అద్భుతమైన ప్రదర్శన కొనసాగిస్తూ రోహన్ బోపన్న (భారత్)–మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ... పురుషుల టెన్నిస్ సీజన్ ముగింపు టోర్నీ ఏటీపీ ఫైనల్స్‌లో సెమీఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం జరిగిన రెడ్ గ్రూప్ చివరి లీగ్ మ్యాచ్‌లో బోపన్న–ఎబ్డెన్ ద్వయం 6–4, 7–6 (7/5)తో ఈ ఏడాది వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ చాంపియన్స్ వెస్లీ కూలాఫ్ (నెదర్లాండ్స్)–నీల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) జంటపై గెలిచింది. ఈ గెలుపుతో రెడ్ గ్రూప్ నుంచి బోపన్న–ఎబ్డెన్; రాజీవ్ రామ్ (అమెరికా)–జో సాలిస్‌బరీ (బ్రిటన్) జోడీలు సెమీఫైనల్‌కు అర్హత పొందాయి. ఈ సీజన్‌లో బోపన్న–ఎబ్డెన్ జోడీ 40 మ్యాచ్‌ల్లో గెలిచింది. సీజన్ ముగింపు టోర్నీలో బోపన్న ఆడటం ఇది నాలుగోసారి (2023, 2015, 2012, 2011) కాగా, ఎబ్డెన్ తొలిసారి బరిలోకి దిగాడు. మరోవైపు ఇదే టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో వరల్డ్ నంబర్‌వన్ జొకోవిచ్ (సెర్బియా), రెండో ర్యాంకర్ అల్‌కరాజ్ (స్పెయిన్), మెద్వెదెవ్ (రష్యా), యానిక్ సినెర్ (ఇటలీ) సెమీఫైనల్ బెర్త్‌లను ఖరారు చేసుకున్నారు.

భారత్ శుభారంభం


మాన్వీర్

కువైట్ సిటీ: ఫుట్‌బాల్ ప్రపంచకప్–2026 ఆసియా జోన్ రెండో రౌండ్ క్వాలిఫయింగ్ పోటీల్లో భారత్ శుభారంభం చేసింది. సునీల్ ఛెత్రి నాయకత్వంలోని భారత జట్టు 1–0 గోల్ తేడాతో కువైట్ జట్టును ఓడించింది. ఆట 75వ నిమిషంలో మాన్వీర్ సింగ్ గోల్‌తో భారత్ ఖాతా తెరిచింది. చివరిదాకా ఈ ఆధిక్యాన్ని కాపాడుకొని 22 ఏళ్ల తర్వాత వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌లో విదేశీ గడ్డపై భారత్ తొలి విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈనెల 21న ఆసియా చాంపియన్ ఖతర్ జట్టుతో భారత్ రెండో మ్యాచ్ ఆడుతుంది. గ్రూప్ 'ఎ'లో భారత్, ఖతర్, కువైట్, అఫ్గానిస్తాన్ జట్లున్నాయి. ఇంటా, బయట పద్ధతిలో జరిగే లీగ్ మ్యాచ్‌లు ముగిశాక గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు మూడో రౌండ్‌కు అర్హత పొందుతాయి. ఇప్పటి వరకు భారత జట్టు ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో మూడో రౌండ్ కు అర్హత సాధించలేదు.

క్లుప్తంగా...

బైపీసీ స్ట్రీమ్‌లో 10,282 ఫార్మా సీట్లు భర్తీ



సాక్షి, అమరావతి: ఫార్మసీ కోర్సుల ప్రవేశాల్లో భాగంగా బైపీసీ స్ట్రీమ్ ఫేజ్–1లో నిర్దేశించిన సీట్ల కేటాయింపును శుక్రవారం పూర్తి చేసినట్లు ఏపీ ఈఏపీసెట్–2023 ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బి ఫార్మసీ, ఫార్మా–డి, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించి 192 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 10,423 సీట్లు అందుబాటులో ఉండగా 10,282 సీట్లు భర్తీ చేశామన్నారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నుంచి తుది మెరిట్ జాబితా వచ్చిన వెంటనే క్రీడల కోటాలో 47 సీట్లను భర్తీ చేస్తామన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో 21వ తేదీలోగా వ్యక్తిగతంగా హాజరుకావాలని సూచించారు.

18 నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు స్క్రీనింగ్ టెస్టు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని 18 విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సంబంధించి అర్హత పరీక్షల తాత్కాలిక షెడ్యూల్‌ను ఏపీపీఎస్సీ శుక్రవారం ప్రకటించింది. డిసెంబర్ 18 నుంచి 23 వరకు కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ టెస్టు నిర్వహిస్తున్నట్టు తెలిపింది. ఇందులో ఆర్కియాలజీ, బయోసైన్సెస్ విభాగాల అభ్యర్థులకు మాత్రం జనవరి 5న ఏర్పాటు చేస్తున్నట్టు వివరించింది. త్వరలోనే సబ్జెక్టుల వారీగా స్క్రీనింగ్ టెస్టు తేదీలను వెల్లడిస్తామని పేర్కొంది.

26న 'నేషనల్' మెరిట్ స్కాలర్‌షిప్‌నకు మాక్ టెస్టు

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షకు సంబంధించి ఈ నెల 26న మాక్ టెస్టు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.నరోత్తమరెడ్డి, సీహెచ్.సుబ్బారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు అన్ని జిల్లాలు, రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఉచితంగా మాక్ టెస్టు ఉంటుందని పేర్కొన్నారు. డిసెంబర్ 3న జరిగే ఎన్‌ఎంఎంఎస్ టెస్టుకు హాల్ టికెట్లు పొందిన 8వ తరగతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మాక్ టెస్టుకు హాజరవ్వాలని కోరారు. శనివారం లోగా పాఠశాలల వారీగా విద్యార్థుల వివరాలను తమకు పంపించాలని అసోసియేషన్ జిల్లా బాధ్యులకు సూచించారు.

నిట్ ఆచార్యునికి జాతీయస్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న రఫీ మహ్మద్ (కుడివైపు)

తాడేపల్లిగూడెం: ఏపీ నిట్‌లో మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యుడు డాక్టర్ రఫీ మహ్మద్ ఇటీవల ముంబైలో 'కొరోషన్ అవేర్‌నెస్' అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని నిట్‌లో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ దినేష్ పి.శంకరరెడ్డి అభినందించారు. అసోసియేషన్ ఫర్ మెటీరియల్స్ ప్రొటెక్షన్స్ అండ్ పెర్ఫార్మెన్స్ ఇండియా చాప్టర్ నిర్వాహకులు దేశవ్యాప్తంగా ఆచార్యులు చేస్తున్న పరిశోధనలను పరిశీలించి, వాటిలో అత్యున్నతమైన పరిశోధనలను ఎంపిక చేసి వారికి 'కొరోషన్ పురస్కారం' అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది రఫీకి 'డిస్టింక్షన్ ఇన్ కొరోషన్ సైన్సు అండ్ టెక్నాలజీ' విభాగంలో అవార్డుకు ఎంపిక చేశారు. ఇటీవల ముంబైలో 'కార్కాన్' పేరుతో నిర్వహించిన అంతర్జాతీయ సమావేశంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ముంబై) వైస్ చాన్సలర్ డాక్టర్ పండిట్ అనిరుధ్ ఈ అవార్డును, రూ.25 వేల నగదు ప్రోత్సాహాన్ని రఫీకి అందజేశారు. ఈ సందర్భంగా నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రమోద్ పడోలే రఫీకి అభినందనలు తెలిపారు.

4 నుంచి సూర్యలంకలో ఐఏఎఫ్ ఆపరేషనల్ ట్రైనింగ్

సాక్షి, అమరావతి: బాపట్ల జిల్లా సూర్యలంకలో ఉన్న ఇండియన్ ఎయిర్ ఫోర్సు స్టేషన్ పరిధిలో డిసెంబరు 4 నుంచి 22 వరకూ ఆపరేషనల్ ట్రైనింగ్ నిర్వహణకు అనుమతిస్తూ రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) ముఖ్య కార్యదర్శి ముత్యాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని స్థానికులు గమనించాలని కోరారు. ఈ ఎయిర్ ఫోర్సు ట్రైనింగ్ విన్యాసాలు డిసెంబరు 4 నుంచి 22 వరకూ రోజూ ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల మధ్య జరుగుతాయనీ, సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ఫైరింగ్ పాయింట్ పరిధిలో 100 కిలోమీటర్ల పరిధి నుంచి భూమిపై 25 కిలోమీటర్లు ఆపై ఎత్తున ఈ విన్యాసాలు జరుగుతాయని ఆయన తెలిపారు. రోజూ మీట్ పై రెండు ఫైరింగులు నిర్వహిస్తారని వివరించారు. ఇందుకోసం సూర్యలంక ఎయిర్ ఫోర్సు స్టేషన్ వద్ద ఈనెల 29, 30 తేదీల్లో 6 నుంచి 8 ఎయిర్ క్రాఫ్టులను అందుబాటులో ఉంచేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్సు అథారిటీ ఏర్పాట్లు చేస్తోంది.

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. వివరించే కార్యక్రమంలో భాగంగా..



పల్నాడు జిల్లా కొత్తపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఎన్టీఆర్ జిల్లా, విస్సన్నపేట కార్యక్రమంలో బ్రోచర్ అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి తదితరులు



తూర్పుగోదావరి జిల్లా గుడ్డిగూడెంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పశ్చిమగోదావరి జిల్లా పెనుమంచిలిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు



శ్రీకాకుళం జిల్లా కేశవరావుపేటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి తదితరులు



అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో కరపత్రాలను అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు



వైఎస్సార్ జిల్లా వనిపెంటలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



చిత్తూరు జిల్లా బైరుపల్లిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న పలమనేరు ఎమ్మెల్యే వెంకట్ గౌడ్

ఏడాది పీజీ కోర్సులు

- యూజీసీ ప్రతిపాదన
- మూడు డిజైన్లలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు
- ఏడాది పీజీ, రెండేళ్ల పీజీతో పాటు సమీకృత ఐదేళ్ల యూజీ/పీజీ
- ఇప్పుడున్న రెండేళ్ల పీజీలో ఏడాది తర్వాత విద్యార్థి వైదొలగేందుకు అవకాశం
- అలాంటి వారికి పీజీ డిప్లొమా డిగ్రీ
- స్టెమ్ కోర్సులు చేసిన వారికి సైతం ఎంఈ, ఎంటెక్‌లో ఏడాది పీజీ



సాక్షి, అమరావతి: దేశంలో తొలిసారిగా ఏడాది పీజీ కోర్సును పీజీ డిప్లొమా పేరుతో అందించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రతిపాదించింది. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా పీజీ కోర్సుల కాలపరిమితి, క్రెడిట్స్, కరిక్యులమ్‌తో కూడిన కొత్త నిబంధనల ముసాయిదాను రూపొందించింది. ఇందులో పీజీ కోర్సులను మూడు విధాలుగా డిజైన్ చేసింది. ఏడాది, రెండేళ్ల పీజీ, సమీకృత ఐదేళ్ల పీజీ ప్రోగ్రామ్‌లను తీసుకొస్తోంది. ఆనర్స్–రీసెర్చ్ కాంపోనెంట్‌తో నాలుగేళ్ల బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఏడాది మాస్టర్స్ ప్రోగ్రామ్ చేయొచ్చు. మూడేళ్ల బ్యాచిలర్ డిగ్రీ చేసిన విద్యార్థులు రెండేళ్ల పీజీ ప్రోగ్రామ్‌ను కొనసాగించవచ్చు. ఇక్కడ పీజీలో రెండో సంవత్సరం పూర్తిగా పరిశోధనపై దృష్టి సారించేలా కరిక్యులమ్‌లో మార్పులు చేసింది. పీజీ మొదటి సంవత్సరం తర్వాత ప్రోగ్రామ్ నుంచి విద్యార్థులు వైదొలగాలి అనుకుంటే వారికి పీజీ డిప్లొమా అందిస్తుంది. ఇక సమీకృత ఐదేళ్ల బ్యాచిలర్, మాస్టర్స్ ప్రోగ్రామ్ పెట్టాలని యూడా యూజీసీ సూచించింది.

నచ్చిన సబ్జెక్ట్‌లో పీజీ

నాలుగేళ్ల యూజీ ప్రోగ్రామ్‌లో ఒక విద్యార్థి భౌతికశాస్త్రం మేజర్‌గా, ఆర్థిక శాస్త్రం మైనర్ సబ్జెక్టుగా తీసుకుంటే.. కొత్త విధానం ప్రకారం ఈ విద్యార్థి మేజర్, మైనర్‌లో దేనిలోనైనా పీజీలో చేరవచ్చు. మరోవైపు ఒకేసారి రెండు పీజీ కోర్సులు అభ్యసించే సౌలభ్యాన్ని కూడా యూజీసీ కల్పిస్తోంది. ఇందు కోసం ఆన్‌లైన్/ఆఫ్‌లైన్/దూరవిద్య లేదా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మోడ్‌లతో ఏర్పడిన హైబ్రీడ్ విధానాల్లో చదువుకునేలా ప్రతిపాదించింది. మెషిన్ లెర్నింగ్, మల్టీడిసిప్లినరీ ఫీల్డ్ వంటి కోర్ ఏరియాలలో కృత్రిమ మేధ కాంబినేషన్‌లో వ్యవసాయం, వైద్యం, న్యాయ విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందించాలని సిఫార్సు చేసింది. ఇక స్టెమ్ సబ్జెక్టులు అభ్యసించిన విద్యార్థులు సైతం ఎంఈ, ఎంటెక్ వంటి సాంకేతిక డిగ్రీల్లో 'ఏడాది పీజీ'లో చేరేందుకు అర్హులని ప్రకటించింది. ఈ అంశాలపై వివిధ వర్గాలు, పౌరుల నుంచి అభిప్రాయం సేకరిస్తున్నట్టు యూజీసీ తెలిపింది.

ఏరోస్పేస్ శిక్షణకు 25 మంది డిప్లొమా విద్యార్థుల ఎంపిక



రామకృష్ణతో ఏరోస్పేస్ శిక్షణకు ఎంపికైన విద్యార్థులు

మురళీనగర్ (విశాఖ ఉత్తర): పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు చేసిన ప్రతి విద్యార్థికి అత్యున్నత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) డాక్టర్ ఎంఏవీ రామకృష్ణ చెప్పారు. ఏరోస్పేస్ రంగంలో పారిశ్రామిక శిక్షణకు విద్యార్థుల ఎంపిక ప్రక్రియను ఆయన ఆధ్వర్యంలో విశాఖ కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో శుక్రవారం నిర్వహించారు. ఏరోస్పేస్ రంగంలో విశాఖ అభివృద్ధి చెందుతున్నందున ఇక్కడ నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని ఎంపిక చేశామన్నారు. గ్లోబల్ ఏరోస్పేస్ కంపెనీ బోయింగ్, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సహకారంతో మెకానికల్ డిప్లొమా విద్యార్థులకు 6 నెలల పారిశ్రామిక శిక్షణకు గాను రెండో బ్యాచ్ ఎంపిక ప్రక్రియ నిర్వహించినట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో 134 మంది పాల్గొనగా రాత, మౌఖిక పరీక్ష ద్వారా 25 మందిని ఏరోస్పేస్‌లో శిక్షణకు ఎంపిక చేసినట్లు చెప్పారు. వీరిలో 12 మంది బాలురు, 13 మంది బాలికలున్నట్లు చెప్పారు. వీరికి అచ్యుతాపురంలోని ఎంఎస్‌ఎంఈ టెక్నాలజీ కేంద్రంలో శిక్షణనిస్తారని, శిక్షణ కాలంలో బోయింగ్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్) కింద లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్‌కు నిధులు అందిస్తుందని తెలిపారు. లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సంస్థ ఎంఎస్‌ఎంఈ టెక్నాలజీ సెంటర్‌లో శిక్షణ తీసుకునే విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.35,000 కోర్సు ఫీజుతోపాటు నెలకు రూ.3,000 ఉపకార వేతనం చెల్లిస్తుందన్నారు.

చంద్రబాబు కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం

స్కాంలో అప్పటి ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పాత్ర

- టీడీపీ నేతల డిస్టిలరీలు, బార్లకు లబ్ధి చేకూర్చారు.. వారి చర్యల వల్ల ఖజానాకు రూ. 1,500 కోట్ల నష్టం
- దీన్ని కాగ్ సైతం ధ్రువీకరించింది
- కొల్లుకు డబ్బు ముట్టడంపై దర్యాప్తు కొనసాగుతోంది
- ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దు
- హైకోర్టుకు నివేదించిన ఏజీ శ్రీరామ్
- తదుపరి విచారణ ఈ నెల 20కి వాయిదా

సాక్షి, అమరావతి: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కనుసన్నల్లోనే అప్పటి మద్యం కుంభకోణం జరిగిందని సీఐడీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ శుక్రవారం హైకోర్టుకు నివేదించారు. మంత్రి మండలిలో చర్చలేకుండానే వరుసగా జీవోలు జారీ చేశారని, తద్వారా పలు డిస్టిలరీలకు, బార్‌లకు లబ్ధి చేకూర్చారని ఆయన వివరించారు. ఇందులో చంద్రబాబుతో పాటు అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఇతర నిందితులకు సైతం సంబంధం ఉందన్నారు. వీరి చర్యల వల్ల రాష్ట్ర ఖజానాకు రూ. 1,500 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ సైతం తేల్చిందని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. స్వలాభం కోసం, డిస్టిలరీలు, బార్లకు లబ్ధి చేకూర్చేందుకే నిర్ణయాలు తీసుకున్నారని ఆయన వివరించారు. అప్పటి అధికార పార్టీకి చెందిన నేత డిస్టిలరీకి సైతం ఇదే రీతిలో లబ్ధి చేకూర్చారని శ్రీరామ్ తెలిపారు. మద్యం కుంభకోణంలో కొల్లు రవీంద్రకు డబ్బు అందిన వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ కుంభకోణానికి సంబంధించిన అన్ని వాస్తవాలు దర్యాప్తులో బయటపడుతాయని చెప్పారు. ఎఫ్ఐఆర్‌లో అన్ని అంశాలను పేర్కొనాల్సిన అవసరం లేదన్నారు. ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయవద్దని ఆయన కోర్టును అభ్యర్థించారు. ముందస్తు బెయిల్ పేరుతో దాఖలు చేసిన ఈ పిటిషన్.. క్వాష్ పిటిషన్ రీతిలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ వర్తిస్తుందా? లేదా అన్న విషయాన్ని తేల్చాలన్నారు. వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.


ముందస్తు బెయిల్ ఇస్తే దర్యాప్తుకు సహకారం

మద్యం కుంభకోణం కేసులో రెండో నిందితుడిగా ఉన్న కొల్లు రవీంద్ర.. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై శుక్రవారం జస్టిస్ మల్లికార్జునరావు విచారణ జరిపారు. రవీంద్ర తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ, ఫిర్యాదులో ఎక్కడా పిటిషనర్ పేరు లేదన్నారు. సీఐడీ మాత్రం కొల్లు రవీంద్రను రెండో నిందితుడిగా చేర్చిందని తెలిపారు. మంత్రి మండలి నిర్ణయం మేరకే పిటిషనర్ వ్యవహరించారన్నారు. ఈ నిర్ణయాల వల్ల ఖజానాకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. ముందస్తు బెయిల్ ఇస్తే దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తారని ఆయన తెలిపారు. అడ్వొకేట్ జనరల్ తన వాదనల సమయంలో 17ఏ గురించి ప్రస్తావించడంతో దానిపై వాదనలు వినిపిస్తానని, విచారణను వాయిదా వేయాలని పోసాని కోరారు. దీంతో న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేశారు.

బోగస్ ఇన్వాయిస్‌లతో 'స్కిల్' నిధులు స్వాహా

చంద్రబాబు సన్నిహితుడు యోగేశ్ గుప్తానే పాత్రధారి

- ఆయన చెబితేనే వాటిని ఇచ్చా..
- పూర్తి కుట్రను వెల్లడిస్తా.. అప్రూవర్‌గా అనుమతించండి
- ఏసీఐ ఎండీ చంద్రకాంత్ షా పిటిషన్
- స్కిల్ కుంభకోణం కేసులో కీలక మలుపు



సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో పెద్దఎత్తున ప్రజాధనాన్ని కొల్లగొట్టిన 'స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' కుంభకోణం కేసు కీలకమలుపు తిరిగింది. షెల్ కంపెనీలు, బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా చంద్రబాబు ముఠా అడ్డగోలుగా నిధులను అక్రమంగా తరలించారన్నది స్పష్టమైంది. ఈ బాగోతంలో కీలక పాత్రధారిగా ఉన్న ఏసీఐ కంపెనీ ఎండీ చంద్రకాంత్ షా మొత్తం అవినీతి నెట్‌వర్క్‌ను వెల్లడిస్తూ వాంగ్మూలం ఇచ్చారు. స్కిల్ స్కాం కేసులో నిందితుడు (ఏ–13)గా ఉన్న ఆయన తాను అప్రూవర్‌గా మారేందుకు అనుమతించాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ స్కాంలో బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా నిధులను ఎలా కొల్లగొట్టిందీ వివరిస్తూ ఆయన గతంలోనే గుంటూరులోని న్యాయస్థానంలో 2022, జులై 23న 164 సీఆర్‌పీసీ కింద వాంగ్మూలం ఇచ్చారు. తాజాగా.. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారి స్కిల్ స్కాంలో సూత్రధారులు, పాత్రధారులు, తెరవెనుక కుట్రను వెల్లడించేందుకు ఆయన స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. అందుకోసం తాను అప్రూవర్‌గా మారేందుకు అనుమతించి తనను ఈ కేసులో సాక్షిగా పరిగణించాలని కోరుతూ విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో గురువారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో చంద్రకాంత్ షాను సీఐడీ గతంలో అరెస్టుచేయగా ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు.

యోగేశ్ గుప్తానే కథ నడిపారు..

ఇక ఈ కేసులో చంద్రబాబు సన్నిహితుడు యోగేశ్ గుప్తా పాత్ర మరోసారి బయటకొచ్చింది. అమరావతిలో తాత్కాలిక సచివాలయ భవనాలు, టిడ్కో ప్రాజెక్టు కాంట్రాక్టుల కేటాయింపులో నిర్మాణ సంస్థల నుంచి ముడుపులు వసూలుచేసి చంద్రబాబుకు చేరవేయడంలో యోగేశ్ గుప్తా పాత్రధారిగా ఉన్నారు. అందుకే ఈయనకు ఐటీ శాఖ కూడా నోటీసులిచ్చి విచారించింది. అలాగే, స్కిల్ స్కాం కేసులోనూ యోగేశ్ గుప్తా నిందితుడుగా (ఏ–22) ఉన్నారు. నిధుల అక్రమ తరలింపులో ఈయన కీలకపాత్ర పోషించారని చంద్రకాంత్ షా తన అప్రూవర్ పిటిషన్‌లో వెల్లడించారు. ఈ కేసులో మరో నిందితుడు సావన్ కుమార్ జజూ (ఏ–26)తో కలిసి యోగేశ్ గుప్తా 2016లో ఏసీఐ కంపెనీ ఎండీ చంద్రకాంత్ షాను సంప్రదించారు. డిజైన్‌టెక్, స్కిల్లర్ కంపెనీలకు సాఫ్ట్‌వేర్ సమకూర్చినట్లు.. ఐటీ సేవలు అందించినట్లుగా బోగస్ ఇన్వాయిస్‌లు కావాలని కోరారు. అనంతరం.. ఏసీఐ కంపెనీ పేరిట స్కిల్లర్ కంపెనీకి 18 బోగస్ ఇన్వాయిస్‌లు, డిజైన్‌టెక్ కంపెనీకి రెండు బోగస్ ఇన్వాయిస్‌లు ఇచ్చారు. సీమెన్స్–డిజైన్‌టెక్ కంపెనీలతో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఒప్పందం కుదుర్చుకున్నట్లు.. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు నమ్మించేందుకే బోగస్ ఇన్వాయిస్‌లు తమ నుంచి తీసుకున్నట్లు తాను గుర్తించానని చంద్రకాంత్ షా పేర్కొన్నారు. ఈ బోగస్ ఇన్వాయిస్‌ల విలువ మేరకు రూ.64,87,39,313 ఏసీఐ కంపెనీ బ్యాంకు ఖాతాలో జమచేశారు. అనంతరం సావన్‌కుమార్ చెప్పిన పలు షెల్ కంపెనీలకు ఆ నిధులను చంద్రకాంత్ షా బదిలీ చేశారు. మరోవైపు.. స్కిల్ స్కాం నిధులు రూ.65.86 కోట్లు టీడీపీ బ్యాంకు ఖాతాల్లోకి చేరినట్లు సీఐడీ తాజాగా గుర్తించింది. ఇందులో రూ.64.87 కోట్లు ఏసీఐ కంపెనీ బోగస్ ఇన్వాయిస్‌లతోనే అక్రమంగా తరలించినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో.. చంద్రకాంత్ షా అప్రూవర్ పిటిషన్‌పై విచారణకు డిసెంబర్ 5న హాజరుకావాలని కోర్టు ఆయన్ని ఆదేశించింది. దాంతో స్కిల్ స్కాం దర్యాప్తులో తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

మద్యం ధరల హేతుబద్ధీకరణ

దశల వారీగా మద్య నియంత్రణ.. సమర్థ అమలు లక్ష్యం

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో మద్యం ఉత్పత్తుల ధరలను ప్రభుత్వం హేతుబద్ధీకరించింది. అందుకోసం మద్యంపై పన్ను రేట్లను సవరించింది. దశలవారీగా మద్య నియంత్రణ విధానాన్ని సమర్థంగా అమలు చేసే ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. మద్యం ఉత్పత్తుల ధరలు వాటిని సేవించే వారికి షాక్ కొట్టేలా చేయటం ద్వారా మద్యం వ్యసనాన్ని నిరుత్సాహపరచాలన్నది కూడా తమ విధానం అని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అందులో భాగంగా రాష్ట్రంలో మద్యం ఉత్పత్తులపై పన్నులను సవరిస్తూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ శుక్రవారం రెండు జీవోలు జారీ చేసింది. ఇప్పటివరకూ రాష్ట్రంలో మద్యం బాటిల్ యూనిట్‌గా మూడు రకాల పన్నులు, మార్జిన్ విధిస్తున్నారు. ఆ స్థానంలో మద్యం పరిమాణం బేసిక్ ధర ఆధారంగా పన్నులు విధించే విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. తద్వారా పన్నుల విధానంలో ఏకరూపత తీసుకువచ్చింది. ఈ మేరకు ఒక జీవో జారీ చేసింది. విదేశీ మద్యం ఉత్పత్తులపై పన్నులను సవరిస్తూ మరో జీవో జారీ చేసింది. ఇప్పటికే మార్కెట్లో ఉన్న విదేశీ మద్యం ఉత్పత్తుల ధరలపై 20 శాతం పెంపు లేదా మద్యం కంపెనీలు ఆఫర్ ధరలో ఏది తక్కువ అయితే అది ధరగా నిర్ణయిస్తారు. బిల్ ఆఫ్ ఎంట్రీ సమయంలో ఉన్న కస్టమ్స్ డ్యూటీని విధిస్తారు. కొత్తగా మార్కెట్లోకి వచ్చే విదేశీ మద్యానికి సరిహద్దు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ధర లేదా కంపెనీల ఆఫర్ ధరలో ఏది తక్కువ అయితే అది వర్తిస్తుంది. బిల్ ఆఫ్ ఎంట్రీ ప్రకారం కస్టమ్స్ డ్యూటీ విధిస్తారు.

నాడు-నేడు రెండో దశ స్కూళ్లకు స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పీలు

31,884 ఐఎఫ్‌పీలు, 28,014 స్మార్ట్ టీవీల సరఫరా

వెంటనే వీటిని అమర్చడానికి చర్యలు తీసుకోండి

ఆర్జేడీలు, జిల్లా విద్యా శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు

సాక్షి, అమరావతి: మన బడి నాడు–నేడు రెండో దశ స్కూళ్లకు డిసెంబర్ 21లోపు స్మార్ట్ టీవీలను, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్ల (ఐఎఫ్‌పీ)ను సరఫరా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. వెంటనే వీటిని అమర్చడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని పాఠశాల విద్యా శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్లు, జిల్లా విద్యా శాఖ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు పాఠశాల విద్య (మౌలిక వసతులు) కమిషనర్ కె.భాస్కర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండో దశ నాడు–నేడు స్కూళ్లకు 31,884 ఐఎఫ్‌పీలను, 28,014 స్మార్ట్ టీవీలను సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు అన్ని సెక్షన్లలోనూ ఐఎఫ్‌పీలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. లైబ్రరీ, ల్యాబ్, సిబ్బంది గదుల్లో కాకుండా బోధనా గదుల్లోనే ఐఎఫ్‌పీలు ఉండాలన్నారు. ఈ మేరకు ఈ గదులన్నింటిలో విద్యుత్ సరఫరా, అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ సరిగ్గా ఉన్నాయో, లేదో చూసుకోవాలన్నారు. 1 నుంచి 5వ తరగతి గదుల్లో స్మార్ట్ టీవీలను అమర్చడానికి అవసరమైన పరికరాలు, విద్యుత్ వంటివి సమకూర్చుకుని సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ విషయంలో స్కూల్ హెడ్ మాస్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్మార్ట్ టీవీలు అమర్చే తరగతి గదులను ముందుగానే గుర్తించాలన్నారు. స్మార్ట్ టీవీలను అమర్చే సమయంలో ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. స్మార్ట్ టీవీలను సరిగా అమర్చారో, లేదో పరిశీలించాలన్నారు. వాటి భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

బోధనలో సాంకేతిక పద్ధతులు అవలంబించాలి

సమగ్ర శిక్ష ఎస్పీడీ శ్రీనివాసరావు

సాక్షి, అమరావతి: సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన పద్ధతులను మెరుగుపరచుకోవాలని సమగ్ర శిక్ష ఎస్పీడీ బీ శ్రీనివాసరావు సూచించారు. విజయవాడలో 'మ్యాథ్స్–సైన్స్ సిమ్యులేషన్ సాఫ్ట్‌వేర్' అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. వర్చువల్ విధానంలో ఎస్పీడీ మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో 'స్టెమ్ ల్యాబ్'లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆచార్య నాగార్జున వర్సిటీ బోటనీ, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎ.అమృతవల్లి మాట్లాడుతూ.. విద్యార్థులను యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు సంకల్పించాలన్నారు. సమగ్ర శిక్ష ఏఎస్పీడీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన వారు తమ జిల్లాల్లోని ఉపాధ్యాయులకు సక్రమంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. 'కనెక్ట్ ఆంధ్రా' సీఈవో కె.శివశంకరరావు మాట్లాడుతూ.. రెండు వేల స్టెమ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు తాము సహకరిస్తామని చెప్పారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మేథమెటిక్స్ ఫోరం సభ్యులు రూపొందించిన 'గణిత దీప్తి' పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. అనంతపురం, తిరుపతి జిల్లాల్లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా (కేజీబీవీ)ల్లో కొత్తగా చేరిన టీచర్లకు రెండో విడత ఇండక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు ఎస్పీడీ శ్రీనివాసరావు తెలిపారు. అనంతపురంలోని శిక్షణా కేంద్రాన్ని, సింగనమలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆయన సందర్శించారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.